ఆదివారం సాహితీ వార్త
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha Digital
Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
14-5-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 102 పేజీలు: 14 వెల: 6.50

శ్రీనగర్ నుంచి ఇక వాజ్ సర్వీసులు

అర్ధరాత్రి పారిపోయిన బంగ్లా మాజీ అధ్యక్షుడు

5లో

# తిరుగులేని సైనిక సత్తా

## శత్రువుల వెన్నులో వణుకు పుట్టించిన భారత్ ఆర్మీ

## పాక్ మిస్సైల్, డ్రోన్‌లు మనముందు దిగదుడుపే..

## ప్రపంచమంతా మార్మోగిన ఆపరేషన్ సిందూర్

## ఆదంపూర్ ఎయిర్‌బేస్‌లో సైనికులతో ప్రధాని మోడీ

## ఎస్-400 ముందు నిలబడి సెల్యూట్ చేసిన ప్రధాని


మంగళవారం ఆదంపూర్ ఎయిర్‌బేస్‌లో సైనికులతో ముచ్చటిస్తున్న ప్రధాని మోడీ

**అమృత్‌సర్, మే 13:** భారత్ మాతా కీ జై అనేది కేవలం నినాదం కాదని, దేశం కోసం తమ ప్రాణాలను అంకితం చేస్తామని మన సైనికులు చేసే ప్రతిజ్ఞ అని ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. భారత్ మాతా కీ జై అనే నినాదం శత్రువుల చెవుల్లో గింగిరాలు తిరుగుతోందని అన్నారు. భారత సైనికుల ధైర్య సాహసాల కారణంగా ఆపరేషన్ సిందూర్ విజయం ప్రతిధ్వనులు ప్రపంచ వ్యాప్తంగా వినబడుతున్నాయని మోడీ చెప్పారు. భారత సైనికులు కొట్టిన దెబ్బకు శత్రు స్థావరాలు మట్టిలో కలిసిపోయాయని మోడీ వ్యాఖ్యానించారు. భారత క్షిపణులు, డ్రోన్లు పాక్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి విధ్వంసం సృష్టించాయని, పాక్‌లో ఎక్కడకూడా ప్రశాంతంగా శ్వాస తీసుకునే అవకాశం లేకుండా చేశామని మోడీ అన్నారు. పాక్ సైన్యానికి నిద్రలేని పరిస్థితి సృష్టించామన్నారు. భారత వైమానిక స్థావరాలపై దాడులు చేసేందుకు పాక్ నిరంతరం ప్రయత్నించిందని ఐతే సరిహద్దుల ఆవలే మన త్రివిధదళాలు ఆ దాడులను తిప్పికొట్టాయని తెలిపారు. పంజాబ్‌లోని జలంధర్ జిల్లాలో ఉన్న ఆదంపుర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన ఆయన, సైనికులతో మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ భారత్ ఆత్మవిశ్వాసానికి కొత్త ప్రమాణాలను లిఖించిందన్న మోడీ, కేవలం 25 నిమిషాల్లో సరిహద్దు ఆవల ఉగ్ర స్థావరాలను కచ్చితంగా గురిచూసి కొట్టామని తెలిపారు. మన క్షిపణి రక్షణ వ్యవస్థ ముందు పాక్ డ్రోన్లు, క్షిపణులు, విమానాలన్నీ తుడిచిపెట్టుకు పోయాయన్నారు. మన త్రివిధదళాలు చూపిన సామర్థ్యం ప్రపంచాన్ని నివ్వెరపరిచిందని తెలిపారు. మళ్లీ ఉగ్రదాడి జరిగితే భారత్ ఇచ్చే సమాధానం ఎలా ఉంటుందో పాక్‌కు అర్థమైందని మోడీ వెల్లడించారు. ఉగ్రదాడి జరిగితే నచ్చిన సమయంలో నచ్చినట్లు భారత్ ప్రతీకార దాడి చేస్తుందని మోడీ స్పష్టం చేశారు. ఉగ్రవాదులు, ఉగ్రవాదానికి మద్దతిచ్చే వారిని వేర్వేరుగా చూడమని అన్నారు. న్యూక్లియర్ బ్లాక్‌మెయిలింగ్‌కు భారత్ ఎట్టిపరిస్థితుల్లోనూ తలొగ్గదని అన్నారు. త్రివిధదళాలు ఎవరి బాధ్యత వారు అద్భుతంగా నిర్వహించారని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో మానవశక్తి, యంత్రశక్తి మధ్య అద్భుతమైన సమన్వయంతో పనిచేసినట్లు చెప్పారు. వీర సైని

>>2

# సిబిఎస్ఇ టెన్త్‌లో బాలికల హవా

## మొత్తం 93.66% విద్యార్థుల ఉత్తీర్ణత

## విజయవాడ ప్రాంతంలో మెరుగైన ఫలితాలు


**విజయవాడ,మే13,ప్రభాతవార్తప్రతినిధి:** సిబిఎస్ఇ పదో తరగతి ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. ఫలితాల్లో 93.66 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా, బాలికలే పైచేయి సాధించారు. గతేడాదితో పోలిస్తే 0.06 శాతం అధిక ఉత్తీర్ణత పొందారని అధికారులు వెల్లడించారు. 10, 12వ తరగతుల పరీక్షలను ఫిబ్రవరి 15 నుంచి ఏప్రిల్ 4 వరకు సిబిఎస్ఇ విజయవంతంగా నిర్వహించింది. మార్చి 18న 10వ తరగతి పరీక్షలు ముగిశాయి. ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలకు 16 లక్షలకు పైగా విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 14 లక్షలకు పైగా విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. విజయవాడ ప్రాంతంలో అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని సాధించారు. పరీక్షల కోసం సిబిఎస్ఇ భారత్‌తో పాటు విదేశాల్లోనూ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఇందులో భారత్‌లో 7,842 కేంద్రాలు, విదేశాల్లో 26 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసింది. పరీక్షలను బోర్డు చాలా పకడ్బందీగా నిర్వహించింది.
రెగ్యులర్ విద్యార్థులు తప్పనిసరిగా స్కూల్ యూనిఫాం ధరించాలని, ప్రైవేట్ అభ్యర్థులు మరోక రంగు దుస్తులను ధరించాలని పలు మార్గదర్శకాలను విడుదల చేసింది. పరీక్షా రోజుల్లో విద్యార్థుల రాకపోకలు పెరిగినందున, ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్, సిఐఎస్ఎఫ్ భాగస్వామ్యంతో ప్రత్యేక సౌకర్యాల చర్యలను తీసుకుంది. పదో తరగతి ఫలితాల్లోనూ విజయవాడ రీజియన్ అద్భుతాన్ని సృష్టించింది. 99.79 శాతంతో విజయవాడతో పాటు తిరువనంతపురం అగ్రస్థానంలో నిలిచింది. ఆ తర్వాత స్థానాల్లో బెంగళూరు 98.9, చెన్నై 98.71, పుణె 96.54 శాతం ఉన్నాయి. 12వ తరగతి ఫలితాలను సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్( సిబిఎస్ఇ) విడుదల చేసింది. ఈ ఫలితాల్లో 88.39 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ సంవత్సరం 12వ తరగతిలో 91 శాతం మంది

>>2

# లిక్కర్ కేసు: బాలాజీ గోవిందప్ప అరెస్టు

**విజయవాడ,మే13 ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న బాలాజీ గోవిందప్పను సిట్ అధికారులు అరెస్ట్‌చేశారు. పక్కా సమాచారంతో మైసూరులో ఆయన్ను అరెస్ట్ చేసి విజయవాడకు తీసుకువస్తున్నారు. గోవిందప్ప భారతి సిమెంట్లు పూర్తి కాలపు డైరెక్టర్‌గా ఉన్నారు. మద్యం కుంభకోణం కేసులో విచారణకు హాజరుకావాలంటూ గోవిందప్పతో పాటు సిఎంఒ మాజీ కార్యదర్శి ధనుంజయరెడ్డి, మాజీ సిఎం జగన్ ఒఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డికి మూడు రోఉల క్రితం సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. ఈ ముగ్గురునీ విజయవాడ కమీషనరేట్‌లోని సిట్ కార్యాలయంలో ఆదివారం ఉదయం 10 గంటలకు విచారణకు హాజరుకవాలని ఆదేశించారు. ఈ ముగ్గురూ నోటీసులను బేఖాతరు చేస్తూ విచారణకు గైర్హాజరయ్యారు. ఇప్పటికే వీరి ముందస్థు బెయిల్ పిటీషన్‌ను హైకోర్టు కొట్టేసింది. సుప్రీంకోర్టు సైతం అరెస్ట్ నుండి వీరికి మధ్యంతర రక్షణ ఇవ్వడానికి నిరాకరించింది. జగన్‌కు బాలాజీ గోవిందప్ప, ధనుంజయరెడ్డి, కృష్ణమోహనరెడ్డి అత్యంత సన్నిహితులు. మద్యం సరఫరా కంపెనీలు, డిస్టిలరీల నుంచి ముడుపులు వసూలు చేయడం,ఆ సొమ్మును డొల్ల కంపెనీలకు మళ్లించడంలో కృష్ణమోహన్‌రెడ్డి, గోవిందప్పలతో పాటు ధనుంజయరెడ్డి పాత్రఉంది. ముడుపులుగా ఎంత మొత్తం చెల్లించాలనే దానిపై ఈ

>>2



## సాంకేతిక వినియోగంతో పన్ను ఎగవేతకు చెక్

## ఎర్రచందనం విక్రయాలకు కమిటీ ఏర్పాటు

## ఆదాయార్జన శాఖల సమీక్షలో సిఎం చంద్రబాబు

# 1.34 లక్షల కోట్ల ఆదాయం లక్ష్యం

**విజయవాడ,మే13,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ఆదాయం మరింతగా పెంచేందుకు ఉన్న అనుకూలతలు, వేగంగా వృద్ధి చెందడానికి గల అవకాశాలపై ఆదాయార్జన శాఖలన్నీ లోతైనఅధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రాష్ట్ర అభ్యున్నతి, సంక్షేమం, అమరావతి నిర్మాణం, ప్రాజెక్టుల నిర్మాణ వీటన్నింటిని దృష్టిలో పెట్టుకున్నప్పుడు కచ్చితంగా ఆదాయ లక్ష్యాలను నిర్దేశించుకోవాల్సి ఉందన్నారు. ఏయే ప్రభుత్వరంగ శాఖలపరంగా ఆదాయాన్ని పెంచుకోవడానికి అవకాశాలున్నాయో నిరంతర అధ్యయనం,అవగాహన అవసరమన్నారు. అంతిమంగా రాష్ట్ర ఆదాయం భారీఎత్తున పెరిగేలా చూడాలని అధికారులకు సిఎం సూచించారు. గడిచిన 30 ఏళ్ల ఆదాయ ఫలితాలను పరిశీలించి భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ సొంత ఆదాయం పెంచుకునేందుకు ఎలక్ట్రానిక్స్, ఐటీ, సేవల రంగాలు ఎక్కువగా దోహదం చేస్తాయని ముఖ్యమంత్రి అన్నారు. మంగళవారం సచివాలయంలో ఆదాయార్జన శాఖలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సమీక్షలో శాఖల వారీ పురోగతిపై చర్చించారు. మరోవైపు బంగారం అత్యధికంగా కొనుగోలు చేస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ముందున్నప్పటికీ... పన్ను ఆదాయం ఆస్థాయిలో ఎందుకు లేదో అధికారులు దృష్టి పెట్టాలని... పన్ను ఎగవేతలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల సమాచారంతో డేటా లేక్ ఏర్పాటు చేయాలని... ప్రతిశాఖకు ఏఐ బృందం ఉండాలని ముఖ్యమంత్రి చెప్పారు. పన్ను చెల్లింపుదారులకు ఏఐ టూల్ ద్వారా సేవలు అందించేలా వచ్చే రెండు, మూడు నెలల్లో ఏఐ ఆధారిత పన్నుల వ్యవస్థను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.

**మద్యం సరఫరా, అమ్మకాల ట్రాకింగ్**

పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం అక్రమంగా రాష్ట్రంలో విక్రయించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మద్యం విక్రయాలు పారదర్శకంగా జరిగేలా సరఫరా దగ్గర నుంచి అమ్మకం వరకు... ప్రతీది రియల్ టైమ్‌లో ట్రాక్ చేయాలని చెప్పారు. కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల్లో రవాణా శాఖ ఆదాయం పెరుగుతుంటే... ఆంధ్రప్రదేశ్‌లో ఎందుకు తక్కువగా ఆదాయం వస్తోందని ముఖ్యమంత్రి అధికారులను ప్రశ్నించారు. దీనికి కారణాలు అన్వేషించి వెంటనే, సరైన విధానాలను అవలంభించి ఆదాయం పెరిగేలా చూడాలని చెప్పారు. నెలవారీ లక్ష్యాలను అధిగమించేలా ఆదాయార్జన శాఖలు ప్రయత్నించాలని అన్నారు.

**ఎర్రచందనం నిల్వలపై సమగ్ర అధ్యయనం**

రాష్ట్రంలో ఎర్రచందనం నిల్వలను అంతర్జాతీయ మార్కెట్‌లో విక్రయించేలా కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. వేల కోట్ల రూపాయల విలువైన ఎర్రచందనం మన

>>2

# టిటిడిలో రేపటినుంచి మళ్లీ సిఫార్సు లేఖలపై దర్శనాలు

**తిరుమల, మే 13ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి విఐపి బ్రేక్ దర్శనాలతోబాటు ఆర్జితసేవల దర్శన టిక్కెట్ల జారీకి ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలు తిరిగి పునరుద్ధరిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ పునరుద్ధరణ రేపటినుండి (ఈనెల 15వతేదీ) అమలులోకి వస్తుండగా భక్తులకు దర్శనాలు 16వతేదీ శుక్రవారం నుండి పున:ప్రారంభమవుతాయని టిటిడి ప్రకటించింది. అయితే శుక్రవారం శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుకు అభిషేకసేవ నిర్వహించిన అనంతరం ఉదయం 8గంటలకు విఐపి బ్రేక్ దర్శనాలు అనుమతిస్తారు వారంలో గురువారం రోజుకూడా ఇదే సమయం అమలవుతుంది. మిగిలిన రోజుల్లో ఉదయం 5.30 గంటలనుండి 7.30గంటలలోపే విఐపి జనరల్ బ్రేక్ ముగించి ఆ తరువాత సామాన్యభక్తులను అనుమతిస్తారు. ఇక శ్రీవాణి బ్రేక్‌దర్శనాలు ఉదయం 10గంటలకు, దాతల దర్శనాలు ఉదయం 10.30గంటలకు, టిటిడి ఉద్యోగులు వారి కుటుంబసభ్యులు, విశ్రాంత ఉద్యోగులుకు ఉదయం 11గంటలకు బ్రేక్ దర్శనాలు అమలవుతాయి. ఈ నూతన దర్శనాల వేళలు ఈనెల 1వతేదీ నుండి అమల్లోకి

>>2


మంగళవారం కల్లి తండాలో మురళి నాయక్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న జగన్

# జవాన్ మురళీ నాయక్ కుటుంబానికి జగన్ 25 లక్షల సాయం

## యుద్ధవీరులకు రూ. 50 లక్షలు ఇవ్వడం వైసిపి ప్రారంభించినదే

## కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన మాజీ సిఎం

**చీఫ్మిజిగోరంట్ల మే 13 ప్రభాతవార్త:** పాకిస్తాన్‌పై చేపట్టిన సింధూర్ ఆపరేషన్‌లో దేశం ఒక వీరుణ్ణి కోల్పో యిందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. వీర జవాన్ మురళీనాయక్ కుటుంబానికి మాజీ సిఎం జగన్ పరామర్శ సందర్భంగా ఆసక్తికర ఘటన జరిగింది. జవాన్ ఫ్యామిలీకి రూ,50 లక్షలు ప్రకటించిన కూటమి ప్రభుత్వానికి ఆయన థాంక్స్ చెప్పారు. అమర వీరుల కుటుంబాలకు రూ,50 లక్షలు ఇచ్చే కార్యక్రమం వైఎస్సార్సీ ప్రభుత్వం మొదలుపెట్టిందన్నారు. దాన్ని కొనసాగిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తరఫున రూ.25 లక్షలు ప్రకటించిన ఆయన జవాన్ తల్లిదండ్రులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇండియా పాకిస్తాన్ యుద్ధంలో వీరమరణం పొందిన గోరంట్ల మండలంలోని కల్లి తండాకు చెందిన మురళి నాయక్ కుటుంబాన్ని పరామర్శించేందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బెంగళూరు విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గాన గోరంట్ల మండలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మండలములోని జాతీయ రహదారి పాలసముద్రం క్రాస్ వద్ద నుంచి కల్లి తాండ వరకు అడుగడుగునా జగన్మోహన్ రెడ్డికి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో గట్టి బందోబస్తు మధ్య కల్లి తండాకు చేరుకున్న జగన్మోహన్ రెడ్డి మురళి నాయక్ నివాసం ముందుకు చేరుకొని తల్లిదండ్రులను పరామర్శిస్తూ వీరమరణం పొందిన మురళి నాయక్ భౌతికంగా మనకు దూరమైన మా గుండెల్లో గూడు కట్టుకుని నిలిచిపోయాడని మీ కుటుంబానికి మేమంతా ఎల్లవేళలా అండగా ఉంటామని వారిలో మనోధైర్యాన్ని నింపారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యుద్ధంలో మృతి చెందిన వీర సైనికులకు 50 లక్షల సాయం చేయాలనే ఆలోచన మా ప్రభుత్వ హయాం నుంచి పుట్టిందని ప్రస్తుత ప్రభుత్వం సైతం ఆ సంస్కృతిని

>>2



# ఈతకు వెళ్లి ఐదుగురు చిన్నారుల గల్లంతు

## కడపజిల్లా మల్లేపల్లిలో విషాదం

**రాజంపేట అర్బన్, మే13, ప్రభాతవార్త:** వేసవి సెలవులను ఎంజాయ్ చేసేందుకు వచ్చిన ఐదుగురు చిన్నారులు ఓ చెరువులో గల్లంతైన విషాదకర సంఘటన కడప జిల్లా బ్రహ్మంగారి మఠం మండలం మల్లేపల్లి గ్రామంలో జరిగింది. మంగళవారం మధ్యాహ్నం జరిగిన ఈ సంఘటనతో గ్రామంలో విషాదం నెలకొంది. గల్లంతైన చిన్నారుల కోసం పెద్దఎత్తున గాలింపు జరుగుతోంది. గజఈతగాళ్లతో అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలాన్ని చేరుకొని గాలిస్తున్నారు. పోలీసులు ప్రత్యేక యంత్రాన్ని పిలిపించి గాలింపు కోసం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. వేసవి సెలవుల కోసం తమ అవ్వగారి ఊరైన మల్లేపల్లికి ఆళ్లగడ్డ మండలం బోధన గ్రామానికి చెందిన చరణ్, (15), పార్థు, (12), జమ్మలమడుగు మండలం ఉప్పలపాడు చెందిన హర్ష( 12), మల్లేపల్లికి చెందిన దీక్షిత్, (12) కాశి నాయన మండలం మల్లేరు కొట్టాల గ్రామానికి

>>2

# రాష్ట్రానికి 91 పెద్ద కంపెనీలు

## వేగవంతంగా యూనిట్ల స్థాపనకు యత్నాలు

## ఐటి, ఎలక్ట్రానిక్స్‌లో 5 లక్షల ఉద్యోగాలు లక్ష్యం

## నెలాఖరుకు 'మనమిత్ర' ద్వారా 400 రకాల సేవలు అందుబాటులోకి: మంత్రి లోకేష్


మంగళవారం ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల అధికారులతో సమీక్షలో మంత్రి నారా లోకేష్

**విజయవాడ,మే13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కొత్తగా తమ సంస్థలను ఏర్పాటుచేయడానికి ముందుకు వచ్చిన పెద్ద కంపెనీలకు అవసరమైన అనుమతులను త్వరితగతిన మంజూరుచేసేందుకు ప్రతికంపెనీకి ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల ఉన్నతాధికారులతో లోకేష్ సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... విశాఖ నగరాన్ని అత్యాధునిక సాంకేతికతల కేంద్రంగా, ఐటి హబ్ గా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ప్రణాళికలు రూపొందించాలని కోరారు. రాష్ట్రంలో యూనిట్ల స్థాపనకు ఆసక్తిచూపుతున్న కంపెనీల పెట్టుబడులు, ఉద్యోగాలపై మంత్రి సమీక్షిస్తూ ఇప్పటి

>>2

# రాష్ట్రంలో స్థానికేతర కోటా మనకే

## వృత్తివిద్య, ఇంజినీరింగ్, డిగ్రీ కోర్సులకు వర్తింపు

## కీలక ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**విజయవాడ,మే13,ప్రభాతవార్తప్రతినిధి:** వృత్తి విద్య, డిగ్రీ, ఇంజనీరింగ్ వంటి ఉన్నత విద్యాకోర్సుల్లో ప్రవేశాలకు ఇప్పటి వరకు అమలవుతున్న 15% స్థానికేతర (నాన్‌లోకల్), జనరల్ కోటా సీట్లను ఇక నుండి పూర్తిగా ఎపి వారికే కేటాయించనున్నారు. ఫలితంగా 2025-26 విద్యా సంవత్సరంలో స్థానికేతర కోటా 15% సీట్లనూ రాష్ట్ర విద్యార్థులే పొందనున్నారు. ఇప్పటి వరకు ఈ సీట్లలో తెలంగాణకు చెందిన వాటికి అవకాశం కల్పిస్తుండగా, ఇక నుండి ఈ సీట్లకు పోటీ పడటానికి తెలంగాణ. ఇతర రాష్ట్రాల వారికి అవకాశం ఉండదు. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తయిన నేపథ్యంలో ఉన్నత విద్య వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాలు, ఉమ్మడి ప్రవేశ పరీక్షల నిబంధనల్లో స్థానిక, స్థానికేతరను స్పష్టం చేస్తూ ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ సోమవారం వేర్వేరుగా మూడు ఉత్తర్వుల (జిఓ 20, 21, 22)ను జారీ చేశారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం అక్కడి వర్సిటీల్లోని 15% కోటాలో ఏపీ వారికి అవకాశం లేకుండా ఉత్తర్వులు ఇచ్చింది. ఇప్పుడు ఏపీ ప్రభుత్వం సైతం ఇక్కడి వర్సిటీల్లో

>>2

14-5pg2exHMNWJQE.qxd:14-5pg2exHMNWJQE.qxd 1/1/02 7:21 AM Page 1



# 1.34 లక్షల కోట్ల ఆదాయం లక్ష్యం

>> రాష్ట్రానికి మాత్రమే సొంతమని... దీనిని విక్రయించడం ద్వారా పెద్ద ఎత్తున ఆదాయం ఆర్జించవచ్చన్నారు. రాష్ట్రంలో ఎన్ని టన్నుల ఎర్రచందనం నిల్వలు ఉన్నాయి...వాటి విలువ ఎంత అనేదానిపై కమిటీ స్పష్టమైన నివేదిక ఇవ్వాలని చెప్పారు.

**29 శాతం అధికంగా ఆదాయార్జన లక్ష్యం**

వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, గనులు, అటవీ.. ఇలా అన్ని రకాల ఆదాయాలు కలిపి 202526 సంవత్సరానికి రాష్ట్ర సొంత ఆదాయం రూ.1,34,208 కోట్లు ఆర్జించాలని లక్ష్యం పెట్టుకున్నారు. ఇది గత ఏడాది కన్నా 29 శాతం అధికం. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి మే 11 వరకు వాణిజ్య పన్నులు, అటవీ ఆదాయంలో తగ్గుదల కనిపించగా, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ నుంచి అనూహ్యంగా ఆదాయం పెరిగింది. అటు, ఈ ఆర్థిక సంవత్సరం మే 11 వరకు కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆదాయం గతేడాది కన్నా 26 శాతం తగ్గింది. 202425లో ఇదే కాలానికి కేంద్రం నుంచి రూ.17,170 కోట్లు రాగా... ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.12,717 కోట్లు మాత్రమే వచ్చింది అని అధికారులు వివరించారు.

**కొత్త ఎక్సైజ్ పాలసీతో పెరిగిన ఆదాయం**

రాష్ట్రంలో కొత్తగా తీసుకువచ్చిన ఎక్సైజ్ పాలసీతో ఆదాయంలో వృద్ధి నమోదైంది. 2024-25లో రాష్ట్రానికి ఎక్సైజ్ ఆదాయం రూ.28,842 కోట్లు వచ్చింది. ఇది అంతకుముందు ఏడాది కన్నా 14.84 శాతం ఎక్కువ. అయితే దక్షిణాది రాష్ట్రాలైన తెలంగాణ, తమిళనాడు, కర్నాటకతో పోల్చుకుంటే ఎపిలో ఎక్సైజ్ ఆదాయం ఇప్పటికీ తక్కువగానే ఉంది. 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నెలలో రాష్ట్రానికి రూ.2,116 కోట్ల ఆదాయం రాగా, ఈ ఏడాది మొత్తం ఎక్సైజ్ ద్వారా రూ.33,882 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నట్లు అధికారులు వివరించారు.

**హైదరాబాద్ లేని లోటు పూడ్చుకోవాలి**

తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ నుంచే 75 శాతం ఆదాయం వస్తుందని.. మనకు అటువంటి అవకాశం లేనందున ఆదాయం పెంచుకునే మార్గాలను అన్వేషించాలని సిఎం చంద్రబాబు అన్నారు. ఏడాది కాలంలో తీసుకువచ్చిన పాలసీలను పటిష్టంగా అమలు చేయడం ద్వారా రాష్ట్ర ఆదాయం పెరిగేలా చూడాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం సొంత ఆదాయ వనరులు పెంచుకుని తన కాళ్లపై తాను నిలబడాల్సిన అవసరం ఉందని...అప్పుడే అభివృద్ధి, సంక్షేమ పథకాలకు విరివిగా నిధులు ఖర్చు చేయగలం అని సిఎం అన్నారు. కేంద్ర సాయం, అప్పులుఅనేది ప్రాథమికశలో నిలబడేందుకు మాత్రమే ఉపయోగపడతాయని.. మంచి పనితీరు ద్వారా ఆయాశాఖల్లో ఆదాయం పెరిగే ప్రణాళికలు అమలు చేయాలని సిఎం అధికారులకు స్పష్టం చేశారు. ఒకటి రెండు శాఖలు ఏడాది కాలంలో అనుకున్నంత పురోగతి సాధించలేదని.. ఆయా శాఖల పనితీరు మెరుపడాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి తెలిపారు.



మంగళవారం న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్‌తో భేటీ అయిన రక్షణ దళాధిపతి జనరల్ అనిల్ చౌహాన్

## బాలాజీ గోవిందప్ప అరెస్టు

>> ముగ్గురు తరచూ హైదరాబాద్ తాడేపల్లిలో మద్యం సరఫరా కంపెనీలు,డిస్టలరీల యజమానులతో సమావేశమయ్యేవారు అని సిట్ ఇప్పటికే తేల్చింది. మద్యం ముడుపుల సొమ్మును రాజ్ కెసిరెడ్డి వీరికి చేరవేస్తే,వీరు దాన్ని జగన్‌కు అందచేసేవారని ఇప్పటివరకూ అరెస్టైన నిందితులకు సంబంధించిన రిమాండ్ రిపోర్ట్‌ల్లో ప్రస్తావించింది. ఈ నేపథ్యంలో మైసూరులో బాలాజీ గోవిందప్పను సిట్ అరెస్ట్ చేసింది.

## ఎంపి మిధున్ రెడ్డికి సుప్రీంలో చుక్కెదురు

**విజయవాడ,మే13,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. ముందస్తు బెయిల్ కోసం ఏపీ హైకోర్టునే ఆశ్రయించాలని సుప్రీం కోర్టు ఆయనకు స్పష్టం చేసింది. గతంలో ముందస్తు బెయిల్ నిరాకరిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు పక్కన పెట్టింది. అప్పటికే మద్యం కేసులో మిధున్ రెడ్డిని నిందితుడిగా చేర్చకపోవడం, అరెస్ట్ చేసే ఉద్దేశం లేదని ఏపీ ప్రభుత్వం చెప్పిన క్రమంలో ముందస్తు బెయిల్ పిటీషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.

ప్రస్తుతం మిధున్ రెడ్డిని నిందితుడిగా చేర్చిన నేపథ్యంలో మెరిట్స్ ఆధారంగా మళ్లీ తాజాగా వాదనలు విని ముందస్తుబెయిల్‌పై నిర్ణయాన్ని వెల్లడించాలని హైకోర్టుకు సుప్రీం కోర్టు సూచించింది.

# రాష్ట్రంలో స్థానికేతర కోటా మనకే

>> తెలంగాణ వారికి అవకాశం లేకుండా ఉత్తర్వులు జారీ చేసింది. కన్వీనర్ కోటా సీట్లు 70%లో 85% సీట్లను స్థానికులకు కేటాయిస్తారు. స్థానికత ఏపీలో రెండు రీజియన్‌లుగా ఉంటుంది. ఆంధ్ర విశ్వవిద్యాలయం,శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం రీజియన్‌లుగా దీన్ని నిర్ణయిస్తారు. ఉమ్మడి ఏపీ,విభజన అనంతరం 10 ఏళ్ళ పాటు ఆంధ్ర శ్రీ వెంకటేశ్వర,ఉస్మానియా రీజియన్లుగా సీట్ల భర్తీ చేపట్టగా..ఇప్పుడు ఉస్మానియా రీజియన్‌ను తొలగించారు. ఇక నుండి ఆంధ్ర,శ్రీవెంకటేశ్వర రీజియన్‌ల వారీగా మాత్రమే ఓట్లను భర్తీ చేయనున్నారు. ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా,గుంటూఉ,ప్రకాశం జిల్లాలు,ఆంధ్ర రీజియన్(ఏయూ) పరిధిలో ఉంటాయి. ఇక్కడి విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులను ఏయూ రీజియన్‌కు లోకల్‌గా పరిగణిస్తారు.

స్థానికేతర కోటాకు అర్హులను గుర్తించారు.స్థానికేతర జనరల్‌కోటా 15% సీట్ల కేటాయింపునకు కొన్ని నిబంధనలు విధించారు. అవి ఇలా ఉన్నాయి.ఆంధ్ర వర్సిటీ రీజియన్ అభ్యర్థులు,శ్రీ వెంకటేశ్వర రీజియన్‌లో 15% సీట్లకు పోటీ పడొచ్చు. అలాగే శ్రీ వెంకటేశ్వర రీజియన్ విద్యార్థులు,ఆంధ్ర రీజియన్‌లో 15% స్థానికేతర సీట్లకు అర్హులవుతారు.ఉద్యోగ,ఉపాధి కారణాల రీత్యా తల్లిదండ్రులు ఇతర రాష్ట్రాల్లో ఉంటున్నా...ఇద్దరిలో ఎవరైనా ఒకరు గతంలో పదేళ్ళ పాటు నివసించిన వారై ఉంటే వారి పిల్లలు పోటీ పడొచ్చు.అభ్యర్థి ఏపీలో కనీసం 10 ఏళ్ళు నివసించి ఉండాలి. రాష్ట్రం బయట చదువుతున్న కాలాన్ని మినహాయించిన తర్వాత పదేళ్లు ఎపిలో ఉండి ఉండాలి. ఎపిలో రాష్ట్ర ప్రభుత్వ,కేంద్ర ప్రభుత్వ,పబ్లిక్ సెక్టార్ కార్పొరేషన్లు,స్థానిక సంస్థలు, విశ్వవిద్యాలయాలు, ఇతర అనుబంధ సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగుల పిల్లలు ఏ రాష్ట్రానికి చెందిన వారైన సరే ఈ సీట్లు పొందేందుకు అర్హులు.రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల జీవిత భాగస్వాములు కూడ అర్హులు.అంటే ఇతర రాష్ట్రాల వారు ఇక్కడ ఉద్యోగిగా ఉంటే వారి భాగస్వామి(భార్య లేదా భర్త)అర్హుడు.స్థానికత ఇలా నిర్ణయిస్తారు.అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సులకు గతంలో మాదిరిగానే రీజియన్‌ల వారీగా ఆరు నుండి ఇంటర్మీడియట్ చదువును ప్రామాణికంగా తీసుకుంటారు. ఉదాహరణకు బీటెక్,బీఫార్మసీ,బీఎస్సీ తదితర కోర్సులకు మొదట తొమ్మిదో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు వరుసగా నాలుగేళ్ల చదువును చూస్తారు.9 నుండి ఇంటర్మీడియట్ వరకు వరుసగా నాలుగేళ్ళు ఆయా రీజియన్‌లో చదవకపోయినా ఏడేళ్ళలో నాలుగు చదివి ఉండాలి. ఏడేళ్ళ కాలంలో ఎక్కువ కాలం చదివిన ప్రాంతాన్ని స్థానికతగా తీసుకుంటారు.ఒకవేళ స్థానిక ప్రాంతంలో ఏ విద్యా సంస్థల్లోనూ నాలుగేళ్ళు చదవకపోయినా...అభ్యర్థి హాజరయ్యే అర్హత పరీక్షకు ముందు నాలుగేళ్ళు ఏ ప్రాంతంలో నివాసం ఉంటే దాన్ని స్థానికతగా పరిగణిస్తారు.రెండు లేదా అంతకంటే ఎక్కువ ప్రాంతాల్లో చదివిన కాలం సమానంగా ఉంటే చివరగా చదివిన ప్రాంతాన్ని స్థానికంగా తీసుకుంటారు.రాష్ట్రంలో ఏడేళ్లు ఏ విద్యాసంస్థల్లో చదవకపోయినా...అర్హత పరీక్ష రాయకముందు నుండి ఏడేళ్ళు ఏపీలో నివసించి ఇంటే స్థానిక అభ్యర్థులుగా లెక్కిస్తారు. ఏపీలో ఈ ఏడేళ్లలో ఎక్కడైతే ఎక్కువ కాలం నివసించి ఉంటారో అక్కడ స్థానికులుగా పరిగణలోకి వస్తారు.

# తిరుగులేని సైనిక సత్తా

>> కుల పరాక్రమంతో ఆపరేషన్ సిందూర్ నినాదం ప్రపంచమంతా మార్మోగుతోందని ఆయన తెలిపారు. మన సైన్యం చేపట్టిన ఈ పరాక్రమం భారత్ శక్తిసామర్థ్యాలకు ప్రతీక అన్నారు. ఈ పరాక్రమం.. త్రివిధ దళాల త్రివేణీ సంగమమని ఆయన వ్యాఖ్యానించారు. పాకిస్థాన్‌కు భారత వాయుసేన తన సత్తా చాటిందంటూ సైనికులను అభినందించారు. యుద్ధ క్షేత్రంలోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశామని ఈ జయ జయ ద్వానాలు ప్రపంచమంతా విన్నదని ఆయన గుర్తు చేశారు. భారత్ మాతాకీ జై అనేది ప్రతీ పౌరుడి నినాదమని ప్రధాని మోడీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అణు బాంబు హెచ్చరికలను సైతం చిత్తు చేశామని చెప్పారు. దేశంలోని ప్రతీ పౌరుడూ గర్వపడేలా మీరు చేశారంటూ సైనికులను ఈ సందర్భంగా ప్రధాని మోడీ అభినందించారు. మీరందరూ చరిత్ర సృష్టించారంటూ సైనికులను ఆయన వెన్ను తట్టి ప్రోత్సహించారు. మీ కోసమే నేను ఇక్కడికి వచ్చానని చెప్పారు. వీరులను చూసినప్పుడు జీవితం ధన్యమవుతోందని ప్రధాని మోడీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. మన అక్కాచెల్లెళ్ల నుదుటి సిందూరం తుడిచినవాడి నట్టింట్లోకి వెళ్లి నాశనం చేశామని ప్రధాని మోడీ తెలిపారు. మీరు గురిచూసిన కొట్టిన దెబ్బ శత్రు స్థావరాలు మట్టిలో కలిసిపోయాయన్నారు. భారత త్రివిధ దళాలు పాక్ సైన్యాన్ని మట్టి కరిపించాయని చెప్పారు. పాక్ సైన్యానికి స్పష్టమైన సందేశం ఇచ్చామన్నారు. పాక్‌లో ఎక్కడైనా ప్రశాంతంగా శ్వాస తీసుకునే అవకాశం లేకుండా చేశామని వివరించారు. మన డ్రోన్లు, మిస్సైల్స్ పాక్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి విధ్వంసం సృష్టించాయని తెలిపారు. ఇంకా చెప్పాలంటే.. పాక్ సైన్యానికి నిద్ర లేని పరిస్థితి సృష్టించామన్నారు. పాక్ భూభాగంలో ఏ స్థావరాన్ని అయినా గురి చూసి కొట్టగలమని నిరూపించామని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ భారత్ ఆత్మ విశ్వాసాన్ని కొత్త ప్రమాణాలు లిఖించిందని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. ఇక మన స్థావరాలపై దాడి చేసేందుకు పాక్ ఎంతో ప్రయత్నించిందన్నారు. కానీ పాక్ విమానాలు, మిస్సైల్స్.. మన ముందు చిత్తైపోయాయన్నారు. భారత లక్ష్మ ణ రేఖ ఇప్పుడు ఎంతో సురక్షితమని పేర్కొన్నారు. మళ్లీ దాడి చేస్తే భారత్ గట్టిగా జవాబిస్తుందని ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. న్యూక్లియర్ బ్లాక్‌మెయిల్‌ను భారత్ ఏ మాత్రం ఉపేక్షించదని స్పష్టం చెప్పారు. ఉగ్రవాదులు..వారి వెనుకున్నవారిని భారత్ వేర్వేరుగా చూడదని ఆయన కుండ బద్దలు కొట్టారు. కేవలం 15 నిమిషాల్లో సరిహద్దుల ఆవల శక్తులను భగ్నం చేశామని చెప్పారు. ఇదంతా ప్రొఫెషనల్ సామర్థ్యంతోనే సాధ్యమైందని ప్రధాని మోడీ తెలిపారు. భారత్ సైన్యం దాడితో శత్రువు డీలా పడిపోయిందన్నారు. ఎప్పుడు దాడి జరిగిందో కూడా కనిపెట్టలేక పోయిందని ప్రధాని మోడీ చెప్పారు. ఎంతో కచ్చితత్వంతో ఎంతో నైపుణ్యంతో చేసిన దాడి ఇదని ఆయన గుర్తు చేశారు. పౌర విమానాలను అడ్డు పెట్టుకుని పాక్ కుయుక్తులు పన్నిందని ప్రధాని మోడీ చెప్పారు. అంతకుముందు ఆదంపూర్ ఎయిర్‌బేస్‌లో మోహరించిన ఎస్400 గగనతల రక్షణ వ్యవస్థ ముందు నిలబడి సెల్యూట్ చేశారు ప్రధాని మోదీ. ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న వాయుసేన సిబ్బందితో ముచ్చటించిన వారిని అభినందించారు. దాదాపు గంటన్నరకుపైగా వైమానిక కేంద్రంలో గడిపిన ప్రధాని మోదీ, ఆపరేషన్ సిందూర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. తర్వాత వైమానిక దళ సిబ్బందితో కలిసి పెద్దపెట్టున భారత్ మాతాకీ జై, జై జవాన్ నినాదాలు చేశారు.

# రాష్ట్రానికి 91 పెద్ద కంపెనీలు

>> వరకు 91 ఐటి, ఎలక్ట్రానిక్స్ కంపెనీలు రూ.91,839 కోట్ల పెట్టుబడులు, 1,41,407 ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకు వచ్చాయి, వాటికి త్వరితగతిన అనుమతులు మంజూరుచేయాలి, సాధ్యమైనంత త్వరగా కంపెనీలు ఏర్పాటుచేసేలా సంబంధిత కంపెనీల ప్రతినిధులతో సంప్రదింపులు జరపాలి. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో ఐటి, ఎలక్ట్రానిక్స్ ఉద్యోగాలు కీలకపాత్ర పోషిస్తాయి, రాబోయే అయిదేళ్లలో ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని లోకేష్ అన్నారు. ఐటి కంపెనీలకు చెల్లించాల్సిన ప్రోత్సాహక బకాయిలను వెంటనే చెల్లించండి. రాష్ట్రవ్యాప్తంగా వీడియో కాన్ఫరెన్స్ ఎక్విప్‌మెంట్‌ను ఆధునీకరించండి. రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ ఏర్పాట్లను వేగవంతం చేయండి.ప్రభుత్వానికి సంబంధించిన పౌరసేవలన్నీ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందుబాటులో ఉంచాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. ప్రస్తుతం 317రకాల సేవలు మనమిత్ర యాప్‌లో అందుబాటులో ఉన్నాయి. నెలాఖరుకు 400రకాల సేవలకు విస్తరించాలి. రెవిన్యూశాఖతో పాటు వివిధరకాల సేవల సమయాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలి. ప్రతి సర్టిఫికెట్ బ్లాక్ చెయిన్, క్యూఆర్ కోడ్‌తో నిర్ధారించుకునేలా టెక్నాలజీతో అనుసంధానం చేయాలి. మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలు, పంచాయితీల్లో పన్నుల బకాయిల వివరాలు వాట్సాప్‌లోవచ్చేలా ఏర్పాట్లుచేయాలి, బకాయిలకు సంబంధించి ఎప్పటికప్పుడు అలర్ట్ మెసేజ్‌లు పంపేలా చూడాలి. ఆర్‌టిజిఎస్‌కు సంబంధించి డేటా పాయింట్లు, కెపిఐలను ఇంటిగ్రేట్ చేయాలి. భారత ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాధాన్య పథకాలనకు సంబంధించి రియల్ టైమ్ సమాచారాన్ని ఆర్‌టిజిఎస్‌లో పొందుపర్చాలి. సచివాలయం నుంచి గ్రామస్థాయి కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్‌ను అనుసంధానం చేయాలి. తుపానులు, వరదలు, పిడుగులు పడటం వంటి వాతావరణ సమాచారాన్ని రియల్ టైమ్‌లో అందించేలా చర్యలు తీసుకోవాలి. జూన్ 9,10 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే ఈగవర్నెన్స్ జాతీయ సదస్సుకు విస్తృత ఏర్పాట్లు చేయండి. వివిధ శాఖలకు సంబంధించి సమాచారాన్ని అంతంటినీ ఏకీకృతం చేసి ఒక వెబ్ సైట్‌లో పొందుపర్చి ఎఐ ఎనేబుల్ చేసేలా చర్యలు తీసుకోవాలి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను మరింత సరళతరం చేసేలా చర్యలు చేపట్టాలి. వివిధ రకాల చిరు వ్యాపారాలు, చిన్న పరిశ్రమలకు సంబంధించి సింగిల్ సర్టిఫికేషన్ ఉండేలా క్యూఆర్ కోడ్, బ్లాక్ చెయిన్ టెక్నాలజీ అనుసంధానించాలి. ప్రభుత్వానికి సంబంధించి అన్నిరకాల జిఓలు, యాప్ లను సింగిల్ ప్లాట్ ఫాంపైకి తెచ్చి ఒకే వెబ్ సైట్‌లో అందుబాటులోకి తేవాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటి అండ్ సి సెక్రటరీ కాటంనేని భాస్కర్, స్పెషల్ సెక్రటరీ బి.సుందర్, ఎకనమిక్ దెవలప్ మెంట్ బోర్డు సిఇఒ సాయికాంత్ వర్మ, ఎపి టెక్నాలజీ సర్వీసెస్ ఎండి సూర్యతేజ్, ఆర్ టిజిఎస్ సిఇఒ ప్రకార్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

## వల్లభనేనికి బెయిలు మంజూరు

**విజయవాడ,మే13,ప్రభాతవార్తప్రతినిధి:** గన్నవరం టిడిపి కార్యాలయంపై దాడి వ్యవహారంలో కీలక సాక్షి సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో మాజీ ఎమ్మెల్యే, వైకాంగ్రెస్ పార్టీ నేత వల్లభనేని వంశీని మంగళవారం పోలీసులు ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక కోర్టులో హాజరు పరిచారు. ఆయనకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది.ఈ సందర్భంగా తనకు అనారోగ్యంగా ఉందని కోర్టుకు వల్లభనేని వంశీ తెలియజేశారు. తాను మాట్లాడేందుకు ఊపిరి తీసుకోవడానికి కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నానని కోర్టుకు ఆయన వివరించారు.

ఈ నేపథ్యంలో వల్లభనేని వంశీని ఆసుపత్రికి తీసుకు వెళ్లి వైద్య చికిత్స అందించాలని పోలీసులను కోర్టు ఆదేశించింది. అలాగే వల్లభనేని వంశీ ఆరోగ్య పరిస్థితిపై మెమో దాఖలు చేయాలని అతడి తరపు న్యాయవాదిని ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక కోర్టు ఆదేశించింది.

## చిన్నారుల గల్లంతు

>> చెందిన తరుణ్ యాదవ్ (10) ఐదు మంది మల్లేపల్లి చెరువులో ఈతకు దిగారు. వెళ్లిన ఐదు మంది చెరువులో గల్లంతయ్యారు. దీంతో ఈ విషయం బయటికి రాలేదు. చెరువులోకి దిగిన పిల్లల బట్టలు, చెప్పులు చెరువు ఒడ్డునఉన్న విషయాన్ని చూసిన కొందరు పిల్లలు ఏమయ్యారు అని ఆందోళనతో గ్రామంలోకి వెళ్లి చెప్పిన వెంటనే చిన్నారుల కుటుంబ సభ్యులు బంధువులు పెద్ద ఎత్తున చెరువు వద్దకు తరలివచ్చారు. దీంతో గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామం మొత్తం మల్లెపల్లి చెరువు వద్దకు తరలివచ్చింది. చిన్నారుల ఆచూకీకోసం తల్లిదండ్రులు, బంధువులు కన్నీటి పర్యంతమవుతున్నారు. బ్రహ్మంగారిమఠం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బాలికల హవా

>> బాలికలు పాసైనట్లు వెల్లడించారు. ఇది అబ్బాయిల కంటే 5.94 శాతం ఎక్కువ కావడం గమనార్హం. గతేడాదితో పోలిస్తే 0.41 శాతం ఎక్కువ మంది పాసైనట్లు బోర్డు వెల్లడించింది. విజయవాడ రీజియన్‌లో అత్యధికంగా 99.60 శాతం ఉత్తీర్ణత సాధించారు. తిరువనంతపురంలో 99.32, చెన్నైలో 97.39 శాతం మంది విద్యార్థులు పాసయ్యారు. బెంగళూరులో 95.95, ఢిల్లీ వెస్ట్‌లో 95.37, ఢిల్లీ ఈస్ట్‌లో 95.06 శాతం, ప్రయాగ్‌రాజ్‌లో అత్యల్పంగా 79.53 శాతం మంది ఉత్తీర్ణులైనట్లు పేర్కొంది. ఫలితాలను సంబంధిత వెబ్ సైట్‌లో చూసుకునే అవకాశం కల్పించారు. సిబిఎస్ఇ 10, 12 తరగతుల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభినందనలు తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదల, శ్రమకు ఈ ఫలితాలే నిదర్శనమని చెప్పారు. ఇందులో తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఉన్నత లక్ష్యాలను ఛేదించాలని ఆకాంక్షించారు.

## వారం - వర్జ్యం

తేది : 14-05-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
విదియ రా.2.27
అనూరాధ ఉ.11.45
వర్జ్యం సా.5.54-7.39
దు.ఉ.11.39-12.31
శుభసమయం : ఉ.9.10-9.40, 2)సా.4.20-5.10
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన పనులు సజావుగా సాగుతాయి. ఆత్మీయుల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**వృషభం :** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. విందు, వినోదాలలో పాల్గొంటారు. వాహన సౌఖ్యం.

**మిథునం:** వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగాలలో ఇబ్బందులు తొలగుతాయి. వస్తు, వస్త్రాల కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం:** ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు వద్దు. ఋణబాధలు ఎదురై చికాకులు పెడతాయి. బంధువుల కలయిక.

**సింహం:** గృహ నిర్మాణ ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**కన్య :** వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఉద్యోగాలలో ఒత్తిడులు ఎదురైనా అధిగమిస్తారు.

**తుల :** వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**వృశ్చికం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఉద్యోగాలలో అసంతృప్తి పెరుగుతుంది.

**ధనుస్సు:** కుటుంబంలో ఏర్పడే సమస్యలు కొంతవరకు తీరుతాయి. వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**మకరం:** కొత్త పనులకు శ్రీకారం చుట్టి సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది, వస్తు సేకరణ.

**కుంభం:** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. వ్యాపారాలలో ఆటుపోటులు తొలగుతాయి.

**మీనం :** మిత్రులను కలిసి ఆనందంగా గడుపు తారు. గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



మంగళవారం హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌ను సత్కరిస్తున్న సిఎం చంద్రబాబు

# హైకోర్టు చీఫ్ జస్టిస్‌తో సిఎం చంద్రబాబు భేటీ

**విజయవాడ,మే13,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌ను ఆయన నివాసంలో మంగళవారం రాత్రి మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిసారు.జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌ను చంద్రబాబు ప్రభుత్వం తరపున సత్కరించారు.ఆయనకు పుష్పగుచ్చాన్ని,మిఠాయిని అందించారు.కొద్ది సేపు ఇరువురు మధ్య భేటీ జరిగింది.నూతన రాజధాని నిర్మాణంలో భాగం బహుళ అంతస్తుల హైకోర్టు భవనాలు,న్యాయమూర్తులు,న్యాయవాదులకు సంఘటిత ప్రాంగణ గృహాలు తదితరంశాలపై ప్రస్తావన వచ్చినట్లు సమాచారం.ఆపరేషన్ సింధూర నేపథ్యంలో రాష్ట్రంలో తీర, కీలక ప్రాంతాల్లో తీసుకున్న చర్యలను గురించి చంద్రబాబు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌కు వివరించారంటున్నారు.వివిధ ఇష్టాగోష్టి అంశాలు వీరి భేటీలో చోటు చేసుకుంటున్నాయంటున్నారు.

## రైళ్ల నిర్వహణలో భద్రతా ప్రమాణాలు పాటించాల్సిందే

### రైల్వే భద్రతా సమీక్షా సమావేశంలో జిఎం జైన్

**గుంతకల్లు రైల్వే,మే 13,ప్రభాతవార్త:** రానున్న వర్షాకాలంలో రైళ్ల నిర్వహణలో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ఉద్ఘాటించారు. రైలు నిర్వహణలో, భద్రతలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో రైలు కార్యకలాపాల నిర్వహణపై భద్రత కోసం తీసుకోవలసిన చర్యలపై సమగ్రంగా చర్చించారు. అదనపు జిఎం నీరజ్ అగ్రవాల్ వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులతో పాటు సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్ డివిజన్‌లకు చెందిన డిఆర్‌ఎంలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైళ్ల నిర్వహణ సజావుగా సాగేందుకు ఎప్పటికప్పుడు జారీ చేసిన రైల్వే బోర్డు మార్గదర్శకాల మేరకు భద్రతా నియమాలు, విధానాలను కచ్చితంగా పాటించాలని ఆయన ఆదేశించారు. రైలు కార్యకలాపాలలో భద్రతను నిర్ధారించడంపై కూడా ఆయన నొక్కి చెప్పారు. ఎటువంటి సత్వర పద్ధతులను అనుసరించవద్దని ఆదేశించారు. విధినిర్వహణలో ఎలాంటి చిన్న పొరపాట్లు కూడా తలెత్తకుండా నిత్యం అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో రానున్న వర్షాకాలం నేపథ్యంలో రుతుపవనాలు ప్రభావితమయ్యే అవకాశం ఉన్న విభాగాలు,వంతెనలు,సొరంగాలు, వాటి నిర్వహణ స్థితిపై ప్రాథమిక దృష్టిని పెట్టారు. ట్రాక్‌లపై వరదలురాకుండ రైళ్లు సజావుగాతిరిగేలా సైడ్ వాటర్‌డ్రైయిన్‌లు, జలమార్గాలను శుభ్రపరచడం, నిర్వహణ చేయడం, ప్రత్యామ్నాయ జలమార్గాలను ఏర్పాటు చేయడం వంటి వాటిపై దృష్టి సారించి నిర్ధారించాలని ఆయన ఆదేశించారు.

పరికరాలు సురక్షితంగా పనిచేసే స్థితిని నిర్ధారించుకోవాలని, వర్షాకాలంలో తీసుకోవలసిన అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అగ్నిమాపక భద్రత, సిగ్నలింగ్ వ్యవస్థలకు సంబంధించి జోన్‌లో నిర్వహిస్తున్న వివిధ భద్రతా డ్రైవ్‌ల పురోగతిని కూడా సమీక్షించారు. జోన్ పరిధిలోని డివిజన్‌లలో లోకో పైలట్లు, ఎఎల్‌పిలు వారి కుటుంబ సభ్యుల కోసం చేపడుతున్న సమగ్ర కౌన్సిలింగ్ సెషన్‌ల స్థితిని కూడా ఆయన సమీక్షించారు.

# మళ్లీ సిఫార్సు లేఖలపై దర్శనాలు

>> వచ్చిన విషయం విదితమే. సరాసరి రోజువారీగా 2వేల వరకు బ్రేక్ దర్శనాలు టిక్కెట్లు జారీఅయ్యాయి. వేసవిసెలవులు ఆరంభంతో సామాన్యభక్తుల రద్దీ విపరీతంగా పెరగడంతో ముందస్తుగా ప్రస్తుత టిటిడి బోర్డు, టిటిడి ఉన్నతాధికారులు జులై 15వరకు పూర్తిగా సిఫార్సులేఖలపై విఐపి బ్రేక్‌దర్శనాలు, ఆర్జితసేవల టిక్కెట్లు జారీనిలుపుదల చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అయితే గత వారంరోజులుగా తిరుమలలో భక్తుల రద్దీ తగ్గుముఖం పట్టడం వెనుక కారణాలు ఏమైనా సిఫార్సులేఖలు రద్దుచేయడంతోనేననే భావన టిటిడి బోర్డు దృష్టికి చేరింది. దీంతో ప్రభుత్వం నుండి,దేవాదాయశాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి కూడా విఐపి బ్రేక్ దర్శనాలు పునరుద్ధరించాలని టిటిడి అధికారులకు ఆదేశాలిచ్చారు. దీంతో చేసేదిలేక టిటిడి అధికారులు కూడా రేపటి నుండి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సులేఖలు అనుమతించి ,వాటికి విఐపి బ్రేక్ దర్శనాలతోబాటు 300 రూపాయలు ఎస్ఇడి దర్శనాలు,కల్యాణోత్సవం టిక్కెట్లు జారీచేయనున్నారు.

**టిటిడి బోర్డు అత్యుత్సాహమేనా!:**

ఆపదమొక్కులవాడు..అనాథరక్షకుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం ఏడాదంతా సాధారణ రోజుల్లోకూడా 90వేలమంది భక్తుల సంఖ్య తగ్గడంలేదు. ఇక వారాంతం శుక్ర,శని,ఆదివారాల్లో మూడు రోజులు లక్షమందివరకు చేరుకుంటారు. అలాంటిది ప్రతి ఏడాది దేశవ్యాప్తంగా ఏప్రిల్ 15నుండి జులై 15వరకు వేసవిసెలవులు రద్దీ ప్రభావం తిరుమలను తాకుతుంది. రోజుకు లక్షమందివరకు భక్తులు వస్తుంటారు. 50వేలమంది భక్తుల రద్దీ పెరిగితే క్యూలైన్లు ఆలయం వెలుపలకు చేరి కిలోమీటర్ల దూరం వెలుపలే కొనసాగుతాయి.

సామాన్యభక్తులు గంటలగంటలు నిరీక్షణ కనిపిస్తుంది. గతంలో వేసవిసెలవుల రద్దీతో వారాంతం శుక్ర,శని,ఆదివారాల రోజుల్లోమాత్రమే సిఫార్సులేఖలు రద్దుచేసేవారు. అయితే ఈ ఏడాది అందుకు భిన్నంగా టిటిడి బోర్డు నిర్ణయం తీసుకుంది. వేసవిసెలవుల్లో పూర్తిగా జులై 15వరకు సిఫార్సులేఖలు స్వీకరించరాదని, దర్శనాలు జారీ ఉండదని అత్యుత్సాహంతో ప్రకటించారు. అయితే మేనెల 1వతేదీ నుండి భారత్ , పాక్ మధ్య ఉద్రిక్తతలతో తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య క్రమేణా తగ్గింది. అంతేగాక సామాన్యభక్తులు తిరుపతిలోని ఆఫ్‌లైన్ కౌంటర్లలో జారీచేసే 20వేలవరకు టైమ్‌స్లాట్ టోకెన్లు అందుకుని అదే రోజు తిరుమలకు వస్తున్నారు. టిటిడి కూడా ఒకడుగు ముందుకేసి నిర్ధేశిత దర్శన సమయానికి క్యూలైన్లోకి చేరుకోవాలని ప్రకటించడం కూడా భక్తుల తగ్గుముఖం పట్టిందనేది టిటిడి వర్గాల అభిప్రాయం. మేనెల 1వతేదీ నుండి 13రోజులు తిరుమలకు చేరుకన్న భక్తుల సంఖ్యను గమనిస్తే సోమవారం రాత్రివరకు 8,69,784మంది భక్తులు అన్ని రకాల టిక్కెట్లతో దర్శనం చేసుకున్నారు. కానుకల ద్వారా హుండీకి 38.80కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. వేసవిసెలవుల్లో ఈ రద్దీ విపరీతంగా ఉంటుంది. మరీ భక్తుల రద్దీ తగ్గడంతో టిటిడి కూడా అనూహ్యంగా నిర్ణయం తీసుకుని రెండు తెలుగురాష్ట్రాలకు చెందిన ప్రజాప్రతినిధులు ఎంపిలు, ఎంఎల్‌సిలు, ఎంఎల్‌ఎల సిఫార్సులేఖలపై బ్రేక్ దర్శనాలు జారీ చేస్తామని ప్రకటించింది.

ఇదీ కొంతవరకు భక్తుల్లో ఆనందం కలిగించే విషయం. ఇదిలా ఉండగా ఇప్పుడు వెంకన్న దర్శనం కోసం తిరుమలకు వచ్చే భక్తులకు సకాలంలో, త్వరగా స్వామివారి దర్శనం కల్పించేందుకు టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. సుపథం ప్రవేశ మార్గం, ప్రత్యేక ప్రవేశ దర్శనాలు క్యూలైన్లు, టైమ్‌స్లాట్ ఎస్ఎస్‌డి, దివ్యదర్శనం క్యూలైన్లలో భక్తులను ఆయా సమయానికి అనుమతించాలనేది ఆలోచన చేస్తున్నారు. వీలైనంత వరకు క్యూలైన్లను నియంత్రించి భక్తులకు సంతోష,సాఫీగా దర్శనం చేయించాలనేది చూడనున్నారు.

# జగన్ 25 లక్షల సాయం

>> కొనసాగించడం అభినంద నీయమని రాష్ట్ర ప్రభుత్వాన్ని కొనియాడారు. ఆ కుటుంబానికి అండగా తమ వంతు బాధ్యతగా రూ, 25 లక్షల సాయాన్ని ప్రకటిస్తున్నామని ఆయన తెలిపారు.రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గోరంట్ల మండల పర్యటనకు వచ్చిన నేపథ్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తమ అభిమాన నేత జగన్మోహన్ రెడ్డిని చూసేందుకు ఎగబడ్డారు. జగన్ పర్యటనను పురస్కరించుకొని జిల్లా ఎస్పీ రత్న, పెనుగొండ డిఎస్పి నరసింగప్ప, గోరంట్ల సిఐ పోయే శేఖర్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీమంత్రి ఉషశ్రీ చరణ్, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యేలు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, చాంద్ బాషా, అనంత వెంకటరామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాసులు, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తదితర జిల్లా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చార్‌ధామ్ యాత్రలో మోసపోయిన తెలుగు టూరిస్టులు

**విజయవాడ,మే13,ప్రభాతవార్త ప్రతినిధి:** ఉత్తరాఖండ్ చార్‌ధామ్‌యాత్రలో తెలుగు టూరి స్టులు దారుణంగా మోసపోయారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కొంతమంది ప్రయాణికులను హెలికాప్టర్ టికెట్ బుకింగ్ పేరుతో మోసం చేశారు. ఒక్కొక్కరికి అదనంగా రూ.30 వేలు చెల్లించినప్పటికీ టికెట్ బుక్ అవ్వకపోవడంతో మోసపోయామని వారు గ్రహించారు.శ్రీకాకుళం జిల్లా పలాస మండలం కాశీబుగ్గకి చెందిన యాత్రికులు చార్‌ధామ్ యాత్రకు వెళ్లారు. యాత్రలో భాగంగా తొలుత గంగోత్రిని సందర్శించారు. తర్వాత యాత్రికులు కేదార్ లోయకు చేరుకున్నారు. ఒక్కొక్క టికెట్‌కు ముప్పై వేల రూపాయలు చెల్లించినప్పటికీ, వారికి హెలికాప్టర్ టికెట్లు లభించలేదు. దీంతో తాము మోసపోయామని గ్రహించిన భాధితులు, వారు నివాసం ఉంటున్న రత్నాకర్ గుప్తకాశీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం, తామంతా ఒక బృందంగా ఒక ట్రావెల్ ఏజెన్సీ ద్వారా ఉత్తరాఖండ్‌లోని చార్‌ధామ్ యాత్రకు బయలు దేరినట్లు చెప్పారు. ప్రయాణ ప్యాకేజీతో పాటు, కేదార్‌నాథ్,ధామ్‌కు హెలికాప్టర్ టికెట్ కోసం ఒక్కొక్కరికి 15,000 చొప్పున డబ్బు కూడా తీసుకున్నారని తెలిపారు.

# గత ఐదేళ్లలో ఇరిగేషన్ వ్యవస్థ అస్తవ్యస్తం

## మంత్రి నిమ్మల రామానాయుడు

**విజయవాడ,మే13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గత అయిదేళ్ళలో నిర్వహణ సరిగ్గా లేనందున ఇరిగేషన్ వ్యవస్థలో పలు సమస్యల తలెత్తాయని మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు.సాగునీటి వ్యవస్థలు పంట కాల్వల నిర్వాహణ నిర్లక్ష్యం చేసారన్నారు.రూ.వందల, వేల కోట్లు పెట్టి ప్రాజెక్టులు నిర్మిస్తే జగన్ ప్రభుత్వం సరైన మెయింటెనెన్స్ కూడా చేయకుండా గాలికి వదిలేసిందని ఆరోపించారు. మంగళవారం ఏపీ సచివాలయంలో ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మీడియాతో మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడారు. ఇరిగేషన్ పనుల నిర్వహణ, మరమ్మతుల కోసం సీఎం చంద్రబాబు రూ.344 కోట్లు నిధులు మంజూరు చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. గత జగన్ ప్రభుత్వం తప్పిదాలను తమ ప్రభుత్వం సరిచేసుకుంటూ, ఇరిగేషన్ రంగాన్ని



మంగళవారం సచివాలయంలో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు

గాడిలో పెడుతున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జూన్‌లో రూ.90 కోట్లతోనూ, సెప్టెంబర్‌లో అత్యవసర పనులకు గానూ రూ.326 కోట్లతో నిర్వహణ పనులు చేశామని అన్నారు. ఇరిగేషన్ అధికారులు కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు స్వీయ పర్యవేక్షణ చేస్తూ, మే చివరి నాటికి పనులు పూర్తి చేయాలని మంత్రి నిమ్మల రామా నాయుడు ఆదేశించారు.తూడు, గుర్రపుడెక్క, పూడికతీత వంటి అత్యవసర పనుల కోసం రూ.10లక్షలు దాటితే కాలయాపన చేయకుండా 7 రోజుల్లోనే పనులు పూర్తయ్యేలా షార్ట్ టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించారు. రూ.10లక్షల్లోపు ఉన్న పనులను, సాగు నీటి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టాలని అన్నారు. గత ప్రభుత్వంలో కనీసం కాలువల్లో తట్టమట్టి కూడా తీయకపోగా, షట్టర్లు, డోర్లు, గేట్లకు మర మ్మతులు చేయకపోగా, గ్రీజు కూడా పెట్టలేదని మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# 2019-2022 బడ్జెట్‌పై అసెంబ్లీ అంచనాల కమిటీ సమీక్ష



ఎంఎల్‌ఏ వేగుళ్ళ జోగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన అంచనాల కమిటీ సమావేశ దృశ్యం

**విజయవాడ, మే13,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ అంచనాల కమిటీ అధ్యక్షులు మండపేట ఎంఎల్ఏ వేగుళ్ళ జోగేశ్వరరావు అధ్యక్షతన గల ఎస్టిమేట్స్ కమిటీ మంగళవారం రాష్ట్ర అసెంబ్లీ భవనంలోని కమిటీ హాల్లో సమావేశమై 2019 నుండి 2022 వరకూ మూడేళ్ళ కాలంలో సాంఘిక,గిరిజన, మైనార్టీ సంక్షేమ శాఖలతోపాటు పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖలకు సంబంధించిన బడ్జెట్ అంచనాలపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించింది. తొలిరోజైన మంగళవారం ఉ.11గం.లకు సాంఘిక సంక్షేమశాఖ, మధ్యాహ్నం 2గం.లకు గిరిజన సంక్షేమశాఖ, 3.30.గం.లకు మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులతో సమావేశమై ఆయా శాఖలకు 2019-20,2020- 21,2021- 22 ఆర్థిక సంవత్సరాల్లో ఆయా శాఖలకు సంబంధించిన బడ్జెట్ అంచనాలపై సమీక్ష నిర్వహించారు. అలాగే 14వ తేదీ బుధవారం ఉ.11గం.లకు అసెంబ్లీ కమిటీ హాల్లో పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 2019-22 మూడేళ్ళ కాలంలో బడ్జెట్ అంచనాలపై అసెంబ్లీ అంచనాల కమిటీ అధ్యక్షులు వేగుళ్ళ జోగేశ్వరరావు అధ్యక్షతన గల కమిటీ సమీక్ష నిర్వహించనుంది.

ఈసమావేశంలో రాష్ట్ర అసెంబ్లీ అంచనాల కమిటీ సభ్యులు అఖిల ప్రియ, డా.పార్థసారధి, మద్దిపాటి వెంకటరాజు, నిమ్మక జయకృష్ణ, అసెంబ్లీ ఉప కార్యదర్శి రాజ్ కుమార్, సాంఘిక, గిరిజన, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు. మూడు వరుస ఆర్థిక సంవత్సరాల్లో బడ్జెట్ పరిధిలో ఆయా శాఖలకు కేటాయించిన నిధుల వ్యయం ఇతరం శాలపై అంచనాల కమిటీ చర్చిస్తుంది.

## హిందీ సలహాసంఘం సభ్యుడిగా ఆచార్య యార్లగడ్డ



**విజయవాడ, మే13,ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర వైద్య మంత్రిత్వ శాఖకు అనుబంధంగా ఉన్న హిందీ సలహా సంఘం పునర్నిర్మాణానికి సంబంధించి కీలక నియామకాలు చోటు చేసుకున్నాయి. పద్మభూషణ్ పురస్కార గ్రహీత, సాహిత్య విమర్శకుడు, ప్రఖ్యాత రచయిత ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఈ సంఘానికి సభ్యునిగా ఎంపిక య్యారు. ఆ సంఘంలో యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ సభ్యత్వం దక్షిణాది రాష్ట్రాల మేదస్సుకు వచ్చిన గౌరవమే కాక, భాషా సమరసతకు దోహదపడే శుభ సంకేతంగా భావించవచ్చునని భాషా పండితులు అభిప్రాయపడుతున్నారు. ఇందులో మొత్తం పదిహేడు మంది సభ్యులు ఉండగా, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాత్రమే దక్షిణ భార తదేశం నుండి ఎంపిక కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. భాషాభిన్నతలు గల దేశంలో దక్షిణాది రాష్ట్రాల హిందీ మద్దతుదారుల జ్ఞానం, అనుభవం కూడ కేంద్ర సంస్థల్లో ప్రతిబింబించాల్సిన అవసరం ఉంది. యార్లగడ్డ నియామకం ఈ కోణంలో ఎంతో ప్రాధాన్యత కల్గి ఉంది. ఈ నియామకం మూడేళ్ళ కాలానికి వర్తిస్తుంది. ఈ వ్యవధిలో హిందీ పరిపాలనా వ్యవస్థలలో సమగ్రత,ప్రాంతీయ భాషలతో మైత్రి, హిందీ కార్యక్రమాల్లో సమగ్ర వనరుల వినియోగానికి సంబంధించి యార్లగడ్డ సలహాలు దిశానిర్దేశకంగా పనిచేయనున్నాయి.

# పట్టణాభివృద్ధి ఇక వేగవంతం: హైరైజ్ బిల్డింగ్స్‌కు సత్వర అనుమతులు

**విజయవాడ,మే 13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పట్టణాభివృద్ధిని వేగవంతం చేయడంలో భాగంగా, పెద్దస్థాయి భవన నిర్మాణాలకు (హైరైజ్ బిల్డింగ్స్- 12 అంతస్తులు. అంతకంటే ఎక్కువ) అనుమతులను త్వరితగతిన ఇవ్వడాన్ని లక్ష్యంగా పెట్టుకుని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఇకపై ఇటువంటి భవన నిర్మాణాలకు అభివృద్ధి అనుమతులు ఇవ్వడానికి డైరెక్టరేట్ ఆఫ్ టౌన్,కంట్రీ ప్లానింగ్ (డిటీసీపీ) కార్యాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రత్యేక సెల్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనను డిటీసీపీ డైరెక్టర్ సమర్పించగా, దానిని పరిశీలించిన ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

అనుమతుల మంజూరుకు గరిష్టంగా72 గంటల (మూడు పని దినాలు)వ్య వధి విధిస్తూ సర్వీస్ లెవెల్ అగ్రిమెంట్ (ఎస్‌ఎల్‌ఏ )ఆధారంగా అనుమతులు మంజూరు చేయాలని నిర్ణయించింది.ఈ ప్రత్యేక సెల్ ఏర్పా టుతో అనేక నిర్మాణ ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ వేగంగా లభించే అవకాశం ఉంది. దీని వల్ల రాష్ట్రంలోని పట్టణాల్లో మౌలిక సదు పాయాల అభివృద్ధి మరింత ఊపందుకోనుంది. ఈ సందర్భంగా పురపాలక, పట్టణా భివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి సురేశ్ కుమార్ ఈ అంశం గురించి వివరిస్తూ పెద్దస్థాయి నిర్మాణాలకు త్వరి త అనుమతులు ఇవ్వడంవల్ల రాష్ట్ర అభివృద్ధి దిశగా మరింత వేగం వస్తుంది.

ప్రజలు, సంస్థలు అనుమతుల కోసం ఇబ్బందులు పడకుండా పారదర్శకమైన విధానం అమలులోకి వస్తోంది. ఇది రాష్ట్ర నిర్మాణ రంగ అభి వృద్ధిలో మైలు రాయిగా నిలుస్తుంది అని చెప్పారు.

# పర్యాటక సంస్థలకు ఇపిఎఫ్,ఇఎస్ఐ రాయితీ

## మూడేళ్ల దాకా యజమాని వాటా ప్రభుత్వమే భరిస్తుంది

**విజయవాడ,మే13,ప్రభాతవార్తప్రతినిధి:** పర్యాటక రంగంలో మరిన్ని పెట్టుబడులు ఆకర్షించే దిశగా కూటమి ప్రభుత్వం ఉపాధి ప్రోత్సాహక విధానాన్ని ప్రకటించింది. కనిష్టంగా కోటి పెట్టుబడి పెట్టే ప్రాజెక్టులను యూనిట్‌గా తీసుకొని ప్రోత్సాహకాలు అందించాలని నిర్ణయించింది. ముఖ్యంగా ఆయా సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు యజమాని (ఎంప్లాయర్) చెల్లించాల్సిన ఈపీఎఫ్, ఈఎస్ఐ వాటా మొత్తాలను మూడేళ్ళ వరకు ప్రభుత్వమే సమకూర్చనుంది. కొత్త పర్యాటక విధానం 2024-29కి అనుబంధంగా సోమవారం ఎంప్లాయిమెంట్ ఇన్సెంటివ్ పాలసీని ప్రకటించింది. పర్యాటక రంగానికి ఇప్పటికే పారిశ్రామిక హోదా కల్పించగా,పర్యాలకులను ఆకట్టుకునే వివిధ కార్యక్రమాలను మరింతగా ప్రోత్సహించాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించి పర్యాటకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఉత్తర్వులు జారీ చేశారు. యూనిట్ కనిష్ట పెట్టుబడి రూ. కోటి ఉండి, 25 మందికి ఉపాధి కల్పిస్తే ఈపీ ఎఫ్,ఈఎస్ఐలో యజమాని వాటి 100%, 15-24 మంది ఉంటే 75%,10-14 మంది ఉద్యోగులుంటే 50%,మేర ప్రోత్సా హకంగా మూడేళ్ళపాటు చెల్లించనున్నారు. ఇందుకోసం ఆయా ప్రాజెక్టుల కార్యకలాపాలు నిర్దేశించిన గడువులోగా ప్రారంభమై ఉండాలి. ఉద్యోగులు కంపెనీ పేరోల్‌లో విధిగా ఉండాలి. ముఖ్యంగా సాహస కార్యకలాపాలు(అడ్వంచర్, రెస్టారెంట్/ఫ్లోటింగ్ రెస్టారెంట్, మీటింగ్, కాన్ఫరెన్స్ , ఎగ్జిబిషన్లు(ఎంఐసీఈ),వినోద ఉద్యానవనాలు (అమ్యూజ్ మెంటు పార్కులు), పర్యావరణ, పర్యాటక(ఎకో-టూరిజం),లాడ్జిలు,హౌస్‌బోట్లు, కల్చరల్,హెరిటేజ్ కార్యకలాపాలకుఈరాయితీలు వర్తించనున్నాయి.

## ఎపి ఎయిమ్స్‌లో రోబోటిక్ సర్జరీలు

**విజయవాడ,మే13,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ రాజధాని ప్రాంత ఎయిమ్స్‌లో ఉన్న విభాగాలతో పాటు తాజాగా గుండె శస్త్రచికిత్స విభాగాన్ని ప్రారంభించినట్లు ఎయిమ్స్ డైరెక్టర్ అహంథెం సాంతాసింగ్ తెలిపారు. ఇందులో గుండెకు సంబంధించిన అన్ని పరీక్షల నిర్వహణకు అవసరమైన పరికరాలు సమకూరినట్లు తెలిపారు. ఇటీవల ఓపెన్ హార్ట్ సర్జరీని కూడ నిర్వహించామని, రోబోటిక్ సర్జరీలను ప్రారంభించామని వెల్లడించారు. ప్రపంచ నర్సింగ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎయిమ్స్‌లో నర్సింగ్ కళాశాల విద్యార్థులు నిర్వహించిన వాక్‌థాన్‌ను ఆయన ప్రారంభించారు. ఎయిమ్స్ నుండి మంగళగిరి అంబేద్కర్ విగ్రహం కూడలి వరకు ర్యాలీ సాగింది. కార్డియాక్ అరెస్ట్ సమయంలో అత్యవసరంగా నిర్వహించాల్సిన సీపీఆర్‌పై ఈ సందర్భంగా అవగాహన కల్పించారు.కంటింజెన్సీ ఆస్పత్రిగా ఎయిమ్స్ మంగళగిరిని తీర్చిదిద్దుతున్నారు.ముఖ్యమంత్రికి అత్యవసర వైద్యసేవల నిమిత్తం మంగళగిరిలోని ఎయిమ్స్‌ని కంటింజెన్సీ ఆస్పత్రిగా ప్రభుత్వం ఎంపిక చేసింది. ఇప్పటి వరకు మణిపాల్ ఆస్పత్రి ఒక్కటే కంటింజెన్సీ హాస్పటల్‌గా ఉంది.

# ఆర్డీటీపై నిర్ణయం మార్చుకోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలి: అఖిలపక్ష నేతలు

**విజయవాడ,మే13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా కుల, మతాలకు అతీతంగా ప్రజలకు సేవలందిస్తున్న రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్‌ను (ఆర్డీటీ) కాపాడుకోవాలని అఖిలపక్ష సమావేశం తీర్మానించింది. ప్రభుత్వానికి సమానంగా సేవలు అందిస్తున్న ఆర్డీటీ సంస్థకు నిధులు నిలిపేస్తూ తీసుకున్న నిర్ణయం సమంజసం కాదంటూ పలు రాజకీయ పక్షాల నేతలు అభిప్రాయపడ్డారు. విజయవాడ దాసరి భవన్‌లో జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో రూరల్ డెవలప్ మెంట్ ట్రస్టు పరిరక్షణపై అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి హాజరయ్యారు. ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలను అందించిందన్నారు. ఈ సంస్థ ప్రజలలో ఎంతో పేరును సంపాదించిందని స్పష్టం చేశారు.కరోనా సమయంలో ఆర్డీటీ ప్రజలకు విశేష సేవలు అందించిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు గుర్తు చేశారు. అలాంటి సంస్థకు మతం రంగు పులమడం సమంజసం కాదన్నారు. ఫారిన్ రెగ్యులేటరీ నిబంధనల వల్ల విదేశాల నుంచి వచ్చే నిధులు ఆగిపోయాయని అన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంపై అందరూ కలిసికట్టుగా ఒత్తిడి తేవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. నమ్మిన సిద్ధాంతాల కోసం ఆర్డీటీ సంస్థ పని చేస్తుందని, సంస్థ పూర్తిగా పారదర్శకంగా వ్యవహ రిస్తుందని అభిప్రాయపడ్డారు. ఆర్డీటీ ఎప్పుడూ పేరు, ప్రఖ్యాతల కోసం పాకులా డలేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. ఏ పార్టీకి మద్దతుగా ఇప్పటివరకు పని చేయలేదన్నారు. ఏ పార్టీ ఆదేశాలను తలకెక్కించుకోలేదని వారు పేర్కొన్నారు. కేవలం ప్రజల సంక్షేమం కోసమే ఆర్డీటీ కృషి చేసిందని వెల్లడించారు.

**నిబంధనలు ఎత్తివేయాలి:** అఖిలపక్ష నేతలు ముఖ్యమంత్రిని కలిసి, ఆర్డీటీపై నిబంధనలు ఎత్తివేసేలా చొరవ తీసుకోవాలని అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి సూచించారు. ఈ సంస్థ కుల, మతాలకు అతీతంగా పని చేస్తుందని స్పష్టం చేశారు.

# ఎంపిలు, ఎంఎల్‌ఎల ప్రోటోకాల్‌పై జాగ్రత్తలు వహించండి

## అధికారులు,జిల్లా యంత్రాంగానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు: శాసనసభాపతి లేఖపై స్పందన

**విజయవాడ,మే 13,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎంపీలు,ఎంఎల్ఏలు,ఎంఎల్‌సిలకు ప్రోటోకాల్,మర్యాదల విషయంలో ఎలాంటి లోటూ జరగడానికి వీల్లేదని రాష్ట్రస్థాయిల అధికారులు, జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీలు, ఎంఎల్ఏలు, ఎంఎల్‌సీలు, వీవీఐపీలు, విఐపీలకు ప్రోటోకాల్ విషయంలో పాటించాల్సిన నిబంధనలపై 2012లో జిఓ నెం.348 ద్వారా సాధారణ పరిపాలనా శాఖ జారీ చేసిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను మంత్రులు,రాష్ట్ర జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్ళడంతో ఎంఎల్ఏలు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవాలని శాసనసభాపతి సీహెచ్ అయ్యన్నపాత్రుడు మార్చి 26న ప్రభుత్వానికి ఒక లేఖ రాశారు. శాసనసభ్యులకు జిల్లా అధికారులు సమయం ఇవ్వడం లేదని ఆయన పేర్కొన్నారు. అధికారులను కలిసేందుకు వెళ్ళిన శాసనసభ్యులను గంటలపాటు వేచి ఉండేలా చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ఎంఎల్ఏలు ఇస్తున్న విజ్ఞప్తులకు మంత్రులు,అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని, జవాబు ఇవ్వడం లేదని ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంలో ప్రభుత్వం తక్షణం తగు చర్యలు తీసుకొని మంత్రులు,అధికారులు,జిల్లా యంత్రాం గానికి ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన కోరారు. దానిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ అధికారులు,జిల్లా యంత్రాంగానికి ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీలు,ఎంఎల్ఏలు ఇచ్చిన విజ్ఞాపనలు,లేఖలపై తక్షణం స్పందించాలని, వారు అడిగిన సమాచారాన్ని వెంటనే అందచేయాలని వ్యక్తిగతంగా కలిసేందుకు వారికి వెంటనే సమయం ఇవ్వాలని సూచించారు. కీలకమైన ప్రభుత్వ కార్యక్రమాలు,సంక్షేమ పథకాల ప్రాధాన్యతను తగ్గిస్తూ,తమను ప్రధానం తమను ప్రొజెక్ట్ చేయాలంటూ కొందరు జిల్లా స్థాయి అధికారులు చేస్తున్న వత్తిడి కుడా ప్రోటో కాల్ నిబందన అతిక్రమించినట్లు అవుతుందని స్పీకరు పెషీ మౌఖికంగా ఆదేశించినట్లు సమా చారం. సీఎంపాల్గొన్న కార్యక్రమాల్లోను కలెక్టర్లను హైలెట్ చేస్తూ పత్రికా ప్రకటనలు జారీ చేయడం సరికాదని హెచ్చరించినట్లు సమాచారం.

# ఎపి భవన్‌లో ఆక్రమణల తొలగింపు ప్రక్రియ సిఎం చంద్రబాబు సూచనలతో నిలిపివేత

**విజయవాడ మే 13,ప్రభాతవార్త ప్రతినిధి:** ఢిల్లీలోని ఏపీ భవన్ ప్రాంగణంలో ఏపీ భవన్‌లో ఆక్రమణల తొలగింపు ప్రక్రియ నిలిచిపోయింది. ఆక్రమణల తొలగింపు అంశంపై అధికారులతో సిఎం చంద్రాబాబు మాట్లాడారు.0.37 ఎకరాల్లో ఆక్రమణలను అధికారులు గుర్తించారు. రెండు ప్రార్థనా మందిరాలు ఉన్నాయని, వాటిని తొలగించాల్సి ఉందని సిఎం దృష్టికి వారు తీసుకెళ్ళారు.ప్రార్థనా మందిరాల తొలగింపుపై సంయమనం పాటించాలని,ప్రజల మనోభావాలు దెబ్బతినే చర్యలు తీసుకోవద్దని అధికారులకు చంద్రబాబు సూచించారు. సిఎం సూచనతో ఆక్రమణల తొలగింపు ప్రక్రియను అధికారులు నిలిపివేశారు.

# సీమ రైల్వే విద్యుత్ విభాగంలో పదోన్నతులు

**గుంతకల్లు రైల్వే,మే 13,ప్రభాతవార్త:** రాయలసీమ జిల్లాల్లోని దక్షిణ మధ్య రైల్వే విద్యుత్ విభాగంలో పనిచేస్తున్న పలువురు అధికారులకు పదోన్నతులు కల్పించడంతో పాటు, స్థానచలనంగా విస్తూ సంబంధిత ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. డివిజన్ పరిధిలోని తిరుపతిలో ఎడిఇఇగా పనిచేస్తున్న జీ ప్రసాద్‌ను సీనియర్ స్కేల్ పదోన్నతిపై విజయవాడ డివిజన్ డిఇఇ గాను, ఆయన స్థానంలో రేణిగుంట విద్యుత్ టిఆర్‌డి వింగ్‌లో ఎడిఇఇగా పనిచేస్తున్న యం శ్రీనివాసులును నియమించారు. వీరితో పాటు జోన్ పరిధిలో హైదరాబాద్,కన్స్‌ట్రక్షన్స్, గుంటూరు, తుని, రాజమండ్రిలలో పనిచేస్తున్న పలువురికి పదోన్నతులు, బదలీలు చేశారు.

# తిరుమల సమాచారం

## ముగిసిన పద్మావతిఅమ్మవారి వసంతోత్సవాలు

**తిరుమల,మే 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవారి ఆలయంతో సమానంగా తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారి ఆలయంలో అన్ని రకాల సేవలు, కైంకర్యాలు పాంచరాత్ర ఆగమంతో జరుగుతాయి. వేసవితాపం నుండి పద్మావతి అమ్మవారికి ఉపశమనం కలిగించడానికి నిర్వహించిన వసంతోత్సవాలు మంగళవారం సాయంత్రం వేదోక్తంగా ముగిశాయి. చివరిరోజు మంగళవారం ఉదయం అమ్మవారిని ఉదయం మేల్కొలిపి ఆలయంలో కైంకర్యాలు జరిపించిన అర్చకులు అనంతరం ఉత్సవమూర్తిని శుక్రవారపు తోటకు వేంచేపుచేసి అక్కడ విశేష స్నపన తిరుమంజనం నిర్వహించారు. పలు రకాల పండ్లరసాలతో అభిషేకం చేశారు. సాయంత్రం అమ్మ వారి ఉత్సవమూర్తి ఆలయ మాఢవీధుల్లో ఊరేగించి భక్తులకు దర్శనం కల్పించారు. రాత్రి



మహాపూర్ణాహుతితో వసంతోత్సవాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ అర్చకులు బాబు స్వామి, ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, ఆలయ సూపరింటెండెంట్ రమేశ్, ఆలయ ఇన్‌స్పెక్టర్లు చలపతి, సుభాస్కర్, సుబ్బరాయుడు భక్తులు పాల్గొన్నారు.



# భారత్ సైన్యానికి మరింత శక్తినివ్వాలి

## తిరుత్తణి సుబ్రమణ్యస్వామి ఆలయంలో జనసేన పూజలు

**తిరుపతి,మే 13ప్రభాతవార్తప్రతినిధి:** పహల్గామ్ లో గతనెలలో యాత్రికులపై ఉగ్రవాదులు దా డిచేసి 26మందిని హతమార్చడం, తదనంతరం చోటుచేసుకున్న పరిణామాలతో భారత సైన్యం వీరోచితంగా పోరాడి భారత్ ప్రతిష్టను ప్రపం చానికి చాటారు. భారత్ ,పాక్ మధ్య ఉద్రిక్త తలతో యుద్ధం జరగడం, చివరకు భారత్ ధాటికి పాకిస్తాన్ తప్పుతెలుసకుందని తిరుపతి జనసేన పార్టీ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ప్రస్తుతం యుద్ధం విరమణ జరిగినా మళ్ళీ అవాంఛనీయసంఘటనలు చోటుచేసు కున్నా భారత ప్రధాని నరేంద్రమోదీ, భారత సైన్యం ఆత్మస్థైర్యంతో అన్నివిధాలా శక్తిని ప్రసాదించాలని వేడుకున్నామన్నారు. జనసేనాని ,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలతో ప్రధాని మోదీకి దైవబలం మెండుగా ఉండాలని, సైనికులకు దేశనాయకత్వానికి తిరుత్తణి సుబ్రమణ్య స్వామి ఆశీస్సులు ఉండాలని మంగళవారం ఉదయం ప్రత్యేక పూజలు చేశామన్నారు. దేశ రక్షణకోసం ప్రదాని మోదీ తీసుకునే నిర్ణయాలను జనసేన బలపరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన తిరుపతి, చిత్తూరుజిల్లాల నాయకులు తాతినేని వెంకటేశ్వరరావు, పొన్నా యుగంధర్, బాలసుబ్రమణ్యం, నర సింహా, ఎస్‌కె బాబు, రాజారెడ్డి, సికె రేవతి, దూది కుమారి, పొన్నాలచంద్ర, శివకుమార్, హరిశంకర్, ఆకేపాటి సుభాషిణి, కీర్తన,ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, పగడాల మురళీ, సుధాకర్ తది తరులు పాల్గొన్నారు.

## రాష్ట్రప్రజలకు శుభాలు కలగాలి గంగమ్మజాతర పూజల్లో మాజీమంత్రులు

**తిరుపతి,మే 13ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుపతి నగర గ్రామ దేవతగా పూజలందుకుంటున్న తాతయ్యగుంట గంగమ్మజాతర వేడుకల్లో మంగళవారం మాజీ మంత్రులు పెద్దిరెడ్డి రామ చంద్రా రెడ్డి దంపతులు, ఆర్‌కె రోజా కుటుంబసభ్యులు పాల్గొన్నారు. ఉదయం గంగమ్మకు సారెను తీసుకువచ్చిన మాజీమంత్రులు ఆలయంలో అమ్మవారికి సారె సమర్పించారు. అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఇఒ జయకుమార్, అర్చకులు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.


**IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM**
Gr & 1st Floor, Sri Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020. Andhra Pradesh

**Case No.OA. 58 OF 2021**

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

IDBI Bank Limited
And
Smt. Karapurapu Uma Devi & another

To,
D1 **Smt. Karapurapu Uma Devi,** W/o. Srinivasa Chakravarthy Karapurapu, D. No. 49-55-14/4, First Floor-1, Sri Ram Residency, Vidyuth Nagar, Akkayyapalem, Visakhapatnam- 530016.
D2 **Sri Karapurapu Srinivasa Chakravarthy,** S/o. Karapurapu Hanumantha Rao, D.No. 4-40/2/36, Flat No.404, Likitha Vantage, Third Floor, TF Green Gardens, Venkatapuram, Visakhpatnam-531173.

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

WHEREAS, **OA- 58/2021** filed was listed before Hon'ble Presiding Officer/ Registrar on **19.05.2025.**

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/ notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs. 28,38,761.81 /-** application along with copies of documents etc. annexed).

In accordance with Sub-Section (4) of the Sec 19 of the Act you the defendant are directed as under:-.

(i) to show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original applications;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by the sale of secured assets or other assets and properties in the ordinary course of the business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on **19.05.2025** at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.

**Given under my hand and the seal of this Tribunal on this date: 18-03-2025**

**Sd/- Signature of the Officer**
**Authorised to issue summons**



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

**SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.**

టు,
**ఋణగ్రహీత చిరునామా: శ్రీ యలమంచిలి లక్ష్మణరావు,** తండ్రి : వై. కుమార్, దయాకాంత్ మెడిసన్స్ & సర్వీసెస్, డి.నెం.6-72/5, ఫ్లాట్ నెం.522, ఎమ్‌కె గ్రాండ్ అపార్ట్‌మెంట్స్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ప్రక్కన, బిహెచ్‌పివి పోస్ట్, షీలా నగర్, విశాఖపట్నం - 530012. **వేరొక చిరునామా: శ్రీ యలమంచిలి లక్ష్మణరావు,** తండ్రి : వై. కుమార్, ఫ్లాట్ నెం.403, 4వ ఫ్లోర్, బ్లాక్-6, ప్లాట్ నెం.134, నేచర్ వ్యూ అపార్ట్‌మెంట్స్, చోడపాలెం గ్రామం, అచ్యుతాపురం మండలం, విశాఖపట్నం - 531011. **వేరొక చిరునామా: శ్రీ యలమంచిలి లక్ష్మణరావు,** తండ్రి : వై. కుమార్, స్టార్ జెన్ హాస్పిటల్ & డయాగ్నోస్టిక్స్, లక్కీ స్టార్ ఎంటర్‌ప్రైజెస్, యలమంచిలి రోడ్డు, సిండికేట్ బ్యాంక్ ప్రక్కన, అచ్యుతాపురం, విశాఖపట్నం - 531011. **వేరొక చిరునామా: శ్రీ యలమంచిలి లక్ష్మణరావు,** తండ్రి : వై. కుమార్, డోర్ నెం.12-88/1, బాలాజీ నగర్, పాత డెయిరీ ఫారమ్, విశాఖపట్నం - 530040.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది. 13-01-2022**న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది. 12-01-2022** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.24,61,332/-** (అక్షరాల ఇరవై నాలుగు లక్షల అరవై ఒక్క వేల మూడు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే) + **తేది.13.01.2022** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది. 23.03.2022**న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది. 29-03-2022**న **(ప్రజాశక్తి : విశాఖపట్నం జిల్లా ఎడిషన్ (తెలుగు)** మరియు **టైమ్స్ ఆఫ్ ఇండియా : విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్))** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది. 13-01-2022**న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

**ఐటమ్ నెం.1:** విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం, అనకాపల్లి, యలమంచిలి సబ్ రిజిస్ట్రార్, అచ్యుతాపురం మండలం, చోడపల్లి గ్రామం & పంచాయితీ వద్ద సర్వే నెం.218 (డిటిసిపి, హైదరాబాద్ సి.నెం.1091/2009/బి, రిఫరెన్స్ నెం.338/2008/బి1, తేది.16.07.2009 ఆఫ్ ఆర్‌డిడిటిపి, విఎస్‌పి, కన్‌ఫర్మ్‌డ్ టి.ఎల్.పి.నెం.50/2009/బి ద్వారా ఆమోదం పొందిన లే అవుట్ లోని ప్లాట్ నెం.134 మరియు ప్లాట్ నెం.135 యొక్క తూర్పు భాగం) లోని 750 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 450 చ॥గ॥ల మొత్తంలో 37.05 చ॥గ॥లు లేదా 31.354 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల "నేచర్ వ్యూ టవర్స్" బ్లాక్-6, నాల్గవ అంతస్తు నందు 900.06 చ॥అ॥లు (కామన్ ఏరియాలతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు నెం.19గా మార్క్ వేసిన 100 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల ఫ్లాట్ నెం.403 యావత్తు ఆస్తి రిజిస్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2923/2020, తేది.15.07.2020 ప్రకారం యలమంచిలి లక్ష్మణరావు, తండ్రి : యలమంచిలి కుమార్ గారికి చెందినది. **ఐటమ్ నెం.1 స్థలమునకు హద్దులు: తూర్పు** : ప్లాట్ నెం.133 - 90 అ॥లు, **దక్షిణం** : ప్లాట్ నెం.138 & 139 - 75 అ॥లు, **పడమర:** ప్లాట్ నెం.135లో మిగిలిన స్థలం - 90 అ॥లు, **ఉత్తరం** : 40 అ॥ల వెడల్పు రోడ్డు - 75 అ॥లు., **ఐటమ్ నెం.2 ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు** : సెట్ బ్యాక్ ఓపెన్ స్పేస్, **దక్షిణం** : ఫ్లాట్ నెం.404 ఆ తరువాత లిఫ్ట్ & సెట్ బ్యాక్ ఓపెన్ స్పేస్, **పడమర:** కామన్ కారిడార్, **ఉత్తరం** : సెట్ బ్యాక్ ఓపెన్ స్పేస్.

తేది: 13-05-2025
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఔన్నత్యం గల వ్యక్తి ఎన్ని సంవత్సరాలు జీవించవచ్చుననే దాని కంటే ఎంతటి ఉన్నత విలువలు పాటిస్తున్నామనే విషయానికే ప్రాధాన్యతిస్తాడు.

-సెనెకా

# రుతుపవన సంకేతం

అటు వడదెబ్బలు, ఇటు వడగళ్లు రైతును కుదేలు చేసిన సంఘటనలు మన కళ్లెదుటే తారసపడ్డాయి. దాదాపు నెల రోజులకుపైగా అకాల వర్షాలకు రైతు లబోదిబోమన్నాడు. వడదెబ్బకుజనం నీరసపడ్డారు. ఆగని వర్షాలు ధాన్యాన్ని అమ్ముకోనీయలేదు. కొనుగోలు కేంద్రాలకు చేరిన ధాన్యం తీరా ధర రాకుండానే వర్షార్పణమయ్యాయి. ఈ రెండు ఉదంతాలు సకల జనాన్నీ నిండా ముంచాయనే చెప్పాలి. నిన్నటికి నిన్న తెలంగాణలో వడదెబ్బకు ముగ్గురు నేలకొరిగారు. మరో చోట్ల వద్ద కొనుగోలు కేంద్రంలో పడిగాపులు పడిన ఓ రైతు ఎండ తీక్షణతో తన ధాన్యం రాశులమీదనే ప్రాణం వదిలాడు. పెద్దవంగర మండలం రామోజీ తండాకు చెందిన గుగులోతు క్రిషన్ (60) యాసంగి ధాన్యాన్ని పోచంపల్లి కొనుగోలు కేంద్రానికి తెచ్చాడు. తేమ ఎక్కువ ఉందని నిరాకరించగా ఆరుదలకు ఏర్పాట్లు చేశారు.ప్యాడీ క్లీనర్ సహాయంతో వడ్లు తూర్పారబడుతుండగా శోషతో కిందపడి చనిపోయాడు. ఇలాంటి సందర్భాలలో విపక్షాలు ప్రభుత్వంపై విరుచుకుపడడం సర్వసాధారణం. పెట్టుబడి సాయాన్ని అరకొరగా అందించి, రుణమాఫీకి షరతులు పెట్టి, తీరా పంట ఉత్పత్తుల కొనుగోలులో కూడా ఉదారత కనిపించకపోవడంతో రైతులు సరైన ఉపశమనం దొరకని పరిస్థితుల్లో ఆత్మహత్యలకు దిగుతున్నారన్న విషయం వాస్తవమే. ఎక్కడ ఉపశమనం దొరికినా రైతు సరిపెట్టు కుంటాడు. కానీ ప్రకృతి సహకరించక ప్రభుత్వాల సహా యమూ అందకపోతే చింతాకాంత్రుడౌతాడన్నది విదితమే. వడగళ్లు, వడదెబ్బలతో కుదేలవుతున్న జనానికి రానున్న కాలం మంచి చేయబోతోందని ఆనందపడుతున్నారు. రేపటి కాలం గురించి ఆశగా ఎదురుచూస్తున్నారు. ఎండాకాలంలోనే వర్షాకాలపు ఛాయలు విస్తృతంగా కనిపస్తున్నాయి. వేసవి వేళ్లలేదు కానీ సోమవారం రాత్రి కురిసిన కుంభవృష్టితో హైదరాబాద్ నగరం తల్లడిల్లిపోయింది. నైరుతి రుతుపవనాల రాకకివి సంకేతం. తెలుగు రాష్ట్రాల్లో వాతావరణ సూచికలు రైతాంగానికి, సాధారణ జనానికి ఎప్పటికప్పుడు అందుతూనే ఉన్నాయి. కొంతలో కొంత అప్రమత్తంగా ఉన్నా రైతాంగానికి ఏమాత్రం కలిసిరావడం లేదు. సాధారణ జనమైతే ఊపిరిపీల్చుకుంటున్నారు. ఇక రైతుల ఆశలన్నీ నైరుతి రుతుపవనాల రాకపైనే. దీని విషయంలో వాతావరణ శాఖ తాజా సమాచారాన్ని అందిస్తోంది. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నందున మంగళవారం సాయంత్రానికి అండమాన్ నికోబార్ దీవుల్లోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తాయి. దక్షిణ బంగాళాఖాతంలోకి రుతుపవన ప్రవేశం ఉంటుంది. రుతుపవనాలు కేరళను యేటా జూన్ నెలలో తాకుతాయి. ఈసారి కాస్త ముందుగా అంటే మే 27 నాటికే తాకుతాయని అంచనా.ప్రస్తుత రుతుపవనాలు అండమాన్, బంగాళాఖాతంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముంది. తెలంగాణలో వాతావరణం రోజుకొకలాఉంది.ఎప్పుడు వానలు పడతాయో ఎప్పుడు ఉష్ణోగ్రత పెరుగుతుందో అనిర్దిష్టం. సోమవారం కొన్ని ప్రాంతాల్లో 42డిగ్రీల ఉష్ణోగ్రత ఉంది. కొన్ని చోట్ల భారీ వర్షాలు పడ్డాయి. అనిశ్చిత వాతావరణం. రుతుపవన సంకేతాల వలన రేపటి వ్యవసాయానికి సురక్షిత బాటలు వేసుకునేందుకు వ్యవసాయ దారులకు అవకాశముంటుంది. జూన్ 20న ఏరువాక పున్నమి. ఆ రోజు కన్నా ముందుగానే రైతు తన వ్యవసాయ క్షేత్రాన్ని సాగుకు సిద్ధం చేసుకోవాల్సి ఉంటుంది. నైరుతి రుతుపవనాలు తెలుగు రాష్ట్రాల్లో ప్రవేశించిన నాటి నుంచి ఏరువాక వరకు పంట పొలాల్లో సందడి నెలకొంటుంది. రైతు తన క్షేత్రాన్ని సిద్ధం చేసుకుంటాడు. ప్రభుత్వాలు కూడా వర్షాకాల ప్రవేశానికిముందే వ్యవసాయ ప్రణాళికలను సిద్ధంచేసి రైతుకు విత్తనాలు ఎరువులు, రద్దు చేసే పనిలో పడతాయి. రైతులకు ఎక్కడా విత్తనాల కొరత లేకుండా ముందస్తుగానే కార్యాచరణకు దిగాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సిబ్బందికి ఆదేశాలిచ్చారు. ఖరీఫ్ కోసం 3.31లక్షల మెట్రిక్ టన్నుల ఎరువును,మరో ఐదు లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను అందుబాటులో ఉంచారు. ఒకటి, రెండుపంటలు తప్పితే మిగిలిన అన్నిరకాల పంట ఉత్పత్తుల కొనుగోళ్ల బాధ్యత రాష్ట్రప్రభుత్వాలపైనే పెట్టడం వలనతమపై భారీ ఒత్తిడి ఉందని దీనివల్లనే కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన అంగీకరించారు. రానున్న వర్షాకాలంలో అత్యధిక వర్షాలు పడతాయని ఇంతక్రితమే భారత వాతావరణ సంస్థ వెల్లడించింది. గత యేడాది కూడా ఇదే పరిస్థితి. అందుచే పంటల ఉత్పత్తుల విషయంలో తెలుగు రాష్ట్రాలు ఎటువంటి ఇబ్బందులూ పడలేదు. రబీలో మంచి దిగుబడులు సాధించాయి. అయితే చివరి రోజుల్లో అకాల వర్షాలే అన్నదాతల్ని ఇబ్బంది పెట్టాయి. తెలంగాణలో 79.88 లక్షల ఎకరాల్లో పంటలు సాగైతే,రికార్డుస్థాయిలో 59.78 లక్షల ఎకరాలలో ధాన్యం పండింది. కాగా ఈసారి ఆరబోత జరిగితేనే కానీ తేమ పోయే పరిస్థితి లేనందున టార్పాలిన్‌లు, పట్టాలవంటి సౌకర్యాలు లేక రైతులు యాతన పడ్డారు. ఇదే పరిస్థితి ఆంధ్రాలో ఎదు రైనా ముందు జాగ్రత్త చర్యగా అన్నీ సమకూర్చుకోగలిగినందున కొంత గట్టెక్కినట్లే. ఏదిఏమైనా ఈసారి ఖరీఫ్‌సాగుపై రైతులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అన్నదాత ఆశలకు, అవసరాలకు అనుగుణంగా పాలకులు రుణాలు,ఎరువులు తదితరవన్నీ సకాలంలో అందించగలరని ఆశిద్దాం.

గొప్ప త్యాగాలు చేయగలిగినప్పుడు గొప్ప పనులు చేయగలం.



స్వామి వివేకానంద

క్రమశిక్షణ నుంచే జీవితం తన విలువను పొందుతుంది. కాబట్టి జీవితపు క్రమశిక్షణ అన్నది జీవితం కంటే చాలా అమూల్యమైనది.



తిరువళ్లువర్

# 'సిందూర్' ఉపశమనమా? శాశ్వత పరిష్కారమా?

భారత్‌పాక్‌ల మధ్య సాగుతున్న భీకర పోరాటాన్ని ఇప్పటి వరకు భారత్ యుద్ధంగా ప్రకటించలేదు. కేవలంఉగ్రవాదుల ఏరివేతకు సంబంధించిన 'ఆపరేషన్ సింధూర్'లోని వివిధ దశలుగానే పేర్కొనడం గమనార్హం. పూర్తిస్థాయి యుద్ధం గనుక సంభవిస్తే భారత్ వద్దనున్న అధునాతన ఆయుధాలతో పాక్ కొద్దిరోజుల్లోనే భారత్‌చేతిలో ఓటమిచెందకతప్పదు. ఒక చిన్న దేశమైన ఉక్రెయిన్ బలమైన ఆయుధ సామర్థ్యంగల రష్యాతో సంవత్సరాల తరబడి పోరాడడం లేదా?అనే మీమాంస కొందరిలో ఉంది.పాక్ పరిస్థితివేరు, ఉక్రెయిన్ పరిస్థితి వేరు.ఉక్రె యిన్‌కు అమెరికా,నాటోలుసహకరించడం వలనే ఇంతకాలం యుద్ధం చేయగలిగింది.కాని పాక్‌కు సహాయం చేయడం బూడిదలో పోసిన పన్నీరుగానే ప్రపంచ దేశాలు భావిస్తు న్నాయి. భారత దేశానికి అనేక సందర్భాల్లో పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకునే అవకాశాలొచ్చినా ఆ అవకాశాలన్నింటినీ జారవిడుచుకుని చారిత్రక తప్పిదం చేసిందని విశ్లేషకుల అభిప్రాయం.



సుంకవల్లి సత్తిరాజు

ఇటీవల భారత్ పాక్‌ల మధ్య జరుగుతున్న భీకర పోరాటానికి స్వస్తి చెబుతున్నట్టుగా, ట్రంప్ మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణ జరిగినట్టుగా వెలువడుతున్న వార్తలు గందరగోళానికి దారితీసాయి. అయితే పి.ఓ.కె ను భారత్‌కు పాక్ అప్పగించడమే సమస్యకు శాశ్వత పరిష్కారమని కాశ్మీర్ పై ఇతర దేశాల జోక్యం అంగీకరించబోమని భారత ప్రభుత్వం తాజాగా ప్రకటించింది. అయితే పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను దక్కించుకునే సువర్ణావకాశాన్ని భారత ప్రభుత్వం చేజేతులా జారవిడిచిందనే విమర్శలు వస్తున్న నేపథ్యంలో మోడీ జాతి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. భారత దేశ ఆయుధ, ఆర్మీ శక్తిని పాక్‌కు తెలియచెప్పామని, పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులను తుదముట్టించామని, భారత్ త్రివిధ దళాల దాడులను పాక్ తట్టుకోలేక కాళ్ల బేరానికొచ్చిందని, ప్రధాని నరేంద్ర మోడీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. అయితే ఇదే సందర్భంలో ఆపరేషన్ సింధూర్ పేరిట భారత్ కొనసాగిస్తున్న యుద్ధాన్ని నిలుపుదల చేసానని, తాను జోక్యం చేసుకోకపోతే ఇరు దేశాల మధ్య అణు యుద్ధం సంభవించి, లక్షలాది మంది మరణించి ఉండేవారని ట్రంప్ తాజాగా చేసిన వ్యాఖ్యలు భారతదేశ పౌరుల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి. అమెరికా అధ్యక్షుని వ్యాఖ్యలను భారత్ నిర్ద్వంద్వంగా ఖండించింది. యుద్ధం ఆపకపోతే ఇరు దేశాలతో వాణిజ్య సంబంధాలను నిలుపుదల చేస్తానని తాను హెచ్చరించబట్టే భారత్ పాక్‌లు సంధి కుదుర్చుకున్నాయని ట్రంప్ చేసిన ప్రకటనలో వాస్తవముందా? అదే నిజమైతే భారత్ అమెరికాకు తలొగ్గినట్టేనని దేశ ప్రజలు భావిస్తారు. ఇప్పటికే సాంఘిక మాధ్యమాల్లో ప్రధానిపైన,అత్యున్నత స్థాయి అధికారుల పైన జరుగుతున్న ట్రోలింగ్‌ను తిప్పికొడుతూ, కేంద్ర ప్రభుత్వం పాక్‌కు గుణపాఠం చెప్పగలదా? ట్రంప్ తాను చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోమని భారత్ కోరగలదా? పాక్ డి.జి.ఎం.ఓ కాళ్ళబేరానికి రావడంతోనే కాల్పుల విరమణకు అంగీకరించామని భారత్ చెబుతున్నది. అయితే అమెరికా పెత్తందారీ మధ్యవర్తిత్వాన్ని ఖండించడంలో చేసిన ప్రకటనలో అంతగా తీవ్రత కనిపించడం లేదు. ఈ కారణంగానే మోడీ ప్రభుత్వంపై తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 1971వ సంవత్సరంలో ఇందిరాగాంధీ చేసిన సాహసంతో ప్రస్తుత ప్రభుత్వ చర్యను పోల్చి చూస్తూ మోడీని విమర్శిస్తున్న వారి సంఖ్య పెరుగుతున్నది. అయితే మోడీ దేశ భక్తిని శంఖించడం తగదు. ఏఏ కారణాలు కాల్పుల విరమణలో ప్రధాన భూమిక పోషించాయో మనకు తెలియదు. ఆపరేషన్ సింధూర్‌కు కేవలం తాత్కాలిక విరామమిచ్చామని, పాక్ తోక జాడిస్తే తగిన బుద్ధి చెబుతామని మోడీ దేశ ప్రజలకు విస్పష్టంగా చెప్పడం జరిగింది. భారత్‌కు సవాల్ విసిరిన ఉగ్రమూకలను తుదముట్టించడానికి కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ పేరుతో పాక్‌లోని పలు ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేసింది. అయితే పాక్ ఆటలు భారత్ ముందు సాగలేదు. కేవలం రెండు మూడు రోజుల్లోనే పాక్ చేతులెత్తేసి శరణు వేడుకునే పరిస్థితి దాపురించింది. కేవలం టర్కీ తప్ప ఏదేశమూ పాక్‌కు సహాయం చేయలేదు. పాక్‌లో ఆర్థిక కారిడార్ నిర్మించుకుంటున్న చైనా కూడా పాక్ వెంటరాలేదు. బలూచిస్తాన్ పోరాట యోధులు తమ ప్రాంతాన్ని స్వతంత్ర దేశంగా ప్రకటించుకున్నారు. తమకు ఎవరూ సహకరించడం లేదని, చివరికి ఇస్లాం దేశాలు కూడా మొహం చాటేసాయని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కన్నీటి పర్యంతమై పలాయనం చిత్త గించారు. పాక్ ఆర్మీలో లుకలుకలుప్రారంభమయ్యాయి. పాక్‌తో పూర్తిస్థాయి యుద్ధానికి భారత్ సంసిద్ధమోతుండగా ఇంతలోనే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన మధ్యవర్తిత్వంతో భారత్, పాక్‌లు తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించినట్టు ట్వీట్ చేసి పాక్‌పై ఆగ్రహజ్వాలలతో రగిలిపోతున్న భారత దేశ పౌరులపై నీళ్ళుచల్లారు. ఎరుపెక్కిన కళ్ళతో, అపారమైన దేశ భక్తితో అలుపెరుగక పోరాడుతున్న త్రివిధ దళాల్లో ఒక్కసారిగా నిశ్శబ్దం ఆవహించింది. పాక్ పతనంచూడాలనే ఆవేశంతో దేశ ప్రజలంతా ఉత్కంఠతో ఎదురుచూస్తున్న తరుణంలో 'సీజ్ ఫైర్' వార్త కారణంగా ఒక్కసారిగా దేశంలో స్తబ్ధత ఆవహించింది. విజయానికి అతి సమీపంలో ఉన్న సమయంలో భీకరంగా సాగుతున్న పోరుకు బ్రేకులు పడ్డాయి. అమెరికా మధ్యవర్తిత్వానికి కారణాలేమిటి? పాక్ పై యుద్ధం నిలుపుదల చేయడానికి ఇరుదేశాలకు అమెరికా ఎలాంటి సూచనలు చేసింది?ఇందుకు భారత దేశం ఎందుకు ఒప్పుకుంది? ఈ ఒప్పందానికి భారత్ విధించిన షరతులేమిటి? భారత్ పాక్‌యుద్ధం రెండు దేశాలకు సంబంధించిన విషయమని, జె.డి వాన్స్ చెప్పగా, అంతలోనే తాను ఇరు దేశాలకు మధ్యవర్తిత్వం వహించి కాల్పుల విరమణకు ఒప్పించానని ట్రంప్ ఎలా చెప్పగలరు? చైనా, సౌదీ అరేబియా, జి 7దేశాలు భారత్ పాక్ మధ్య సంధి కుదర్చడంలో ఎలాంటి పాత్ర వహించాయి? భారత్ విజయం సాధిస్తే పాక్‌లో తాను కొనసాగిస్తున్న నిర్మాణాలకు, ఆర్థిక కారిడార్‌కు భంగమని చైనా భావించిందా? ఏది ఏమైనప్పటికీ పాక్ విషయంలో భారత్ అందివచ్చిన అవకాశం చేజార్చుకోవడం వెనుక కారణ మేమిటి? ఇది మరో చారిత్రక తప్పిదమా? లేదా యుద్ధాల వలన భారత్ ఆర్థిక వ్యవస్థను ఉన్నత స్థానానికి తీసుకుపోలేమన్న కారణమా? అల్లకల్లోలంగా మారిన పాకిస్థాన్ గత్యంతరం లేని పరిస్థితుల్లో ప్రస్తుతం కాల్పుల విరమణకు అంగీకరించినా, కుక్కతోక వంకర అన్నట్టుగా భారత్‌పై దాడులు చేయదని గ్యారంటీ లేదు. పాక్ ప్రభుత్వంతో పాటు మిలటరీ కూడా ఉగ్రవాదుల కనుసన్నల్లోనే మెలగక తప్పదు. మత చాంధసవాదులైన ఉగ్రవాదులతో నిండిన పాక్‌లో ఉగ్రవాదులదే అంతిమ నిర్ణయం. అక్కడి ప్రభుత్వం కేవలం ఉత్సవ విగ్రహమే. భవిష్యత్తులో భారత్‌లో ఏ చిన్న ఉగ్రదాడి జరిగినా, దానిని యుద్ధ చర్యగానే భావిస్తామని భారత్ ఇప్పటికే ప్రకటించింది. ఉగ్రవాదులు పాక్ మాట వినరు. ఉగ్రవాదులతో పాక్ ఆర్మీ తన సాన్నిహిత్యాన్ని వదులుకోదు. ఉగ్రవాదులకు భారత దేశాన్ని నాశనం చేయడమే ఏకైక లక్ష్యం. కాబట్టి ఎన్ని ఒప్పందాలు కుదిరినా ఉగ్రవాదుల ధోరణిమారదు. భారత్‌ను ప్రశాంతంగా ఉండనీయరు.కాబట్టి భారత్ ఈసారి ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచిచూడాలి. ఆర్థికంగాను, రక్షణపరంగాను అత్యంత దయనీయమైన స్థితిలో ఉన్న పాక్‌ను లొంగ దీసుకుని, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను విలీనం చేసుకునే మరో అవకాశాన్ని కాల్పుల విరమణ ద్వారాభారత్ జారవిడుచుకున్నట్టుగా చాలామంది భావించారు. భారత్ పాక్‌ల మధ్య భీకర దాడులు కొనసాగుతున్న సమయంలో భారత్ అభ్యంతరం చెప్పినా పాక్‌కు ఐ.ఎం.ఎఫ్ 2.3 బిలియన్ డాలర్ల రుణం మంజూరు చేయడం వెనుక ఎవరి అదృశ్య హస్తముంది? ఏఏ దేశాలు పాక్‌కు ఆర్థిక సాయం చేయడానికి ఐఎఫ్ఎంను ఒప్పించాయి?ఐ. ఎం.ఎఫ్ రుణం వెనుక కాల్పుల విరమణ అంశం ముడిపడి ఉందా? అనే విషయం తేలాలి. భారత్‌పాక్‌ల మధ్య సాగుతున్న భీకర పోరాటాన్ని ఇప్పటి వరకు భారత్ యుద్ధంగా ప్రకటించలేదు. కేవలంఉగ్రవాదుల ఏరివేతకు సంబంధించిన 'ఆపరేషన్ సింధూర్' లోని వివిధ దశలుగానే పేర్కొనడం గమనార్హం. పూర్తి స్థాయి యుద్ధం గనుక సంభవిస్తే భారత్ వద్దనున్న అధునాతన ఆయుధాలతో పాక్ కొద్దిరోజుల్లోనే భారత్‌చేతిలో ఓటమిచెందకతప్పదు. ఒక చిన్న దేశమైన ఉక్రెయిన్ బలమైన ఆయుధ సామర్థ్యం గల రష్యాతో సంవత్సరాల తరబడి పోరాడడం లేదా? అనే మీమాంస కొందరిలో ఉంది. పాక్ పరిస్థితి వేరు, ఉక్రెయిన్ పరిస్థితి వేరు. ఉక్రెయిన్‌కు అమెరికా,నాటోలుసహకరించడం వలనే ఇంతకాలం యుద్ధం చేయగలిగింది.కాని పాక్‌కు సహాయం చేయడం బూడిదలో పోసిన పన్నీరుగానే ప్రపంచ దేశాలు భావిస్తున్నాయి. భారత దేశానికి అనేక సందర్భాల్లో పాక్‌ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకునే అవకా శాలొచ్చినా ఆ అవకాశాలన్నింటినీ జారవిడుచుకుని చారిత్రక తప్పిదం చేసిందని విశ్లేషకుల అభిప్రాయం. ఏది ఏమైనప్పటికీ తాజాగా భారత్ తనకు అందివచ్చిన అవకాశాన్ని వినియోగించుకోలేక అమెరికా ట్రాప్‌లో ఇరుక్కుపోయి, అప్రతిష్ఠపాలైనట్టు ఎంతోమంది విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఉగ్రవాదులు భారత్‌వైపు కన్నెత్తి చూడకుండా భారత ప్రభుత్వం పాక్‌పై కఠిన నిబంధనలు విధిస్తే సమంజసంగా ఉండేది. అప్పుడే ఆపరేషన్ సింధూర్‌కు సార్థకత చేకూరేది. ●



# వ్యవసాయ భవిష్యత్తుకు డిజిటల్ మార్గదర్శనం

డి. అశోక్

భారతదేశం వ్యవసాయ ప్రాధాన్యత గల దేశం. దేశ జనాభాలో సగానికి పైగా ప్రజలు ఇప్పటికీ వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. అయితే ప్రపంచం డిజిటల్ యుగంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో,వ్యవసాయ రంగం కూడా సాంకేతిక పరిజ్ఞానం వైపు దూసుకెళ్తోంది. ఈ పరిణామంలో డిజిటల్ వ్యవసాయం కీలక పాత్రపోషిస్తోంది. డిజిటల్ వ్యవసాయం అనేది డేటా, సమాచారం, సాంకేతిక పరిజ్ఞానాల ఆధారంగా వ్యవసాయ చర్యలను ప్రణాళిక చేయడం, అమలు చేయడం, విశ్లేషించడం. ఇందులో కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, రిమోట్ సెన్సింగ్, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్‌సిస్టమ్, డ్రోన్లు, మొబైల్ అప్లికేషన్లు వంటి ఆధునిక సాంకేతికతలను వినియోగిస్తారు. ఈ విధానం ద్వారా రైతులు తమ పొలాలకు సంబంధించిన రియల్ టైం సమాచారం తెలుసుకోవచ్చు.విత్తనాల ఎంపిక, సాగు విధానం, నీటిపారుదల, క్రిమిసంహారకాలు, మార్కెట్ ధరలు వంటి విషయాల్లో సమగ్ర సమాచారం ఆధారంగా నిర్ణయాలు తీసుకోవచ్చు. డిజిటల్ వ్యవసాయ ప్రయోజనాలు ఎన్నో గమనించవచ్చు. సరైన సమాచారం ఆధారంగా సాగు చేస్తే పంట దిగుబడి మెరుగవుతుంది. రైతుల ఆదాయం పెరుగుతుంది. మార్కెట్ సమాచారం ఆధారంగా సరైన సమయంలో పంటలుఅమ్మితే మంచి ధర లభిస్తుంది. నీరు, ఎరువులు, ఔషధాల వాడకాన్ని కచ్చితంగా నియంత్రించవచ్చు. ఇన్పుట్‌లను అర్థవంతంగా వినియోగించడంతో పర్యావరణంపై ప్రభావం తగ్గుతుంది. అధిక దిగుబడితో ప్రజలకు సమృద్ధిగా ఆహారం లభించే అవకాశముంటుంది.



పంటల పెరుగుదల, తెగుళ్ళ, వాతావ రణం వంటి అంశాలను విశ్లేషించి నిర్ణయాలు తీసుకునేలా చేస్తాయి. పొలాల్లోని తేమ స్థాయి, ఉష్ణోగ్రత, గాలి తేమ వంటి సమాచారం ఇవ్వడంలో సహాయపడతాయి. పొలాలపై అవలోకనం చేయడం, ఔషధాలు పిచికారీ చేయడం వంటి పనుల్లో ఉపయోగపడతాయి. భూభాగాన్ని విశ్లేషించేందుకు, ఏ భూమిలో ఏపంట మంచిదో నిర్ణయించేందుకు ఉపయోగపడతాయి.డిజిటల్ వ్యవసాయంలో సవాళ్లు కూడా లేకపోలేదు. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్, ఎలక్ట్రిసిటీ మౌలిక వసతుల కొరత కనిపిస్తుంటుంది. రైతుల్లో సాంకేతిక అవగాహన లేకపోవచ్చు. డేటా ప్రైవసీ, భద్రతపై చట్టాలు స్పష్టంగా లేకపోవచ్చు. చిన్న రైతులకు సాంకేతిక పరికరాల ధరలు అధికంగా ఉండడం కూడా ఆటంకమే. డిజిటల్ వ్యవసాయం భారతీయ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు దారితీస్తోంది. ఇది కేవలం ఉత్పాదకతే కాదు, రైతుల జీవన ప్రమాణాలను మెరుగుపరచే శక్తిని కూడా కలిగిఉంది. ఈ రంగం చిట్టచివర కొలమానం కాకుండా, వ్యవసాయ ఆర్థికతకు మార్గదర్శిగా మారుతోంది. 'ఇండస్ట్రీ 4.0' వలె 'డిజిటల్ వ్యవసాయం' వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతోందని సంస్థ విశ్వాసం వ్యక్తం చేసింది. భారతదేశం డిజిటల్ వ్యవసాయం దిశగా ముందుకు సాగుతోంది.ఇది ఇప్పటికీ ప్రారంభ దశలోఉన్నా,అభివృద్ధి తేవడానికి ప్రభుత్వం, పరిశోధనా సంస్థలు, స్టార్టప్‌లు,ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ల భాగస్వామ్యం చాలా అవసరం. రైతులను డిజిటల్ టెక్నాలజీతో చేతనంగా చేయడం ద్వారా, దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో స్థిరమైన అభివృద్ధిని సాధించవచ్చు. ●

# ప్రజావాక్కు



## పాక్‌కు మరింత బుద్ధి చెప్పాలి

పెద్దన్న అని పిలుచుకునే అమెరికా జోక్యంతో ఇండో - పాక్‌ల మధ్య కాల్పుల విరమణ జరిగిన కొద్ది గంటల్లోనే పాక్‌మరల కాల్పులకు తెగబడింది. కొన్నిప్రశ్నలకు సరైన సమాధానంకావాలి.ఉగ్రవాదులందరిని తుదముట్టించడం పూర్తయిందా? పాక్ ఆక్రమించిన కాశ్మీర్‌లోని భూభాగం భారత్ వశంలోకి ఇంకాఎప్పుడు వస్తుంది? పాక్ లో తల దాచుకుంటున్న ఉగ్రవాదులైన మసూద్ అజర్, హాఫీజ్ సయీద్‌ను భారత్‌కు అప్పగించడానికి పాక్ ఒప్పుకున్నదా? విరమణ ఒప్పందం కుదిరిందన్నప్పుడు మరల పాక్ కాల్పులుజరిపితే ఎందుకు మరింత గట్టిగా ప్రతిస్పందించలేదు? సింధునది జలాలను పాక్‌లో ప్రవహింపచేస్తారా? కాల్పులవిరమణ ఒడంబడికకు కాలపరిమితి ఉంటుందా? భారత్‌లో ఉగ్రవాదుల దాడి ఇకముందు ఉండదా? సిందూర్ అనే నామధేయానికి పూర్తి న్యాయం జరిగినట్టేనా? పాకిస్థాన్‌ను నమ్మి అనేక సార్లు భారత్ భంగపడిన మాట వాస్తవమనే విషయం అందరికి తెలిసినదే. ఇప్పుడు చెప్పిన బుద్ధి సరిపోలేదు.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## ప్రమోషన్లలో రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలి

దృష్టి లోపంతో ఉన్న ఉద్యోగవికలాంగుల సమస్యలను వికలాంగుల సంక్షేమశాఖ తెలంగాణ రాష్ట్రప్రభుత్వానికి తెలియజేయాలి.అంధ లెక్చరర్స్ మరియు టీచర్స్‌కు దృష్టి లోపం వలన విద్యార్థుల సహకారం చేత బోర్డుపై రాయడం చదవడం జరుగుతుంది. వీరికి రిడర్స్ అలవెన్స్ పెంచాలి. నాన్ డ్యూటీలు వీరికి మినహాయింపు ఇవ్వాలి. గురుకులాలలో టీచింగ్ డైరీ రాయడం మినహాయించాలి. ప్రయాణ సౌకర్యానికి రాయితీ కల్పించాలి. ప్రమోషన్లలో రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలి.

-రాపాక రవీందర్, జనగాం

## అవగాహన సదస్సులు నిర్వహించాలి

తెలంగాణలో ధరణి రద్దు చేసి భూభారతి యాప్‌లో భూసమస్యలేకుండా చేసుకోటానికి ప్రజలలోరైతులకు అవగాహనా సదస్సులునిర్వహించాలి. రైతే రాజు కానీ రాయితీతో రైతు కూలీలకు తండ్రి తదనంతరం భూమిని వారస్వతంగా స్లాట్ బుకింగ్ లేకుండా తక్షణమే కుమారుని పేరున భూమిని పట్టా చేసియివ్వాలి.

-ఎస్. లక్ష్మీనారాయణ, భూపాలపల్లి

## స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలి

వాహనాల వేగాన్ని నియంత్రించుటకు ప్రధాన రోడ్ల పైన వేసిన స్పీడ్ బ్రేకర్లు రోడ్డు నియమ నిబంధన ప్రకారం ఏర్పాటు చేసినారు. కానీ ఇతర రహదారులు, కాలనీ, గల్లి రోడ్లపై ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లు వాహనదారులకు చాలా ఇబ్బందికరంగా ఉన్నవి ఈ స్పీడ్ బ్రేకర్లు చిన్నపాటి ఆనకట్టవలె ఎత్తుగా ఉండడం వలన ఎటువంటి వాహనదారులకైనా నడుపుటకు చాలా ఇబ్బంది పడవలసివస్తున్నది.ఈ స్పీడ్‌బ్రేకర్ల దగ్గర రోడ్లపై నీరు సక్రమంగా వెళ్లకుండా నిల్వ ఉండడం వలన రోడ్లు పాడైపోతున్నవి. ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారు అన్ని రకములైన వాహనాలు ఈ స్పీడ్ బ్రేకర్ వలన పాడైపోతున్నవి. కావున వెంటనే రోడ్డు నియమ నిబంధనలు అనుసరించి తగు విధంగా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలి.

- దండంరాజు రాంచందర్ రావు, పాత బోయినపల్లి

## కొత్త ఆయుధాల సేకరణ

ప్రపంచం యుద్ధాలు జరిగాయి. ప్రాణ నష్టం చాలా జరిగినా తేలిన ఒక విషయం ఏమిటంటే జర్మనీ యుద్ధ సమయంలో మరీ కొత్త కొత్త ఆయుధాలు టార్పేడోస్ అనేక కొత్త టెక్నాలజీ డెవలప్ చేసి యుద్ధం పేరిట టెస్టులు చేసింది. అలాగే ఆపరేషన్ సింధూర్‌లో పాకిస్థాన్ పై వాడిన డిఫెన్స్ సిస్టంలో అన్ని అంటే ఆకాష్, బ్రహ్మోస్, ఇతర బ్లాస్టిక్ మీసాయిల్స్, పాక్‌కు సప్లై చేసిన న్యూటెక్ అని నమ్మించి మార్కెట్ పెంచుకోవడానికి ఇచ్చిన చైనా,అమెరికా, తుర్కివాటిని తుక్కు కింద బ్లాస్ట్ చెయ్యడమే కాక ప్రపంచానికి ఎందుకు పనికిరావు అని నిరూపించింది.మనకు ఇటు మన వాటిని టెస్ట్ చేసుకునేందుకు అటు మన పవర్ నిరూపించింది. మన ధర్మం మనల్ని కాపాడుతుంది.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

## వైద్యులకు సదుపాయాలు కల్పించాలి

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పదవీవిరమణ తర్వాత సిజిహెచ్ఎస్ పథకంఆరోగ్య సేవలకుఉంది. ఈపథకంతో ఉన్న ప్రస్తుత కేంద్రాలకు అద్దె భవనాలు ఎక్కువ. రాష్ట్ర ప్రభుత్వాలు వారి సొంత అవసరాలకు వీరుఅద్దెకు ఇవ్వలేరు. వైద్యులకు, లబ్ధిదారులకు తగినవసతి, కనీససదుపాయాలు లేవు.వైద్యుల కొరత, పరిమిత కేంద్రాలవల్ల ఎన్నో సమస్యలున్నాయి. రాష్ట్ర కేంద్రాల్లో ఉన్నత అధికార్లు ఉండడం వల్ల వైద్యాధికారుల సమస్యలు వారికి విన్నవించడం తప్ప నిర్ణయం, మార్పులు చేసే అవకాశం లేదు. ఫిర్యాదులు ఎన్నో అపరిష్కృతంగా ఉన్నాయి.


-బొల్లోజు మేఘనాధం, విశాఖపట్నం

# కులగణన పేదలను గుర్తించేందుకేనా?



ఎనుగొండ నాగరాజ నాయుడు

ప్రజల సామాజిక ఆర్థిక స్థితిగతులు తెలిపేదే వర్గ విశ్లేషణ అని భారత రాజ్యాంగం భావించితే, కాదు కులమని సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా పదేపదే తెలిపింది. కుల ఆధారిత జీవనాధార అంతరాల సమాజం మనది. 1931 సెన్సస్ ప్రకారం 4147 కులాలుగా గుర్తించినారు. యంత్ర పొలజికల్ సర్వే ప్రకారం 6325కులాలు దేశంలో ఉన్నాయి. 2011లో యూపీఏ గవర్నమెంట్-2 నిర్వహించిన సోషియో ఎకనామిక్ సర్వే ప్రకారం 4673034 కులాలు ఉపకులాలు గోత్రాలు కలిగిన వారిగా గుర్తించడం జరిగింది(దీనిని విడుదల చేయలేదు). ఈ దేశం కులాలమయం. అభివృద్ధి ఫలాలు అందరికీ అందలేదు. బీహార్‌లో జరిగిన కులగణాల వలన అక్కడ మూడింట రెండు వంతులు వెనుకబడిన వర్గాల ప్రజలు కర్ణాటకలో జరిగిన సామాజిక ఆర్థిక సర్వే ప్రకారం 50శాతం పైగా రిజర్వేషన్లు కావాలని వెనుకబడిన వర్గాలు కోరుకుంటున్నారు. కులగణన జాతీయ సమస్యగా మారింది. కులగణన కోరిన రాహుల్ గాంధీని అర్బన్ నక్సలైట్‌గా పేర్కొన్న వాళ్లు ఇప్పుడు అదే కులగణన కోరుకుంటున్నారు. వీళ్ళు రూరల్ నక్సలైట్లు? వీరి ప్రకారంనిన్నటి వరకు దేశంలో నాలుగే నాలుగు కులాలు ఉండేవి అవి ( పేదలు ,యువత, స్త్రీలు, రైతులు). ఇప్పుడు వీళ్ల దేశంలో ఉన్న అన్నికులాలను వారి సామాజిక ఆర్థిక రాజకీయ స్థితిగతులను గురించి లెక్కించుతారా? లేదా దేశంలోని వివిధ కులాల శాతం మాత్రమేనా? అప్పుడు కులగణన రాజకీయ లబ్ధి కోసమే అవుతుంది. ఓబీసీలకు రాజ్యాంగం తొలి ప్రతిలో రిజర్వేషన్ లేదు. తమిళనాడులో నిరసనలను చెలరేగాక సుప్రీంకోర్టు జోక్యంతో రాజ్యాంగాన్ని తొలి సవరణకు ఆర్టికల్ 15(4) చేర్చి రాష్ట్రాల స్థాయిలో విద్యా ఉద్యోగాలు రిజర్వేషన్ కల్పించారు. అయితే కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ఈ సౌకర్యం కల్పించలేదు. ఓబీసీలు సామాజిక విద్య ఆర్థిక రంగాల్లో ఎదుర్కొంటున్న వివక్ష వెనుకబాటుతనం పేదరికలను తొలగించడానికి అవసరమైన సూచనలు ఇవ్వడానికి 1979 జనవరి 1న అప్పటిప్రధాని మొరార్జీ దేశాయి బిపి మండల్ కమిషన్ వేశారు. దేశ జనాభాలు ఓబీసీలు 54శాతం ఉన్నారని మండల కమిషన్ తేల్చింది. వారికి కేంద్ర ప్రభుత్వంలో ప్రభుత్వ రంగసంస్థల 27శాతం రిజర్వేషన్ కల్పించాలని సూచించింది. ఆ సిఫార్సులన్నీ ఒక దశాబ్దం తర్వాత 1990 ఆగస్టు 7న అప్పటి ప్రధాని వీపీ సింగ్ ఆమోదించారు. ఓబీసీలకు రిజర్వేషన్ కల్పించడం



సహించలేని ఆధిపత్య కులాలు తీవ్ర ఆగ్రహంతో రగిలిపోయాయి. ఉత్తర భారతదేశంలో నిరసనజ్వాలలు చెలరేగాయి. స్వాతంత్రం వచ్చాక గడిచిన 78 ఏళ్లలో 14 మంది ప్రధానులు మారారు గాని ఒక్కరూ కులగణాల జరపడానికి సాహసించలేదు. బ్రిటిష్ ప్రభుత్వంలో జనాభా లెక్కల కమిషనర్‌గా ఉన్న జెహెచ్ హటాన్ 1931లో మనదేశంలో కులగణనను నిర్వహించాడు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉండగా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ 2011లో సామాజిక ఆర్థిక కులగణనను నిర్వహించింది. దానిమీద నిరసనలు చెలరేయగలడంతో ఆ నివేదికను బయటకు రాకుండా నిలిపివేశారు. మనం ఇప్పటికీ 90ఏళ్ల క్రితంకులాల గణాంకాల ఆధారంగానే దేశ జనాభాలో కులాల శాతాల గురించి మాట్లాడుతున్నాం. జనాభా లెక్కల్లో ఎస్సీ ఎస్టీలు వరకు వివరాలు సేకరిస్తుంటారు. అది కూడా 2011 తర్వాత ఆగిపోయింది. 78ఏళ్ల స్వాతంత్ర్యం కులగణన నిర్ణయాన్ని గొప్ప చర్యగా భావించడం రాజకీయంగా సబబే కావచ్చు కానీ దాని వెనుక సామాజిక ఆర్థిక రంగాల్లో వైఫల్యమే కొట్టొచ్చినట్లు కనబడుతుంది. వైఫల్యాలు పునరావృతం కాకుండా ఎటువంటి చర్యలు,విధానాలు చేపట్టాలో స్పష్టం చేయకుండా కేవలంకులాలను లెక్కించడం వల్ల జరిగేలాభం పెద్దగా ఉండదు. కులంతోపాటు ఉద్యోగ, విద్య,ఆస్తులు వివరాలను పక్కాగా సేకరించి వాటిని బహిరంగపరిస్తే రాజకీయ రంగమే చాలా ఒడిదుడుకులకు లోను కావలసి వస్తుంది. కులజనాభాను బట్టి ఉద్యోగాలు పదవులు ఉండాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. ఇది జాతీయ సమస్యగా ఉన్నది. అందుకోసం రిజర్వేషన్‌పై సుప్రీంకోర్టు విధించిన 50శాతం పరిమితిని ఎత్తివేయాలని గట్టిగా కోరుతోంది. దేశవ్యాప్తంగా కులలెక్కలు అందుబాటులోకి వస్తే ఆపరిమితి తొలగించాలనే ఒత్తిడి తీవ్రమోతుంది. ఆర్థికాభివృద్ధి ఫలాలు అందరికీ అందని విధానాలు ఎప్పటిలాగే కొనసాగితే కులం ప్రాంతం ఆధారంగా కొత్త డిమాండ్లు పుట్టుకొస్తూనే ఉంటాయి. కులాల్లో ఆర్థిక అంతరాలను పరిగణలోకి తీసుకొని మాత్రమే రిజర్వేషన్ కల్పించాలని ఉన్నత న్యాయస్థానాలు చేస్తున్న విజ్ఞప్తులను పట్టించుకోవాల్సిన సమయంవచ్చింది. ఆదాయ సంపద అసమానత్వం మనభారత్లో చాలా తీవ్రంగా ఉందని ఇప్పటికే ఎన్నో అధ్యయనాలు వచ్చాయి. పరిస్థితిని ఎంతో కొంత చక్కదిద్దడానికి తోడ్పడితేనే కులగణన సార్థకత లభిస్తుంది. దానికి విరుద్ధంగా జరిగితే ప్రజాస్వామ్యం సంకుచిత భావాలతో సతమతమైపోతుంది. హేతుబద్ధత లోపిస్తుంది. పేదరికం నిరుద్యోగాన్ని ఆదాయ అసమానతలను తొలగించుకోవాలనుకునే వారికి కులగణన జనగణన అనే ప్రశ్నలు ఎందుకు వస్తాయి? ఏ కులం వారు ఎంతమంది ఉన్నారో ఎన్ని ఓట్లు దండుకోవచ్చు అనుకునే వాళ్లకు కులగణన అవసరమేమో ఇదే కదా ఓటు బ్యాంకు రాజకీయమంటే. జనగణలోనే కులగణన చేయకూడదా? జనాభా లెక్కల్లోనే కులగణన చేసి ఎవరు అభివృద్ధి ఫలాలు అందుకోలేకపోతున్నారు చెప్పగలం. అప్పుడు కులపరమైన విభజన సమాజంలో ఉండే అవకాశంలేదు.కులగణన అనేది రాజ్యాంగం పరిధిలోనిది. 246అధికరణం కింద ఏడో షెడ్యూల్లో 69వజాబితాలో జనాభా లెక్కల ప్రస్తావనఉంది. ఇది కేంద్ర ప్రభుత్వ బాధ్యతని రాజ్యాంగం చెబుతున్నది. ●

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# శ్రీనగర్ నుంచి ఇక హజ్ సర్వీసులు




## నేటి నుంచి ఎయిర్‌పోర్టు పునఃప్రారంభం

## జెకె, లడఖ్ నుంచి 3,900 మంది హజ్ యాత్రికులు

**శ్రీనగర్, మే 13:** భారత్‌పాకిస్తాన్ మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో గత ఆరు రోజులుగా మూతపడిన శ్రీనగర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమాన సర్వీసులు నేటినుంచి తిరిగి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. దీంతో ప్రయాణికులతో పాటు, హజ్ యాత్రకు సిద్ధమైన యాత్రికులు కూడా ఊపిరి పీల్చుకున్నారు. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి ప్రతిగా, భారత బలగాలు ఈనెల 7న పాకిస్తాన్ మరియు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరుతో దాడులు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరగడంతో, ముందు జాగ్రత్త చర్యగా మే 7వతేదీ నుంచి శ్రీనగర్ విమానాశ్రయంలో పౌర విమానయాన కార్యకలాపాలను నిలిపివేశారు. ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు సరిహద్దు ప్రాంతాల్లో ఎటువంటి అసాధారణ కార్యకలాపాలు జరగలేదని భారత వైమానిక దళం ధృవీకరించడంతో విమానాశ్రయాన్ని తిరిగి తెరవాలని అధికారులు నిర్ణయించారు. దీనికి అనుగుణంగా, ఉత్తర మరియు పశ్చిమ భారతదేశంలోని 32 విమానాశ్రయాలను పౌర విమానాల రాకపోకల కోసం తిరిగి తెరుస్తున్నట్లు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సోమవారం నోటీసులు జారీ చేసింది. అంతర్జాతీయ విమాన మార్గాల పునఃప్రారంభానికి కూడా ప్రత్యేక నోటీసు విడుదల చేశారు. శ్రీనగర్ విమానాశ్రయంలో రేపటి నుంచి విమాన సర్వీసులు నడుస్తాయి. ఈ విషయాన్ని ఇప్పటికే విమానయాన సంస్థలకు తెలియజేశామని శ్రీనగర్ విమానాశ్రయ డైరెక్టర్ జావేద్ అంజుమ్ తెలిపారు. విమానాశ్రయం నేటి నుంచే కార్యకలాపాలు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, విమానయాన సంస్థలకు తమ విమానాలను, ప్రయాణికులను సిద్ధం చేసుకోవడానికి కొంత సమయం అవసరమని, అందుకే మంగళవారంనుంచి సర్వీసులు ప్రారంభిస్తున్నారని ఆయన వివరించారు. విమానాశ్రయం మూసివేత కారణంగా జమ్మూ కశ్మీర్ నుంచి హజ్ యాత్రకు వెళ్లాల్సిన యాత్రికులకు అంతరాయం కలిగింది. 2025 వార్షిక హజ్ యాత్ర కోసం జమ్మూ కాశ్మీర్ నుంచి 178 మంది యాత్రికులతో కూడిన మొదటి బృందం మే 4న సౌదీ అరేబియాకు బయలుదేరింది. ఆ తర్వాత విమానాశ్రయం మూసివేయడంతో, ఈనెల 7 నుంచి 12వ తేదీ మధ్య బయలుదేరాల్సిన ఏడు హజ్ విమానాలను అధికారులు రద్దు చేయాల్సి వచ్చింది. హజ్ విమానాల పునఃప్రారంభంపై జమ్మూ కాశ్మీర్ హజ్ కమిటీఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ షుజాత్ అహ్మద్ ఖురేషీ స్పందిస్తూ, షెడ్యూల్ ప్రకారం 14 నుంచి హజ్ విమానాలు తిరిగి ప్రారంభమవుతాయి. ఈనెల 14, 15 తేదీలలో షెడ్యూల్ ప్రకారం మూడు విమానాలు నడుస్తాయి. గతంలో రద్దయిన ఏడు విమానాల కోసం త్వరలోనే కొత్త షెడ్యూల్‌ను ప్రకటిస్తామని తెలిపారు. ఈ సంవత్సరం జమ్మూ కాశ్మీర్ నుంచి 3,622 మంది, లడఖ్ నుంచి 242 మంది యాత్రికులు హజ్ యాత్రకు వెళుతు న్నారు. మే 4 నుంచి 15వ తేదీ మధ్య శ్రీనగర్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి మొత్తం 11 హజ్ విమానాలను నడపాలని మొదట షెడ్యూల్ చేశారు.



# మరిన్ని ఎస్400లు కొనుగోలుకు భారత్ సిద్ధం

## దేశ గగనతల రక్షణ వ్యవస్థ పటిష్టం

**న్యూఢిల్లీ, మే 13:** పాక్ దాడుల్ని దీటుగా తిప్పికొట్టిన ఎస్400 గగనతల రక్షణ వ్యవస్థ మిలిటరీ దళాల ప్రశంసలు పొందుతోంది. ఈ నేపథ్యంలో మరిన్ని ఎస్400లు కావాలంటూ భారత్ రష్యాకు అధికారికంగా విజ్ఞప్తి చేసింది. ఇందుకు రష్యా సూత్రప్రాయంగా అంగీకరించిందని సమాచారం. పాక్ ప్రయోగించిన డ్రోన్లు, మిస్సైల్స్ వంటివాటిని ఎస్400 గగనతల రక్షణ వ్యవస్థ దీటుగా ఎదుర్కొన్న విషయం తెలిసిందే. మార్గమధ్యంలోనే పాక్ డ్రోన్స్, మిస్సైళ్లను ఇది ధ్వంసంచేసింది. అత్యంతకచ్చితత్వంతో, ప్రభావశీలతతో ఈ వ్యవస్థ పనిచేసిందని డిఫెన్స్ వర్గాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో మరిన్ని ఎస్400లు కొనుగోలు చేసేందుకు భారత్ నిర్ణయించుకుంది. గగనతల రక్షణ వ్యవస్థను మరింత పటిష్ఠం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. రష్యా రూపొందించిన ఎస్400ను భారత్ సుదర్శన్ చక్ర పేరుతో మోహరించిన విషయం తెలిసిందే. మొత్తం ఐదింటిని కొనుగోలు చేసేందుకు 2018లో భారత్, రష్యా మధ్య ఒప్పందం కుదిరింది. పాక్, చైనా నుంచి ముప్పు పొంచి ఉన్న తరుణంలో భారత్ వీటి కొనుగోలుకు మొగ్గు చూపింది. 2021లో తొలి ఎస్400ను పంజాబ్‌లో మోహరించారు. వచ్చే ఏడాది చివరి నాటికి భారత్‌కు ఈ ఐదు సమకూరే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఎస్400 ద్వారా నాలుగు రకాల మిస్సైళ్లను ప్రయోగించి శత్రదేశ డ్రోన్లు, యుద్ధ విమానాలు, క్రూయిజ్, బాలిస్టిక్ మిస్సైళ్లను ధ్వంసం చేయొచ్చు. ఇందులోని అత్యాధునిక ఫేజ్డ్ అరే రాడార్ ఒకేసారి 100 మిస్సైళ్ల ప్రయాణమార్గాన్ని గమనిస్తూ దాడులు చేయగలదు. శత్రుదేశ మిస్సైళ్లు, యుద్ధ విమానాలు 600 కిలోమీటర్ల దూరంలో ఉండగానే ఇది గుర్తిస్తుంది. 400 కిలోమీటర్ల దూరంలోనే ధ్వంసం చేస్తుంది.

వీటికి మొబైల్ లాంచర్లు కూడా అందుబాటులో ఉండటంతో యుద్ధ క్షేత్రంలో కావాల్సిన చోట రంగంలోకి దింపే అవకాశం కూడా ఉంది. ఎస్ 400 ముప్పు ఉండటంతో పాక్ యుద్ధ విమానాలు అనేకంమార్గమధ్యంలోనే వెనక్కు మళ్లాల్సి వచ్చింది. తాజాగా ప్రధాని మోదీ.. ఎస్400లు మోహరించిన ఆదమ్‌పూర్ వైమానిక స్థావరాన్ని కూడా సందర్శించారు. తద్వారా పాక్ వ్యాపిస్తున్న వందంతులకు చెక్ పెట్టారు.



# నేను ఏ ఆధికారిక పదవి చేపట్టను..

## ఆఖరి పనిదినం రోజున సిజెఐ సంజీవ్‌ఖన్నా వ్యాఖ్య

**న్యూఢిల్లీ, మే 13:** పదవీ విరమణ తర్వాత తాను ఎలాంటి అధికారిక పదవులు చేపట్టబోనని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్‌ఖన్నా అన్నారు. తాను న్యాయవ్యవస్థలోనే ఏదైనా చేయాలని అనుకుంటున్నానని చెప్పారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సంజీవ్‌ఖన్నా పదవీకాలం మంగళవారంతో ముగిసింది. దాంతో తన ఆఖరి రోజు కోర్టులో బెంచ్ కార్యకలాపాలు ముగియగానే సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

కాగా జసిస్ సంజీవ్‌ఖన్నా గతేడాది నవంబరు 11న భారత 51వ ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. జస్టిస్ సంజీవ్ ఖన్నాకు మాజీ న్యాయమూర్తి, దివంగత జస్టిస్ హెచ్‌ఆర్‌ఖన్నా సమీప బంధువు. 2005లో ఢిల్లీ హైకోర్టు అదనపు జడ్జిగా నియమితులైన సంజీవ్‌ఖన్నా ఆ మరుసటి యేడాది శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా, 2004 నవంబరు 11న సిజెఐగా బాధ్యతలు చేపట్టారు.

సంజీవ్‌ఖన్నా పదవీవిరమణతో భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ (బిఆర్‌గవాయ్) బాధ్యతలుచేపట్టనున్నారు. మే14న ఆయన బాధ్యతలు స్వీకరిస్తారు. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము నూతన సిజెఐతో ప్రమాణస్వీకారం చేయిస్తారు. సీనియారిటీపరంగా తన తర్వాత స్థానంలో ఉన్న జస్టిస్ గవాయ్‌పేరును ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా గతంలోనే సిఫారసు చేయడంతో కేంద్రం ఆమోదం తెలిపింది. జస్టిస్ గవాయ్ పదవీకాలం నవంబరు23న ముగియనుంది.

# అర్ధరాత్రి పారిపోయిన బంగ్లా మాజీ అధ్యక్షుడు!

## లుంగీతోనే విమానం ఎక్కేసిన అబ్దుల్ హమీద్



**ఢాకా, మే 13:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ ప్రభుత్వం కుప్పకూలి పోయినప్పటి నుంచి ఆ పార్టీ నేతలు, మద్దతు దారులంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా తాత్కాలిక ప్రభుత్వాధినేతలు వారికి చుక్కలు చూపిస్తున్నారు. ఇప్పటికే షేక్ హసీనా అక్కడి నుంచి పారిపోయి వచ్చి భారత్‌లో ఆశ్రయం పొందుతుండగా తాజాగా ఆ దేశానికి మరో మాజీ అధ్యక్షుడు దేశం విడిచి పారిపోయారు. అర్ధరాత్రి 3 గంటల సమయంలో లుంగీమీదనే విమానం ఎక్కేశారు. ప్రస్తుతం ఆయన థాయ్‌లాండ్ వెళ్లినట్లు తెలుస్తుండగా తాత్కాలిక ప్రభుత్వం దర్యాప్తు చేపట్టింది. రిజర్వేషన్ల కోటా అంశంతో బంగ్లాదేశ్ రణరంగంగా మారగా 2024 ఆగస్టు నెలలో నిరసనకారులు ప్రధాని ప్యాలెస్‌ను చుట్టుముట్టారు. దీంతో 15 ఏళ్ల పాలనకు ముగింపు పలికి షేక్ హసీనా ఆగస్టు 5వ తేదీన ఆ భారత దేశానికి పారిపోయి వచ్చారు. అప్పటినుంచి ఇక్కడే ఉంటూ ఆమె ఆశ్రయంపొందుతున్నారు. అయితే ఆ తర్వాత నోబెల్‌గ్రహీత ముహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వాధినేతగా పదవీ బాధ్యతలు చేపట్టి దేశాన్ని పాలిస్తున్నారు. అలాగే షేక్ హసీనాను అక్కడికి రప్పించాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అంతేకాకుండా అవామీ లీగ్ పార్టీ మద్దతుదారులు, నేతలకు చుక్కలు చూపిస్తున్నారు. అనేక కేసుల్లో వారిని ఇరికిస్తూ జైల్లలో పెడుతున్నారు. ముఖ్యంగా ఈ ఏడాది జనవరిలో మాజీ అధ్యక్షుడు అబ్దుల్ హమీద్ పై కూడా హత్య కేసు నమోదు చేశారు. ఇది చాలదన్నట్లుగా తాజాగా అవామీ లీగ్ పార్టీని పూర్తిగా నిషేధిస్తున్నట్లు సోమవారం రోజు బంగ్లా సర్కారు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. అవామీ పార్టీ, దాని నాయకులపై ప్రత్యేక ట్రైబ్యునల్ విచారణ పూర్తయ్యేవరకు ఈ నిషేధం కొనసాగుతుందని వెల్లడించింది. దీంతో అవామీ లీగ్ పార్టీకి చెందిన వాళ్లంతా మరింత భయపడిపోతున్నారు. ఇలాంటి సమయంలోనే 81 ఏళ్ల వయసు కల్గిన మాజీ దేశ అధ్యక్షుడు అబ్దుల్ హమీద్ ఢాకా అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి థాయ్ ఎయిర్‌వేస్ విమానం ఎక్కినట్లు తెలుస్తోంది.

ముఖ్యంగా అర్ధరాత్రి 3 గంటల సమయంలో లుంగీ కట్టుకుని ఉండగానే దేశం విడిచి పారిపోయినట్లు సమాచారం. ఆయనతో పాటు సోదరుడు, బావ కూడా ఉన్నారంటూ ఇందుకు సంబంధించిన వీడియోలను కూడా విడుదల చేశారు. దీంతో యూనస్ సర్కారు దర్యాప్తు చేపట్టింది. ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేసి మరీ అనేక మందిపై చర్యలు తీసుకుంది.

# ట్రంప్ పశ్చిమాసియా పర్యటన మొదలు!



**రియాద్, మే 13:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పశ్చిమాసియా పర్యటనలో భాగంగా మంగళవారం సౌదీ అరేబియాకు చేరుకున్నారు. ఆయనకు యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ స్వాగతం పలికారు. ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత చేపట్టిన తొలి పెద్ద పర్యటన ఇదే. దీనిలో భాగంగా ఆయన సౌదీ, యుఎఇ, ఖతార్‌ను సందర్శించనున్నారు. మంగళవారం ఉదయం ఆయన విమానం రియాద్‌కు చేరుకొంది. ట్రంప్ వెంట అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్, వాణిజ్య మంత్రి హోవర్డ్ లుట్నిక్, ఇంధన శాఖ మంత్రి క్రిస్ రైట్ ఉన్నారు. పశ్చిమాసియా పర్యటన నాలుగు రోజులపాటు జరగనుంది. మంగళవారం ట్రంప్ కోసం ఏర్పాటు చేసిన విందులో పలు కంపెనీల సిఇఒలు పాల్గొననున్నారు. వీటిల్లో అమెజాన్, ఎన్విడియా, ఓపెన్ ఎఐ, ఉబర్, కోకాకోలా, గూగుల్, బోయింగ్ సిఇఒలు ఉంటారన్నారు. దీనికి టెస్లా సారథి మస్క్ కూడా హాజరుకానున్నారు.

తాను తుర్కియేకు కూడా వెళ్లే అవకాశం ఉన్నట్లు ట్రంప్ స్వయంగా వెల్లడించారు. ఈ నెల 15 నుంచి ఉక్రెయిన్, రష్యా మధ్య చర్చలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పుతిన్, జెలెన్‌స్కీతో నేరుగా చర్చించే అవకాశాలున్నాయి.

**విమానం తాత్కాలికంగా బదలీనే..**

తనకు ఖతార్ రాజకుటుంబం అత్యంత విలువైన బోయింగ్ 737 విమానం గిఫ్ట్‌గా ఇవ్వనుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెబుతున్నారు. మరోవైపు ఆ బహుమతి తీసుకోవడం అనైతికం.. అన్న అంశాన్ని ఆయన కొట్టిపారేశారు. దాదాపు 400 మిలియన్ డాలర్ల విలువైన విలాసవంతమైన విమానాన్ని కానుకగా అందించనున్నట్లు ప్రచారం మొదలైంది. దీనిని ఎయిర్‌ఫోర్స్ వన్ కింద వాడుకోవాలని ట్రంప్ ఆలోచిస్తున్నారు. ఇప్పటివరకు అమెరికా అధ్యక్షులకు అందిన అత్యంత విలువైన బహుమతి ఇదే కావొచ్చు. దీనిని స్వీకరించడంపై వచ్చిన విమర్శలను తోసిపుచ్చారు. 'అంత ఉదారంగా ఖతర్ రాజకుటుంబం ఇచ్చే బహుమతిని వద్దనడానికి నేను మూర్ఖుడిని కాదు' అని పశ్చిమాసియా పర్యటనలకు వెళ్లే ముందు ట్రంప్ వ్యాఖ్యానించారు. చివరలో దీనిని ప్రెసిడెన్షియల్ లైబ్రరీకి ఇచ్చేస్తానన్నారు. వ్యక్తిగత అవసరాలకు వాడుకొనే ఉద్దేశం లేదని తేల్చిచెప్పారు. మరోవైపు ఖతార్ ప్రతినిధి మాత్రం తాము విమానం ఇస్తున్నట్లు జరుగుతున్న ప్రచారం సరికాదన్నారు. తాత్కాలికంగా ఓ విమానాన్ని బదలీ చేసే అంశం మాత్రమే చర్చల్లో ఉందని వెల్లడించారు.

# భారత్‌పై పాక్ బోగస్ వార్తల క్యాంపెయిన్

**న్యూఢిల్లీ, మే 13:** భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ఎదుర్కొనే సత్తా లేక పాకిస్థాన్ తప్పుడు ప్రచారానికి తెరలేపింది. పాత ఫొటోలను ఎడిట్ చేసి తన ప్రజలను, ప్రపంచాన్ని నమ్మించే ప్రయత్నం చేసింది. స్వయంగా సైనిక ఉన్నతాధికారులు ప్రెస్ మీట్ పెట్టి మరీ ఫేక్ ఫొటోలతో మభ్యపెట్టే ప్రయత్నం చేశారు. ఇది నమ్మి పాక్ ప్రజలు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. పాక్ తప్పుడు ప్రచారాన్ని ఆ దేశ ప్రజలు నమ్మారు కానీ ప్రపంచం నమ్మలేదు. సోషల్ మీడియా యుగంలో ఫేక్ వార్తల గుట్టు రట్టుచేయడం ఎంతసేపు ఫ్యాక్ట్ చెక్ పేరుతో పలు మీడియా సంస్థలు, సోషల్ మీడియా యూజర్లు పాక్ కుటిల నీతిని ఎప్పటికప్పుడు బయటపెట్టారు. ఇటీవల పాక్ డీజీ ఐఎస్ పీఆర్ ప్రెస్ మీట్ లో ఆ దేశ నేవీ అధికారి చూపించిన చిత్రం గుట్టును తాజాగా ఓనెటిజన్ బట్టబయలు చేశారు. అసలేం జరిగిందంటే భారత నౌకా దళాన్ని కట్టడి చేసేందుకు తమ యుద్ధ నౌకలను, ఫైటర్ జెట్లను, సబ్ మెరైన్లను సముద్రంలో వేగంగా మోహరించామని పాక్ నేవీకి చెందిన ఉన్నతాధికారి ఒకరు ప్రెస్ మీట్‌లో ప్రకటించారు. ఇందుకు సంబంధించిన ఫొటో ఇదేనంటూ ఓ చిత్రాన్ని ప్రదర్శించారు. అందులో మూడు యుద్ధ నౌకలు వాటిపై ఎగురుతున్న మూడు నిఘా విమానాలు, నౌకల పక్కనే ఓ సబ్ మెరైన్ కనిపిస్తున్నాయి. అయితే, పాక్‌కు అంత సీన్ లేదని, ఈ ఫొటో ఎక్కడి నుంచి ఎత్తుకొచ్చిందని నెటిజన్లు క్రాస్ చెక్ చేశారు. ఫ్యాక్ట్ చెక్‌లో.. ఈ ఫొటో 2023లో చైనాతో కలిసి పాకిస్థాన్ హిందూ మహా సముద్రంలో నౌకాదళ విన్యాసాలు చేపట్టిన నాటి ఫొటో అని తేలింది. బీజింగ్ ఇస్లామాబాద్‌కు చెందిన యుద్ధ నౌకలు పెట్రోలింగ్ ఫార్మేషన్‌గా ఏర్పడినవి. వాటిపైన ఎగురుతున్న లాక్ హీడ్‌మార్టిన్ సంస్థ తయారుచేసిన పీ3సీ ఓరియన్ విమానాలు అని బయటపడింది. ఈ ఫొటోను కాస్త ఎడిట్ చేసి ఓ సబ్‌మెరైన్ చిత్రాన్ని జోడించి మీడియా ముందు ప్రదర్శించారని నెటిజన్లు చెబుతున్నారు.

# ఆరేళ్ల కనిష్టానికి రిటైల్ ద్రవ్యోల్బణం

**న్యూఢిల్లీ, మే 13:** భారత్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం ఏప్రిల్ 2025లో ఆరేళ్ల కనిష్ట స్థాయికి చేరింది. కూరగాయలు, పప్పులు వంటి ఆహార పదార్థాల ధరలు తగ్గడం వల్ల సామాన్యులకు ఊరటనిచ్చింది. ఆర్బీఐ కూడా ధరల పరిస్థితి మెరుగుపడటంతో ఇటీవల వడ్డీ రేట్లనుతగ్గించిన సంగతి తెలిసిందే. రాబోయే రోజుల్లో ద్రవ్యోల్బణం అదుపులో ఉంటుందని అంచనా వేసున్నారు. నిత్యావసర వస్తువులు, ఇతర ఉత్పత్తుల ధరలు దిగిరావడంతో దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం ఏకంగా ఆరేళ్ల కనిష్ట స్థాయికి చేరుకుంది. ఏప్రిల్ 2025లో రిటైల్ ద్రవ్యోల్బణం 3.16 శాతంగా నమోదైంది. అంతకుముందు మార్చిలో ఇది 3.34 శాతంగా ఉండగా, గత ఏడాది ఏప్రిల్‌లో ఏకంగా 4.83 శాతంగా నమోదైంది. 2019 జులై తర్వాత ఇదే అత్యల్ప ద్రవ్యోల్బణం. ఏప్రిల్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గడానికి ప్రధాన కారణం ఆహార పదార్థాల ధరలు గణనీయంగా తగ్గడమే. కూరగాయలు, పండ్లు, పప్పులు, ఇతర మాంసకృత్తులు అధికంగా ఉండే ఆహార పదార్థాల ధరలు తగ్గుముఖం పట్టాయి. పప్పుల ధరలు 5.23 శాతం తగ్గాయి. మార్చిలో కూడా 2.73 శాతం తగ్గుదల కనిపించింది. చిరుధాన్యాల ధరలు పెరుగుదల స్వల్పంగా తగ్గింది. మార్చిలో 5.93 శాతం పెరిగిన ధరలు, ఏప్రిల్‌లో 5.35 శాతానికి పరిమితమయ్యాయి. ఆహార పదార్థాల ధరలు తగ్గడంతో పాటు, ఇతర నిత్యావసర వస్తువుల ధరలుకూడా స్థిరంగా ఉండటం ద్రవ్యోల్బణం తగ్గడానికి దోహదం చేసింది. దీనివల్ల సామాన్యుడిపై ఆర్థిక భారం తగ్గుతుంది. దీంతో వారి కొనుగోలు శక్తి పెరుగుతుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్యోల్బణాన్ని 4 శాతంలోపు అదుపులో ఉంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో ద్రవ్యోల్బణం 3.16 శాతానికి తగ్గడం ఆర్బీఐకి ఊరటనిచ్చేవిషయం. ధరలపరిస్థితి మెరుగు పడటంతో ఇప్పటికే ఆర్బీఐ.. గత రెండు దఫాలుగా కీలక వడ్డీరేట్లను 50 బేసిస్ పాయింట్లు తగ్గించింది.

# యుఎస్‌లో రోడ్డు ప్రమాదం ఇద్దరు భారతీయ విద్యార్థుల దుర్మరణం

**న్యూయార్క్, మే 13:** ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లిన ఇద్దరు భారతీయ విద్యార్థులు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. వారు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టడంతో ఈఘటన చోటుచేసుకుంది. మృతులను సౌరవ్ ప్రభాకర్ (23), మానవ్ పటేల్ (20)గా గుర్తించారు. అమెరికా కాలమానం ప్రకారం శనివారం ఉదయం జరిగిన ఈ ప్రమాద ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వీరిద్దరూ ఒహాయోలోని క్లీవ్‌ల్యాండ్ స్టేట్ యూనివర్సిటీలో చదువుతున్నారు. ఈ నెల 10న పెన్సిల్వేనియాలోని లాంకస్టరన్ కౌంటీలో వీరు ప్రయాణిస్తున్న కారు అదుపతప్పింది. రోడ్డు పక్కనే ఉన్న చెట్టును ఢీకొట్టి వంతెన మధ్యలో ఇరుక్కుపోయింది. ఈ ప్రమాదంలో సౌరవ్, మానవ్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మరో వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. అతడిని ఆస్పత్రికి తరలించిచికిత్స అందించారు.

# తుర్కియేకు షాక్ ఇచ్చిన పుణే వ్యాపారులు!

**పుణే, మే 13:** పహల్గాం ఉగ్రదాడితో భారత్ ప్రతీకార చర్యలు చేపట్టింది. ముఖ్యంగా 26 మంది అమాయక ప్రజలను చంపింది. పాక్ ఉగ్రవాదులేనని గుర్తించి ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఉగ్రస్థావరాలే లక్ష్యంగా చేసుకుని దాడులు చేసింది. ప్రతిదాడులుచేసిన దాయాదికి తుర్కియే మద్దతుగా నిలుస్తున్నట్లు ప్రకటించింది. ఈ విషయం గుర్తు పెట్టుకున్న భారతీయులు.. ఆ దేశానికి చుక్కలు చూపిస్తున్నారు. ముఖ్యంగా పుణేలోని వ్యాపారులు ఆదేశం నుంచివచ్చే పండ్లపై నిషేధం విధించారు. యాపిల్స్‌ను వారి వద్ద నుంచి అస్సలే దిగుమతి చేసుకోవడం లేదు.

ఫలితంగా పుణేలోని మార్కెట్ యార్డుల్లో తుర్కియే యాపిల్స్ కనుమరు గయ్యాయి. పుణే మార్కెట్ కమిటీ ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలనుంచి యాపిల్స్‌ను దిగుమతి చేసుకుంటుంది. అందులోనూ టర్కీ నుంచి ఎక్కువగా యాపిల్స్‌ను దిగుమతి చేసుకుం టుంది. సీజన్‌కు తగ్గట్లుగా పండ్లను దిగుమతి చేసుకుంటూ పుణేలో భారీ వ్యాపారాలుచేస్తారు. పహల్గాం ఉగ్రదాడితో భారత్‌పాక్ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా పాకిస్తాన్‌కు తుర్కియే మద్దతు ఇస్తున్నట్లు తెలిపింది. పాకిస్థాన్‌కు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించడాన్ని భారతీయులు కోపోద్రిక్తులయ్యారు. ముఖ్యంగా పుణే వ్యాపారులు దాన్ని గుర్తు పెట్టుకుని మరీ ఆదేశంపై పగ తీర్చుకుంటున్నారు. ఆ దేశం నుంచివచ్చే పండ్లపై నిషేధం విధించారు. ప్రస్తుతం అక్కడి నుంచి పెద్ద ఎత్తున యాపిల్స్ వస్తుండగా వాటిని అస్సలే దిగుమతి చేసుకోవడం లేదు.

ఫలితంగా పుణేలోని మార్కెట్ యార్డులన్నీ తుర్కియే యాపిల్స్ లేక వెలవెల బోతున్నాయి. బ్యాన్ తుర్కియే అని చెబుతూ ఆ దేశం నుంచి అన్ని పండ్లను బహిష్కరిస్తున్నారు. నిషేధం లేకపోయి ఉంటే దాదాపుగా రూ.1200 నుంచి రూ.1500 కోట్ల టర్నోవర్ జరిగేదని.. కానీ పాక్‌కు మద్దతు ఇవ్వడంతో టర్కీ ఇంత పెద్ద నష్టాన్ని చవిచూడాల్సి వస్తోందని వ్యాపా రులు చెబుతున్నారు. వ్యాపారాలు మనతో చేస్తూ బాగా డబ్బులు సంపాదించుకుని, మన దేశంపైకే కత్తిదువ్వే వాళ్లకు ఇలాగే గుణపాఠం చెప్పాలంటూ వివరించారు. తుర్కియేనుంచి యాపిల్స్ కొనుగోలు ఆపేసి హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఇరాన్ మరియు ఇతరప్రాంతాల యాపిల్స్‌ను కొనుగోలు చేసేందుకు ఇప్పటికే ఏర్పాట్లు చేసుకున్నామని చెప్పారు. భారత దేశం ఉగ్రవాదంపై చర్యలు తీసుకుంటుంటే తుర్కియే మాత్రం పాకిస్థాన్‌కు డ్రోన్లను సరఫరా చేసిందని వ్యాపారి సుయోగ్ జెండే గుర్తు చేశారు.

## అమృత్‌సర్‌లో విషాదం

# కల్తీమద్యం సేవించి 17 మంది మృతి



**అమృత్‌సర్, మే 13:** పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో ఘోర విషాదం చోటు చేసుకుంది. కల్తీ మద్యం తాగి 17 మంది చనిపోయారు. మరో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. సోమవారం అమృత్‌సర్ మజితా బ్లాక్‌లోని భంగాలి కలన్, తారీవాల్, సంఘ, మరారి కలన్ గ్రామాలకు చెందిన కొంతమంది ప్రజలు మద్యం తాగిన కొద్దిసేపటికే అస్వస్థతకు గురయ్యారు. వారిని దగ్గరలోని అమృత్‌సర్ సివిల్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ 17 మంది చనిపోయారు. మరో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉంది. సమాచారం అందుకున్న అమృత్‌సర్ డిప్యూటీ కమిషనర్ సాక్షి శాన్వే ఆస్పత్రికి చేరుకున్నారు. అక్కడి పరిస్థితిని సమీక్షించి అనంతరం మాట్లాడుతూ మజితా బ్లాక్‌లో ఈ విషాదకర సంఘటన చోటుచేసుకుంది. నిన్న మద్యంతాగి 5 గ్రామాలకు చెందిన ప్రజలు అస్వస్థతకు గురైనట్లు మాకు సమాచారం అందింది. వెంటనే మేము మెడికల్‌టీమ్స్‌ను గ్రామాలకు పంపాము. మెడికల్ టీమ్స్ బాధిత గ్రామాల్లో ఇంటిం టికి తిరిగి ఆరోగ్యం గురించివిచారిస్తున్నాయి. ఇప్పటి వరకు 17 మంది చనిపోయారు. మరణాల సంఖ్య ఇక పెరగకూడదని దేవుడ్ని ప్రార్థిస్తున్నాము' అని అన్నారు. ఇక, పరిస్థితి విషమంగా ఉన్న ఆరుగురిని రక్షించడానికి డాక్టర్లు అన్ని రకాలుగా ప్రయత్నిస్తున్నారు.

14-5Pg6exHMNWJQE.qxd:14-5Pg6exHMNWJQE.qxd 1/1/02 6:53 AM Page 1



### మైనింగ్ స్క్వాడ్ సిబ్బందిపై దాడి

# కారు అపహరణ, నగదు మాయం

**అంబాజీపేట, మే 13, ప్రభాతవార్త:** అంబాజీపేటలో మైనింగ్ స్క్వాడ్ సిబ్బందిపై దాడి చేసి కంపెనీకి చెందిన కారును ఐదుగురు వ్యక్తులు అపహరించుకుపోయారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు. సుధాకర్ ఇంఫ్రాటెక్ కంపెనీకి చెందిన జిల్లా స్పెషల్ మైనింగ్ స్క్వాడ్ ఉద్యోగిగా ఊడిమూడి అనిల్ కుమార్ విధులు నిర్వహిస్తున్నారు. ఈ నెల 12న అనిల్ కుమార్ తో పాటు తన తోటి ఉద్యోగులు చింతపల్లి ప్రవీణ్ కుమార్, గూడూరి రూపకాంత్ లతో కలిసి మట్టి, ఇసుకను తరలిస్తున్న వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఈ సమయంలో అంబాజీపేట హెచ్పీ పెట్రోల్ బంక్ వద్ద నెంబర్ లేని ట్రాక్టర్ మట్టిని తరలిస్తుండగా ఆ వాహనాన్ని ఆపి బిల్లు చూపించమని అనిల్ కుమార్ అడిగాడన్నారు. దాంతో ట్రాక్టర్ డ్రైవర్ అతని ఓనర్ కు ఫోన్ చేసి చెప్పడంతో పి.గన్నవరంకు చెందిన మట్టపర్తి పండుతో పాటు మరో నలుగురు అక్కడకు వచ్చి, అనిల్ కుమార్ తో పాటు వారి ఉద్యోగులతో ఘర్షణకు దిగారన్నారు.

అనిల్ కుమార్‌ను కొబ్బరి కమ్మలు, రాళ్లతో పండుతోపాటు అతని వర్గీయులు దాడి చేసి గాయపరిచారన్నారు. అనంతరం ఇంఫ్రాటెక్ కంపెనీకి చెందిన వాహనాన్ని పండు, అతని వర్గీయులు తీసుకుపోయి ఆ వాహనంలో ఉన్న కంపెనీ బిల్లు పుస్తకాలు, రూ.1.30 లక్షల నగదును అపహరించారని చెప్పారన్నారు. బాధితుడు అనిల్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె.చిరంజీవి తెలిపారు.



ప్రెస్ అకాడెమీ చైర్మన్ ఆలపాటిని సత్కరిస్తున్న దృశ్యం

# జర్నలిస్టుల్లో వృత్తి నైపుణ్యం పెంపునకు కృషి

### ఎపి ప్రెస్ అకాడెమీ చైర్మన్ ఆలపాటి సురేష్

**విజయవాడ, మే 13,ప్రభాతవార్తప్రతినిధి:** జర్నలిస్టుల్లో వృత్తి నైపుణ్యం పెంచేందుకు కృషి చేస్తానని సి. రాఘవాచారి ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా నియమితులైన ఆలపాటి సురేష్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయనను ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా ఇటీవల నియమించింది. మంగళవారం ఉదయం ఆయన గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌ని సందర్శించిన నేపథ్యంలో ఎపియూడబ్ల్యూజె, ప్రెస్‌క్లబ్, సామ్నా నాయకులు ఆయనకు పుష్ప గుచ్చం ఇచ్చి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన జర్నలిస్టుల ఇష్టాగోష్టిలో ఆలపాటి సురేష్ మాట్లాడుతూ ప్రస్తుతం అనేక మంది కొత్తగా జర్నలిజమ్‌లోకి వస్తున్నారని, అటువంటి వారందరికి అకాడమీ ద్వారా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం చేస్తామని చెప్పారు. ఎపియూడబ్ల్యూజె నేతలు మాట్లాడుతూ జర్నలిస్టులకు వృత్తిపరమైన నైపుణ్యం పెంపొందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. వర్కింగ్ జర్నలిస్ట్‌గా ఉన్న వ్యక్తిని ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా నియమించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు అకాడమీకి గవర్నింగ్ కౌన్సిల్‌ని ఏర్పాటు చేసారు.

# ప్రకృతి వ్యవసాయ విస్తరణకు కృషి చేయాలి

### రైతు సాధికార సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి.రామారావు

**విజయవాడ, మే 13 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయ విస్తరణకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని రైతు సాధికార సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి.రామారావు స్పష్టం చేశారు. మంగళవారం గుంటూరులోని ఒకసమావేశ ప్రాంగణంలో ప్రకృతి వ్యవసాయంపై మూడు రోజుల పాటు రాష్ట్ర స్థాయి శిక్షణా కార్యక్రమం ఆరంభమైంది. ఈ శిక్షణా కార్యక్రమంలో రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి వచ్చిన వ్యవసాయ శాఖకు చెందిన అధికారులు , రైతు సాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయి శిక్షణ ముగిసిన అనంతరం ఇక్కడ శిక్షణ పొందిన శిక్షకులు జిల్లాలలో డివిజన్ స్థాయిలో శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేసి రైతు సేవ కేంద్రంలో పని చేసే సిబ్బందికి శిక్షణ ఇస్తారు. ఈ కార్యక్రమ ప్రారంభోపన్యాసంలో సీఈఓ రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో 11.60 లక్షల మంది రైతులు 13 లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం విధానాలు అనుసరిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా రైతు సాధికార సంస్థ సీనియర్ కన్సల్టెంట్ డీవీ రాయుడు మాట్లాడుతూ వ్యవసాయం సంక్షోభంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రత్యామ్నాయంగా రైతులందరి చెంతకు తీసుకువెళ్లి రైతులకు ఆర్థిక తోడ్పాటు అందించాలని అన్నారు. డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో అందరూ కలిసికట్టుగా కృషి చేస్తే ప్రకృతి వ్యవసాయంను మరింత సమర్థవంతంగా అమలు చేయవచ్చునని తెలిపారు. ఈ మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో మీలోని సందేహాలను నివృత్తి చేసుకోవాలని శిక్షకులకు సూచించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం వెనుకదాగి ఉన్న సైన్స్‌పై రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్‌ఛైర్మన్ టి.విజయ్‌కుమార్ చేసిన వీడియో ప్రసంగం ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ సీనియర్ థిమాటిక్ లీడ్‌లు గోపీచంద్ చంద్రశేఖర్ థి మాటిక్ లీడ్ చక్రవర్తి సీనియర్ కన్సల్టెంట్‌లు రామచంద్రం,రవి చంద్ర, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# పొన్నాలమ్మకు పొంగళ్లు: భక్తుల సంబరాలు

**శ్రీకాళహస్తి, మే 13 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వెలసిన గ్రామదేవతగా 'పాన గల్లోని పొన్నాలమ్మ' ఆలయంలో పొంగళ్ళు సంబరాలు చోటు చేసుకున్నాయి. మంగళవారం ఉదయం నుంచి పొన్నాలమ్మ ఆలయం మహిళ భక్తులతో కిటకిటలాడింది. వందలాది మంది మహిళలు ఇక్కడ పొంగళ్ల పెట్టుకున్నారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. దాంతో అగ్రహారంలో జాతర సంబరాలు చోటు చేసుకున్నాయి. ఈఏడాది జాతరను భారీ ఎత్తున నిర్వహించుటకు చర్యలు తీసు కున్నారు. జాతరకు సంబంధించి తమిళనాడు నుంచి ప్రత్యేక నిపుణులను రప్పించారు. అగ్రహారం మొత్తం విద్యుత్ దీపాల తోరణాలతో దేదీప్యమానంగా తీర్చిదిద్దారు.

# షణ్ముఖ స్వామికి ప్రత్యేకాభిషేకాలు

**శ్రీకాళహస్తి,మే 13 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాల్లో మంగళవారం ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వళ్ళి దేవసేన సమేత చెంగల్వరాయస్వామి ఆలయం ఉంది. ఇక్కడ మంగళవారం స్వామి అమ్మవార్లకు ప్రత్యేకాభిషేకాలు నిర్వహించారు. ఇక బిక్షాల గాలిగోపురం నుంచి ప్రవేశించిన వెంటనే రంగుల గోపురం వద్ద వళ్ళి దేవసేన సమేత సుబ్రమణ్యం స్వామి ఆలయం ఉంది. అలాగే ప్రత్యేకంగా కుమారస్వామి తిప్పపై సుబ్రమణ్యం స్వామి వెలసి ఉన్నారు.



## ఈతకు వెళ్లి గల్లంతైన విద్యార్థుల మృతదేహాలు లభ్యం

**సంగం (నెల్లూరు), మే13, ప్రభాతవార్త :** సంగం మండలం కనిగిరి ప్రధాన కాలువలో గల్లంతైన ఇద్దరు అన్నదమ్ముల మృతదేహాలు లభ్యమైయ్యాయి. చందు, నందు మృతదేహాల వద్ద తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. కోవూరు మండలం చిన్నపడుగుపాడు ఎన్‌టిఎస్ సమీపంలో నివాసం ఉంటున్న బంగా గోవిందయ్య, శేషమ్మ బెలుదారి పనిచేస్తు జీవనం సాగిస్తు కుమారులను చదివించుకుంటున్నారు. ఈ ఇద్దరు పిల్లల అమ్మమ్మ వాళ్ళ ఇల్లు సంగంలో ఉండగా అక్కడకు వెళ్ళారు. ఈతకని కాలువలోన దిగి గల్లంతైయ్యారు. పెద్దకుమారుడు చందు 10 వతరగతికవ వస్తాడు, చిన్నకుమారాడు వెం కట నందకిషోర్ 8వ తరగతికి వస్తాడు ఈ ఇద్దరు చిన్నారులు ఇలా మృతి చెందడంతో ప్రతి ఒక్కరు కన్నీటి పర్యంతమైయ్యారు.

# ఉద్యాన సాగుకు మరింత ప్రోత్సాహం

### ఐదేళ్లలో సాగు రెట్టింపునకు ప్రణాళికలు

### 11 ప్రాధాన్య పంటలు 24 క్లస్టర్లుగా అభివృద్ధి

### హార్టికల్చర్ సమీక్షలో సిఎం చంద్రబాబు



**విజయవాడ మే 13,ప్రభాతవార్తప్రతినిధి:** గోదావరి, కృష్ణా డెల్టా మినహా రాష్ట్రంలో మిగిలిన అన్ని ప్రాంతాల్లోనూ హార్టికల్చర్ సాగును విస్తృతంగా ప్రోత్సహించాలని... రైతుకు ఎకరాకు ఏడాదికి కనీసం లక్ష రూపాయలు ఆదాయం ఆర్జించడమే లక్ష్యం కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో అన్నారు. మంగళవారం సచివాలయంలో హార్టికల్చర్‌పై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. మిరప, అరటి, మామిడి, ఆయిల్ పామ్, కోకో, డ్రాగన్ ఫ్రూట్, జీడిమామిడి, కాఫీ, కొబ్బరి, టొమాటో, ఉల్లి.. ఈ 11 ప్రాధాన్య పంటలతో రాష్ట్రంలో 24 క్లస్టర్లు ఏర్పాటు చేసి రైతులకు తోడ్పాటు అందించాలని చెప్పారు.

**లక్ష ఎకరాల్లో కోకో సాగుకు చర్యలు:** ప్రస్తుతం రాష్ట్రంలో 18.23 లక్షల హెక్టార్లలో ఉన్న ఉద్యానవన సాగును, వచ్చే ఐదేళ్లలో రెట్టింపు చేయాలి. ఆయిల్ పామ్, కోకో, కొబ్బరి పంటల డిమాండ్ దృష్ట్యా రైతులకు ఈ పంటల సాగు విషయంలో అవగాహన కల్పించాలి. ప్రపంచంలో కోకో సాగులో 1 శాతం కన్నా తక్కువగా మన దేశంలో సాగు అవుతోంది. ప్రపంచ మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌ను అందిపుచ్చుకునేలా లక్ష ఎకరాల్లో కోకో సాగు చేసేలా చూడాలి. కోకో పంట కోసిన తర్వాత నాణ్యత విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకునేలా శిక్షణ ఇవ్వాలి. అలాగే వీటికి అనుబంధంగా చిన్నతరహాలో ప్రాసెసింగ్ యూనిట్లు రైతులే నెలకొల్పేలా చేస్తే మరింత ఆదాయానికి అవకాశం ఉంటుంది. రైతులు పండించే పంటలకు అధిక విలువ తీసుకురావడంపై దృష్టి పెట్టాలని సీఎం అన్నారు.

**మైక్రో ఇరిగేషన్‌కు అత్యధిక ప్రాధాన్యత :** మైక్రో ఇరిగేషన్‌కు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న సబ్సిడీని రాష్ట్రంలో రైతులు వినియోగించుకునేలా చూడాలి. ఎస్సీ, ఎస్టీ, చిన్న రైతులకు డ్రిప్ ఇరిగేషన్‌లో ప్రాధాన్యత ఇవ్వాలి. అలాగే ఇప్పటికే రైతులు ఏర్పాటు చేసుకున్న డ్రిప్ ఇరిగేషన్‌కు ఆటోమేషన్ పరికరాలు అమర్చాలి. దీని ద్వారా నీరు, ఎరువులు ఆదా అవుతాయనే విషయం రైతులకు తెలియ జేయాలి అని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

**ఫ్రూట్ కవర్ల పంపిణీతో ఉత్తమ ఫలితాలు :** మరోవైపు ఉద్యానవనరంగానికి ఉన్న అవకాశాలను వివరిస్తూ ప్రతి నెలా అన్ని జిల్లాల్లో కాంక్లేవ్‌లు నిర్వహిస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. అలాగే 10 వేల హెక్టార్లలో పండ్ల సాగు చేస్తున్న రైతులకు రూ.32 కోట్ల వ్యయంతో ఫ్రూట్ కవర్లు సబ్సిడీపై అందించామని, దీంతో రైతులకు రూ.120 కోట్లు అదనం గా ఆదాయం వచ్చిందని వివరించారు. ఈ సమీక్షలో మంత్రి అచ్చెన్నాయుడు, అగ్రికల్చర్ మిషన్ కార్పొరేషన్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# మరో 16 ఆలయాల్లో అన్నప్రసాదం

### సిఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఆలయాల అభివృద్ధి

### ప్రముఖ ఆలయాల్లో సీసీ కెమెరాలతో పర్యవేక్షణ

### రాష్ట దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**నెల్లూరు, మే 13, ప్రభాతవార్త-వైద్యం:** రాష్ట్రంలో మరో 16 ప్రముఖ ఆలయాల్లో ప్రతినిత్యం అన్నదాన కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. మంగళవారం ఉదయం నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆనం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఇటీవల దేవాదాయశాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షా సమావేశం వివరాలు, సీఎం ఆదేశాల మేరకు దేవాదాయ శాఖలో అమలు చేస్తున్న కార్యక్రమాలను మంత్రి వివరించారు. ఆలయాల్లో అన్న ప్రసాదం పూర్తి స్థాయిలో జరగాలని, రోజువారీగా మెనూ తయారు చేయాలని, పరిశుభ్రమైన వాతావరణంలో వంటలు వండాలని, భక్తులకు నాణ్యమైన భోజనం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న ప్రధానమైన ఏడు ఆలయాలలో అన్న ప్రసాదం వితరణ ఇప్పటికే జరుగుతుందని, మరో 16 ప్రముఖ దేవాలయాలలో కూడా అన్న ప్రసాదం అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని మంత్రి చెప్పారు. అన్న ప్రసాదం వితరణ కోసం ఎంత ఖర్చువుతుందనే వివరాలు సేకరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఒకటి రెండు రోజులు మాత్రమే తెరిచే ఆలయాలు కొన్ని ఉన్నాయని, అందులో కందుకూరు సమీపంలోని మాలకొండ లక్ష్మీ నరసింహా ఆలయం ఒకటిగా మంత్రి చెప్పారు. మాలకొండలో ఇప్పటికే ప్రతి శనివారం అన్నదానం అందిస్తున్నప్పటికి ఇక నుంచి ఒక ప్రత్యేక కార్యక్రమంగా అన్నప్రసాదాన్ని భక్తులకు అందిస్తామని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో ప్రధానంగా నాలుగు రకాల దేవాలయాలు ఉన్నాయని, ఆలయాలకు వచ్చేటువంటి వార్షిక ఆదాయమును బట్టి ఆలయాలు విడివిడిగా విభజించడం జరిగిందన్నారు. 6ఏ కేటగిరిలో ఉన్న 169 ఆలయాల్లో ఆ ఆలయాల్లో ఉన్నటువంటి ఆదాయ వనరులను బట్టి, కొంచెం ఆదాయం వనరులు అధికంగా ఉన్న 22 ఆలయాల్లో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కార్యక్రమాలు జరపాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. భక్తుల భద్రత కోసం ప్రముఖ ఆలయాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణ ఖచ్చితంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ఆ మేరకు చర్యలు తీసుకుంటామని ఆనం చెప్పారు. అలాగే శ్రీశైలం దేవస్థాన అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. శ్రీశైలంలో అటవీశాఖకు, దేవాదాయ శాఖకు మధ్య భూ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి అతి త్వరలో సమావేశం ఏర్పాటు చేయబోతున్నారన్నారు. ఒక ప్రణాళిక ప్రకారం శ్రీశైలం దేవస్థానాన్ని తీర్చిదిద్దనున్నట్లు మంత్రి చెప్పారు. రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రముఖ ఆలయాలు, శైవ క్షేత్రాలతో పాటు లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మంత్రి చెప్పారు.

# పెంచలకోనలో శ్రీవారికి వైభవంగా వసంతోత్సవాలు

### చక్రతళ్వార్‌కు చక్రస్నానం

### స్వామి వారి మూలమూర్తికి అభిషేకం



**రాపూరు (నెల్లూరు), మే13, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో పెనుశిల లక్ష్మీ నృసింహ స్వామి వారికి నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో బాగంగా మంగళవారం స్వామి వారికి వసంతోత్సవాలు నిర్వహించారు. ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామి,అమ్మవార్లకు వసంతోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల సేవా కమిటీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, ఉపకమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చకులు గుండ్లూరు శశి స్వామి, ఇతర అర్చక స్వాములు, భక్తులు, సేవా కమిటీ సభ్యులు ఒకరిపై ఒకరు రంగురంగుల వసంతాలను చల్లుకొన్నారు. ఛైర్మన్, ఇఒ, అర్చకులు గిరిజన మేళాలు వాయిస్తూ ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను, స్వామి వారి చక్రతళ్వార్‌ను స్వామి వారి ఉద్యానవన మండపంలోకి తీసుకోని వచ్చి అక్కడ స్వామి అమ్మవార్లకు, పలు రకాలైన అభిషేకాలు, కళశాభిషేకాలు నిర్వహించారు. తదుపరి స్వామి వారి పుష్కరిణిలో స్వామి వారి చక్రతళ్వార్‌కు పూజలు నిర్వహించి చక్రస్నానం నిర్వహించారు. స్వామి వారి చక్రతాళ్వార్‌తో పాటు ఛైర్మన్, ఇఒ, అర్చక స్వాములు, సేవా కమిటీ సభ్యులు, భక్తులు గోవింద నామస్మరణలు చేస్తూ చక్రస్నానాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి ప్రధాన ఆలయంలో స్వామి వారి మూలమూర్తికి అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సతీమణి సింధు, సేవా కమిటీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, అనిత దంపతులు, ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, దేవాదాయ శాఖ ఇఒ నూతలపాటి శ్రీధర్ నాయుడు, సేవా కమిటీ సభ్యులు, పీర్ల సోమయ్య, పెమ్మసాని సుగుణమ్మ, మేడికొండ పద్మా మోహన్ చౌదరి, స్నేహ దంపతులు, టిడిపి నాయకుడు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, తదితరులున్నారు. స్వామి వారి పూజా, కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామిల ఆధ్వర్యంలో తిరుమల వేదపాఠశాల పంచరాత్ర ఆగమ పండితులు రామానుజాచార్యులు పర్యవేక్షణలో అర్చక స్వాములు గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వినోద్ స్వామి, మోక్షజ్ఞ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.

# గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తుల అరెస్ట్

### 6 కిలోల గంజాయి స్వాధీనం



**నెల్లూరు క్రైమ్, మే 13, ప్రభాతవార్త :** రైళ్లలో మాదకద్రవ్యాలు రవాణా చేసే వారిపై ప్రత్యేక దృష్టి సారించి తరచూ తనిఖీలు చేపడుతున్నట్లు నెల్లూరు రైల్వే డిఎస్పి జి. మురళీధర్ తెలిపారు. ఈ క్రమంలోనే పూరి నుండి చెన్నై వెళ్లే రైలులో ఇద్దరు వ్యక్తులు గంజాయిని తరలిస్తుండగా రైల్వే పోలీసులు పట్టుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను మంగళవారం తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రైల్వే డిఎస్పి వెల్లడించారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు గంజాయి ఇతర మాదకద్రవ్యాల రవాణా నిరోధించే చర్యల్లో భాగంగా గుంతకల్లు రైల్వే ఎస్పి ఆదేశాల మేరకు నెల్లూరు రైల్వే డిఎస్పి పర్యవేక్షణలో జి అర్ పి సీఐ ఎ.సుధాకర్ నేతృత్వంలో రైల్వే పోలీస్ సిబ్బంది ఒరిస్సా వైపు నుండి చెన్నై వైపు వెళ్లే రైళ్లలో తరచూ తనిఖీలు చేపట్టడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో మంగళవారం అర్ధరాత్రి పూరి చెన్నై రైలులో జనరల్ కోచ్‌లో అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. కేరళ రాష్ట్రం ఎర్నాకులంకు చెందిన మహమ్మద్ ఉబాయిస్, పి ఏ సాదిక్ అనే వ్యక్తుల ప్రవర్తన అనుమానాస్పదంగా కనబడడంతో వారి వద్ద ఉన్న బ్యాగులను తనిఖీ చేశారు. అందులో ప్యాకింగ్ చేసి ఉన్న సుమారు 6 కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను విచారించగా ఏజెన్సీ ప్రాంతంలో కొనుగోలు చేసి కేరళకు తీసుకు వెళ్తున్నట్లు నిర్ధారించుకున్న రైల్వే పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ రైల్వే సీఐ సుధాకర్, ఎస్సై హరిచందన, కానిస్టేబుల్ రవి, వెంకటేశ్వర్లు, మణికంఠలను గుంతకల్లు రైల్వే ఎస్పి అభినందించినట్లు డిఎస్పి తెలిపారు.

## వ్యవసాయ కూలీల మృతిపై మాజీ సిఎం జగన్ దిగ్భ్రాంతి

**విజయవాడ మే 13 ప్రభాతవార్త ప్రతినిధి:** పల్నాడు జిల్లా వినుకొండ మండలం శివాపురం వద్ద బొలెరో ట్రక్ లారీ ఢీ కొన్న ఘటనలో నలుగురు వ్యవసాయకూలీలు దుర్మరణం చెందడంపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతు లంతా ప్రకాశం జిల్లాకు చెందిన వ్యవసాయ కూలీలుగా గుర్తించారు. వారంతా మృత్యువాత పడటంపై తీవ్రవిచారం వ్యక్తం చేశారు. ఇటువంటి దుర్ఘటన చోటు చేసుకోవడం అత్యంత బాధాకర మన్నారు. గాయపడ్డ వారికి మెరుగైన వైద్యంఅందించాలని మృతులకుటుంబాలను ఆదుకోవాలన్నారు.

## పోర్ట్ ఆధారిత ఎకానమీ: సిఎం చంద్రబాబు

### దుగ్గరాజపట్నంలో రూ.3,500 కోట్లతో నౌకా నిర్మాణ కేంద్ర ప్రభుత్వ పోర్టులు,

### షిప్పింగ్, వాటర్ వేస్ శాఖ అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ, మే 13,ప్రభాతవార్తప్రతినిధి :** సుదీర్ఘ సముద్ర తీరం ద్వారా రాష్ట్రంలో పోర్ట్ ఆధారిత ఎకానమీని సాధించేందుకు ప్రణాళికతో పని చేస్తున్నామని సిఎం చంద్రబాబాబు నాయుడు అన్నారు. రాష్ట్రంలో 1000 కి.మీ పైగా ఉన్న సముద్ర తీరాన్ని పూర్తి స్థాయిలో ఉపయోగించుకుని మారిటైం ప్రాజెక్టులు నెలకొల్పుతామని సిఎం అన్నారు. రాష్ట్రంలో తీర ప్రాంతాల్లో చేపట్టే ప్రాజెక్టులు, పోర్టులపై సిఎం సచివాలయంలో సమీక్ష చేశారు. కేంద్ర ప్రభుత్వ పోర్ట్స్, షిప్పింగ్, వాటర్ వేస్ శాఖ సెక్రటరీ టి.కె. రామచంద్రన్ తో పాటు పలువురు కేంద్ర రాష్ట్ర అధికారులతో సిఎం రివ్యూ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పోర్టులు, కొత్తగా నిర్మాణం అవుతున్న పోర్టుల స్థితిగతుల పై చర్చించారు. తీర ప్రాంతంలో ప్రతి 50 కి.మీ ఒక పోర్ట్ లేదా ఒక ఫిషింగ్ హార్బర్ నిర్మించాలనే ఆలోచనతో తాము ఉన్నామని సిఎం చంద్రబాబు కేంద్ర ప్రభుత్వ అధికారులకు తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో నెల్లూరు జిల్లా దుగరాజపట్నంలో పోర్ట్, ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు నాడు కేంద్రం అంగీకరించింది. కొత్త జిల్లా ఏర్పాటుతో తిరుపతి జిల్లా పరిధిలోకి వచ్చిన దుగరాజపట్నంలో షిప్ బిల్డింగ్ అండ్ రిపేర్ క్లస్టర్ ఏర్పాటు అంశంపై వారితో చర్చించారు. ఇనిషియల్ ఫీజిబులిటీ రిపోర్ట్ ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో 2 వేల ఎకరాల్లో షిప్ బిల్డింగ్ సెంటర్ ఏర్పాటుకు నిర్ణయించారు. దుగరాజపట్నంలో నౌకా నిర్మాణం, మరమ్మతుల క్లస్టర్, గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్‌తో కలిపి అభివృద్ధి చేస్తారు. 4 డ్రై డాక్‌లు, అవుట్ ఫిటింగ్ జెట్టీలు, షిప్ లిఫ్ట్ సౌకర్యం కలిగిన నౌకా నిర్మాణ కేంద్రం ఇక్కడ వస్తుంది. షిప్ బిల్డింగ్ పరిశ్రమకు 1000 ఎకరాలు, అనుబంధ పరిశ్రమలకు మరో 1000 ఎకరాలు భూమి అవసరం ఉంటుంది. ఈ ప్రాజెక్టు చేపట్టడానికి కేంద్రం దాదాపు రూ.3,500 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేపడుతుంది. భూసేకరణతో పాటు పరిశ్రమకు అనువైన ప్రాంతంగా దీన్ని తీర్చిదిద్దుతారు. తరువాత స్పెషల్ పర్పస్ వెహికిల్ (SPV) ఏర్పాటు చేసి ప్రపంచ స్థాయి సంస్థలను ఆహ్వానించి ఇక్కడ షిప్ బిల్డింగ్ పరిశ్రమను ఏర్పాటు చేస్తారు. నౌకా నిర్మాణ కేంద్రం ద్వారా దాదాపు రూ.26వేల కోట్ల పెట్టుబడులు వస్తాయి. ప్రత్యక్షంగా 5 వేల మందికి, పరోక్షంగా 30వేల మందికి లబ్ధి చేకూరుతుంది. ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్లేందుకు అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు.

## ఇక యధావిధిగా తిరుమలలో శ్రీవారి ప్రత్యేక దర్శనాలు

### మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**నెల్లూరు, మే 13, ప్రభాతవార్త-వైద్యం :** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ప్రత్యేక దర్శనాలను గతంలో ఏ విధంగా అయితే వీఐపీ సిఫార్సు లేఖలను స్వీకరిస్తున్నారో అదే తరహాలో ఇకపై కూడా టీటీడీ వారు ప్రత్యేక లేఖలను స్వీకరించుటకు నిర్ణయం తీసుకున్నారు. తదనుగుణంగా వీఐపీ లేఖలను యధావిధిగా అనుమతించడానికి అవసరమైన చర్యలను చేపడుతున్నామన్నారు. మే 15వ తేదీ నుండి ఏపీ, తెలంగాణ రాష్ట్ర ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సిఫార్సు లేఖలపై ఇకపై బ్రేక్‌దర్శనాలను యధావిధిగా కేటాయిస్తూ పునః ప్రారంభిస్తున్నామని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.

## రాష్ట్రంలో అన్ని పోలీసు స్టేషన్‌ల్లో సిసి కెమెరాలు

**విజయవాడ,మే13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని పోలీసు స్టేషన్లలో సిసి టివి కెమెరాలను సక్రమంగా పనిచేసేందుకు ఒక ప్రణాళిక రూపొందించాలని డిజిపిని హైకోర్టు ఆదేశించింది. సంబంధిత అధికారులను సంప్రదించి పలు అంశాలతో ఒక అథార్టీని ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. సిసి కెమెరాల పనితీరుతోపాటు ఫుటేజ్ స్టోరేజ్ వంటి సమస్యలు వస్తే వాటి వివరాలు ఆ అథార్టీకి సమాచారం చేరేలా ఏర్పాట్లు ఉండాలంది. ఎప్పుడు, ఏ సమయానికి ఫిర్యాదు అందిందో అథార్టీకి సమాచారం ఉండాలంది. సిసి కెమెరాల్లో లోపాలుంటే వాటిని రిపేర్లు చేయించడం, పూర్తిగా పనిచేయకుంటే కొత్త వాటిని ఏర్పాటు చేసేందుకు, ఇవన్నీ నిర్దిష్ట వ్యవధిలో చేసేలా చర్యలు తీసుకోవాలంది. నిర్దేశించిన గడువు లోగా చేయకపోతే అందుకు ఎవరు బాధ్యుడో కూడా గుర్తించేలా యాంత్రాంగం ఉండాలంది. జిల్లాల వారీ అన్ని సిసి టివి కెమెరాల వస్తు సామగ్రి, ఫుటేజీ స్టోరేజీ వంటివి ఉండేలా చర్యలు తీసుకోవాలంది. ఈ మేరకు ఒక ప్రణాళికను రూపొందించి సమర్పించాలని న్యాయమూర్తులు జస్టిస్ ఆర్ రఘునందన్‌రావు, జస్టిస్ కె మన్మథరావుతో కూడిన డివిజన్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది. దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 2015లో వెలువరించిన తీర్పు మేరకు అన్ని పోలీసు స్టేషన్లు, జైళ్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాల్సి వుందని, అయితే, రాష్ట్రంలో ఏర్పాటు జరగలేదంటూ అడ్వకేట్ తాండవ యోగేష్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. సుప్రీం ఉత్తర్వుల మేరకు సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని 2019 జులై 15న ఇచ్చిన ఉత్తర్వులను ప్రభుత్వం అమలు చేయలేదని పిటిషనర్ కోర్టుధిక్కార పిటిషన్ వేశారు. తదుపరి విచారణ జూన్ 17కు వాయిదా పడింది.



## నేడు అనకాపల్లిలో మాక్ డ్రిల్


### ఇన్చార్జి జిల్లా కలెక్టర్ జాహ్నవి





**అనకాపల్లి, మే 13, ప్రభాత వార్త :** శత్రు దాడి పరిస్థితి సంభవించినప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలపై బుధవారం ఉదయం మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించనున్నట్లు ఇంచార్జి జిల్లా కలెక్టరు మరియు జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి తెలిపారు. భారతదేశంలో శత్రు దాడి పరిస్థితి సంభవించినప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహన

తరువాయి 8లో..




CBSE - 10వ తరగతి ఫలితాలలో 498 మార్కులు సాధించిన శ్రేయస్ కుమార్‌ను అభినందిస్తున్న శ్రీచైతన్య స్కూల్స్ ఉత్తరాంధ్రా ఎ.జి.ఎమ్-ఎమ్.వి.సురేష్

## 10వ తరగతి ఫలితాలలో శ్రీచైతన్య విజయభేరి

- మిగతా 8 లో..

## విపత్కర పరిస్థితుల పట్ల అప్రమత్తంగా ఉందాం...

# దీటుగా ఎదుర్కొందాం...

- పెదజాలారిపేటలో జరిగిన సివిల్ మాక్ డ్రిల్ లో పౌరుల్లో చైతన్యం నింపిన రక్షణ దళాలు
- భాగస్వామ్యమైన పోలీసు, రెవెన్యూ, జీవీఎంసీ, ఎన్.డి.ఆర్.ఎఫ్., ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలు





**విశాఖపట్టణం, మే 13, ప్రభాత వార్త :** అనుకోని రీతిలో ఎదురయ్యే ఆపద పట్ల, విపత్కర పరిస్థితుల పట్ల అప్రమత్తంగా ఉందామని, ఎలాంటి క్లిష్టమైన సమస్యలనైనా దీటుగా ఎదుర్కొందామని ఎన్.డి.ఆర్.ఎఫ్., ఎస్.డి.ఆర్.ఎఫ్. రక్షక దళాలు

తరువాయి 8లో..



## ఘనంగా ముగిసిన పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి ఉత్సవాలు

**పాడేరు, మే 13, ప్రభాత వార్త :** .ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి ఉత్సవాలు మంగళవారంతో ఘనంగా ముగిశాయి.ఆదివారం నుండి ప్రారంభం అయిన ఉత్సవాలు ఘనంగా మూడు రోజులు ఉత్సవ కామిటీ నిర్వహించింది.శతకం పట్టువడ్డ కొలువు దీరిన ఉన్న అమ్మవారి ఉత్సవ విగ్రహానికి,పాదాలకు,తల్లి ఘటానికి ఉత్సవ చైర్మన్,విశ్వేశ్వర రాజు,శివరత్నం,దంపతులు,మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు,

తరువాయి 8లో..



## ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ కేసులో...

# ప్రధాన నేరస్తుడు అరెస్ట్

### నేరస్తుడు కాకినాడ వాసి వెంకట మణిచందు

### 4 స్మార్ట్ ఫోన్లు, కీపాడ్ ఫోన్ స్వాధీనం



**(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త ):** ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ " మోసాలపై విశాఖ నగర పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ మోసాలకు పాల్పడుతున్న నేరస్తులను అరెస్ట్ చేసినప్పటికి ప్రధాన నిందితుడిని పట్టుకోలేకపోయారు .. ఈ మేరకు పోలీసు కామిశనే శంఖబ్రత ఆదేశాల మేరకు ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ కేసులో ప్రధాన నేరస్తుడు అరెస్ట్ చేయడంపై సైబర్ క్రైమ్ పోలీసులు దృష్టి పెట్టారు. తాజాగా ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ ఇతర గేమింగ్ బెట్టింగ్ కార్యకలాపాలను సిటీలో నిర్వహిస్తూ అరెస్టు అయిన నిందితుడి స్టేట్మెంట్ ఆధారంగా ప్రధాన నిందితుడి ఆచూకీని రాబట్టారు. బెట్టింగ్ కేసులో పరారీలో ఉన్న కాకినాడకు చెందిన ప్రధాన ముద్దాయి సిహెచ్ వెంకట మణి చందు అలియాస్ చందును సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసారు. నిందితుడు వద్ద నుండి 4 స్మార్ట్ మొబైల్ ఫోన్లు, కీపాడ్

తరువాయి 8లో..

## దేశ భద్రతకు షష్ఠ షణ్ముఖ క్షేత్రాలలో

# ప్రత్యేక పూజలు...

### ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్....



**ఎలమంచిలి, మే 13, ప్రభాతవార్త:** తమిళనాడు లోని మధురై లో ఉన్న ప్రాముఖ్యమైన మధుర మీనాక్షి దేవాలయం, తిరుపురంకుండ్రమ్ అరుల్మీగు సుబ్రహ్మణ్య స్వామి దేవాలయాలను దర్శించి దేశం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించిన యలమంచిలి నియోజక వర్గం శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ మన దేశ శ్రేయస్సు కోసం, మన దేశానికి దైవ సంకల్పం తోడవ్వాలని ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తలపెట్టిన మహా సంకల్పంతో యలమంచిలి శాసన సభ్యులు సుందరపు విజయకుమార్ నాయకత్వంలో 100 మంది జన శ్రేణులతో కలసి తమిళనాడు లోని మధురై లో ఉన్న ప్రాముఖ్యమైన మధుర మీనాక్షి దేవాలయం, తిరుపురంకుండ్రమ్ అరుల్మీగు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు (అర్చనలు, అభిషేకాలు, కల్యాణోత్సోవం) నిర్వహించారు.ఈ సందర్భంగా సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ మన భారత దేశానికి అనుకోని పరిస్థుల లో ఏర్పడిన ఆపరేషన్ సింధూర్ జరిగిందని, ఈ లాంటి ఉద్రుక్త పరిస్థులల నేపథ్యంలో మన త్రివిధ దళాలకు దేశ ప్రధాని మోడీ బలం చేకూరాలని,

తరువాయి 8లో..

## భోగాపురం - రాంబిల్లి మధ్య సెమీ రింగ్ రోడ్ నిర్మాణానికి

# ప్రతిపాదనలు



**విశాఖపట్నం, మే 13, ప్రభాత వార్త :** సుమారు 85 కిలోమీటర్ల పొడవున అనకాపల్లి, పెందుర్తి, ఆనందపురంలను అనుసంధానిస్తూ మరీ ముఖ్యంగా భోగాపురంలో నిర్మిస్తున్న అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుసంధానంగా భోగాపురం మరియు రాంబిల్లి మధ్య 4/6/8 వరసల ప్రతిపాదిత గ్రీన్ ఫీల్డ్ యాక్సెస్ నియంత్రణ సెమీ రింగ్ రోడ్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు వీఎంఆర్డీయే చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాధన్ ఒక ప్రకటనలో తెలిపారు. వాల్యూ క్యాప్చర్ ఫైనాన్స్ ఆధారంగా నిర్మించే చర్యల్లో భాగంగా సర్వే నిర్వహణ, సన్నద్ధత, లేఅవుట్ ఖరారు, సాంకేతిక, ఆర్థిక తదితర అంశాలపై డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేసేందుకు గాను వీఎంఆర్డీయే కన్సల్టెంట్

తరువాయి 8లో..

## ధాన్యం.. ఊక మాటున

# గంజాయి రవాణా

- ఒడిస్సా నుండి విశాఖకు రవాణా
- నిఘా వేసిన టాస్కోర్స్, ఆనందపురం పోలీసులు
- కోరాపుట్ కు చెందిన నలుగురు స్మగ్లర్లు అరెస్ట్
- 200 కేజీల 40 పేకెట్ల గంజాయి స్వాధీనం
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన డిసిపి-1 అజిత వేజెండ్ల

గంజాయి గ్యాంగ్ లు పోలీసులకు సరికొత్త సవాళ్లు విసురుతున్నాయి. ఎక్కడికక్కడ గట్టి నిఘాతో గంజాయి అక్రమ రవాణను పోలీసులు అడ్డుకుంటున్నారు. దీంతో ఆ గ్యాంగ్ సరికొత్త దారుల్లో వెళ్తోంది.తాజాగా గంజాయిని ధాన్యం ఊక ముసుగులో తరలిస్తుండగా విశాఖ పోలీసులు అంతరాష్ట్ర గంజాయి గ్యాంగ్‌ను పట్టుకొన్నారు






**(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త):** గంజాయి, ఇతర మత్తు పదార్థాల నిర్మూళన కోసం విశాఖ నగర పోలీసులు అనేక చర్యలు చేపడుతూనే ఉన్నారు. అయినప్పటికీ గంజాయి స్మగ్లర్లు ఖాకీలకు సవాళ్లు విసురుతూనే ఉన్నారు. ఏదో ఒక దొడ్డిదారిన.. మత్తును గట్టు దాటిస్తున్నారు. తాజాగా విశాఖ నగర ?పరిధిలో పెద్ద ఎత్తున గంజాయి పట్టుబడింది. ధాన్యం ఊక మాటున గంజాయి రవాణా చేయడం విశేషం .. మంగళవారం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో

తరువాయి 8లో..

## దేశ భద్రతకు షష్ఠ షణ్ముఖ క్షేత్రాలలో ప్రత్యేక పూజలు...

(7వ పేజీ నుంచి తరువాయి)

రానున్న రోజుల్లో ఎన్డీఏప్రభుత్వం మరింత బల పడాలని, మన రాష్ట్రం మన దేశం సస్యశ్యామలంగా ఉండాలని అలా ఉండేందుకు ఈ ప్రత్యేక పూజల ఫలించాలని అన్నారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్నటువంటి దేవాలయాల కి , యలమంచిలి నియోజకవర్గం ఇంచార్జి శాసనసభ్యులు సుందరపువిజయకుమార్ నాయకత్వంలో 100 మంది జన శ్రేణులతో దర్శించి దేశ సౌభాగ్యం స్నేహపూర్వకమైన వాతావరణం నెలకొనడం కోసం పూజలు, అభిషేకాలు చేసే అవకాశం కల్పించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి మరొక సారి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి నాలుగు మండలాల నుండి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ కేసులో... ప్రధాన నేరస్తుడు అరెస్ట్

(7వ పేజీ నుంచి తరువాయి)

ఫోన్ స్వాధీనం చేసుకొన్నారు. నేరస్తుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఇంకా ఈ కేసులో మరికొంత మంది ముద్దాయిలు, బెట్టింగ్ ఆడుతున్నటువంటి జూదగాల్లను అరెస్ట్ చేయవలసి ఉన్నాడని పోలీసులు తెలిపారు .

**ఆన్లైన్ , ఆఫ్లైన్ బెట్టింగ్ల జోలికి వెళ్లొద్దు ..**

ఆన్లైన్ , ఆఫ్లైన్ బెట్టింగ్లలో తక్కువ డబ్బుల పెట్టుబడికి ఎక్కువ లాభాలు వస్తాయని ప్రజలకు ఆశ చూపించి లక్షల రూపాయలు కొల్లగొట్టడం జరుగుతుందనీ పోలీసులు ఈ సందర్భంగా ప్రజలకు తెలిపారు.కావున బెట్టింగ్ గేమ్స్ జోలికి వెళ్ళకుండా ఉండాలని మనవి చేసారు. ఎవరైనా ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ బెట్టింగ్ నిర్వహించిన, నిర్వహిస్తున్న వారికి సహకరించిన, లేదా బెట్టింగ్ లో పాల్గొన్న వారిపై ఫై చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ క్రైమ్ పిర్యాదుల కొరకు సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ www.cybercrime.gov.in, లేదా టోల్ ఫ్రీ నెంబర్: 1930 లేదా కమిషనర్ ఆఫ్ పోలీస్: 7995095799 కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలనీ కోరారు.

## భోగాపురం - రాంబిల్లి మధ్య సెమీ రింగ్ రోడ్ నిర్మాణానికి ప్రతిపాదనలు

(7వ పేజీ నుంచి తరువాయి)

నియమానికి ఆహ్వానించడం జరిగింది. ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నం చుట్టుపక్కల ప్రాంతాల పట్టణీకరణ దృష్టిలో ఉంచుకొని ప్రధాన కేంద్రాలైనటువంటి అచ్యుతాపురం నుండి భోగాపురం బీచ్, రాంబిల్లి మరియు సమీప ప్రాంతాల మధ్య రద్దీని తగ్గిస్తూ ప్రయాణ సమయం తగ్గించటం, మెరుగైన రవాణా సదుపాయాల కల్పన, విశాఖ నగరాన్ని మరింత అభివృద్ధి చేసే దిశగా బాహ్య ప్రాంతాలతో అనుసంధానించటం ఉద్దేశం. సంపూర్ణ రవాణా సదుపాయానికి ఇప్పటికే అభివృద్ధిపరచబడిన 6 వరసల జాతీయ రహదారికి అనుసంధానించటం, తీరప్రాంత ప్రాంతాల మధ్య సంబంధాన్ని మెరుగుపరిచి, పర్యాటక రంగానికి ఊతమిచ్చి తద్వారా ఆర్థిక వృద్ధికి ప్రోత్సాహం కల్పించడం, దీని ద్వారా విశాఖపట్నం ప్రాంతాభివృద్ధికి అనుగుణంగా దీర్ఘకాలిక దృష్టితో ఈ ప్రాజెక్ట్ రూపొందించబడుతుందని ఛైర్పర్సన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ , మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ధాన్యం.. ఊక మాటున గంజాయి రవాణా

(7వ పేజీ నుంచి తరువాయి)

శాంతి భద్రత డీసీపీ -1 అజిత వేజెండ్ల వివరాలను తెలియజేసారు. ఇతర రాష్ట్రం నుండి విశాఖకు భారీ ఎత్తున గంజాయి రవాణా జరుగుతున్నట్టు టాస్క్ ఫోర్స్ సిఐ భాస్కరరావు కు మంగళవారం సమాచారం అందింది. ఈ మేరకు ఆయన ఆనందపురం పోలీసులకు తెలియయజేసారు . దీంతో పైడా కాలేజీ ,బోయపాలెం జంక్షన్ వద్ద టాస్క్ ఫోర్స్ ,ఆనందపురం పోలీసులు సంయుక్తంగా నిఘా వేశారు. ఆ సమయంలో ఆనందపురం నుండి విశాఖపట్నం వైపుగా వెళ్తున్న ఓడి 10 కె 1279 నెంబరు గల బైకు , ఏపీ 05 టిఎ 7810 నెంబరు గల బొలెరో డ్రైవరు పోలీసులను చూసి తన వాహనాలను వెనక్కి తిప్పుకొని వెళ్లిపోవడానికి ప్రయత్నించారు . దీంతో పోలీసులు వారిని పట్టుకొని విచారించి వాహనాలను తనికీ చేయగా గంజాయి బయటపడింది. సుమారు 4 బస్తాలలో 40 పేకెట్స్ లో 200 కేజీల గంజాయిని గుర్తించారు. తక్కువ సమయంలో సులువుగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకుని, గంజాయి వ్యాపారం చేయాలనీ జమ్మూగూడ గ్రామం, పాడవ పంచాయతీ, కోలాపూర్ జిల్లా, ఒరిస్సా ప్రాంతంలో గల కొండల నుండి గంజాయి సేకరించి విశాఖలోని విక్రయాలు జరపడానికి రవాణా జరుపుతుండగా పోలీసులకు చిక్కినట్టు నేరస్తులు విచారణలో తెలిపారు . ఈ మేరకు పోలీసులు నేరస్తులు కోరాపుట్ కు చెందిన రఘు హంటల్(27), నరేంద్ర పంగి (28),బినయ మండల్ (30),రభింద్ర ఖిల్లా(24) ను అదుపులోకి తీసుకొని వారి నుండి గంజాయిని, బొలెరో వాహనం, బైకు ,నాలుగు సెల్ని ఫోన్స్ స్వాధీనం చేసుకొన్నారు .. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు . చాకచక్యంగా గంజాయి నేరస్తులను పట్టుకోవడంలోప్రతిభకనపర్చిన టాస్క్ ఫోర్స్ ,ఆనందపురం పోలీసులను డీసీపీ అజిత వేజెండ్ల అభినందించారు.

## 10వ తరగతి ఫలితాలలో శ్రీచైతన్య విజయభేరి

**విశాఖపట్నం, మే 13, ప్రభాత వార్త :**

మంగళవారం విడుదలైన 10వ తరగతి సీ.బీ.ఎస్.ఈ. 2025 ఫలితాలలో శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు అత్యధిక మార్కులతో అద్భుత విజయాన్ని సాధించారు. విశాఖపట్నం సిటీ నుండే 498 మార్కులతో చరిత్ర తిరగరాశారు. శ్రేయస్ కుమార్ అనే విద్యార్థి శ్రీచైతన్య స్కూల్, విశాఖపట్నం నుండి 500 గాను 498 మార్కులు సాధించారు. 490 (98%) కి పైగా 18 మంది విద్యార్థులు, 485 (97%) కి పైగా 31 మంది విద్యార్థులు, 480 (96%)కి పైగా 47 మంది విద్యార్థులు అత్యధిక మార్కులతో పాటు 100% పాస్ పర్సంటేజ్ సాధించి సంచలనం సృష్టించారు. అంతేకాక 179 మంది విద్యార్థులు 450 (90%) కి పైగా మార్కులు, 388 మంది విద్యార్థులు 400 (80%)కి పైగా మార్కులు సాధించి రికార్డు సాధించడం నిజంగా గర్వకారణంగా ఉందని శ్రీచైతన్య స్కూల్స్, ఉత్తరాంధ్రా ఎ.జి.ఎమ్.- ఎమ్.వి.సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య స్కూల్స్, ఉత్తరాంధ్రా ఎ.జి.ఎమ్.- ఎమ్.వి.సురేష్, శ్రీచైతన్య కాలేజెస్, ఉత్తరాంధ్రా ఎ.జి.ఎమ్.- కె.వి.రమణ, రీజనల్ ఇన్చార్జెస్-అహ్మద్ ఆలీ, రమణ, ప్రసాద్, అకడమిక్ కోఆర్డినేటర్స్ రాజేష్, రామారావు, అర్జున్ అలాగే ప్రిన్సిపాల్స్ సూర్యనారాయణ, నాగేశ్వరరావు, శ్రీలక్ష్మి, రవికిరణ్ మరియు అకడమిక్ డీన్లు విద్యార్థులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సీమ మాట్లాడుతూ... ఇంతటి అద్భుతమైన ఫలితాలు సాధించడానికి మా స్కూల్ ప్రోగ్రాములు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు మా విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా గత కొన్ని సంవత్సరాలుగా ఐఐటీ, జెఇఇ మెయిన్ , అడ్వాన్స్డ్ నీట్ లాంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో టాప్ ర్యాంకులు సాధించిన విద్యార్థులు మా శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులేనని ఆమె మరోసారి గుర్తుచేసుకున్నారు.

# 23వ వార్డులో జీవీఎంసీ ఇన్‌చార్జ్ కమిషనర్ ఆకస్మిక పర్యటన

**విశాఖపట్నం, మే-13: ప్రభాతవార్త**

విశాఖ నగర పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ మరియు జివిఎంసి ఇంచార్జ్ కమిషనర్ ఎమ్.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన జీవీఎంసీ 3వ జోన్ 23వ వార్డు పరిధిలోని కె.ఆర్.ఎం కాలనీ తదితర ప్రాంతాలలో అకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కమిషనర్ మాట్లాడుతూ నగర పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ నగరంలోని వ్యర్థాలను ఎప్పటికప్పుడు పరిశుభ్ర పరిచేలా చర్యలు చేపట్టాలని జీవీఎంసీ ప్రజారోగ్యపు అధికారులను ఆదేశించారు.



కె.ఆర్.ఎం కాలనీలో గల యార్డును పరిశీలించి వ్యర్థాలు ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డ్ కి తరలించాలని ఆదేశించారు. కె.ఆర్.ఎం కాలనీలో తదితర ప్రాంతాలలో డోర్ టు డోర్ వ్యర్థాల సేకరణ, తరలింపు ప్రక్రియను పరిశీలించి నిత్యం పారిశుధ్య నిర్వహణ పనులపై ప్రత్యేక శ్రద్ధను చేపట్టాలని, కాలువలను, గెడ్డలను పరిశీలించి రానున్న వర్షాకాలం దృష్ట్యా అన్ని వార్డులలో గల గెడ్డలలో పూడికలు, వ్యర్థాలు తొలగించాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్ కు కమీషనరు ఆదేశించారు. ఈ పర్యటనలో 3వ జోన్ జోనల్ కమిషనర్ శివప్రసాద్, ఎ.ఎమ్.ఒ.హెచ్ బి.ప్రసాదరావు, శానిటరీ సూపర్వైజర్ సత్యనారాయణ, శానిటరీ ఇన్స్పెక్టరు సత్యనారాయణ, సచివాలయం కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ దళాల యుద్ధ క్షతగాత్రుల సంక్షేమ నిధికి

### నియోగి బ్రాహ్మణ సంక్షేమ సంఘం విరాళం



**విశాఖపట్నం, మే 13, ప్రభాత వార్త :**

సాయుధ దళాల యుద్ధ క్షతగాత్రుల సంక్షేమ నిధికి విశాఖ ఆరువేల నియోగి బ్రాహ్మణ సంక్షేమ సంఘం విరాళాన్ని జిల్లా కలెక్టర్ హరీందర్ ప్రసాద్ కు అందించింది. ఈ సందర్భంగా సంఘం పాలకవర్గం మాట్లాడుతూ విశాఖ అరువేల నియోగి బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, సభ్యుల తరపున మన దేశ సేవలో అంతిమ త్యాగం చేసిన ధైర్య సైనికులకు మా ప్రగాఢ కృతజ్ఞతలు మరియు అచంచల మద్దతును తెలియజేస్తున్నామని అన్నారు. వారి ధైర్యం, అంకితభావం మన స్వేచ్ఛను కాపాడతాయని, వారి నష్టాన్ని భరించే కుటుంబాలకు మేము సంఘీభావం తెలియజేస్తున్నామని అన్నారు. యుద్ధ వితంతువులు, ఉన్నత వీరుల కుటుంబాల సంక్షేమం పట్ల మా గౌరవం మరియు నిబద్ధతకు నిరాడంబరమైన సంజ్ఞగా, న్యూఢిల్లీలో చెల్లించాల్సిన సాయుధ దళాల యుద్ధ ప్రమాదాల సంక్షేమ నిధికి రూ. 1,06,871 చెక్కను అందజేసామని తెలిపారు. విధి నిర్వహణలో తమ ప్రియమైన వారిని కోల్పోయి తీవ్ర దుఃఖాన్ని భరించిన వారికి అవసరమైన మద్దతు మరియు సహాయాన్ని అందించడంలో ఈ విరాళం సహాయపడుతుందని మేము విశ్వసిస్తున్నామని అన్నారు. మన సైనికులు చేసిన త్యాగాలు లెక్కకు మించి ఉన్నాయి, వారి పరాక్రమానికి ఏ మొత్తం నిజంగా భర్తీ చేయలేకపోయినా, ఈ చిన్న విరాళం మన సమిష్టి ప్రశంస మరియు సంఘీభావానికి చిహ్నంగా పనిచేస్తుందని మేము ఆశిస్తున్నామని తెలిపారు. మృతుల కుటుంబాల బలం కోసం మేము ప్రార్థిస్తున్నామని, మన సాయుధ దళాల అజేయ స్ఫూర్తికి వందనం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు సుంకరణం సూర్య ప్రతాప్, ప్రధాన కార్యదర్శి ముళ్లపూడి కోటేశ్వరరావు, కోశాధికారి పిన్నంరాజు సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ - అలరించే కామెడీ ఎంటర్ టైనర్ !

### కుటుంబ సమేతంగా చూడదగ్గ హాస్య వల్లిక చిత్రం

### విశాఖలో సందడి చేసిన సింగిల్ చిత్రం యూనిట్..

**విశాఖపట్నం, మే 13, ప్రభాత వార్త :**

యంగ్ హీరో శ్రీ విష్ణు తాజాగా నటించిన సినిమా చసింగిల్. కార్తీక్ రాజు దర్శకత్వంలో గీతా ఆర్ట్స్ నుంచి వచ్చిన ఈ సినిమా ఈ నెల 9 న రిలీజ్ అయింది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ మంగళవారం ఓ హోటల్లో సందడి చేసింది. ఈ సందర్భంగా వారు మీడియాను ఉద్దేశించి మాట్లాడారు. ముందుగా చిత్ర హీరో శ్రీ విష్ణు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కుటుంబ పరంగా సమేతంగా చూడదగ్గ చిత్రమని అదే విధంగా ఈ చిత్రంలో సన్నివేశాలు ప్రతి ఒక్కరికి నచ్చుతాయని అన్నారు అదేవిధంగా ఈ చిత్రానికి దర్శకుడుగా కార్తీక్ రాజు, నిర్మాతలుగా విద్యా కొప్పినీడి, భాను ప్రతాప్, రియాజ్ చౌదరి వహించారన్నారు. ఈ చిత్రం కథ సింపుల్ గా ఉన్నా..మంచి స్క్రీన్ ప్లే, అద్భుతమైన డైలాగ్స్ కుదరడంతో సింగిల్ మూవీ థియేటర్ లో నవ్వులు పూయించిందని, అన్నారు. ఈ చిత్రంలోని కేతిక శర్మ, ఇవానా, రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్, విటివి గణేష్, ప్రభాస్ శ్రీను, సత్య, కల్పలత తదితరులు వారికి ఇచ్చిన పాత్రలకు న్యాయం చేశారని అన్నారు. అనంతరము నటుడు వెన్నెల కిషోర్ మాట్లాడుతూఈ సినిమాలో ప్రధాన పాత్రలో కనిపించిన శ్రీవిష్ణు తన నటనతో సినిమాకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. కామెడీ సన్నివేశాల్లో శ్రీవిష్ణు చాలా బాగా నటించాడు.దర్శకుడు కార్తీక్ రాజు ఈ సినిమాలో చాలా క్యారెక్టర్స్ చాలా ప్లాట్ పాయింట్స్ పెట్టి మంచి ఫన్ రాబట్టరన్నారు.ముఖ్యంగా సెకండ్ హాఫ్ లో వచ్చే




లవ్ సన్నివేశాల్లో మంచి కామెడీని పండించారన్నారు.హీరోయిన్స్ గా నటించిన కేతిక, ఇవానా నటన ఆకట్టుకుంది. ఇవానా తన గ్లామర్ తో పాటు తన నటనతోనూ మెప్పించింది. చివర్లో రాజేంద్ర ప్రసాద్ క్యారెక్టర్ బాగుంది.హీరోయిన్స్ కేతిక శర్మ మరియు ఇవానా మాట్లాడుతూ విశాఖ అంటే మాకు ఎంత అభిమానం ఉందని ఈ సినిమాలో తొలితుగా నటించిన మాకు ఎంతో ఆనందదాయకంగా ఉందని అన్నారు. అదేవిధంగా ప్రధాన పాత్రలో నటించిన వెన్నెల కిషోర్ కూడా అద్భుతమైన నటనతో చాలా బాగా నటించారు. ప్రధానంగా శ్రీ విష్ణు,మేము ఇరువురం, వెన్నెల కిషోర్ మధ్య వచ్చిన సీన్స్ చాలా ఎంటర్ టైన్ గా ఉన్నాయి. .ఇక ఎప్పటిలాగే కీలక పాత్రల్లో కనిపించిన విటివి గణేష్, ప్రభాస్ శ్రీను, సత్య తమ కామెడీ టైమింగ్ తో బాగా నవ్వించారు. ఈ పాత్రలను కూడా కథలో భాగం చేస్తూ దర్శకుడు బాగా రాసుకున్నాడు. ఇక మిగిలిన నటీనటులు కూడా తమ పాత్ర పరిధి మేరకు బాగా చేశారు.సింగిల్' అంటూ వచ్చిన ఈ కామెడీ అండ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ సరదాగా సాగుతూ ఆకట్టుకుంది. ఎక్కడా బోర్ కొట్టకుండా ఎంటర్ టైన్ గా సాగింది. ముఖ్యంగా సినిమాలోని ప్రధాన పాత్రలు, ఆ పాత్రల మధ్య డ్రామా, మరియు నటీనటుల నటన.. మొత్తమ్మీద దర్శకుడు కార్తీక్ రాజు ఈ సినిమాను ఎంటర్ టైన్ గా నడిపారన్నారు.సాంకేతిక విభాగం విషయానికి వస్తే.. కామెడీ సన్నివేశాలను దర్శకుడు కార్తీక్ రాజు బాగా తెరకెక్కించారు. విశాల్ చంద్రశేఖర్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఓకే. సినిమాటోగ్రఫీ కూడా సినిమాకు బాగా ప్లస్ అయింది. సినిమాలోని చాలా సన్నివేశాలను చాలా బ్యూటిఫుల్ గా చిత్రీకరించారు. ప్రవీణ్ ఎడిటింగ్ కూడా బాగుంది. నిర్మాతలు విద్యా కొప్పినీడి, భాను ప్రతాప్, రియాజ్ చౌదరి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు. వారి నిర్మాణ విలువులు చాలా బాగున్నాయన్నారు. ఏ పత్రిక సమావేశంలో దర్శకుడు కార్తీక్ రాజు, చిత్ర యూనిట్ పాల్గొన్నారు.

### విపత్కర పరిస్థితుల పట్ల అప్రమత్తంగా ఉందాం...

## దీటుగా ఎదుర్కొందాం...

(7వ పేజీ నుంచి తరువాయి)

పౌరుల్లో ధైర్యం నింపాయి. ఉగ్రదాడులు జరిగితే ఎలా స్పందించాలో తెలుపుతూ అవగాహన కల్పించాయి. తక్షణ సాయం ఎలా పొందాలి... ఆపద నుంచి ఎలా గట్టెక్కాలి అనే అంశాలపై నమూనా ప్రదర్శనలు చేసి అవగాహన కల్పించాయి. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం పెదజాలారిపేట టిడ్కో గృహ సముదాయం వద్ద నిర్వహించిన మాక్ డ్రిల్ ఆసాంతం ఆశక్తికరంగా సాగింది. అక్కడి పౌరుల్లో చైతన్యం నింపింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలోని వివిధ విభాగాల అధికారులు ఉగ్రదాడులపై అప్రమత్తం చేస్తూ ప్రత్యేకంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. దీనిలో ప్రధానంగా ఎన్.డి.ఆర్.ఎఫ్., ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలు కీలకంగా వ్యవహరించాయి. టిడ్కో గృహాల్లో పొగ బాంబులు పేలగా వాటిని అగ్నిమాపక యంత్రం సాయంతో మంటలను అదపు చేశాయి. క్షతగాత్రులను హుటాహుటిన తాత్కాలిక వైద్య శిబిరానికి తరలించాయి. ప్రత్యేక జాగిలాలతో ప్రమాదం జరిగిన ప్రాంతంలో తనిఖీలు చేపట్టాయి. ఆ ప్రాంత ప్రజలను అన్ని విధాలుగా అప్రమత్తం చేశాయి. ఒకవేళ అనుకోని రీతిలో ప్రమాదం వాటిల్లితే ఎలా వ్యవహరించాలో స్పష్టంగా తెలియజేశాయి.

**అదే ప్రాంతంలో బ్లాకౌట్ నిర్వహించిన అధికారులు, సిబ్బంది**

బుధవారం సాయంత్రం సివిల్ మాక్ డ్రిల్ నిర్వహించిన అధికారులు, సిబ్బంది అదే ప్రాంతంలో రాత్రికి బ్లాకౌట్ నిర్వహించాయి. టిడ్కో గృహ సముదాయాలు, సమీప ప్రాంతంలో విద్యుత్ నిలిపివేసి కార్యకలాపాలను చేపట్టారు. శత్రుమూకలు మన ప్రాంతాలను గుర్తించడానికి వీలులేకుండా విద్యుత్ నిలిపివేయాలని, చీకట్లో ఉంటే ప్రమాదం తప్పుతుందని పేర్కొంటూ రక్షణ దళాలు అవగాహన కల్పించాయి. మాక్ డ్రిల్ కార్యక్రమంలో భీమిలి ఇన్చార్జి ఆర్డీవో సుధాసాగర్, జిల్లా అగ్నిమాపక అధికారి రేణుకయ్య, డివిజనల్ ఫైర్ అధికారి సింహాచలం, సివిల్ డిఫెన్స్ ఎస్.డి.సి. మధుసూదన్ రావు, ద్వారకా ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి, జోన్ -3 కమిషనర్, ఇతర సిబ్బంది, విద్యుత్, రెవెన్యూ, పోలీసు, సమాచార శాఖ అధికారులు, సిబ్బంది, వివిధ రక్షక దళాల అధికారులు, సిబ్బంది, పెదజాలారిపేట ఆదర్శ గ్రామం పౌరులు తదితరులు భాగస్వామ్యమయ్యారు.

### ఘనంగా ముగిసిన పాడేరు శ్రీ మోద కొండమ్మ

## అమ్మవారి ఉత్సవాలు

(7వ పేజీ నుంచి తరువాయి)

ఉత్సవ కమిటీ ప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించి శతకం పట్టు లో నుండి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని,తల్లి ఘటాన్ని,పాదాలను శిరస్సుపై పెట్టుకొని బయటకు తీసుకు వచ్చి మాదిగ డప్పుల తో అలాగే నెల వేషాలతో వేలాది మంది భక్తులతో ఊరేగింపు ను స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వరకూ ఊరేగిస్తూ అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని,ఘటాలను,పాదాలను అమ్మవారి ఆలయంలో ఉంచడంతో అమ్మవారి ఉత్సవాలు ముగిశాయి.అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని,పాదాలను,తల్లి ఘటాలను శిరస్సుపై ఎత్తుకోవడానికి భక్తులు పోటీ పడ్డారు.ఎటువంటి అవాంచనీయ సంఘటన జరగ కుండా జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్ ఆధ్వర్యంలో స్తానికి సి ఐ దీనవందు బందో బాస్తును పర్యవేక్షించారు.ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు లక్షలాదిగా తరలి రావడంతో పాడేరు పట్టణ రహదారులన్నీ ప్రజలతో కిక్కిరిసి పోయింది.అలాగే ముగింపు ఉత్సవాలు సందర్భంగా ఉత్సవ కమిటీ భారీ మందుగుండు సామాగ్రి కాల్చారు.

## నేడు అనకాపల్లిలో మాక్ డ్రిల్

(7వ పేజీ నుంచి తరువాయి)

కల్పించు నిమిత్తం రెవిన్యూ డివిజినల్ అధికారి, అనకాపల్లి వారి ఆధ్వర్యం లో జిల్లా యంత్రాంగం అనకాపల్లి జిల్లాలో గల అత్యవసర సంసిద్ధత పై పట్టణ ప్రాంతాలలో అవగాహన కల్పించేందుకు గాను బుధవారం ఉదయం 9.30 గంటలకు గ్రీన్ హిల్స్ గేటెడ్ కమ్యూనిటీ, బైపాస్ రోడ్, జయభేరి మారుతీ షోరూం ఎదురుగ మాక్ ఎక్సర్సైజ్ నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. సదరు బృందం శత్రు దాడి పరిస్థితి సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడునని తెలియజేసారు.

## సీసీ కెమెరాలను అమర్చి, తిరిగి వాటినే కాజేసిన యువకుని అరెస్టు



**(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త):**

వినియోగదారుల కోరిక మేరకు సీసీ కెమెరాలను అమర్చి, తిరిగి వాటినే చోరీ చేసిన ఓ ఘరానా మోసగాడిని కంచరపాలెం క్రైమ్ పోలీసులు అదుపులోకి తీసుకొని, చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం క్రైమ్ పోలీసులు అందించిన వివరాల మేరకు కంచరపాలెంలోని రామారావు ఆసుపత్రి సమీపంలో నివాసం ఉంటున్న బి ఉదయ్ కుమార్ వినియోగదారుల కోరిక మేరకు సీసీ కెమెరాలు ఫిక్సింగ్ చేసే పనులు చేస్తుంటాడు. ఆ విధంగా మర్రిపాలెం సమీపంలోని బిర్లా జంక్షన్ వద్ద ఉదయ్ కుమార్ ఇటీవల సీసీ కెమెరాలను ఫిక్స్ చేశారు. అయితే ఆ సీసీ కెమెరాలు, వాటి సామగ్రి చోరీకి గురైనట్టు స్థానిక క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు అందింది. దీంతో సీఐ నిమ్మకాయల శ్రీనివాసరావు నేతృతంలో క్రైమ్ పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తు ప్రారంభించగా సీసీ కెమెరాలను ఇన్స్టాల్ చేసిన ఉదయ్ కుమార్ చోరీకి పాల్పడినట్టు గుర్తించి అతనిని అదుపులోకి తీసుకొని, సిసి కెమెరాలు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. సిఐ నిమ్మకాయల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కంచరపాలెం క్రైమ్ ఎస్ఐ ఎం సిహెచ్ సూర్యనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## పేదింట్లో వెలుగులు నింపేదే "దీపం"పథకం

### -ఎమ్మెల్యే పల్లా



**గాజువాక,మే 13,ప్రభాతవార్త :**

పేదింట్లో వెలుగులు నింపేదే "దీపం"పథకం అని ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పౌర సరఫరాల విభాగం సర్కిల్ -3 ఆధ్వర్యంలో గాజువాక కణితి రోడ్డు వద్ద ఉన్న కార్యాలయంలో దీపం-2 పథకం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశ పెట్టిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం దీపం పథకం ద్వార అర్హులకు వంట గ్యాస్ స్టవ్ సిలెండరు అందజేశారు. కార్యక్రమంలో సివిల్ సప్లై సర్కిల్-3 ఎ ఎస్ ఓ తవ్వా కృష్ణ, సిబ్బంది,మహిళలు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, KOLLU RAMYA W/O KURACHA BALA KRISHNA previously called KURACHA RAMYA R/O 3-28, APPALARAJUPURAM, CHEEDIKADA, VIZAG, now changed my name from KURACHA RAMYA to KOLLU RAMYA Henceforth I will be called as **KOLLU RAMYA** for all purposes. (Ro.No.5627)

★ I, SRAVANI SARASCHANDRA NEKKANTI W/O SARASCHANDRA NEKKANTI, previously called TIRUNAGARI VISHNU SRAVANI R/O SRIVIS ARCADE, MADHURANAGAR, VIZAG now changed my name from TIRUNAGARI VISHNU SRAVANI to SRAVANI SARASCHANDRA NEKKANTI Henceforth I will be called as **SRAVANI SARASCHANDRA NEKKANTI** for all purposes. (Ro.No.5634)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## నేరాల నియంత్రణకు పోలీసులకు సహకరించాలి

### - వన్ టౌన్ సిఐ జీ.డి.బాబు

**(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)**



నేరాల నియంత్రణకు పోలీస్ అధికారులకు సహకరించాలని వన్ టౌన్ సిఐ జిడి బాబు మోటార్ యూనియన్ నాయకులు, సభ్యులకు సూచించారు.. మంగళవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి ,రైతు బజార్ ప్రాంతంలో శ్రీ విజయ దుర్గ మోటార్ యూనియన్ నాయకులు సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ కేసులపై అవగాహన కల్పించారు. బహిరంగ ప్రదేశాలలో సిగరెట్లు, బీడీలు సేవించకూడదని తెలియజేశారు.ప్రజలు మంచి ప్రవర్తనను పాటించాలని, సమాజంలో శాంతి భద్రతలు కాపాడే విధంగా సహకరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలియజేశారు. ఏదైనా నేర కార్యకలాపాలు జరుగుతున్నట్లు అనుమానం వచ్చినా లేదా జరగవచ్చని ముందస్తు సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

इंडियन बैंक ఇండియన్ బ్యాంక్ | సరస్వతి పార్క్ శాఖ

డోర్ నెం.30-15-175, డాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020. ఫోన్: 0891-2732511

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు)

టు : 1. మెస్సర్స్ ఇండియా క్రాకరీ డిస్ట్రిబ్యూటర్స్, ప్రొప్రయిటర్ : శ్రీ మొహమ్మద్ బషీరుద్దీన్ (ఋణగ్రహీత), తండ్రి : శ్రీ మొహమ్మద్ రియాజుద్దీన్, షాప్ : డి.నెం.30/10/27/3, 2వ అంతస్తు, పిడపర్తివారి వీధి, దాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530020. నివాసం : డి.నెం. 14-3-3/2, నౌరోజీ రోడ్డు, ప్రేమ హాస్పిటల్ లేన్, మహారాణిపేట, విశాఖపట్నం - 530002. 2. శ్రీ మొహమ్మద్ జియాయుద్దీన్ (హామీదారు-1), తండ్రి : శ్రీ మొహమ్మద్ రియాజుద్దీన్, డి.నెం. 14-3-3/2, నౌరోజీ రోడ్డు, ప్రేమ హాస్పిటల్ లేన్, మహారాణిపేట, విశాఖపట్నం - 530002. 3. శ్రీ మొహమ్మద్ అజీముద్దీన్ (హామీదారు-2), తండ్రి : శ్రీ మొహమ్మద్ రియాజుద్దీన్, డి.నెం. 14-3-3/2, నౌరోజీ రోడ్డు, ప్రేమ హాస్పిటల్ లేన్, మహారాణిపేట, విశాఖపట్నం - 530002.

డియర్ సర్ / మేడమ్

విషయం : మెస్సర్స్ ఇండియా క్రాకరీ డిస్ట్రిబ్యూటర్స్, ప్రొప్రయిటర్ : శ్రీ మొహమ్మద్ బషీరుద్దీన్ (ఋణగ్రహీత), గార్ల Home లోన్ ఖాతా నెం.50328408052 ఇండియన్ బ్యాంక్, సరస్వతీ పార్క్ బ్రాంచ్- గురించి.

| వ. నెం. | సౌకర్యం యొక్క స్వభావం | అక్కౌంట్ నెం | పరిమితి (రూ.లక్షలలో) | తేది:24-03-2025 నాటికి బకాయి |
|---|---|---|---|---|
| 1 | OCC | 50252192725 | రూ.20,00,000/- | రూ. 6,77,688/- |

మీలో చెల్లించవలసిన బకాయి తేది:24-03-2025 నాటికి రూ.6,77,688/- (అక్షరాల ఆరు లక్షల డెబ్బై ఏడు వేల ఆరు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే) సదరు సొమ్ము పై తేది:25-03-2025 నుండి ఒప్పందం చేసుకొనిన రేటు ప్రకారం తదుపరి జమకూడు వడ్డీతో సహా చెల్లించుటలో విఫలమైనారు. అందువలనగా తేది:04-04-2025 నోటీసు ద్వారా చెల్లించవలసిన బకాయి మొత్తం తేది:24-03-2025 నాటికి రూ.6,77,688/- (అక్షరాల ఆరు లక్షల డెబ్బై ఏడు వేల ఆరు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే) చెల్లించవలెనని ఈ నోటీసు తేది.07.04.2025న రిజిస్టర్డ్ పోస్టు ద్వారా మీకు పంపినను మాకు తిరిగి వచ్చినది. తేది:25.03.2025 నుండి అంగీకరించబడిన వడ్డీ మరియు ఇతర ఖర్చులు నోటీసు తేదీ నుండి 60 రోజులలో తేది.24.03.2025 నాటికి చెల్లించవలసిన రూ.6,77,688/- (అక్షరాల ఆరు లక్షల డెబ్బై ఏడు వేల ఆరు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే) బకాయి చెల్లించుటలో విఫలమైన యెడల బ్యాంక్ వారు ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ప్రకారం తమ అధికారములను ఉపయోగించి క్రింద ఇవ్వబడిన షెడ్యూలులోని వివరముల ప్రకారం స్వాధీనం చేసుకొను అధికారం కల్గియున్నారు.

సదరు చట్టంలో సెక్షన్ 13(8) ప్రకారం ఋణగ్రహీతలు తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసియున్నది.

ఈ నోటీసు బ్యాంకు వారికి ప్రస్తుతము అమలులో వున్న ఇతర చట్టబద్ధమైన హక్కులకు భంగం వాటిల్లకుండా జారీచేయడమైనది.

స్థిరాస్తి యొక్క వివరములు

తనఖా ఆస్తులు : విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, అల్లిపురం వార్డు, దాబా గార్డెన్స్ ఏరియా మరియు ప్రస్తుతం పిడపర్తి వారి వీధిగా పిలువబడుతున్న పాత సదాశివ రోడ్డు వద్ద ఎస్.నెం.1452 పార్ట్, ప్లాట్ నెం.లు 226 & 227 లోని 487.5 చ॥గ॥లు లేదా 407.61 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 40 చ॥గ॥లు లేదా 33.45 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా గల యావత్తు భూమి విస్తీర్ణంలో పిడపర్తి ఎన్‌క్లేవ్ నివాస కాంప్లెక్స్ యొక్క క్రింది అంతస్తు నందు 1000 చ॥అ॥లు (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా) విస్తీర్ణంతో గల ఫ్లాట్ నెం.2. ఆస్తి హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.226 లో భాగంగా గల ఇల్లు, దక్షిణం : 33 అ॥ల రోడ్డు, పడమర: ప్లాట్ నెం.227లో భాగంగా గల అపార్ట్‌మెంట్, ఉత్తరం: ప్లాట్ నెం.228 & 225 పార్ట్ లోని ఇల్లు. ఫ్లాట్ హద్దులు : తూర్పు: ఫ్లాట్ నెం.3, దక్షిణం: మెట్లు & కామన్ కారిడార్, పడమర: ఇతరుల ప్రహరీ గోడ మరియు అపార్ట్‌మెంట్, ఉత్తరం : ఓపెన్ స్పేస్.

తేది : 04-04-2025
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్

## జిల్లా వైద్యాధికారికి ల్యాబ్ టెక్నీషియన్స్ ఫిర్యాదు

అనకాపల్లి, మే 13, ప్రభాత వార్త :



తమ సమస్యల్ని పరిష్కరించాలంటూ అనకాపల్లి జిల్లా ప్రైవేట్ ల్యాబ్ అండ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ ఈ మేరకు జిల్లా ఇన్చార్జి డీఎంఅండ్.హెచ్ఓ బాలాజీ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలు పై అనధికారికంగా రాయితీలు ప్యాకేజీలు అంటూ నాణ్యతలేని రిపోర్ట్స్ ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. అలాగే సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి ప్రజలను మభ్యపెట్టి ప్రజల సొమ్మును దోచుకుంటున్నారని, ఇతర కార్పొరేట్ సంస్థలు ప్యాకేజీలు అంటూ ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. అలానే పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందించడం జరిగిందని తెలిపారు. జిల్లా అధికారి స్పందించి ఈ విషయాలపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి అసోసియేషన్ ప్రెసిడెంట్ పి. కుమార స్వామి ,సెక్రెటరీ కె.మణికంఠ ,వైస్ ప్రెసిడెంట్ వి. గణేష్ మరియు నర్సీపట్నం అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్ శ్రీనాధరావు, సెక్రెటరీ సీహెచ్ కుమార్, ట్రెజరర్ శ్రీనివాసరావు మిగతా కార్యవర్గ సభ్యులుపాల్గొనడం జరిగింది.

## గ్రోయన్లు మరమ్మతులు చేసి రైతాంగాన్ని ఆదుకోండి

అనకాపల్లి, మే 13, ప్రభాత వార్త :



అనకాపల్లి నియోజకవర్గ రైతుల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా ఉందని , గ్రోయన్స్ మరమ్మతులు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని అనకాపల్లి వ్యవసాయదారుల సంఘం ఉపాధ్యక్షులు విల్లూరి పైడారావు అన్నారు. వేసవిలో చేయవలసిన గ్రోయన్ పనులు ఇరిగేషన్ అధికారులు మొదలు పెట్టలేదని దీనివలన రైతులు చాలా ఇబ్బందులు పడవలసిన పరిస్థితి ఏర్పడుతుందని పైడారావు అన్నారు. స్థానిక శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు నిధులు మంజూరు చేయించి గ్రోయన్ మరామత్తు పనులు మొదలుపెట్టించాలని కోరారు. నియోజకవర్గంలోని సుమారు 6000 ఎకరాలు ఈ గ్రోయిన్స్ పై ఆధారపడి ఉన్నాయని వెంటనే జంగిల్ క్లియరెన్స్ చేసించి ఎల్లయ్య, చెల్లెళలి, నాగులపల్లి ఇతర గ్రోయన్ పనులు మొదలుపెట్టించాలని కోరారు. గత ప్రభుత్వంలో ఎన్ని పోరాటాలు చేసిన గ్రోయిన్స్ పై ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని కూటమి ప్రభుత్వం వస్తే తమకు న్యాయం జరుగుతుందని రైతులు కూటమి ప్రభుత్వానికి పూర్తి మద్దతు తెలిపారని దీనిని దృష్టిలో పెట్టుకొని ఎంపీ, ఎమ్మెల్యే గ్రోయిన్సుకు శాశ్వత పరిష్కారం పనులు చేయించాలని పైడారావు కోరారు గత కొద్ది రోజులుగా కురిసిన వర్షాలకు టమాట కాయగూరలు చిరుధాన్యాలు పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చే విధంగా కృషి చేయాలని నాయకులను కోరారు.

## క్రీడాకారులకు ఏకరూప దుస్తులు పంపిణీ





(నక్కపల్లి, ప్రభాతవార్త )

మత్స్యకార గ్రామమైన కొత్తరేవుపోలవరం గ్రామదేవత శ్రీ బంగారమ్మతల్లి జాతర సంధర్భంగా క్రీడాకారులకు మాజీ సర్పంచ్ చోడిపిల్లి బంగారి ఆర్థిక సహాయంతో గ్రామీణ క్రీడాకారులకు ఏకరూప దుస్తులను అందచేశారు. జాతర సందర్భంగా నిర్వహించిన క్రికెట్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులందరికీ బంగారి చేతుల మీదుగా అందజేశారు. ప్రథమ స్థానంలో నిలిచిన మైలపల్లి ఎర్రయ్య అతని బృందం నకు మొదటి బహుమతిగా 30 వేల రూపాయలు, రన్నర్ గా నిలిచిన పల్లేటి దాసు అతని బృందమునకు ద్వితీయ బహుమతిగా 20 వేల రూపాయలు గెలిచిన క్రీడాకారులకు ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ సీతారామరాజు ప్రముఖ సీనియర్ రాజకీయ నాయకులు, ఎస్. రాయవరం మండలం తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు నల్లపరాజు వెంకట రాజు చేతుల మీదుగా అందజేశారు . క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులు పంపిణీ చేశారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనడం ఆనందదాయకమైన శుభపరిణామని మాజీ సర్పంచ్ బంగారి తెలియజేశారు.

## భారత్ - పాకిస్థాన్ చర్చలపై ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యలు ప్రశంసనీయం

### ఏపీ బీజేపీ మీడియా కోర్డినేటర్ శ్రీరామమూర్తి

అనకాపల్లి, మే 13, ప్రభాత వార్త :



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత్ – పాకిస్థాన్ మధ్య జరిగిన చర్చల అంశంపై చేసిన తాజా వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందుతున్నాయని ఆంధ్రప్రదేశ్ స్టేట్ బీజేపీ మీడియా కోర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి ఒక ప్రకటనలో పేర్కొన్నారు . ద్వైపాక్షిక సంబంధాలలో శాంతి, సహనం , పరస్పర గౌరవానికి పెద్దపీట వేస్తూ ప్రధాని చేసిన ప్రసంగం అద్భుతంగా ఉందన్నారు. ప్రధాని నరేంద్రమోడీ "సమస్యలను మాటల ద్వారానే పరిష్కరించుకోవడం మన సంస్కృతి...శాంతి కోసం చర్చలు అవసరమైతే, భారత్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది... కానీ అది ఉగ్రవాదం నుంచి పూర్తిగా విముక్తమైన వాతావరణంలోనే జరగాలి" అని స్పష్టం చేశారని పేర్కొన్నారు. ఇది కేవలం రాజకీయ వ్యాఖ్యగా కాకుండా, శాంతియుత సహజీవనానికి ఇచ్చిన ప్రాధాన్యతగా దేశ ప్రజల హృదయాలను హత్తుకుందన్నారు. ఇది భవిష్యత్తులో భారత్‌కు గౌరవప్రదమైన దౌత్యమార్గాన్ని అందిస్తుందని తెలిపారు. మన బలం,సంయమనం ప్రపంచం చూసిందని తెలిపారు. ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న సోఫియా ఖురోషి, వోమికా సింగ్ వంటి మహిళా యోధుల ధైర్య సాహసాలను శ్రీరామమూర్తి అభినందించారు. ప్రధాని ప్రసంగాన్ని ఉటంకిస్తూ మన సైనికులు అసమాన ధైర్యం ప్రదర్శించారని,వారి పరాక్రమాన్ని దేశంలోని ప్రతి తల్లికి,సోదరికి, కూతురికి అంకితం చేస్తున్నా.. ఏప్రిల్ 22న పహల్గాంలో ఉగ్రవాదులు చూపించిన క్రూరత్వానికి దేశం,ప్రపంచం దిగ్భ్రాంతికి గురయ్యాయని దేశ సమైక్యతను దెబ్బతీయాలని చూసిన వారికి ఇది గుణపాఠంగా ప్రధాని హెచ్చరించారన్నారు.

మన సోదరీమణుల నుదుటి నుంచి సింధూరం తుడిచేస్తే ఏమవుతుందో ఇప్పుడు ప్రతి ఉగ్రవాదికి, ఉగ్రవాద సంస్థకు తెలిసిందన్నారు. ఆపరేషన్ సింధూర్ కేవలం పేరు కాదని, కోట్లాది మంది భారతీయుల భావోద్వేగాల ప్రతిబింబం.మే 6 అర్ధరాత్రి,మే 7 తెల్లవారుజామున ప్రపంచం మొత్తం ఈ ప్రతిజ్ఞ ఫలితాన్ని చూసింది.పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం దాడి చేసింది.

పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత క్షిపణులు,డ్రోన్లు దాడి చేసినప్పుడు ఉగ్రవాదుల ధైర్యం దెబ్బతింది. బహావల్‌పూర్,మురీద్కే వంటివి ప్రపంచ ఉగ్రవాద విశ్వవిద్యాలయాలు. ఉగ్రవాదులు మన సోదరీమణుల సింధూరాన్ని తుడిచేశారు.అందుకే మన సైన్యం ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది.100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టాం అని ప్రధాని అన్నారన్నారు. భారత్ వైఖరి స్పష్టంగా ఉంది. ఉగ్రవాదం–చర్చలు కలిసి ఉండలేవు. ఉగ్రవాదం–వ్యాపారం కలిసి నడవలేవు. నీరు - రక్తం కలిసి ప్రవహించలేవు. పాకిస్తాన్‌తో చర్చలు జరిగితే అది ఉగ్రవాదం గురించే. పాకిస్తాన్‌తో చర్చలు జరిగితే అది పిఓకే గురించే అని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొనడం పై హర్షం వ్యక్తం చేసారు. భారత సైన్యానికి,సాయుధ దళాల ధైర్య సాహసాలకు వెన్నా శ్రీరామమూర్తి ఆ ప్రకటన లో అభినందనలు తెలియజేసారు.

# విశాఖలో దిగంబర దొంగ హల్ చల్

**• ఎంవిపిలో ఓ ఇంట్లో చోరీ .. • సీసీ టీవీ కెమెరాలో రికార్డు అయిన దృశ్యాలు • పోలీసులకు ఫిర్యాదు**

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)

విశాఖ నగరంలో దిగంబర దొంగ హల్ చల్ చేశాడు ..ఒంటిపై నూలుపోగు లేకుండానే ఓ ఇంట్లో చోరీ చేశాడు.. సిటీలో ఎన్నడూ లేని విధంగా, కొత్త తరహాలో జరిగిన ఈ చోరీతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. దీంతో ఫోకస్ దిగంబర దొంగను పట్టుకొనే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.. వివరాల్లోకెళ్తే .. విశాఖలోని ఎంవీపీ సెక్టర్–6 శ్రీ వెంకటేశ్వర టెంపుల్ పార్క్ ఎదురుగా ఉన్న ఇంట్లో సోమవారం అర్ధరాత్రి దొంగతనం జరిగింది. ప్రక్క ప్రక్కనే ఉన్న ఇళ్లల్లో దొంగతనాలు చేస్తూ దిగంబర దొంగ సిసి కెమెరాలో దొరికిపోయాడు.



పార్కుకి ఎదురుగా ఉన్న ఇంట్లో చొరబడి ఇంట్లో ఉన్న డబ్బులు కాజేసి.. వస్తువులను ప్రక్క ఇంట్లో చిందర వందరా విసిరేసి వెళ్లిపోయాడు. దొంగతనాలు జరుగుతున్నాయని ముందుగానే గుర్తించి ఇంటి యజమాని రేవూరి నాగరాజు ఆరు నెలల క్రితం ఇంటికి సిసి కెమెరాలు అమర్చారు. దొంగతనం జరిగిన విజువల్స్ సిసి కెమెరాలో రికార్డు అయ్యాయి.. బాధితులు సిసి కెమెరా ఫుటేజీ ఆధారంగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎంఏపీ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు... ఇదిలా ఉండగా వేసవి రాత్రి సమయంలో ఇళ్లల్లో ఉండేవారు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## రైతాంగ సమస్యల పరిష్కారానికి సాగునీటి సంఘాలు కీలక భూమి పోషించాలి: డిఈ సురేష్ కుమార్






(నక్కపల్లి, ప్రభాతవార్త )

యస్. రాయవరం మండలంలోని రైతాంగ సమస్యల పరిష్కారానికి సాగునీటి సంఘాలు కీలక భూమి పోషించాలని ఇరిగేషన్ డిఈ సురేష్ కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం సమావేశమందిరంలో నూతనంగా ఎన్నికైన సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, డైరెక్టర్ల సమావేశంలో ఇరిగేషన్ ఏఈ భాను అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ మండలంలో 19 సాగునీటి సంఘాలు ఎంపిక జరిగిందని, సుమారు 1892 ఎకరాల సాగుభూమి సాగవుతుందన్నారు.అధికారులు, రైతాంగం మధ్య సమన్వయం చేసుకోవడానికే సమావేశం ఏర్పాటు చేశామన్నారు.మనమంతా రానున్న ఖరీఫ్ సీజన్ కు ఆయకట్టు రైతాంగానికి సాగునీటి ఇబ్బందులు లేకుండా చేద్దామన్నారు. గ్రోయిన్లు కాలువల మరమ్మత్తులకు సంబంధించి ప్రభుత్వానికి ఎస్టిమేషన్లు పంపించామని, నిధులు రాగానే అత్యవసర పనుల ప్రకారం చేపడతామన్నారు. అనంతరం మాజీ ఎంపిపి యేజర్ల వినోద్ రాజు మాట్లాడుతూ గడచిన ఐదు సంవత్సరాల కాలంలో రైతాంగం సాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. కాలువలు పూడికతీత, గ్రోయిన్ల మరమ్మత్తులు చేపట్టకపోవడంతో రైతులు ఇబ్బందులు తప్పలేదు అన్నారు.ప్రస్తుత ప్రభుత్వం రైతు పక్షాన నిలుస్తుందని, సాగునీటి సంఘాల ఏర్పాటు ద్వారా రైతాంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిందన్నారు. రాష్ట్ర హోం మంత్రి అనిత సారధ్యంలో సత్వరమే నిధులు సాధించి రైతాంగం సాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, కార్యదర్శి రామకృష్ణ, మాజీ అధ్యక్షులు వెంకటరాజు, కందుల వెంకటేశ్వరరావు సాగునీటి సంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ఎలమంచిలి రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా ఇత్తంశెట్టిసన్యాసినాయుడు...



ఎలమంచిలి ,మే 13, ప్రభాతవార్త:

ఎలమంచిలి రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా ఇతంశెట్టి సన్యాసినాయుడు, సెక్రటరీగా గంజి శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. మంగళవారం రూరల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కొలుకులూరి విజయబాబు ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా సన్యాసినాయుడిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రూరల్ మండల పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన సన్యాసి నాయుడు ని తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ సభ్యులు కార్యకర్తలు శు భాకాంక్షలు తెలియజేశారు.

## కిట కిటలాడిన అమ్మవారి ఆలయం.. దర్శించుకున్న 'కొప్పిశెట్టి'





(నక్కపల్లి ,ప్రభాతవార్త)

మండలంలోని రేబాక గూడుపమ్మ తల్లి ఆలయం మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వందలాదిమంది భక్తులతో కిటకిటలాడుతూ కనిపించింది. మహిళా భక్తులు అమ్మవారికి పసుపు కుంకములు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో అమ్మవారికి శ్రీ సూక్తం. దుర్గా సూక్తం తో పూజలు ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తుల గోత్రనామాలతో పూజలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గూడుపమ్మ తల్లి ఆలయం పిల్లలు, పెద్దల తో సందడిగా కనిపించింది. అనేక దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారి ఆలయ ప్రాంగణంలో వంటలు చేసుకుని భోజనాలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారిని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ ను అమ్మవారి చిత్రపటం ఇచ్చి ఘనంగా సత్కరించారు.

## వీధి దీపాల సమస్యపై చైతన్య నగర్ లో పర్యటించిన పుర్రె సురేష్ యాదవ్

గాజువాక,మే 13,ప్రభాతవార్త:



జీవీఎంసీ 59 వ వార్డు చైతన్య నగర్ లో జనసేన పార్టీ నాయకులు వార్డ్ కార్పొరేటర్ పూర్ణశ్రీ భర్త పుర్రె సురేష్ యాదవ్ వీధి దీపాలా సమస్యలపై స్థానిక గ్రామ కమిటీ సభ్యులు గ్రామస్తులతో కలిసి పర్యటన చేశారు. ఈ సందర్భంగా పలు సమస్యలు స్థానికులు సురేష్ యాదవ్ దృష్టికి తీసుకురావడం జరిగింది. చాలా చోట్ల స్తంభాలకు వీధి దీపాలు లేకపోవడం కొన్నిచోట్ల సరిగా దీపాలు వెలగకపోవడం వంటి సమస్యలు తమ దృష్టికి తీసుకురాగా తక్షణమే జీవీఎంసీ ఎలక్ట్రికల్ ఏఈ తో మాట్లాడిఈ సమస్యలన్నీ కూడా మూడు రోజుల్లో పరిష్కారం చేస్తానని స్థానికులకు హామీ ఇవ్వడం జరిగింది. నగర మేయర్ పీలా శ్రీనివాసరావు మౌలిక వసతులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన సూచనతో ఎమ్మెల్యేగణబాబు సహకారం తో వార్డులో మిగిలిన అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరుగుతుందని సురేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు గండి అప్పారావు, కార్యదర్శి పరశురాం, రాజారావు, జనసేన పార్టీ నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

## భారత శక్తిని లక్ష్యాన్ని ప్రపంచానికి వెల్లడించిన ప్రధాని మోదీ.

### బిజెపి బీసీ నేత మూల వెంకటరావు.

మాధవధార ,మే 13,ప్రభాతవార్త:



ఆపరేషన్ సింధూర్ లక్ష్యం, పాకిస్తాన్ పై యుద్ధ విజయం, భారత్ శాంతి కాముకతలను ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచానికి తనదైన శైలిలో చాటి చెప్పారని బిజెపి బీసీ నేత మూల వెంకటరావు స్పష్టం చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సోమవారం రాత్రి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని చేసిన ప్రసంగం భారతీయుల మనోభావాలను ప్రతిబింబించిందని వెల్లడించారు. యుద్ధ పరిస్థితుల గురించి సోషల్ మీడియాలో వస్తున్న కొన్ని ట్రోల్స్ ను ప్రస్తావిస్తూ అవి బాధ్యత రాహిత్యమైనవని, ప్రజల ప్రాణాలకు విలువ ఇవ్వలేని మనస్తత్వాలని అభిప్రాయపడ్డారు. 1971 నాటి యుద్ధం గురించి ప్రస్తావిస్తున్న కొందరు నెటిజెన్లు ఆనాటి పరిస్థితులు ఈనాటి పరిస్థితులు గురించి తెలుసుకోవాలని సూచించారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం, పాకిస్తాన్ కి సరైన బుద్ధి చెప్పడం మాత్రమే భారత సైన్యం లక్ష్యమని దాన్ని సునాయసంగా సాధించామని పేర్కొన్నారు విస్తృత యుద్ధం కారణంగా జరిగే విపత్కర పరిణామాలపై భారత ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో ఆలోచించి, అదే సమయంలో పాకిస్థాన్ ప్రాధేయపడటంతో కాల్పులు విరమణకు అంగీకరించిందని వివరించారు. ప్రపంచంలో మంచి యుద్ధం చెడు శాంతి అనేవి ఉండవన్న బెంజిమెన్ ఫ్రాంక్లిన్ సిద్ధాంతాన్ని ఇక్కడ మనం గుర్తుంచుకోవాలని మూల వెంకటరావు కోరారు. భారతీయులందరూ ఐకమత్యంతో ఏకతాటిపై ఉండటం ప్రధాని నరేంద్ర మోడీ సాధించిన గొప్ప విజయం అని ఆయన పేర్కొన్నారు పాకిస్తాన్ వెన్ను విరిచి భారత్ శక్తి సామర్ధ్యాలను ప్రభుత్వ అధినేతగా మోడీ ప్రపంచానికి వెల్లడించారని స్పష్టం చేశారు.తదనంతరం నాకాబంది ని నిర్వహించి వాహనాలను విస్తృతంగా తనిఖీ చేశారు.

# వివాహిత అదృశ్యం

భీమునిపట్నం మే 13 ప్రభాతవార్త :



భీమునిపట్నం మండలం కృష్ణ కాలనీకి చెందిన పోడుగు.వరలక్ష్మి తన కుమార్తె కనిపించడంలేదని మంగళవారం ఫిర్యాదు వచ్చిందని భీమిలి పోలీసులు తెలిపారు. భీమిలి సీఐ తిరుమలరావు ఇచ్చిన వివరాల ప్రకారం భీమిలి కృష్ణ కాలనీ లో నివాసం ఉంటున్న పొడుగు వరలక్ష్మి తన కుమార్తె బంగారు. కవితకు 9 సంవత్సరాల కిందట బంగారు.పైడిరాజుతో వివాహం అయింది అని,ఆమెకు ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారనీ, బంగారు కవిత ప్రవర్తన సరిగ్గా లేకపోవడంతో తల్లితండ్రుల ఇంటి వద్ద ఉంటున్నదనీ,ఈ నెల 10న రేషన్ తెచ్చుకోవాలని ఇంటి నుంచి బయలుదేరి వెళ్లి ఇంతతవరకు రాలేదని, భీమిలి పోలీసులకు ఆమె ఫిర్యాదు చేశారు. బంగారు కవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు భీమిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆతిథ్య రంగానికి ఉజ్వల భవిష్యత్

### భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

మధురవాడ, మే 13: ప్రభాతవార్త



విశాఖలో ఆతిథ్య రంగానికి ఉజ్వల భవిష్యత్ ఉందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం వి –కన్వెన్షన్ లో జరిగిన ఇంటర్ హోటల్స్ క్రికెట్ టోర్నమెంట్ విజేతల బహుమతి ప్రదాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అన్నవరంలో ఒబెరాయ్, మేఫెయిర్ వంటి ప్రముఖ కంపెనీలు సహా విశాఖలో కొత్తగా 20 నుంచి 25 స్టార్ హోటల్స్ రాబోతున్నాయని తెలిపారు. 2026 జూన్ నాటికి భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు అందుబాటులోకి వచ్చిన తర్వాత హోటల్స్, రిసార్ట్స్, వెల్ నెస్ సెంటర్ల కు డిమాండ్ పెరుగుతుందన్నారు. రాష్ట్ర ఆర్థిక రాజధాని విశాఖలో భీమిలి, మధురవాడ ప్రాంతం హైదరాబాద్ లో మాదాపూర్, గచ్చిబౌలి వంటి ప్రాంతాల మాదిరిగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతాయన్నారు. భీమిలి నియోజకవర్గం కోసం తయారు చేస్తున్న విజన్ డాక్యుమెంట్ లో ఆతిథ్య రంగానికి సంబంధించి పొందుపర్చాల్సిన అంశాలను తెలియజేయాలని కోరారు. టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచిన పామ్ బీచ్, భీమిలి వరుణ్ బీచ్ హోటల్స్ కు గంటా ట్రోఫీలను అందించారు. కార్యక్రమంలో ఆతిధ్యరంగ ప్రతినిధులు కార్తీక్, విశ్వాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భూలోక మాత అమ్మవారు పండుగ మహెూత్సవంలో పాల్గొన్న - శ్రీ కె.కె రాజు



విశాఖపట్నం మే 13 ప్రభాతవార్త :

ఈరోజు 24వార్డు రేసపువానిపాలెంలో జరిగిన శ్రీశ్రీశ్రీ భూలోక మాత అమ్మవారు పండుగ మహెూత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ కె.కె రాజు గారు..ఈ మహెూత్సవంలో 24వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి,కర్రీ మురళీ కృష్ణరెడ్డి,గుడ్ల అశోక్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు ఆదివాసి జెఏసి.

చింతపల్లి మే 13 ప్రభాతవార్త.



జిఒ 3 ని పునరుద్ధరిస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఎసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు, మండల కన్వీనర్ కొర్ర బలరాం,ప్రధాన కార్యదర్శి సిద్ధార్థ మార్క్,జెఎసి సోషల్ మీడియా రాష్ట్ర సభ్యుడు రీమెల పాలు, జెఏసి మండల సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు లకే రామచంద్రుడు,జెఏసి మండల కార్యవర్గ సభ్యుడు కొర్ర నారాయణ ధన్యవాదాలు తెలియజేశారు.సోమవారం అమరావతిలో జరిగిన రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగ అవకాశాలను స్థానిక గిరిజనులకే కేటాయించడానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేస్తూ, 2000 ల సంవత్సరంలో అధికారంలో ఉన్న తెదేపా ప్రభుత్వం గిరిజనల ప్రయోజనాల కోసం జిఒ3 ని రూపొందించి, ఏజెన్సీ ఉద్యోగాలు స్థానిక ఆదివాసీలకు కేటాయించామని, న్యాయ సమీక్షలు వల్ల జిఓ 3 రద్దయిందని, గిరిజనుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, జిఓ3 పునరుద్ధరణకు చర్యలు చేపడుతున్నామని ప్రకటించడాన్ని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి నాయకులు స్వాగతిస్తూ, ధన్యవాదాలు తెలియజేశారు.ప్రభుత్వం వెంటనే గిరిజన సలహా మండలి (టిఎసి)ని ఏర్పాటు చేయాలని,అనంతరం జిఓ3 పునరుద్ధరణలో భాగంగా వెంటనే షెడ్యూల్డ్ ప్రాంత నియామకాల చట్టాన్ని రూపొందించాలని కోరారు. ప్రస్తుత మెగా డిఎస్సి నుండి ఏజెన్సీ ఉద్యోగాలను మినహాయించి, షెడ్యూల్డ్ ప్రాంత నియామకాల చట్టం రూపొందించిన అనంతరం, ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ ని చేపట్టాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. గిరిజన సలహా మండలి (టిఎసి)ఏర్పాటు చేసి, ఏజెన్సీ ఉద్యోగ నియామకాల చట్టాన్ని రూపొందించి ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ ని చేపట్టేంతవరకు ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి ఉద్యమ కార్యాచరణని కొనసాగిస్తుందని తెలియజేశారు. ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఐటిడిఏ కేంద్రాలలో రిలే నిరాహార దీక్షలు,స్థానిక ప్రజా ప్రతినిధులకు విన్నపాలు కొనసాగుతాయని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు.

## భక్తులకు ఉచిత ప్రసాదం పంపిణీ

పాడేరు,మే13, ప్రభాతవార్త:

అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా నాగరాజు గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ యజమాని సిద్ధనాతి కొండలరావు పండగ మూడోవ రోజు న రెస్టారెంట్ ఆవరణ లో భక్తులకు ఉచిత ప్రసాదం పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో అతిథిగా ఎస్ బి ఐ చీఫ్ మేనేజర్ కిషోర్ కుమార్ పాల్గొని కార్యక్రమనని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఎమ్ఎన్ శ్రీనివాస్,బుచ్చిరాజు, నేమల శ్రీనివాస్,శివ,దొడ్డి శేషు,ముసలయ్య, పాల్గొన్నారు.

## భారీ అన్న ప్రసాదం పంపిణీ



పాడేరు,మే13, ప్రభాతవార్త:

మోదకొండమ్మ తల్లి భక్తులకు కే ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ: ట్రస్ట్ సభ్యులు:పాంగి పాండురంగ స్వామి అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు లో ఉత్తరాంధ్ర ఆరాధ్యదైవం శ్రీ మోదకొండమ్మ తల్లి జాతర మహెూత్సవం సందర్భంగా విచ్చేసిన భక్తులకు స్వర్గీయ కిడారి సర్వేశ్వరరావు ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత అన్నసంతర్పణ ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపిణి చేసారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ కె ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఉచిత అన్నసంతర్పణం చేస్తున్నామని ప్రతి ఒక్కరిలో సేవ భావం ఉండాలని ఉచిత అన్నసంతర్పణం చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రూడి త్రినాథ్, మురళి, తాంగుల మహేష్, కర్జా అచ్చిబాబు,ఉబెటి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి:



పాడేరు,మే13, ప్రభాతవార్త:

ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం, గిరిజనుల ఇలవేల్పు, మహిమాన్విత పాడేరులో వెలసిన శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి బుధవారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, తెలుగుదేశం పార్టీ పాడేరు మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి ఎస్టీ కమిషన్ చైర్మన్ కి సాదర స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం సన్మానించి మోదకొండమ్మ చిత్రపటానికి బహుకరించారు.

## అమ్మవారి జాతర విజయవంతం - అందరికీ ధన్యవాదాలు

### ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ అభిషేక్

పాడేరు,మే13, ప్రభాతవార్త:



గత మూడు రోజులుగా పాడేరులో నిర్వహిస్తున్న శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర విజయవంతమైందని అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ తెలిపారు. మంగళవారం సాయంత్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోని ప్రభుత్వ వేదికపై మాట్లాడుతూ అమ్మవారి జాతర విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరూ సహకరించారని, ముఖ్యంగా స్థానిక శాసనసభ్యులు మత్సరాస విశ్వేశ్వర రాజు ఆలయ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు సమన్వయ సహకారాలు అందించి ఉత్సవం విజయవంతం కావడానికి సహకరించారని పేర్కొన్నారు. అదేవిధంగా ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతర రక్షణతో ఎస్పి అమిత్ బర్ద్ ఆధ్వర్యంలో పోలీసు యంత్రాంగం కృషి చేసిందని, ఎప్పటికప్పుడు పారిశుధ్య నిర్వహణ చేపడుతూ జిల్లా పంచాయతీ అధికారులు సేవలందించారని, ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో త్రాగునీటి సరఫరా, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు, వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో భక్తులకు ఆహార సరఫరా, ఎప్పటికప్పుడు విస్తృత ప్రచారం చేస్తూ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తూ నిరంతరం కృషి చేసిన మీడియా మిత్రులకు ఇన్చార్జి కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులకు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వాహకులకు పాల్గొన్న కళాకారులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలవరం ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వి అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, గిరిజన సంక్షేమ శాఖ డిడి ఎల్ రజని, ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి వెంకటేశ్వరరావు, ఏవో హేమలత, పాల్గొన్నారు.

# గిరిజన నిరుద్యోగులకు న్యాయం చేసేది చంద్రబాబే..

**జీవో నెం.3 తరహాలో మరో జీవో వస్తుంది: చంద్రబాబుకు ధన్యవాదలు తెలిపిన: రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్:**




పాడేరు,నే13,ప్రభాతవార్త:
ఆదివాసీ పక్షాన నాటి ఎన్ టీ రామారావు ప్రభుత్వ హయాం నుండి గిరిజన పక్షాన నిలబడి ఆదివాసుల హక్కులు చట్టాలు కాపాడుతు వస్తున్నది తెలుగుదేశం పార్టీయే 1986 లో 275 జీవో ఇవ్వడం కానీ 2000 సంవత్సరంలో జీవో నెం.3 ఇచ్చి ఆదివాసీ నిరుద్యోగులకు డిఏ స్సి ద్వారా ఉపాధి ఉద్యోగ అవకాశలు ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదని అంట్రైనేడ్ డిస్సి మహిళా డిఏస్సి తొమ్మిది డిఏస్సిల ద్వారా ఉద్యోగులు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జీవో నెం.3 రద్దయితే కనీసం జగన్మోహన్ రెడ్డి నోరు మేదపాలేదని గిరిజన పక్షపాతి చంద్రబాబు నాయుడు కాబట్టి జీవో నెం.3పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గిరిజన సంక్షేమ శాఖ ఐ ఏ ఎస్ అధికారూలతో సమీక్షా నిర్వహించి జీవో నెం.3 అమలు. ఆ స్థానంలో జీవో నెం.3 కీ దిటుగా ఒక జీవో తీసుకురావడానికి కూటమి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రయత్నం చేయడాన్ని ముఖ్యమంత్రికీ ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామని కూటమి ప్రభుత్వంతోనే గిరిజనులకు మేలు జరుగుతుందని వైసీపీ పార్టీ చెప్పే మాయమాటలకు గిరిజనులు మోసపోకండని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కోరారు.అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు కిడారి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్బంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఆదివాసీ పక్షాన నాటి ఎన్ టీ రామారావు ప్రభుత్వ హయాం నుండి గిరిజన పక్షాన నిలబడి ఆదివాసుల హక్కులు చట్టాలు కాపాడుతు వస్తున్నది తెలుగుదేశం పార్టీయే 1986 లో 275 జీవో ఇవ్వడం కానీ 2000 సంవత్సరంలో జీవో నెం.3 ఇచ్చి ఆదివాసీ నిరుద్యోగులకు డిఏ స్సి ద్వారా ఉపాధి ఉద్యోగ అవకాశలు ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదని అంట్రైనేడ్ డిస్సి మహిళా డిఏస్సి తొమ్మిది డిఏస్సిల ద్వారా ఉద్యోగులు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జీవో నెం.3 రాద్దాయితే కనీసం జగన్మోహన్ రెడ్డి నోరు మేదపాలేదని గిరిజన పక్షపాతి చంద్రబాబు నాయుడు కాబట్టి జీవో నెం.3పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గిరిజన సంక్షేమ శాఖ ఐ ఏ ఎస్ అధికారూలతో సమీక్షా నిర్వహించి జీవో నెం.3 అమలు. ఆ స్థానంలో జీవో నెం.3 కీ దిటుగా ఒక జీవో తీసుకురావడానికి కూటమి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రయత్నం చేయడాన్ని ముఖ్యమంత్రికీ ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామని కూటమి ప్రభుత్వంతోనే గిరిజనులకు మేలు జరుగుతుందని వైసీపీ పార్టీ చెప్పే మాయమాటలకు గిరిజనులు మోసపోకండని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, గూడ సర్పంచ్ జ్ఞానప్రకాష్,శోభకోట సర్పంచ్ పలసీ శశి భూషణం నాయుడు హుకుంపేట మండల ప్రధాన కార్యదర్శి సిర్గం సూర్యకాంతం,ముంచంగిపుట్టు మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జాగ్రత్రాయ్,క్లస్టర్ ఇంచార్జి రూడి త్రినాధ్,యూనిట్ ఇంచార్జి మజ్జి చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన పట్ల టిడిపి గిరిజన సంఘం హర్షం



వి.ఆర్.పురం,మే 13,ప్రభాతవార్త
ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులకు ఉద్యోగ నియామకాల్లో, ఉపాధి అవకాశాల్లో 100% రిజర్వేషన్ కల్పించే విధంగా సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరిస్తూ, కేంద్రంలోని న్యాయా నిపుణలతో చర్చించి రిజర్వేషన్ ఆదివాసులకు ఉండే విధంగా చూడాలని, రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గిరిజన సంక్షేమ శాఖ, న్యాయశాఖ అధికారుల సమావేశంలో చెప్పటం పట్ల,తెలుగుదేశం పార్టీ అనుబంధ గిరిజన సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం రేఖపల్లిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ సంఘం నాయకులు ప్రత్యేక సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా టిడిపి ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు పాయం.రామారావు మాట్లాడారు. అధికారుల సమావేశం మాట్లాడిన చంద్రబాబు నాయుడు, జిఒ నంబర్ 3 ను తిరిగి పునరుద్దరిస్తాం అని చెప్పటం ఆనందించదగ్గ విషయం అన్నారు.1986 లో అప్పటి ముఖ్యమంత్రి దివంగత ఎన్.టి.రామారావు 275 జిఒ ను తీసుకువచ్చి, ఆదివాసులకు అనేక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారని రామారావు గుర్తుచేశారు. సమావేశంలో జడ్.పి.టి.సి సభ్యులు, టిడిపి సీనియర్ నాయకులు వాళ్ళ.రంగారెడ్డి, ఎంపిటిసి వాళ్ళ.వెంకటేశ్వర్ రెడ్డి, బురక.కన్నారావు, పాయం.లక్ష్మణ్ రావు, పొడిఎం.రాజు, బురక.సారయ్య , కారం.శిరమయ్య, సవలం.రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## డుంబ్రిగుడలో భారీ వర్షం



డుంబ్రిగుడ రూరల్,మే 13ప్రభాత వార్త :
మండలంలోని భారీ వర్షం బుధవారం మధ్యాహ్నం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో మండల కేంద్రంలో పాటు వివిధ గ్రామాల్లో భారీ వర్షం కురవడంతో డ్రైనేజీ కాలువలు, నిండిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. దీంతోపాటు చాపరాయి గెడ్డ ఉపొంగిపోవడంతో రాకపోకలకు ప్రజలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వివిధ శుభకార్యాలకు వెళ్ళవలసిన ప్రజలందరు ఇబ్బందులు గురి అయ్యారు.

## డి.ఎల్.ఓ విడుదల చేసిన కరపత్రం పై చర్యలేవి?

**ఐ. టి. డి. ఏ ఇంచార్జి డి. డి. రజనిని 15వ తేదీలోపు తొలగించాలి.**
**డి.ఎల్.ఓ జిల్లా అధ్యక్షులుకిముడు కొత్తయ్య**

:పాడేరు,మే13, ప్రభాతవార్తజి
ఆదివాసీ హక్కులు, చట్టాలు హననం చేస్తున్న అల్లూరి జిల్లా యంత్రాంగంపై నిరసనగా బాద్యులపై చర్యలు తీసుకోవాలని ఇటీవల డి.ఎల్.ఓ కరపత్రం విడుదల చేసిన సంగతి అందరికి తెలిసిందే. ఐ. టి. డి. ఎ.లో దశాబ్దాలుగా తిష్టవేసిన కొంతమంది అధికారులతో పాటు ఐ. టి. డి. ఎ. ఆశ్రమపాఠశాలలో పూర్తిగా అవినీతిలో కూరుకుపోవడానికి కారణమైన ఇంచార్జ్ డి. డి రజని తోపాటు అడిషనల్ సూపరింటెండెంట్ గా వచ్చిన అవినీతి పిడుగు శ్రీనివాస్ రెడ్డి, అరకువేలి ఏరియా ఆసుపత్రి హెడ్ నర్సుగా కొనసాగుతున్న విప్పర్తి పుష్పలత, నిబంధనలకు వ్యతిరేఖంగా పాడేరు పి.ఆర్ సబ్ డివిజన్ లో ఇంచార్జ్ డి.ఈ గా కొనసాగుతున్న గిడ్డి నరేన్ కుమార్ లపై చర్యలు తీసుకోవాలని ఇంకా అనేక ముఖ్యమైన సమస్యలతో కరపత్రం విడుదల చేసాం. కానీ యంత్రాంగం ఏమాత్రం పట్టించుకోకుండా దున్నపోతుమీద వర్షంపడినట్టు వ్యవహారిస్తున్నారు. త్వరలో రానున్న ఉపాధ్యాయ బదిలీల్లో పెద్ద ఎత్తున అక్రమాలకు శ్రీకారం చుట్టడానికి డి. డి. రజని, అడిషనల్ సూపరింటెండెంట్ అవినీతి పిడుగు శ్రీనివాస్ రెడ్డి పక్క ప్రణాళికతో సిద్ధమవుతున్నారని తక్షమే వీరిని ఐ. టి. డి. ఎ. నుండి తొలగించాలని,అరకువేలి ఏరియా ఆసుపత్రి హెడ్ నర్సు విప్పర్తి పుష్పలత, పాడేరు పి.ఆర్ సబ్ డివిజన్ లో ఇంచార్జ్ డి.ఈ గిడ్డి నరేన్ కుమార్ లను ఏజెన్సీ నుండి తొలగించాలని డి. ఎల్. ఓ జిల్లా అధ్యక్షులు కిముడు కొత్తయ్య డిమాండ్ చేసారు. వీరిని ఈ నెల 15లోగ తొలగించక పోతే ప్రత్యక్ష నిరసన కార్యక్రమాలు చెప్పడతామని హెచ్చరించారు.


# గిరిజన ప్రజలు సుభిక్షంగా ఉండాలని మొక్కుకున్న మంత్రి గుమ్మడి సంధ్యారాణి

**రాష్ట్ర ప్రభుత్వ తరుపున పట్టువస్త్రాలు సమర్పించిన గిరిజన మంత్రి రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి**





పాడేరు, మే13, ప్రభాతవార్త:
గిరిజన ప్రజలు సుభిక్షంగా ఉండాలని శ్రీ మోద కొండమ్మ అమ్మవారిని మొక్కు కున్నా నని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి గుమ్మడి సంధ్య రాణి పేర్కొన్నారు. గిరిజన ఆరాధ్యదైవం మోద కొండమ్మ అమ్మవారి జాతర మూడవ రోజు మంగళవారం మోదకొండమ్మ అమ్మవారిని మంత్రి దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ లాంఛనాలతో మంత్రికి ఆలయ కమిటి సభ్యులు స్వాగతం పలికారు. మంత్రి ఆమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్థానిక పి. యం ఆర్ సీ కి చేరుకున్నారు. అనంతరం శతకం పట్టు వద్దకు వెళ్లి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె విలేఖరులతో మాట్లాడుతూ ప్రజల కోర్కెలు తీర్చే కల్పవల్లి ప్రజల కోర్కెలు తీర్చాలని కోరుకున్నానన్నారు. అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందించడానికి రాష్ట్ర ముఖ్య మంత్రి కృషి చేస్తున్నారన్నారు. జి. ఓ ఎం ఎస్ నెం. 3 కు ప్రత్యామ్నాయంగా వేరొక జి ఓ జారీ చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి త్వరలోనే అల్లూరి సీతారామ రాజు జిల్లా ను సందర్శిస్తారని పేర్కొన్నారు. అధికారులు ఉత్సవ కమిటి సమస్వయంతో మోదకొండమ్మ జాతరను విజయ వంతం చేసారని అభినందించారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, ఎస్పీ అమిత్ బర్దార్, పోలవరం ప్రాజెక్టు పరిపాలనాధికారి వి. అభిషేక్ , సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి, మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి, ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వరరావు, పరిపాలనాధికారి ఎం. హేమలత, ఐసిడి ఎస్ పిడి ఎన్. సూర్య లక్ష్మి, ఝాన్సీరాణి, , గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రజని, తదతరులు పాల్గొన్నారు.







# కోడి పిల్లల పెంపకంతో ఆర్థిక అభివృద్ధి...

**పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ నరసింహులు**





రంపచోడవరం మే 13 ప్రభాతవార్త.
రంపచోడవరం మండలం తాళ్లపాలెం గ్రామంలో హిఫర్ ఇంటర్నేషనల్ మరియు నవజీవన్ ఆర్గనైజేషన్ వారి హ్యాట్చింగ్ హెూప్ యాక్షిలేటర్ ఇన్ కామ్ – బ్రిడ్జ్ టు సస్టెన్ బిలిటి ప్రోగ్రాం ఆధ్వర్యంలో కోడి పిల్లల పంపిణీ మరియు ప్రోగ్రాం యొక్క మూలా స్ధంబాలలో భాగంగా పాసింగ్ గిఫ్ట్ కార్యక్రమం లో రైతులు పెంచుకొన్న నాటు కోళ్ళను ఒక రైతు నుండి వేరొక రైతుకీ ఇప్పించటం జరిగింది . ఈ కార్యక్రమం ముఖ్య అతిదులుగా అల్లూరి జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ నరసింహులు, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ షరీఫ్, హిఫర్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ శ్యామ్ కట్టా (బెన్నీ) పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ నరసింహులు మాట్లాడుతూ కోడి పిల్లల పెంపకంతో ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని వాటి గుడ్లు, మాంసం వినియోగించడం ద్వారా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. గిరిజన ప్రాంతంలో మారుమూల గ్రామాలలో ఈ సంస్థ లు కోళ్ళ పెంపకం పై శిక్షణాలు ఇస్తూ ,కోడిపిల్లలను మేతను ఇవ్వటం ఆనందదాయకంగా వుందని అన్నారు . అనంతరం రంపచోడవరం పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ షరీఫ్ మాట్లాడుతూ రంపచోడవరం డివిజన్ లో ఈ నాటు కోళ్ళ పెంపకం పై ఇప్పటికే ప్రభుత్వానికి నివేదికలు పంపామని అన్నారు . హిఫర్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ శ్యామ్ కట్టా (బెన్నీ) మాట్లాడుతూ డివిజన్ లో అడ్డతీగల , గంగవరం , రంపచోడవరం మండలాలో గిరిజన రైతులు రైతులకు కోళ్ళ షెడ్ లు నిర్మించి కోడిపిల్లలు, మెతను ఇవ్వటం జరిగిందని అన్నారు. అలాగే మారేడుమిల్లి , వై .రామవరం మండలాలో కూడా ఈ కోళ్ళ పెంపకం పై అవగాహన చేపడతామని అన్నారు . ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఏ.డి. డాక్టర్ సూర్యనారాయణ ,కృషి విజ్ఞాన్ కేంద్రం పందిరిమామిడి సైంటిస్ట్ వీరాంజనేయులు , . హిఫర్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ గణేశ్ , అజయ్ , నజీవన్ సిబ్బంది . శ్రీనివాస్ , నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు

## జాతరలో మహా అన్నదానం



పాడేరు,మే13 ,ప్రభాతవార్త
మంగళవారం శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ తల్లి గిరిజన జాతర సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పాడేరు బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు బొర్రా నాగరాజు సహకారంతో కిండంగి తోట లో కిందకి తోట చెక్ పోస్ట్ దగ్గర సుమారు 1000 మందికి పైగా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ చైర్మన్ డాక్టర్ అభిషేక్ గౌడ్ ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తదాన శిబిరాలు మాత్రమే కాకుండా అనేకమైన సేవా కార్యక్రమంలో చేస్తున్నారని అందులో భాగంగా విద్య, వైద్య మరియు బాధితులు అవసరమైనటువంటి రిలీఫ్ మెటీరియల్స్ అందించడంతోపాటు ఏజెన్సీ ప్రాంతంలో అనేకమైన సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ, జిల్లాలో జూనియర్ అండ్ సీనియర్ రెడ్ క్రాస్ వాలంటీర్స్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం కూడా పెద్ద ఎత్తున చేస్తున్నామని స్టేట్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు బొర్రా నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గంగరాజు, ఐ ఆర్ సి ఎస్ సెక్రటరీ జి గౌరీ శంకర్ రావు, కోశాధికారి పి. సూర్యరావు సభ్యులు రవి, శ్రీను, సంజీవరావు లైఫ్ నెంబరు ఎస్. మణి, జిల్లా కోఆర్డినేటర్ బి.సత్యనారాయణ పాల్గొన్నారు.
.........

## ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలకు 281 మంది హాజరు..

**ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం**

రాజవొమ్మంగి, మే 13, ప్రభాతవార్త
మంగళవారం రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో జరిగిన ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ మొదటి, రెండో సంవత్సర పరీక్షలకు 294 మందికి 281 మంది పరీక్షలను వ్రాసారని ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం వెల్లడించారు. మొదటి సంవత్సర పరీక్షలకు 212 మంది జనరల్,, తొమ్మిది మంది ఒకేషనల్ పరీక్షలను వ్రాయాల్సి ఉందన్నారు. ఏడుగురు జనరల్, ఇద్దరు ఒకేషనల్ కలిపి తొమ్మిది మంది హాజరు కాలేదని ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం తెలిపారు. రెండో సంవత్సరం 73 మందికి 69 మంది పరీక్షలను వ్రాసారన్నారు. నలుగురు పరీక్షలకు హాజరు కాలేదన్నారు. ఈకార్యక్రమంలో చీఫ్ సూపరింటెంట్ సంతోషికుమారి పాల్గొన్నారు.

## పసుపు సాగులో శాస్త్రీయ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు.

**ఉద్యాన పరిశోధన స్థానం అధిపతి, శాస్త్రవేత్త చెట్టి బిందు.**




చింతపల్లి మే 13 ప్రభాతవార్త.
ఆదివాసీ రైతులు పసుపు సాగులో శాస్త్రీయ పద్ధతులు పాటిస్తే నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చునని స్థానిక ఉద్యాన పరిశోధన స్థానం అధిపతి, శాస్త్రవేత్త చెట్టి బిందు అన్నారు. మంగళ వారం ఉద్యాన పరిశోధన స్థానంలో విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్, టాటా ట్రస్టు సంయుక్తంగా పసుపు పంటలో మేలైన సాగు పద్ధతులపై ఆదివాసీ రైతులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమాని కి హాజరైన ఉద్యాన పరిశోధన స్థానం అధిపతి, శాస్త్రవేత్త మాట్లాడుతూ గిరిజన రైతులు పసుపు సాగులో నేటికి పురాతన పద్ధతులను పాటిస్తున్నారన్నారు. దీంతో అధిక ఆదాయం పొందలేకపోతున్నారన్నారు. ఆదివాసీ రైతులు రెండేళ్ల సాగు పద్ధతిని విడిచి పెట్టాలన్నారు. ఎనిమిది నెలల కాల పరిమితి కలిగిన రోమ, ప్రగతి రకాలను నాటు కోవాలన్నారు. దీంతో ఏడాదికి రెండు పంటలు పొందవచ్చునన్నారు. పసుపు పంటను ఎత్తైన మడుల్లో నాటు కోవా అన్నారు. ఈవిధంగా నాటు కోవడం వల్ల దుంపకుళ్లు తెగులును నియంత్రించుకోవచ్చునన్నారు. అలాగే దుంపలు అదికంగా ఊరుతాయన్నారు. టాటా ట్రస్టు శాస్త్రవేత్త డాక్టర్ అప్పలరాజు మాట్లాడుతూ రైతులు విత్తన శుద్ధి చేసు కున్న దుంపలను నాటు కోవాలన్నారు. విత్తన శుద్ధి చేయడం వల్ల తెగుళ్లను నివారించుకోవచ్చునన్నారు. దుంపకుళ్లు తెగులను సకాలంలో గుర్తించకపోతే పంటకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. పసుపు సాగులో జీవామృతం తయా రు చేసుకుని పంటను సేంద్రీయ పద్ధతిలో సాగు చేసుకోవాలన్నారు. పసుపు ప్రాసెసింగ్లోనూ యంత్రాలను విని యోగించాలన్నారు. స్టీమ్ బాయిలర్లలో పసుపును ఉడకబెట్టుకోవాలన్నారు. పాలిషర్ సహాయంతో ప్రాసెసింగ్ చేయ డం వల్ల మంచి దాయ వస్తుందని, మార్కెట్లోనూ మంచి ధర లభిస్తుందన్నారు. రైతులు నాట్లు వేసిన నాటి నుంచి పంటను మార్కెటింగ్ చేసుకునే వరకుసాంకేతిక సహకారం అందిస్తామన్నారు. అనంతరం శిక్షణ పొందిన గిరిజ న రైతులకు బ్యాటరీ స్ప్రేయర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మండలం నుండి బురిసింగి, కొత్తపాలెం, పాత కిన్నెరల గ్రామాల నుండి గిరిజన రైతులు హాజరయ్యారు.

## బాల్య వివాహాల ను నివారించడమే కిశోర వికాసం

**ఐసిడిఎస్ సిడిపిఓ జి .రమణ.**



చింతపల్లి మే 13 ప్రభాతవార్త.
కిశోర బాల బాలికల కు బాల్య వివాహాలపై అవగాహన కలిగించడమే లక్ష్యంగా కిషోర్ వికాసం వేసవి సెలవుల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఐసిడిఎస్ సిడిపిఓ జి రమణ అన్నారు. మంగళవారం కొత్తపాలెం సచివాలయం నందు కొత్తపాలెం ,తాజంగి సచివాలయం టీ కోరుకొండ ,బలబద్రపురం గ్రామాలలో కిషోర్ వికాస్ వేసవి సెలవుల కార్యక్రమంలో బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిశోరి బాలికలు ఆరోగ్యము మరియు పరిశుభ్రతపై అలాగే రుతుక్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించామన్నారు. బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల వచ్చే నష్టాల గురించి వివరించడం జరిగిందన్నారు. కేవలం అవగాహన ద్వారానే బాల్యవివాహాలను నియంత్రించడం అలాగే వ్యక్తిగత పరిశుభ్రత వంటివి అలవాడతాయని అన్నారు. ఈ క్రమంలో తల్లులు మహిళా సంరక్షణ అధికారులు తమ వంతుగా కృషి చేయాలని ఆమె కోరారు. అనంతరం కిషోర్ బాలికలతో కలిసి ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు గౌరీ ,విజయ కుమారి, గౌహర్నిశ తదితరులు పాల్గొన్నారు

## అమ్మవారిని దర్శించి కున్న నర్సీపట్నం డీఎస్పీ పోతురెడ్డి శ్రీనివాసరావు దంపతులు



పాడేరు,మే13, ప్రభాతవార్త:
నర్సీపట్నం ఎస్పివ పోతురెడ్డి శ్రీనివాసరావు దంపతులు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించి కున్నారు.అనంతరం అలా ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం డీఎస్పీ శ్రీనివాసరావు దంపతులకు మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి,కమిటీ సభ్యులు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు.

## 3 జిఒ పునరుద్దరణ చర్యలను స్వాగతిస్తున్నాం...

**నాయుడు కి ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జె ఏ సి..**




ఎటపాక: మే 13 ( ప్రభాత వార్త):
నిన్న జరిగిన రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సమీక్ష సమావేశంలో ఏ పి సి ఎం – చంద్రబాబు నాయుడు ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగ అవకాశాలను స్థానిక గిరిజనులకే కేటాయించడానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేస్తూ, 2000 ల సంవత్సరంలో అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం గిరిజన ప్రయోజనాల కోసం 3జీఒ ని రూపొందించి, ఏజెన్సీ ఉద్యోగాలు స్థానిక ఆదివాసీల కేటాయించామని, న్యాయ సమీక్షలు 3 జీవో రద్దయిందని, గిరిజనుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, 3 జి ఒ పునరుద్దరణకు చర్యలు చేపడుతున్నామని ప్రకటించడాన్ని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జె ఏ సి స్వాగతిస్తున్నామని, అలానే ఏపీ సీఎం నార చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఏపిఏజెఏసి కేంద్ర కమిటీ సభ్యులు మడివి నెహ్రూ తెలియజేశారు. ఈ సందర్భంగా మడివి నెహ్రూ మాట్లాడుతూ ప్రభుత్వాన్ని వెంటనే ట్రైబల్ అడ్వైజరీ కమిటీని (టి ఏ సి) ఏర్పాటు చేయాలని అనంతరం 3జీవో పునరుద్దరణ లో భాగంగా వెంటనే ఏజెన్సీ నియామకాల చట్టాన్ని రూపొందించాలని, ప్రస్తుత మెగా డిఎస్సి నుండి ఏజెన్సీ ఉద్యోగాలను మినహాయించి, ఏజెన్సీ నియామకాల చట్టం రూపొందించిన, ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ ని చేపట్టాలని డిమాండ్ చేశారు. ట్రైబల్ అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేసి, ఏజెన్సీ ఉద్యోగ నియామకాల చట్టాన్ని రూపొందించి ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ ని చేపట్టే అంతవరకు ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ ఉద్యమ కార్యాచరణని కొనసాగిస్తుందని తెలియజేశారు. ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఐటిడిఏ కేంద్రాలలో రిలే నిరాహార దీక్షలు, స్థానిక ప్రజాప్రతినిధులకు విన్నపాలు కొనసాగుతాయని తెలిపారు.

## ఎస్టి కమిషన్ చైర్మన్ ను కలిసిన మండల టిడిపి అధ్యక్షులు



రాజవొమ్మంగి, మే13 ప్రభాతవార్త.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ గా ప్రభుత్వం నియమించిన చోళ్ల బొజ్జిరెడ్డిని రాజవొమ్మంగి మండల టిడిపి అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు మంగళవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు అభినందనలు తెలిపారు. రంపచోడవరం నియోజకవర్గానికి చెందిన బొజ్జిరెడ్డి ఉపాద్యాయులుగా పనిచేశారు. బిజెపి పార్టీలో చేరి రాజకీయం ద్వారా ప్రజలకు అనేక సేవలు అందించడం జరిగిందని పెద్దిరాజు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ కమిషన్ చైర్మన్ గా మన నియోజకవర్గంలో గల సౌమ్యులు, విద్యావేత్త అయిన బొజ్జిరెడ్డిని నియమించడం ఆనందదాయకమని పెద్దిరాజు వెల్లడించారు. రాజవొమ్మంగి మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ జిలానీ బొజ్జిరెడ్డికి అభినందనలు తెలిపారు. బొజ్జిరెడ్డి వెంట ఢిల్లీబాబు ఉన్నారు.

## 15 గ్రామాలకు విద్యుత్ పునరుద్దరణ కార్యక్రమం

రాజవొమ్మంగి, మే 13, ప్రభాతవార్త
వార్త ప్రభావం
13 తేదీన వార్త లో ప్రచురణ అయిన “ స్తంబాలు పడి విద్యుత్ అంతరాయం” వచ్చిన వార్త అధికారులు స్పందించారు. ఈదురుగాలులతో కురిసిన వర్షానికి చికిలింత గ్రామ సమీపంలో రెండు విద్యుత్ స్తంబాలు విరిగి చికిలింత, వంచంగి, మారేడుబాక పంచాయితీల్లో 15 గ్రామాలకు సోమవారం రాత్రి విద్యుత్ అంతరాయం ఏర్పడింది. మంగళవారం రాజవొమ్మంగి ఇన్ చార్జి ఏ. ఇ. కె. అబ్బాయిదొర పర్యవేక్షణలో రెండు విద్యుత్ స్తంబాలను సిబ్బంది ఏర్పాటు చేయడం జరిగింది. విద్యుత్ పునరుద్దరణ జరిగిందని ఏ. ఇ అన్నారు. ఈకార్యక్రమంలో ఇన్ ఛార్జి ఏ. ఇ కె. అబ్బాయిదొర, సిబ్బంది అప్పన్నదొర, వరప్రసాద్, శ్రీనివాస్ దొర, సత్తిబాబు, రాఘవరెడ్డి, ప్రకాష్ విధులను నిర్వహించారు.





## మదురైలో మూడు రోజులు శిక్షణ కు వెళ్లిన ఏపి.యం.. ఏ. పి. డి దేగలయ్య

రాజవొమ్మంగి, మే 13, ప్రభాతవార్త
మునగతోటలు పెంపకంలో తక్కువ ఖర్చుతో వచ్చే ఆదాయం, సాగులో మెలకువలుపై సెర్ప్ ఆధ్వర్యంలో మధురై లో మూడు రోజులు పాటు జరిగే మూడు రోజులు శిక్షణకు రాజవొమ్మంగి వెలుగు ఏ పి యం రామాంజనేయులు వెళ్లినట్లు ఏ. పి. డి. దేగలయ్య తెలిపారు. 14 తేదీ బుధవారం రాజవొమ్మంగి మండల మహిళా సమాఖ్య సమావేశం మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పప్పుల బాలమ్మ అధ్యక్షతన జరుగుతుందని సీసీ సుధాకర్ తెలిపారు. మండలంలో గల 59 వి. ఓ లు పరిధిలో జరుగుతున్న మహిళా సంఘాల ప్రగతిపై సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు

## ప్రధాన రైల్వేస్టేషన్‌కు అనుగుణంగా
# పలు శాటిలైట్ స్టేషన్లు అభివృద్ధి
### మెట్రో రైలు ప్రాజెక్టులో మరో కీలక ముందడుగు

**విజయవాడ,మే13,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ప్రధాన రైల్వేస్టేషన్‌కు అనుగుణంగా పలు శాటిలైట్ స్టేషన్లు అభివృద్ధి చేస్తున్నారు. దక్షిణభారతంలో అత్యంత రైల్వే జంక్షన్ విజయవాడ ఉంది. అయితే అందుకు తగినట్లు సేష్టన్ కల్పన లేదు. ఈ రైల్వే స్టేషన్ మీదుగా రాకపోకలు జరిపే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. స్టేషన్‌లో 10 ప్లాట్ ఫాంలు ఉండగా వీటి పెంపునకు అవకాశాలు లేవు. స్టేషన్ విస్తరణకూ అవకాశాల్లేక తరచూ రైళ్లను శివార్లలోనే గంటల తరబడి నిలిపేస్తున్నారు. అత్యవసర పనులపై వచ్చిన వారికి ఇబ్బందులు తప్పడం లేదు. సమస్యకు పరిష్కారం చూపేలా ప్రధాన స్టేషన్‌కు వచ్చే రైళ్లను శివారు ప్రాంతాల మీదుగా నడిపేందుకు ప్రణాళికలు రూపొందించారు. చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ తరహాలో విజయవాడ శివారు ప్రాంతాల్లో శాటిలైట్ రైల్వే స్టేషన్ల అభివృద్ధికి రైల్వేశాఖ శ్రీకారం చుట్టింది. ఇప్పటికే గుణదల, రామవరప్పాడు శాటిలైట్ స్టేషన్లు నిర్మించగా అదనంగా రాయనపాడునూ శాటిలైట్ స్టేషన్‌గా అభివృద్ధి చేశారు. 12 కోట్లకు పైగా వెచ్చించి రాయనపాడు స్టేషన్‌ను అధునాతన హంగులతో తీర్చిదిద్దారు. ఇది ఎయిర్‌పోర్టా లేక రైల్వేస్టేషనా అని ఆశ్చర్యపోయేలా సొబగులు అద్దారు. స్థానిక సంస్కృతీ సాంప్రదాయాలకు పెద్దపీట వేసేలా కొండపల్లి బొమ్మల చిత్రాలతో స్టేషన్ ముఖద్వారాన్ని ఆకర్షణీయంగా మార్చారు. రాయనపాడును గ్రీన్ ఎనర్జీ స్టేషన్‌గా తీర్చిదిద్దుతున్నారు. మొత్తం సౌర విద్యుత్‌తో లైట్లు వెలిగేలా రూఫ్ టాప్‌పై సోలార్ పలకలు అమర్చారు. రాయనపాడును శాటిలైట్ స్టేషన్‌గా మార్చడంతో ప్రయాణ కష్టాలు తీరతాయని ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాయనపాడు మీదుగా ప్రస్తుతం కొన్ని రైళ్లను నడుపుతుండగా భవిష్యత్తులో మరిన్ని సర్వీసులు ఈ రూట్లో మళ్లించి నడిపేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇక విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులో మరో కీలక ముందడుగు పడింది. చెన్నై,కోల్‌కతా జాతీయ రహదారిపై రద్దీగా ఉండే ప్రాంతంలో డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించి డీపీఆర్ తయారీకి సలహా సంస్థల నుంచి ఆర్ఎఫ్‌పీ (రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్)ను ఏపీ మెట్రో రైలు కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీ ఎంఆర్‌సీఎల్) పిలిచింది. ఎన్‌హెచ్ఏఐతో కలిపి మెట్రో రైలు కార్పొరేషన్ నిర్మించనుంది.

ఈ నెల 14వ తేదీ 3 గంటల వరకు బిడ్లు దాఖలు చేసేందుకు గడువు ఇచ్చింది. అదే రోజు సాయంత్రం 3.30 గంటలకు బిడ్లు తెరవనున్నారు. విజయవాడ మెట్రో మొదటి దశను 38.40 కి.మీ వ్యవధితో ఏపీ ఎంఆర్‌సీఎల్ చేపట్టనుంది. ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వ ఆమోదానికి పంపించింది. మొదటి కారిడార్‌ను గన్నవరం నుంచి పీఎన్‌బీఎస్ వరకు, రెండో కారిడర్‌ను పెనమలూరు నుంచి పీఎన్‌బీఎస్ వరకు నిర్మిస్తారు. విజయవాడ నగరంలో రద్దీని తట్టుకునేలా మహానాడు కూడలి నుంచి నిడమానూరు వరకు జాతీయ రహదారుల సంస్థ భారీ ఫ్లైవంతెనను నిర్మించనుంది. ఇదే మార్గంలో రామవరప్పాడు నుంచి నిడమానూరు వరకు మెట్రో రైలు వెళ్లనుంది. రెండు వంతెనలు వేర్వేరుగా నిర్మించడం వల్ల అదనపు భారం పడనుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని ఉమ్మడిగా 4.7కి.మీ.పొడవున డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మించాలని నిర ్ణయించారు. కింద వాహనాలు వెళ్తాయి. పైన మెట్రో రైళ్ల రాకపోకలు సాగుతుంటాయి. ఈదూరానికి అయ్యే వ్యయాన్ని ఎన్‌హెచ్ఏఐ, ఏపీఎం ఆర్‌సీఎల్ భరించనున్నాయి. దీని డీపీఆర్ తయారీ బాధ్యతను మెట్రో రైలు కార్పొరేషన్‌కు వచ్చింది. ఎంపికైన సలహా సంస్థ డీపీఆర్ తయారు చేయాల్సి ఉంది.

# ఎస్సీ కార్పొషన్ సబ్సిడీ రుణాలు దరఖాస్తులో గందరగోళం
### ఐదు రోజులుగా పనిచేయని ఒబిఎంఎంఎస్ వెబ్‌సైట్,10వ తేదీకే ముగిసిన దరఖాస్తు గడువు

**అనంతపురం న్యూటౌన్, మే 13 ప్రభాతవార్త:** ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోవడంలో గందరగోళం నెలకొంది. గత ఐదు రోజులుగా ఓబిఎంఎంఎస్ వెబ్‌సైట్ పనిచేయకపోవడం లేదు. ఈనెల 10వ తేదీ వరకు దరఖాస్తు గడువు ఉన్నప్పటికీ...రెండు రోజులు ముందు నుండే వెబ్‌సైట్ పనిచేయకపోవడం గమనార్హం. దీంతో ఎస్సీలు దరఖాస్తు గడువు పెంచుతారా? లేదా? అన్నది స్పష్టతలేక గందరగోళానికి గురవుతున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ కార్పొరేషన్‌కు కొత్త కళ వచ్చింది. అందులో భాగంగా ప్రభుత్వం ఉమ్మడి అనంతపురం జిల్లా ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు 1427 యూనిట్లను మంజూరు చేసింది. ఆ సబ్సిడీ రుణాలకు ఓబిఎంఎస్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం భారత రాజ్యాంగ నిర్మాణ డా.బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14 నుండి మే10వ తేదీ వరకు గడువు ఇచ్చింది. ఇప్పటి వరకు 8902 దరఖాస్తులు వచ్చాయి. అయితే దరఖాస్తుకు ఇంకా రెండు రోజులు గడువు ఉన్నట్లుగానే ఈనెల 8వ తేదీ నుండి ఓబిఎంఎంఎస్ వెబ్‌సైట్ పనిచేయడం లేదని ఎస్సీలు వాపోతున్నారు. ఈ విషయాన్ని ఎస్సీలు ఈడీ దృష్టికి తీసుకెళ్లగా...ఈడీ కూడా ఎండీ, జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. కానీ ఉన్నతాధికారుల నుండి దరఖాస్తుల గడువు పెంచుతారా? లేదా? అన్నది ఎలాంటి స్పష్టత రాలేదని తెలిసింది. **వెబ్‌సైట్ పనిచేయలేదన్న మాట వాస్తవమే : ఎస్సీ కార్పొరేషన్ ఇడిసారయ్య:** ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలకు ఓబిఎంఎంఎస్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం ఏప్రిల్ 14 నుండి మే 10వ తేదీ వరకు గడువు ఇచ్చింది. ఇప్పటి వరకు 8902 దరఖాస్తులు వచ్చాయి. అయితే ఈనెల 8వ తేదీ నుండి వెబ్‌సైట్ పనిచేయలేదని తెలిసింది. ఈ విషయాన్ని రాష్ట్ర ఉన్నతాధికారుల తీసుకెళ్లాము. తదుపరి ఎలాంటి ఆదేశాలు రాలేదు.

# సిబిఎస్ఈ 2025 పదవ తరగతి ఫలితాల్లో ఆల్ ఇండియా టాపర్‌గా శ్రీచైతన్య

### శ్రీచైతన్య స్కూల్ 498 టాప్ మార్కులతో ఆలిండియా నెం.1గా మళ్లీ రికార్డు
### అత్యధిక బ్రాంచీలు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త :** శ్రీచైతన్య స్కూల్ కలిగిన మెజారిటీ రాష్ట్రాలలో స్టేట్ టాప్ మార్కులతో పాటు అత్యధిక యావరేజ్ మరియు పాస్ పర్సంటేజ్‌తో ఆలిండియాలోనే కాదు ఆయా రాష్ట్రాలలో కూడా మేమే నెం.1గా ఉన్నామని శ్రీ చైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ తెలిపారు. అదేవిధంగా టాప్ మార్కులలో గాని, ఉత్తీర్ణత శాతంలోగాని, సగటు మార్కులలోగాని భాతరదేశంలోని మరి ఏ ఇతర విద్యాసంస్థ శ్రీచైతన్య సాధించిన ఫలితాలను సాధించలేకపోయాయని ఆమె తెలిపారు. ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 1వ ర్యాంకుతో పాటు 100లోపు ర్యాంకులు 19 మంది శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు సాధించారని ఆమె తెలిపారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, రీసెర్చ్ ఓరియెంటెడ్ టీచింగ్ మెథడాలజీ, సిఒ-ఓఐపియల్, సి-ఐపియల్, యమ్.పి.యల్, సి-బ్యాచ్, యస్-బ్యాచ్, టెక్నో వంటి పటిష్ఠమైన అకడమిక్ ప్రోగ్రామ్స్, మైక్రో లెవల్ టీచింగ్ సిస్టమ్ మరియు అంకిత భావంతో పనిచేసే అధ్యాపకుల వలన మాత్రమే ఇలాంటి అద్భుత ఫలితాలు సాధ్యమవుతన్నాయని శ్రీ చైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ తెలిపారు. ఇంతటి అనితర సాధ్యమైన విజయానికి కారణమైన విద్యార్థులకు, తల్లిదండ్రులకు మరియు అధ్యాపక బృందానికి శ్రీ చైతన్య విద్యాసంస్థల మరో డైరెక్టర్ నాగేంద్ర అభినందనలు తెలిపారు.

## సిబిఎస్ఇ 10,12వ తరగతి ఫలితాల్లో
# నేషనల్ టాపర్‌గా నారాయణ స్కూళ్లు

### 10వ తరగతిలో 500 మార్కులకు 498, 498, 498 వంటి టాప్ మార్కులతో ఆధిపత్యం కొనసాగించిన నారాయణ
### 12వ తరగతిలో 500 మార్కులకు 495, 495, 493, 493 వంటి మార్కులు సాధించిన నారాయణ విద్యార్థులు
### అత్యధిక బ్రాంచీల్లో 100 శాతం పాస్ పర్సంటేజ్




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, మే 13:** సిబియస్ఈ-2025 ఫలితాల్లో మరో మారు నారాయణ జైతయాత్ర కొనసాగింది. అత్యుత్తమ మార్కులతో అగ్రస్థానం కైవసం చేసుకుంది. 10వ తరగతిలో 500 మార్కులకుగాను 498(స్పందన ఎ.ఎం), 498(త్రిష ఘోష్), 498(పార్ధ్ బన్సల్), 497(అధిథ్రి ఎన్.)497(యువరాజ్ నితిన్ నాయక్), 497 (హరిణి ఎం.)496 (ఎన్.కె.వివేష్), 496(దృవిక), 496(అన్విలుని యా), 496(పునిత్ వర్మ) వంటి టాప్ మార్కులతో సంచలనం సృష్టించారు. 12వ తరగతిలో 500 మార్కులకుగానూ 495(ఎస్.వాఖిన్), 495(రేయాన్ష్ డి.), 493 (ఎ.సాయి రాఘవ కౌషిక్), 493(అనీషా దాస్), 492, 492,492,491, 491,491, 491, 490,490, 490,490, 490,490 వంటి మార్కులతో నారాయణ విద్యార్థులు తమ హవా కొనసాగించారని నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్ డా.పి.సింధూర నారాయణ, పి.శరణి నారాయణ తెలిపారు. 10వ తరగతిలో మొత్తం 17గురు విద్యార్థులు 495పైగా మార్కులను 111 మంది 490పైగా మార్కులను సాధించారు. ఓవరాల్ పాస్ పర్సంటేజ్ 99.6శాతంగా ఉందన్నారు. అలాగే 12వ తరగతి ఫలితాల్లో ఇద్దరు 495 పైగా మార్కులను, 490పై మార్కులను 17 మంది, 485 పైగా మార్కులను 51 మంది, 480పైగా మార్కు లను 113 మంది సాధించారు. దాదాపు 41 బ్రాంచీలలో 100శాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు. పరీక్ష ఏదైనా నారాయణ విజయపరంపర కొనసాగుతోందన్నారు. డైరెక్టర్ సింధూర నారాయణ మాట్లాడుతూ ఈ రికార్డును నారాయణ 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్ ద్వారా సాధించినట్లు తెలిపారు. శరణి నారాయణ మాట్లాడుతూ ఈ ఫలితాలు నారాయణ పటిష్ఠ ప్రణాళికకు,ఉపాధ్యాయుల అకుంఠిత దీక్షకు నిదర్శనంగా నిలుస్తోందన్నారు.

## సిఎం సర్పంచ్‌ల బిల్లులు
# చెల్లించకుండా కక్ష సాధిస్తున్నారు
### సర్పంచ్‌ల జెఎసి అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త::** సిఎం రేవంత్‌రెడ్డి తెలంగాణలో కొద్ది కాలంగా పెండింగ్‌లో ఉన్న సర్పంచ్‌ల బిల్లులు చెల్లించక పోవడంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న సర్పంచ్‌లను,వారి సమస్యలను పట్టించు కోకుండా వారిపై కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, తెలంగాణ సర్పంచ్‌ల సంఘం జేఏసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ ఒక ప్రకటనలో విమర్శించారు. సిఎం సర్పంచ్‌ల సమస్యలు పట్టించు కోకుండా పాలన గాలికివదిలేసి అందాల ప్రపంచ సుందరిలతో చుట్టూ తిరుగుతున్నాడని విమర్శించారు. స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించడంలో శ్రద్ధ చూపకపోవడమే కాకుండా అందాల పోటీల కోసం రివ్యూలు చేస్తూ అందాల భామలకు కుక్కలు కనబడకుండా కుక్కలను ఎత్తుకు పోయి చంపుతున్నారని ఆయన ఆరోపించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించకుండా పాల్పడుతూ అప్పుల బాధలతో చనిపోయిన సర్పంచుల కుటుంబాల కోసం రివ్యూ చేయడానికి కనీస సమయం లేదు కాని, వేలాది మంది పోలీసులను, ప్రభుత్వ అధికారులను నియమించి అందాల ఇబ్బంది కలగకుండా చూస్తున్నాడని ఆయన విమర్శించారు. సర్పంచులు అప్పులు చేసి ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు.

# దమ్ముంటే 'స్థానిక' ఎన్నికలు నిర్వహించాలి
### ప్రభుత్వానికి మాజీమంత్రి సబితాఇంద్రారెడ్డి సవాల్

**హైదరాబాద్ (సరూర్‌నగర్), మే 13, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని మాజీమంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి సవాల్ విసిరారు. ఎన్నికలను వాయిదా వేస్తూ వస్తున్న పాలకులు లోకల్ బాడీ ఎన్నికలకు ఎందుకు పోవడంలేదో ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు. జల్‌పల్లి మున్సిపాలిటీలో మంగళవారం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై 380 మంది లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వతీరుపై విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రజలకు ఎన్నో హామీలనిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని నెరవేర్చలేక ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందనీ ఈ నేపథ్యంలో ప్రజల్లోకి వెళ్లే ధైర్యం లేకనే స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేస్తూ వస్తున్నదని ఆమె ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో బాలాపూర్ ఎమ్మార్వో ఇందిరా దేవి, జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట్‌రామ్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ అబ్దుల్లా సాది, మాజీ వైస్‌ఛైర్‌పర్సన్ ఫర్హానా నాజ్, పలువురు మాజీ కార్పొరేటర్లు, మాజీ కో-ఆప్షన్ సభ్యులు, ఎంఐఎం, బిఆర్ఎస్‌లకు చెందిన పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దుబాయ్‌లో బ్యాంకు ఖాతా కేసు.. జగిత్యాల జిల్లావాసికి జైలు
### సిఎంఒ ద్వారా ప్రత్యేకశ్రద్ధకు చిన్నారెడ్డి హామీ


ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న మల్లారపు అంజయ్య

**హైదరాబాద్ (బేగంపేట) మే 13, ప్రభాతవార్త:** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) దేశంలోని దుబాయ్‌కి బతుకుదెరువు కోసం వెళ్లిన జగిత్యాల జిల్లా వాసి ఒకరు తన బ్యాంకు ఖాతాను ఇతరులు దుర్వినియోగం చేసిన కేసులో జైలుపాలైన సంఘటన ఇటీవల జరిగింది. జగిత్యాల జిల్లా పెగడపెల్లి మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన మల్లారపు మధుకర్(27) అనే యువ కుడు ఎవరో తన బ్యాంకు ఖాతాను దుర్వినియోగం చేసి లావాదేవీలు జర పడంతో అజ్మాన్‌లోని కోర్టు అతనిపై ప్రయాణ నిషేధం విధించింది. దీంతో మధుకర్ తల్లి దండ్రులు మల్లవ్వ, అంజయ్య మంగళవారం బేగంపేట లోని మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజాభవన్‌లో ప్రవాసీ ప్రజావాణిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందేలా ఒక వినతిపత్రం చిన్నారెడ్డికి అందజేసారు. ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సూచన మేరకు ప్రజాభవన్‌కు చేరుకున్న వారికి ఎన్నారై అడ్వైజరీ వైస్‌ఛైర్మన్ మంద భీమ్‌రెడ్డి సహకరించారు. సిఎంఒ ద్వారా ప్రత్యేక శ్రద్ధతో సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ చిన్నారెడ్డి హామీ ఇచ్చారు. గల్ఫ్ దేశంలో జైలు పాలైన మధుకర్‌కు కాన్సులర్ (దౌత్య)సహాయంతోపాటు న్యాయవాదిని సమకూర్చి ఉచిత న్యాయసహాయం అందించి ఇండియాకు రప్పించాలని వారు అభ్యర్థించారు. న్యూఢిల్లీలోని భారత విదేశాంగ శాఖతో, దుబాయ్‌లోని భారత రాయబార కార్యాలయంలో సమన్వయంచేసి తన కుమారుడిని ఆదుకోవాలని వారు అందించిన లిఖితపూర్వక ఫిర్యాదులో సిఎంను కోరారు. బాధితులు అందించిన వినతిపత్రం కాపీని తెలంగాణ స్టేట్‌లీగల్ సర్వీసెస్ అథారిటీ (న్యాయ సేవాధికారసంస్థ)కు కూడా పంపారు.

**ప్రజావాణికి అందిన దరఖాస్తులు 287**

ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 287 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 94, విద్యుత్ శాఖకు సంబంధించి 22, రెవెన్యూ శాఖకు సంబంధించి 61, మున్సిపల్ శాఖకు సంబంధించి 18, ప్రవాసీ ప్రజావాణికి 2, ఇందిరమ్మ ఇళ్ల కోసం 50 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 40 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. సిఎం ప్రజావాణి ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్యదేవ రాజన్ దరఖాస్తులు స్వీకరించి, ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు.

# సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన సేవలు
### విద్యార్థుల ఖాతాల్లోకి కాస్మొటిక్ చార్జీలు
### చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వివిధ సాంఘిక, గిరిజన, మైనార్టీ రెసిడెన్షియల్ వసతి గృహాల్లో మెరుగైన సేవలు అందించడానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎస్ కె.రామకృష్ణరావు ఆదేశించారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో మంగళవారం రాష్ట్రంలోని ప్రభుత్వ సాంఘిక, గిరిజన, మైనారిటీ వసతి గృహాల నిర్వహణపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాలలో నాణ్యమైన భోజనం, ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. ఆ మేరకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోయే 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ వసతి గృహాలకు సరిపడా నాణ్యమైన సరుకులు, విద్యార్థుల టెక్స్ బుక్స్, నోట్ బుక్స్ యూనిఫామ్స్, బెడ్ షీట్లు కార్పెట్స్, స్కూల్ బ్యాగ్స్ తదితర సామగ్రి సమకూర్చుకునేందుకు సంబంధిత అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. సంక్షేమ హాస్టళ్లకు సరఫరా చేసే నిత్యావసర వస్తువులు, సరుకుల నాణ్యత విషయంలో రాజీపడొద్దని తేల్చిచెప్పారు. అందుకు తదనుగుణంగా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేయాలి పేర్కొన్నారు. ప్రధానంగా సంక్షేమ విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీల చెల్లింపులను త్వరితగతిన విడుదల చేయాలని తెలిపారు. అందుకు అనుగుణంగా కాస్మొటిక్ చార్జీలకు సంబంధించిన సొమ్మును నేరుగా విద్యార్థుల బ్యాంక్ అకౌంట్లో జమ చేసేందుకు తగు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా డెబిట్ కార్డు తరహాలో ఒక స్మార్ట్ కార్డును అందించడం వల్ల విద్యార్థులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన ఏర్పడుతుందని చెప్పారు.

## జూబ్లీహిల్స్‌లో హీరో బెల్లంకొండ శ్రీనివాస్ హల్‌చల్

**హైదరాబాద్ (పంజగుట్ట), మే 13, ప్రభాతవార్త:** సెలబ్రిటీలు అయితే ఏమయినా చేయవచ్చు.. తమను అడిగేవారు లేరనే ధీమాతో ఎలాగైనా ప్రవర్తించవచ్చని కొందరు అనుకుంటూ అభాసుపాలవుతుంటారు. ఈ కోవలోనే సినీహీరో బెల్లంకొండ శ్రీనివాస్ దురుసుగా ప్రవర్తించి అభాసుపాలయ్యాడు. మంగళవారం బెల్లంకొండ శ్రీనివాస్ జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ కాలనీలో తానే స్వయంగా కారు నడుపుకుంటూ వేగంగా రాంగ్‌రూట్‌లో రాసాగాడు. ఇది గమనించి అక్కడ విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ ఎదురుగా వచ్చి ఇదేమిటని అడగడంతో కానిస్టేబుల్‌పైకి కూడా కారు దూసుకువచ్చే ప్రయత్నం జరిగింది. వెంటనే తేరుకున్న కానిస్టేబుల్ బెల్లంకొండను ఆపి ఇదేమిటని ప్రశ్నించగా హీరో మొదట దబాయించాడు. తర్వాత కానిస్టేబుల్ గట్టిగా మాట్లాడడంతో అక్కడ నుంచి కారులో జారుకున్నాడు. ఈ దృశ్యాలు రోడ్డు మీద ప్రయాణించేవారు చిత్రీకరిస్తుండడంతో శ్రీనివాస్ అక్కడనుండి వెళ్లిపోయాడు.

# రాష్ట్రంలో బీర్లకు పెరిగిన డిమాండ్
### గతేడాదితో పోలిస్తే ఈ సంవత్సరం రెట్టింపైన అమ్మకాలు
### కొరతతో ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్న ఎక్సైజ్‌శాఖ

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎండలు మండిపోతుండటంతో మందుబాబులు చల్లని బీర్లను ఆశ్రయిస్తున్నారు. దీంతో బీర్లకు భారీ డిమాండ్ ఏర్పడటంతో వైన్ షాపుల్లో చల్లని బీర్లు దొరకడం గగనమైంది. గత ఏడాదితో పోలిస్తే ఈసారి బీర్ల అమ్మకాలు రెట్టింపు అయ్యాయని ఎక్సైజ్ శాఖ తెలిపింది. హైదరాబాద్,రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్ జిల్లాల్లో చల్లటి బీర్లకు కొరత ఏర్పడింది. ఏప్రిల్ నెలలో మద్యం అమ్మకాల ద్వారా ప్రభుత్వానికి రూ.3,272.32 కోట్ల ఆదాయం సమకూరింది. గత కొద్ది రోజులుగా ఎండలు మండిపోతున్నాయి. వేసవి తాపానికి జనాలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. వేడి నుంచి ఉపశమన పొందేందుకు కొంత మంది చల్లని ప్రదేశాలు, పానీయాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇక మందుబాబులయితే.. మండే ఎండల నుంచి తప్పించుకోవడం కోసం చల్లని బీర్లు తాగి చిల్లవుతున్నారు. మిగతా కాలలతో పోలిస్తే.. వేసవిలో బీర్ల వినియోగం అధికంగా ఉంటుంది. ప్రతి ఏటా బీర్లకు డిమాండ్ పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. ఇక తాజాగా తెలంగాణలో చల్లని బీర్లకు భారీ డిమాండ్ ఏర్పడటంతో.. వైన్ షాపుల్లో సహా..మార్టుల్లో చల్లని బీర్లు దొరకని పరిస్థితి నెలకొంది. మండే ఎండల నుంచి తప్పించుకోవడం కోసం.. మందు బాబులు చల్లని బీర్లను ఆశ్రయిస్తున్నారు. దీంతో గత రెండు నెలలుగా రాష్ట్రంలో బీర్ల అమ్మకాలు అనూహ్యంగా ఎరిగాయి. గత ఏడాది ఏప్రిల్‌తో పోలిస్తే ఈసంవత్సరం బీర్ల అమ్మకాలు రెట్టింపైనట్లు తెలంగాణ ఎక్సైజ్ శాఖ తెలిపింది. సాధారణంగా విస్కీ, బ్రాందీ వంటి లిక్కర్‌ను సేవించే వాళ్లు సైతం ఈ వేసవిలో చిల్ అయ్యేందుకు చల్లటి బీర్లను ఆశ్రయిస్తున్నారని అధికారులు తెలిపారు. దీంతో వీటికి ఒక్కసారిగా డిమాండ్ పెరగడంతో వైన్‌షాపులు సహా మార్టుల్లో చల్లని బీర్లు దొరకని పరిస్థితి నెలకొందంటున్నారు. వేసవి తాపం కారణంగా మందుబాబులు ఎక్కువగా బీర్లకే ఓటేస్తుండటంతో.. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్ జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో చల్లటి బీర్లకు కొరత ఏర్పడుతోంది. సాధారణ రోజుల్లో రోజుకు పది నుంచి పదిహేను కాటన్ల బీర్లను మాత్రమే రిఫ్రిజిరేటర్లలో పెట్టేవారు. ప్రస్తుత డిమాండ్ నేపథ్యంలో రోజుకు 30 నుంచి 40 కేసుల బీర్లను రిఫ్రిజిరేటర్లలో నిల్వ చేయాల్సి వస్తోంది అంటున్నారు మద్యం షాపు యజమానులకైనా సరే చిల్డ్ బీరు దొరకడం కష్టమవుతోంది. తెలంగాణ వ్యాప్తంగా ఏప్రిల్‌లో లిక్కర్ అమ్మకాల ద్వారా ప్రభుత్వానికి రూ.3,272.32 కోట్ల ఆదాయం సమకూరింది. ఈ మొత్తంలో కేవలం గ్రేటర్ జిల్లాల నుంచే రూ.1160 కోట్లకుపైగా ఆదాయం సమకూరడం గమనార్హం. ఈ లెక్కన చూస్తే.. రాష్ట్రంలో మందు బాబులు ఏరేంజ్‌లో తాగుతున్నారో అర్థం అవుతుంది. అదికాక ప్రస్తుతం రాష్ట్రంలో పెళ్లిళ్ల సీజన్ కూడా కొనసాగుతోంది. వివాహ వేడుకలు, రిసెప్షన్ల వంటి శుభకార్యాల్లో బీర్ల వినియోగం భారీగా పెరిగింది.

**ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్న ఎక్సైజ్‌శాఖ :** రాష్ట్రంలో బీర్లకు డిమాండ్ పెరిగి కొరత ఏర్పడటంతో ప్రత్యామ్నాయ మార్గాలు ఎక్సైజ్‌శాఖ అన్వేషిస్తోంది. ఇందులో భాగంగా బ్రీవరీలకు మూడో షిఫ్ట్‌కు అనుమతి ఇచ్చి ఉత్పత్తిని పెంచడం లేదా డిమాండ్ అధికంగా ఉండే బ్రాండ్లను కర్ణాటక, గోవా, తమిళనాడు రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవడం లాంటి చర్యలను ఎక్సైజ్ శాఖ చేపడుతోంది.

**ముందస్తు చర్యలకు ఆబ్కారీ శాఖ కసరత్తు**


బీరు ప్రియులు ఎక్కువగా ఇష్టపడే బ్రాండ్‌లలో ప్రధానంగా బడ్‌వైజర్, నాక్‌ఔట్, రాయల్ ఛాలెంజ్, కింగ్‌ఫిషర్, కార్ల్స్‌బర్గ్, హైవార్డ్, టుబర్గ్, కరోనా తదితర రకాలు ఎక్కువ అమ్ముడు పోతుంటాయి. రాష్ట్రంలో ఆరు బ్రీవరీ కంపెనీలు ఉన్నాయి. వీటి ద్వారా రోజుకు రెండు లక్షలు మేర బీర్లు ఉత్పత్తి చేసేందుకు అవకాశం ఉంది.

**గ్రేటర్ హైదరాబాద్ జిల్లాల వాటా ఎక్కువ**

ప్రతి సంవత్సరం బీర్ల విక్రయింలో గ్రేటర్ హైదరాబాద్‌లోని షాపులే ముందంజలో ఉన్నాయి. 2018- 19 ఆర్థిక సంవత్సరంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 498.69 లక్షల కేసుల బీర్లు అమ్ముడు పోగా 2019- 20 సంవత్సరంలో 492.26 లక్షల కేసులు, 2020- 21 సంవత్సరంలో 273.28 లక్షల కేసుల బీర్లు అమ్ముడయ్యాయి. 2021-22 సంవత్సరం ఒక్క ఏప్రిల్ నెలలో బీర్లు 26,12,694 కేసులు అమ్ముడుపోయాయని ఎక్సైజ్ శాఖ గణాంకాలు చెబుతున్నాయి. 2022,23 సంవత్సరం జనవరి టు మార్చి నెల మధ్య 1,01,03,633 బీరు కేసులు అమ్ముడు కాగా, ఇక, ఏప్రిల్ టు జూన్ నెలలో 1,54,76,602 బీరు కేసులు, జూలై టు సెప్టెంబర్‌ల మధ్య 99,03,949 కేసులు, అక్టోబం నుంచి డిసెంబర్ నెలాఖరు నాటికి 1,03,45,925 బీరు కేసులు అమ్ముడయ్యాయి.

# బిసి కులాలపై 31లోగా అభ్యంతరాలు
### బిసి కమిషన్ వెల్లడి

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త :** బీసీ జాబితా నుంచి 2014లో తొలగించిన 26 కులాలను తిరిగి చేర్చాలనే అంశంపై, పలు కులాల పేర్ల మార్పుపై అభ్యంతరాలను ఈ నెల 31లోగా సమర్పించాలని రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఖైరతాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో కమిషన్ సభ్యులతో చర్చించి, పలు నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. పిచ్చుకుంట్ల, దొమ్మర, వీరముష్టి, బుడబుకల, తమ్మలి, కుమ్మర, రజక, మేర కులాల పేర్ల మార్పుపై ప్రభుత్వానికి నివేదికను సమర్పించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. కాగా 2014లో తెలంగాణ బీసీ జాబితాను రూపొందించే క్రమంలో 26 కులాలను తొలగించారు. వాటజాబితాలో చేర్చే అంశంపై బహిరంగ విచారణతోపాటు వినతులు, అభ్యంతరాలు స్వీకరించాలని కమిషన్ నిర్ణయించింది. ఇందుకు గాను ఈ నెల 15న నోటిఫికేషన్ జారీ చేయాలని, జూన్ 9వ తేదీ,10వ తేదీ,11వ తేదీన బహిరంగ విచారణ జరపనుంది. అలాగే ఈ నెలాఖరు 31 నుంచి జూన్ 13వరకు వినతులు స్వీకరించాలని అధికారులను ఆదేశించారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య. చిత్రంలో నీల వెంకటేష్ తదితరులు

# లక్షా 60 వేల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలి
### ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 13, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న లక్షా 63వేల బిసి, ఎస్సీ, ఎస్టీ బ్యాగ్‌లాగ్ పోస్టుల భర్తీలో జాప్యం విడనాడాలని, అలాగే వివిధ శాఖల్లో రెండు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను, టీచర్‌పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వాలు నోటిఫికేషన్‌లు విడుదల చేయాలని రాజ్యసభసభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. 8 రోజుల్లో ప్రభుత్వాలు చర్యలు తీసుకోకపోతే మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులను నియోజక వర్గాల్లో తిరగనీయకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు ఎపిలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశామని, ఆయన పూర్తిగా స్పందించారని చెప్పారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ నిరుద్యోగ జెఎసి ఛైర్మన్ నీల వెంకటేష్, ఎపి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దశాబ్ధ కాలంలో గ్రూప్-1 స్థాయి, గ్రూప్-2 పోస్టులలో ఎంత మంది రిటైర్ అయ్యారో, ఎంతమందికి ప్రమోషన్‌లో ఇచ్చారో లెక్కించి నిరుద్యోగులకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బిసి నాయకులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్, 1998 డిఎస్సీ నాయకులు శ్రీనివాస్ యాదవ్, సంజీవ్, భైరవ కోన, బాబాయ్య తదితరులు పాల్గొన్నారు.

మనకేదైనా సమస్య వస్తే దాన్నుంచి ఎలా బయటపడాలో ఆలోచిస్తాం.. కానీ తనలాంటి సమస్యే తన చుట్టూ ఉన్నవారికి ఎదురైతే వాళ్లనెలా బయటపడేయాలని ఆలోచిస్తుంది. ఈ నిస్వార్థమైన మనస్తత్వమే ఇప్పుడు ఆమెను ప్రపంచ వేదికపై నిలబెట్టి మరిన్ని రోజుల్లో ప్రారంభం కానున్న 'మిస్ వరల్డ్ 2015' పోటీల్లో థాయ్‌ల్యాండ్ తరపున పోటీపడనుందీ అందాల భామ. తన దేశంలోని మహిళలకు రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తూ, వారిలో ఆరోగ్య స్పృహ పెంచుతోన్న సుచత.. తన జీవితంలోని ఓ సంఘటనే తన మనసును సేవ వైపు మళ్లించిందని ఇటీవలే ఓ సందర్భంలో పంచుకుంది.




# అందమైన మనసు ఆమెది

**మోడలింగ్‌పై మక్కువతో...**
సుచత థాయ్‌లాండ్‌లోని పుకెట్‌లో పుట్టి పెరిగింది. ఆమెది వ్యాపారవేత్తల కుటుంబం అయితే ఆమెకు మోడలింగ్ అన్నా, అందాల పోటీల్లో పాల్గొనడమన్నా చిన్నతనం నుంచే మక్కువట! ఈ ఇష్టంతోనే 'మిస్ రత్తనకోసిన్' పోటీల ఆడిషన్స్‌లో పాల్గొంది. అయినా ఆమెకు ఆ పోటీల్లో చోటు దక్కలేదు. అలాగని అధైర్యపడలేదామె. 2022లో తన 18వ ఏట 'మిస్ యూనివర్స్ థాయ్‌లాండ్' పోటీల్లో పాల్గొని రెండో రన్నరప్‌గా నిలిచింది. దీంతో తనలో ఆత్మవిశ్వాసం రెట్టింపైంది. ఇక 2024లోనూ 'మిస్ యూనివర్స్ థాయ్‌లాండ్' పోటీల్లో పాల్గొంది సుచత. ఇందులో విజయం సాధించడమే కాదు.. 'మిస్ ఛార్మింగ్ ట్యాలెంట్', 'మిస్ బ్యూటీ అండ్ కాన్ఫిడెన్స్' వంటి సబ్ టైటిళ్లూ గెలుచుకుందీ బ్యూటీ.

**అక్కడ పోటీపడి..** . గతేడాది జరిగిన 'మిస్ యూనివర్స్' పోటీల్లో పాల్గొని మూడో రన్నరప్‌గా నిలిచిన సుచత. ఈ పోటీల్లో 'వాయిస్ ఫర్ చేంజ్ సిల్వర్ అవార్డు' గెలుచుకుంది. అయితే హైదరాబాద్ వేదికగా జరగనున్న 'మిస్ వరల్డ్-2025 పోటీల్లో పాల్గొనేందుకు వచ్చారు. ఇక్కడి అందాలు, అతిథ్యాన్ని తనివితీరా ఆస్వాదిస్తున్నానంటోంది. అందమే కాదు. అంతకు మించిన ఆత్మసౌందర్యమూ ఈ ముద్దుగుమ్మ సొంతం. ప్రస్తుతం తన 'బ్యూటీ విత్ పర్పస్' ప్రాజెక్ట్‌లో భాగంగా.. థాయ్‌లాండ్ వ్యాప్తంగా రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తోన్న సుచత. దీన్ని ప్రారంభించడం వెనకున్న కథను ఇటీవలే ఓ సందర్భంలో పంచుకుంది.

**అందుకే ఈ ప్రాజెక్ట్:** అప్పుడు నాకు 16 ఏళ్లు. ఆ సమయంలో నా రొమ్ములో కణితి ఉందని నిర్ధారణ అయింది అయితే అది క్యాన్సర్ కణితి కాదని, దాంతో ప్రమాదమేమీ లేదని పరీక్షల తర్వాత తేలడంతో ఊపిరి పీల్చుకున్నా. అయితే అది భవిష్యత్తులో క్యాన్సర్‌గా రూపాంతరం చెందుతుంది. నిజానికి నాకు క్యాన్సర్ లేకపోవచ్చు.. కానీ బాధపడే వారి పరిస్థితేంటి? ఈ మహమ్మారిపై అవగాహన లేక కొందరు, అపోహలతో మరికొందరు వారి అనారోగ్యాన్ని బయట పెట్టలేక పోతున్నారు. అందుకే ఈ వ్యాధిపై అవగాహన పెంచాలనిపించింది. ఇదే 'ఆపిల్ ఫర్ హెచ్ఇ ఆర్'అనే ప్రాజెక్టులు ప్రారంభమయ్యేందుకు కారణమైన క్యాన్సర్‌పై అవగాహన కల్పించి.. తొలి దశలోనే దాన్ని గుర్తించేలా చేయడమే ఈ ప్రాజెక్ట్ ముఖ్యోద్దేశం...

**ఎన్నెన్నో కార్యక్రమాలు! ...** ఈ విధంగానే మా వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు ఉంటాయి. నిపుణులతో పాడ్‌కాస్ట్ షోలు చేస్తున్నాను. ఆస్పత్రులతో కలిసి.. ఉచిత బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నా. మరోవైపు ప్రభుత్వ అధికారులతో చర్చించి దీనిపై అవగాహన పెంచేందుకు మరిన్ని కార్యక్రమాలు రూపొందిస్తున్నా. బాధితులకు ఉచితంగా వైద్య సదుపాయాలు అందించాలన్న ముఖ్యోద్దేశంతో నిధులు కూడా అందిస్తున్నారు. భయం, అవగాహన లేమి మౌలిక సదుపాయాల కొరతతో ఏ మహిళా క్యాన్సర్ మహమ్మారికి బలికాకుండా చూడడమే ఏకైక ప్రాజెక్ట్ లక్ష్యం! భవిష్యత్తులో వైద్య విద్యనభ్యసించే విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ అందించే దిశగానూ ప్రణాళికలు రూపొందిస్తున్నా..' అంటూ తన సమాజ సేవ గురించి చెబుతోంది. ప్రస్తుతం 'పాలిటిక్స్-ఇంటర్నేషనల్ రిలేషన్స్' డిగ్రీ చదువుతోన్న ఈ అందాల రాణి చేస్తోన్న మంచి పని ఎంతోమందికి స్ఫూర్తిదాయకం అంటూ నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. □

# వ్యవసాయ అభివృద్ధే లక్ష్యం

ఎఐ అంటూ యువతంతా సాంకేతికత దిశగానే పరుగులు తీస్తోంది అనుకునేవారికి ఈ అమ్మాయిలను చూపాలి. సాగుపై ఇష్టాన్ని పెంచుకోవడమే కాదు.. అగ్రస్థానంలో నిలిచి 'స్వర్ణ' పతకాలూ అందుకున్నారు. భవిష్యత్తుకు బాటలు వేసుకోవడమే కాదు.. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సాగుతున్నారు.

హైదరాబాద్‌లోని జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ సంస్థ (నార్మ్).. దీన్ని వ్యవసాయ వాణిజ్య నిర్వహణలో 'ఐఎస్‌బి'తో పోలుస్తుంటారు. వ్యవసాయ రంగంలో వ్యాపారవేత్తలు. నిపుణులను తీర్చిదిద్దడానికి పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్




అగ్రిబిజినెస్ మేనేజ్‌మెంట్ (పిజిడిఎం-ఎబిఎం) కోర్సు నిర్వహిస్తోంది. రెండేళ్ల ఈ కోర్సుకు జాతీయస్థాయిలో పోటీ ఉంటుంది. ఏటా 65 మందికే అవకాశం కల్పిస్తారు. అంటే పోటీ ఎంతగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. అయినప్పటికీ దీనిలో సగానికిపైగా అమ్మాయిలే! నార్మ్‌లో తాజాగా 2021 నుంచి 2023 వరకు మూడు బ్యాచ్‌లకు స్నాతకోత్సవం నిర్వహించింది. మూడింటా బంగారు పతకాలు సాధించారీ అమ్మాయిలు .

**అలా రాష్ట్రాన్ని మార్చాలనీ.. అలన రఫీ (2021-23)**
మాది కేరళలోని త్రిసూర్. బిఎస్సీ అగ్రికల్చర్ పూర్తిచేశాక మా సీనియర్ 'నార్మ్'లో ప్రవేశం పొంది, మంచి ప్యాకేజీతో ఉద్యోగం సాధించారని విన్నా. తన సలహాతో నేనూ ప్రయత్నించా. బంగారు పతకం సాధించడమే కాదు, ప్రాంగణ నియామకాల్లో ఎర్నాకులంలోని ఫెడరల్ బ్యాంక్‌లో రిలేషన్స్ మేనేజర్‌గా కూడా ఎంపికయ్యా. విద్యావంతుల రాష్ట్రంగా పేరొందిన కేరళను వ్యవసాయ రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది నా కోరిక. ఏడాది ఉద్యోగం చేశాక పూర్తిగా వ్యవసాయ రంగంపైనే దృష్టి పెడదామన్నది నా ఆలోచన. మా తాతలంతా వ్యవసాయం చేసేవారు. వాళ్ల నుంచే నాకూ ఈ ఆసక్తి ఏర్పడింది. రెండేళ్లకోర్సులో ఎంతో నేర్చుకున్నా. దాన్ని మా రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధికి ఉపయోగిస్తా.

**అంకుర సంస్థ ఏర్పాటు చేస్తా ... పాడి సంహిత (2022-24)** వ్యవసాయ కుటుంబానికి చెందిన అమ్మాయిని. మాది శ్రీకాకుళం. ఎంసెట్ తరవాత వెటర్నరీ, అగ్రికల్చర్ కోర్సుల్లో చేరే అవకాశమొస్తే నేను మొగ్గు చూపింది వ్యవసాయం వైపే! ఈ రంగమంటే అంత మక్కువ. డిగ్రీ తరవాత ఏం చేయాలని ఆలోచిస్తున్నప్పుడు నార్మ్‌లోని పిజిడిఎం-ఎబిఎం కోర్సు గురించి తెలిసింది. తీవ్రమైన పోటీ. అయినా పట్టుదలగా సాధించా. సంస్థ శాస్త్రవేత్తల నుంచి ప్రశంసలూ అందుకున్నా. కోర్సులో రెండేళ్ల ప్రథమ స్థానంలో నిలవడం, బంగారు పతకాన్ని అందుకోవడం ఆనందాన్నిచ్చింది. అంకుర సంస్థను ఏర్పాటు చేసి, రైతులకు మేలు చేసే పరిశోధనలు, ఆవిష్కరణలు చేయాలి, వ్యవసాయ రంగంలో ఎంతో మందికి ఉద్యోగావకాశాలు కల్పించాలన్నది నా లక్ష్యం.




నా ప్రయాణంలో అమ్మానాన్నల ప్రోత్సాహమెంతో ఉంది.

**వాణిజ్యవేత్తగా ఎదగాలని.. సీరం సుప్రియ (2023-25)**
మాది విజయవాడ, నాన్న చిరుద్యోగి, అమ్మ గృహిణి. నేను ఉద్యానకోర్సులో డిగ్రీ అనంతరం వ్యవసాయ




వాణిజ్యవేత్తగా ఎదగాలి అనుకున్నా. దీనిలో ఓనమాలు నేర్చుకోవడానికి 'నార్మ్'లో చేరా. సీటు వచ్చినా ఫీజు సమస్యగా మారింది. నా ఆసక్తి గమనించిన అమ్మానాన్నలు విద్యారుణం తీసుకొని మరీ నన్ను చదివించారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకూడదని కష్టపడి చదివా. నా కల నెరవేర్చుకునేందుకు కృషి చేశా. వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో పారిశ్రామిక, వ్యాపార అంశాలను అధ్యయనం చేశా. పారిశ్రామిక వేత్తగా ఎదిగేందుకు దోహదపడే విషయాలను నేర్చుకున్నా. బంగారు పతకం గెలవడం చాలా ఆనందంగా ఉంది. ప్రాంగణ నియామకాల్లో ఉద్యోగాన్నీ సాధించా. ఉద్యోగానుభవం సాధించాక సొంతంగా పరిశ్రమ స్థాపించాలి అనుకుంటున్నా. వ్యవసాయరంగంలో మహిళలకు ఉజ్వల భవిష్యత్తు ఉందని నిరూపించాలన్నది నా ప్రయత్నం. □

# ప్రోటీన్ పౌడర్ తాగుతున్నారా?

బరువు వేగంగా తగ్గాలనుకునే వారు, ఫిట్‌నెస్‌పై ఎక్కువ శ్రద్ధ పెట్టేవారు ప్రోటీన్ పౌడర్లను తీసుకోవడం గమనిస్తుంటాం. అయితే వాడే ముందు మాత్రం కొన్ని గమనించుకోవాలి. 30 ఏళ్లు దాటాక మన ఎముకల్లో సాంద్రత తగ్గడం



మొదలవుతుంది. కీళ్లనొప్పులు, ఆస్టియోపోరోసిస్ వంటి వాటి బారిన పడొద్దంటే ప్రోటీన్ సరిగా తీసుకుంటున్నామా అన్నది గమనించుకోవాలి. మన శరీరం సరిగా పనిచేయడానికి 20 రకాల అమైనోయాసిడ్‌లు అవసరం. ఇవన్నీ కలిసి శరీరంలో ప్రోటీన్‌లుగా మారతాయి. వీటిలో కొన్ని ఆహారం ద్వారానే అందుతాయి. ఇవి సక్రమంగా అందుతున్నాయా అని రోజూ గమనించుకోవడం కష్టం కదా! అందుకే చాలామంది ఎంపిక ప్రోటీన్ పౌడర్లు అవుతున్నాయి.

**లాభాలెన్నో....** సోయాబీన్, బఠాణీ, వరి, బంగాళదుంప, గుడ్లు, పాలు.. వంటివాటి నుంచి సాధారణంగా ఈ పౌడర్లను తయారు చేస్తుంటారు. ప్రోటీన్లు మెటబాలిజాన్ని మెరుగుపరిచి, అనవసర కొవ్వులను కరిగేలా చేస్తాయి. ఎముకలను దృఢంగా మారుస్తాయి. ప్రోటీన్ సంబంధిత పదార్థాలను తీసుకున్నాక చాలావరకూ ఆకలి వేయదు. అలా కెలోరీలు తగ్గుతాయి. గత కొన్నేళ్లుగా ఆస్టియో పోరోసిస్ బారిన పడుతున్న మహిళల సంఖ్య పెరుగుతోందని గణాంకాలు చెబుతున్నాయి. వయసుతోపాటు చర్మంలో కొల్లాజన్ ఉత్పత్తి తగ్గుతుంది. దీంతో నెమ్మదిగా వృద్ధాప్య ఛాయలు మొదలవుతాయి. అది వేగంగా జరగొద్దన్నా, కురుల ఎదుగుదల, గోళ్లు దృఢంగా ఉండాలన్నా తగినంత ప్రోటీన్ తప్పనిసరి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచి, ఇన్‌ఫెక్షన్ల బారిన పడకుండానూ కాపాడతాయి.

**అయితే జాగ్రత్త ! ...**మార్కెట్‌లో బోలెడు రకాలూ అందు బాటులో ఉన్నాయి. అయితే వాడే ముందు నిపుణుల అభిప్రాయం తీసుకోవడం తప్పనిసరి. అయితే వీటిపైనే పూర్తిగా ఆధారపడటమూ మంచిది కాదు. పోషకా హారం తప్పని సరిగా తీసుకోవాలి. గుడ్లు, పప్పుధాన్యాలు, నట్స్, విత్తనాలు, పాలు వగైరాలకు ప్రాధాన్య మిస్తూనే దీన్ని అదనంగా తీసుకున్నప్పుడే ఆరోగ్య ప్రయోజనం చేకూరుతుందన్నది నిపుణుల మాట. మరి దాన్ని సిరగ్గానే అనుసరిస్తున్నారా అన్నది చెక్ చేసుకుంటారా మరి? □

# కళ్లు మూస్తే మర్చిపోం..

మనలో చాలామంది ఏదో ధ్యాసలో పడి కొన్ని విషయాలను మర్చిపోతుంటాం. తిరిగి ఎంత ప్రయత్నించినా గుర్తు రాదు. అయితే 15 నిమిసాలు కళ్లు మూసుకోండి. అదే గుర్తొస్తుంది. ఎల అంటారా.. లీగల్ అండక్రిమినాలజీ సైకాలజీ జర్నల్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం కొన్ని నేరాలు జరిగినప్పుడు దానికి సంబంధించిన ప్రత్యేక్ష సాక్షులు ఏదైనా విషయం మర్చిపోతే దానిని గుర్తు చేసుకోవ దానికి ఒక



సారి కళ్లు మూసు కుంటారట. అప్పుడు మరింత సమాచారాన్ని గుర్తు తెచ్చు కుంటారని పరిశోధనల్లో తేలింది. కాబట్టి, ఇకపై ఏదైనామర్చి పోయినప్పుడు ప్రశాంతంగా కళ్లు మూసుకొని ఆలోచించండిచాలు. ఠక్కున గుర్తొచ్చే స్తాయి. □

# మొక్కజొన్న పిండితో క్లీనింగ్

వంటకాల్లో రుచిని పెంచడానికి మొక్కజొన్న పిండి వినియోగిస్తాం. అయితే ఇది రుచికే కాదు, ఇంటినీ, వస్తువులనూ మెరిసేలా చేయడానికి కూడా ఉపయోగ పడుతుంది. అదెలాంగంటే.. ఇది సహజసిద్ధమైన గ్లాస్ క్లీనర్‌గా పని చేస్తుంది. రెండు కప్పుల నీటికి టేబుల్‌స్పూన్ చొప్పున మొక్కజొన్నపిండి, వెనిగర్ కలపాలి. ఈ మిశ్రమాన్ని స్ప్రే సీసాలో నింపి గాజు కిటికీ, షెల్ఫ్ డోర్స్, టీపాయి, డైనింగ్ టేబుల్ వంటివాటిపై చల్లి మృదువైన వస్త్రంతో తుడిస్తే చాలు. మరకలు, దుమ్ము, గీతలు వంటివన్నీ మాయమై, తళతళలాడతాయి.



→ వాహనం నడిపేటప్పుడు దుస్తులకయ్యే గ్రీజ్, మరకలను ఈ పొడితో తేలికగా పోగొట్టొచ్చు. మరక ఉన్నచోట చెంచా మొక్కజొన్న పిండిని చల్లి 12 గంటలు పక్కన ఉంచాలి. ఆ తర్వాత పిండిని దులిపి వాషింగ్ మెషిన్‌లో వేస్తే ఆ వస్త్రం నుంచి గ్రీజ్ తేలికగా దూరమై పోతుంది. వెండి నగలు, పాత్రల మెరుపు తగ్గినప్పుడు అరకప్పు పొడిని తీసుకుని సరిపడినంత నీటితో పేస్టులా చేయాలి. దీన్ని వస్తువులకు పట్టించి మృధువుగా రుద్దితే పూర్వపు మెరుపు తిరిగి వస్తుంది. . బూట్లు ఎక్కువసేపు ధరించినప్పుడు చెమట పట్టి దుర్వాసన వస్తాయి. బూట్లలో కొంచెం మొక్కజొన్న పిండిని చల్లి రాత్రంతా వదిలేయాలి. తెల్లారిన తర్వాత షూ దులిపి, పొడి వస్త్రంతో తుడవాలి. దుర్వాసనను ఈ పిండి పీల్చుకోవడంతో సమస్య దూరమవుతుంది. కార్పెట్‌పై పిల్లలు రకరకాల పదార్థాలను ఒంపుతుంటారు. దీంతో ఎంత శుభ్రపరిచినా ముక్కవాసన వదలదు. ముఖ్యంగా నూనె, పడితే ఆ జిడ్డు మరకలు త్వరగా పోవు. ఆ ప్రాంతంలో కాస్తంత మొక్కజొన్న పిండిని చల్లి అరగంటసేపు ఉంచి ఆ తర్వాత, దులిపి శుభ్రపరిస్తే చాలు మరకలూ, వాసనా దూరమవుతాయి. □

# విరిగిన పాలతో ..

వేసవిలో వేడికి పదే పదే పాలు విరిగిపోవడం చూస్తుంటాం. అలాగని విరిగిన ప్రతిసారీ వాటిని బయటపడేయలేం. కలాకండ్, పనీర్.. వంటివీ తరచూ చేసుకోలేం. అందుకే ఇవే కాకుండా.. ఈ విరిగిన పాలను వివిధ రకాలుగా ఉపయోగించు కోవచ్చంటున్నారు నిపుణులు. అదెలాగో చూద్దాం ..



- బేకింగ్ మిశ్రమాన్ని కలిపే క్రమంలో పెరుగు, బటర్, క్రీమ్ వంటి ఉపయోగించడం సహజమే. అయితే వీటికి బదులుగా విరిగిన పాలనూ వినియోగించవచ్చంటున్నారు నిపుణులు. ముఖ్యంగా బ్రెడ్, ప్యాన్‌కేక్స్, కేక్స్.. వంటి బేకింగ్ మిశ్రమాల తయారీలో ఈ పాలను ఉపయోగిస్తే అవి మరింత రుచికరంగా, పర్‌ఫెక్ట్‌‌గా వస్తాయంటున్నారు.
- కొంతమందికి కాలంతో సంబంధం లేకుండా చర్మం పొడిబారు తుంటుంది. పొలుసులుగా ఊడిపోతుంది. ఇలాంటప్పుడు విరిగిన పాల మిశ్రమాన్ని చర్మానికి అప్లై చేసుకొని కాసేపు మర్దన చేసుకోవాలి. పావుగంట తర్వాత నీటితో కడిగేసుకుంటే చక్కటి ఫలితం ఉంటుంది. ఈ చిట్కా చర్మానికి మెరుపునూ అందిస్తుంది.
- విరిగిన పాలలో క్యాల్షియం ఎక్కువగా ఉంటుంది. ఇది మొక్కలు ఏపుగా పెరిగేందుకు దోహదం చేస్తుంది. అందుకే ఈ మిశ్రమాన్ని మొక్కల మొదళ్లలో, ముఖ్యంగా టొమాటో చెట్ల మొదళ్లలో వేస్తే ఆశించిన ఫలితం వస్తుంది.
- విరిగిన పాలతో పెరుగూ తయారుచేసుకోవచ్చట. ఈ పాలను మరిగించి గోరువెచ్చగా మారాక.. ఇందులో రెండు టీస్పూన్ల పెరుగు వేస్తే.. కొన్ని గంటలకు గడ్డ పెరుగు తయారవు తుందట! మీరూ ఓసారి ట్రై చేయండి !
- చికెన్, మటన్, చేపలు.. తదితర మాంసాహార వంటకాల తయారీలో పెరుగు, మజ్జిగను వాడుతుంటాం. అయితే వీటికి బదులుగా విరిగిన పాలతోనూ ఈ మాంసాన్ని మ్యారినేట్ చేసుకోవచ్చంటున్నారు నిపుణులు. తద్వారా వంటకాల రుచి ఇనుమడిస్తుదంటున్నారు.
- కాయగూరలు, పండ్లతో తయారు చేసుకునే సలాడ్ డ్రస్సింగ్ కోసమూ ఈ విరిగిన పాలను ఉపయోగించవచ్చట! తద్వారా వాటి రుచి పెరుగుతుంది.



- కోడిగుడ్డుతో ఆమ్లెట్, పొరట..వంటివి తయారుచేసుకునేటప్పుడు ముందుగా గుడ్లను బీట్ చేస్తుంటాం. ఈ క్రమంలో కొన్ని విరిగిన పాలను వేసి బీట్ చేస్తే.. అవి మరింత రుచిగా వస్తాయట.
- స్మూతీస్ తయారీలోనూ విరిగిన పాలను వాడడం వల్ల వాటి చిక్కదనం, రుచి.. రెండూ పెరుగుతాయి. □

# భయం - భక్తి

స్వేచ్ఛగా, స్వచ్ఛంగా ఆలోచించ టానికిగానీ, కలిగిన ఆలోచ నలను యథాతథంగా వెలిబుచ్చ టానికి రెండు అడ్డువస్తాయి. అవి భయం, భక్తి, ప్రభుత్వాన్ని గూర్చో, రాజకీయ నాయకులను గూర్చో, పై అధికారులను గూర్చో, మఠాధిపతులను, పీఠాధిపతులను, ప్రవక్తలను గూర్చో మనం స్వేచ్ఛగా ఆలోచించ లేము, మన అభిప్రాయాలను వ్యక్తపరచలేము. నేను శంకరపీఠా ధిపతి భక్తుడినైతే ఆయనలోని లోపాలను చూడలేను. దానికి ఆయనపట్ల వున్న గ్రుడ్డి భక్తి కారణం. అంతేగానీ నాకు సరైన ఆలోచనా ఆయన పట్ల వున్న గ్రుడ్డి భక్తి కారణం. అంతేగానీ నాకు సరైన ఆలోచనా శక్తి లేదని అర్థం కాదు. ఇతర గురువుల్లోని, బాబాల్లోని లోపాలను బాగా పసిగట్టగలను కానీ వ్యక్తపరచ లేను. ఎందుకంటే వారి భక్తుల నుంచి నాకు హాని కల్గవచ్చనే భయం. నేనొక రాజకీయ పార్టీ సభ్యుడినైతే మా పార్టీనేతల్లో పార్టీ సిద్ధాంతాల్లో ఏ దోషమూ కనపడదు. (ఇతర పార్టీనేతల్లో, సిద్ధాంతాల్లో అన్నీ దోషాలు గానే కనపడతాయి) అది గ్రుడ్డిప్రేమ. ఒకవేళ మా పార్టీ ముఖ్య నాయకుడు ఏదైనా చేసినది నాకు తప్పుగా కనబడితే నేను చెప్పను. కారణం నన్ను పార్టీ నుంచి బహిష్కరిస్తారని భయం. అంతెందుకు మన ఇంట్లోనే మనం వృద్ధులమైతే మన కొడుకులు, కోడళ్ళు చేస్తున్నవి తప్పు అని తెలిసినా చెప్పం. ఎందుకంటే వారు మనపై అలిగి చేయవలసిన సేవలు చేయరేమో, వేరే ఇంట్లో ఉంటామని అంటారేమోనని భయం. లేదంటే వారిపైనున్న గుడ్డిప్రేమ వారి దోషాలను చూడకుండా అడ్డుపడు తుంది. సమీప బంధువులెవరైనా ఆ దోషాన్ని ఎత్తి చూపితే కూడా వాడినే 'చిచ్చుపెట్టేవాని'గా భావిస్తాము కానీ మనకున్న అంధప్రేమను వీడము, భయాన్ని విదలించుకోము. మనసాక్షిని చంపుకొంటూ, ఆత్మద్రోహం చేసుకుంటూ బ్రతుకు బండిని ఈడ్చుకొంటూ పోతాం. ఆత్మవిశ్వాసం, దైవ విశ్వాసం లేనివారమై మిగిలిపోతాం. అలా ఎప్పటికో జరగరాదు.

- రాచమడుగు శ్రీనివాసులు

ఆధ్యాత్మికం

# ఆకట్టుకుందామిలా..



రోజులో 10 గంటలు కార్యాలయాల్లోనే గడిచిపోతున్న గజిబిజి జీవితాలు మనవి. మరి పనిచేసే చోట సంబంధాలు ఎంత అనుకూలంగా ఉంటే చుట్టూ అంత సానుకూలంగా ఉంటుంది అంటే కాదంటారా? మరి అలాంటి వాతావరణాన్ని ఎవరూ తెచ్చిపెట్టరు. మనకు మనమే సాధించుకోవాలి. ఎలా అంటే..

★ అనుకూల వాతావరణాన్ని రూపొందించడానికి, అందరినీ ఆకట్టుకోవడానికి పెద్దపెద్ద కసరత్తులు చేయాల్సిన పనేం లేదు. మంచి పలకరింపు, చిరునవ్వు, మనకంటే తక్కువస్థాయిలో ఉన్నవాళ్లకు పనిలో మెలకువలు చెబుతూ, పెద్దవాళ్ల ఇచ్చే సలహాలు పాటిస్తే చాలు. పనిసాఫీగా సాగిపోతుంది.

★ చిన్న వాళ్లైనా పెద్దవాళ్లైనా వారి ప్రత్యేక రోజుల్ని గుర్తుపెట్టుకుని శుభాకాంక్షలు చెప్పండి. వీలుంటే కేక్ కట్ చేయించి ఒక చిన్న పార్టీ వాతావరణాన్ని క్రియేట్ చేయండి. మళ్లీ వచ్చే సంవత్సరం దాకా మరచిపోరు సరికదా. మనపట్ల అభిమానమూ, గౌరవం పెరుగుతాయి.

★ తోటి ఉద్యోగులు పనిని త్వరగా, సమర్థవంతంగా పూర్తిచేసినప్పుడు మెచ్చుకోండి. అవసరమైతే వారిని ఎలా చేశావంటూ అడిగి తెలుసుకోండి. దీనివల్ల ఇరువురిమధ్యా స్నేహమూ బలపడుతుంది. రోజులో ఎక్కువ సమయం గడిపేచోట స్నేహపూరిత వాతావరణం, లేదా వైరంతో ఎడముఖం, పెడముఖంతో అనేది మనమీదే ఆధారపడి ఉంటుంది. మరి ఒక్కసారి ప్రయత్నించి చూడండి. □

## చెలి చిట్కా

+ మైదా పిండి గోధుమ పిండికీ పురుగుపట్టకుండా ఉండాలంటే నాలుగు చెమ్చాల ఉప్పును శుభ్రమైన బట్టలో మూటకట్టి పిండి డబ్బాలో వేయండి.
+ ఫ్లాస్క్ వాడనప్పుడు దానిలో పావు చెమ్చా పంచదార వేయండి దుర్వాసన రాదు □

తెర

# ఎలిజబెత్ తర్వాత చరిత్ర సృష్టించిన రామ్ చరణ్

ఈ అరుదైన గౌరవం ఆయనను క్వీన్ ఎలిజబెత్2 తర్వాత ఐకానిక్ మ్యూజియంలో తమ పెంపుడు జంతువుతో నిలిచిన ఏకైక సెలబ్రిటీగా ఉన్నత స్థానంలో ఉంచింది. ఈ ఆవిష్కరణ ఎమోషనల్ మూమెంట్. లండన్‌లో జరిగిన కార్యక్రమానికి రామ్ చరణ్ కుటుంబం, సన్నిహితుల హాజరయ్యారు. వాస్తవానికి, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ప్రకటనను వాయిదా వేయాలని భావించారు. అయితే, శాంతి నెమ్మదిగా నెలకొని, పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకోవడంతో, ఈ క్షణాన్ని ప్రపంచంతో పంచుకోవడానికి ఇది సరైన సమయం అని కుటుంబం భావించింది. 2023 ఆస్కార్ అవార్డ్స్‌లో నాటు నాటు ఆస్కార్ అవార్డు గెలుచుకున్న తొలి భారతీయ పాటగా నిలిచి చరిత్ర సృష్టించిన సందర్భంలో రామ్ చరణ్ ధరించిన బ్లాక్ వెల్వెట్ బంద్‌గళా స్టయిల్‌లో మైనపు విగ్రహం వుండటం అదిరిపోయింది. ఈ విగ్రహం ఆయన విజయాన్ని మాత్రమే కాదు, ఆయన తన పెంపుడు జంతువుతో ఉన్న బంధాన్ని కూడా తెలియజేస్తుంది. ఈ వేడుకలో రామ్ చరణ్ తండ్రి చిరంజీవి గారు భావోద్వేగంతో ప్రౌడ్ ఫాదర్‌గా మాట్లాడారు. రామ్ చరణ్ తల్లి సురేఖ, భార్య ఉపాసన కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు.



ఈ విగ్రహం రామ్ చరణ్ స్టార్ డమ్‌కి, లెగసికి, మన జీవితాల్లో పెంపుడు జంతువుల ప్రత్యేకతకు గుర్తుగా నిలుస్తోంది. ఫ్యాన్స్, విజిటర్స్ మే 19 వరకు లండన్‌లో ఈ విగ్రహాన్ని చూడవచ్చు. తర్వాత విగ్రహాన్ని ప్రదర్శన కోసం మేడమ్ టుసాడ్స్ సింగపూర్‌కి తరలిస్తారు. ఈ విగ్రహం అద్భుతంగా వుందనే ప్రసంశలు వెల్లువెత్తుతు న్నాయి. దీనికి సంబధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సినీ లవర్స్, మెగా అభిమానులు మ్యాసీవ్‌గా సెలబ్రేట్ చేసుకుంటున్నారు.

# 'తమ్ముడు' నుంచి 'మూడ్ ఆఫ్ తమ్ముడు' విడుదల

ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతున్న ప్రతిష్టాత్మక చిత్రం తమ్ముడు. ఈ చిత్రంలో లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న ఈ సినిమాను రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా మూడ్ ఆఫ్ తమ్ముడు అంటూ సినిమాలోని పాత్రల్ని పరిచయం చేశారు. ఈ చిత్రంలోని ఇంపార్టెంట్ పాత్రలని, కారెక్టర్ నేమ్స్‌ను రివీల్ చేస్తూ వదిలిన "మూడ్ ఆఫ్ తమ్ముడు అందరినీ ఆకట్టుకునేలా ఉంది. మూడ్ ఆఫ్ తమ్ముడు విషయానికి వస్తే ఇందులో సప్తమి గౌడ రత్న అనే పాత్రలో, స్వసిక గుత్తి అనే కారెక్టర్‌లో కనిపించబోతోన్నారు. ఇక సౌరభ్ సచ్ దేవ్ అగర్వాల్ పాత్రను పోషిస్తున్నారు. చిత్రగా వర్ష బొల్లమ్మ, ఝాన్సీ కిరణ్మయిగా లయ కనిపించబోతోన్నారు. మూడ్ ఆఫ్ తమ్ముడు అంటూ ఒక్కొక్కరి పాత్ర ఎలా ఉంటుందో హింట్ ఇచ్చారు. కథను కూడా కాస్త రివీల్ చేసినట్టు అనిపిస్తోంది. మూడ్ ఆఫ్ తమ్ముడు చివర్లో నితిన్ ఎంట్రీ, బాణం వదిలిన తీరు అద్భుతంగా ఉంది. మూడ్ ఆఫ్ తమ్ముడు కోసం అజనీష్ లోకనాథ్ ఇచ్చిన ఆర్ఆర్ గూస్ బంప్స్ తెప్పించేలా ఉంది. నెవ్వర్ బిఫోర్ అనే రేంజ్‌లో అజనీష్ తన బీజీఎంతో"మూడ్ ఆఫ్ తమ్ముడ్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టేశాడు. కేవీ గుహన్ విజువల్స్, కెమెరా వర్క్ కూడా ఎలా ఉండబోతోందో ఈ మూడ్ ఆఫ్ తమ్ముడు చూపించేస్తోంది. మొత్తానికి శ్రీరామ్ వేణు మాత్రం ఈ సారి తెరపై మ్యాజిక్ చేయబోతోన్నాడని ఈ"మూడ్ ఆఫ్ తమ్ముడ్ని చెప్పకనే చెబుతోంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సంస్థతో హీరో నితిన్, దర్శకుడు శ్రీరామ్ వేణుకు మంచి అనుబంధం ఉందన్న సంగతి తెలిసిందే. హీరో నితిన్ దిల్, శ్రీనివాస కళ్యాణం వంటి మూవీస్ చేయగా.. దర్శకుడు శ్రీరామ్ వేణు నాని హీరోగా ఎంసీఏ, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా వకీల్ సాబ్ వంటి సూపర్ హిట్ చిత్రాలు రూపొందించారు. ఇప్పుడు ఈ ముగ్గురి కాంబినేషన్‌లో తమ్ముడు సినిమా వస్తుండటం సినీ ప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. మూడ్ ఆఫ్ తమ్ముడ్నితో ఒక్కసారిగా మరింత హైప్ క్రియేట్ చేశారు. నటీనటులు నితిన్, లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ, స్వసిక విజయన్.







# 'శుభం'కి 3రోజుల్లో రూ.5.25 కోట్లు వసూళ్లు

స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం నిర్మాతగా భారీ సక్సెస్‌ను అందుకున్నారు. ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్ అంటూ తన సొంత బ్యానర్ మీద నిర్మించిన తొలి చిత్రం శుభం. ఈ మూవీ మే 9వ తేదీన విడుదలై సక్సెస్ ఫుల్‌గా దూసుకుపోతోంది. ఇప్పటికే ఈ చిత్రానికి ఆడియెన్స్ నుంచి మంచి స్పందన లభించింది. శుభం ప్రీమియర్లకు మంచి స్పందన రావడంతో భారీ ఓపెనింగ్స్ వచ్చాయి. ఈ మూడు రోజుల్లో ఈ చిత్రానికి రూ.5.25 కోట్లు వచ్చాయి. మొదటి రోజు కంటే రెండు రోజు ఎక్కువగా వచ్చాయి. ఇలా రోజు రోజుకీ కలెక్షన్స్ పెరుగుతూనే ఉన్నాయి. ఓవర్సీస్‌లో ఆల్రెడీ 125కే వసూలు చేసింది. మంచి మౌత్ టాక్‌తో శుభం చిత్రం బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తోంది. ఈ చిత్రంలో హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి & షాలిని కొండేపూడి, వంశీధర్ గౌడ్ తదితరులు నటించారు. ఈ సినిమాలో సమంత అతిధి పాత్రలో మెరిసిన సంగతి తెలిసిందే.



# చిత్రపురికాలనీలో ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్

తెలుగు చిత్ర పరిశ్రమకు సంబంధించిన చిత్రపురి కాలనీ నూతన ప్రాజెక్ట్, భవిష్యత్ కార్యాచరణ గురించి జరిగిన కార్యక్రమంలో సభ్యులు వెల్లడించారు. త్వరలోనే భూమి పూజ ఉంటుందని అధ్యక్షుడు వల్లభనేని అనిల్ కుమార్ వెల్లడించారు. వల్లభనేని అనిల్ కుమార్ మాట్లాడుతూ, 1994లో మొదటిసారి చిత్రపురి కాలనీ అనే ప్రాజెక్టు మొదలైంది. ప్రభుత్వాలు మారుతున్నాయి, అసోసియేషన్ అధ్యక్షులు మారుతున్నారు. అనుమతుల కోసం ప్రయత్నం చేయడంలో ఎక్కడా వెనకడుగు వేయలేదు. అయితే ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షులు భరత్ భూషణ్ కలగచేసుకున్న తర్వాతే పర్మిషన్ వచ్చిందని చెప్పడానికి గర్విస్తున్నాము. అయితే ఇప్పుడు రూ.166 కోట్లు అప్పులో ఉన్నాం. ఇక్కడ చాలా సమస్యలున్నాయి. వాటిని బయటకు చెప్పకోలేం. కానీ ఎవరికీ ఇబ్బంది కలగకుండా పరిశ్రమలో కార్మికులు అందరికీ ఇళ్లు అందించాలనే ప్రయత్నంలో ఉన్నాం. ఆ తరుణంలో హైడ్రా వల్ల బఫర్ జోన్‌లో నాలుగున్నర ఎకరాల ల్యాండ్ కాస్త రెండు ఎకరాలు అయింది. అందులోనే ఇళ్లు నిర్మించి అందరికీ సర్దుబాటు చేయాలి. 166 కోట్లు అప్పు తీర్చాలి. ఇంకా 50 కోట్ల వర్క్ పూర్తి చేయాల్సి ఉంది. ఉన్న స్థలం ఎలా ప్లాన్ చేస్తే అందరికీ సర్దుబాటు చేయగలం, అప్పులు తీర్చగలం, పెండింగ్ వర్క్‌లు ఎలా పూర్తి చేయగలం అని అందరం కూర్చుని మాట్లాడుకుని ముందుకు వెళ్తున్నాం. ఇప్పుడు కట్టబోయే ప్రాజెక్ట్‌కు షఫైర్ సూట్ పేరుతో మొదలుపెట్టాం. పెండింగ్‌లో ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత. కొత్తగా అప్లై చేసుకునే వారికి సంబంధిత అసోసియేషన్ నుంచి ధృవీకరణ పత్రాలు తీసుకొస్తే వాటిని పరిశీలించి మెంబర్‌షిప్ ఇవ్వడం జరుగుతుంది. 2013లో జరిగిన ఇబ్బందులకు కూడా మమ్మల్నే బాధ్యుల్ని చేస్తున్నారు. ఇకపై ఆ సమస్యలు లేకుండా ట్రాన్స్‌ఫరెన్స్‌గా పని చేస్తున్నాం. గతంలో ప్రాజెక్ట్ 14 ఏళ్ల పట్టింది. ఇప్పుడు ప్రాజెక్ట్ మాత్రం భూమి పూజ చేసినప్పటి నుంచి 40 నెలల్లో అన్ని ఎమినిటీస్‌తో పూర్తి చేసి ఇస్తాం. ఇదొక ల్యాండ్ మార్క్ ప్రాజెక్ట్ అవుతుంది. ఇకపై చిత్రపురిపై ఎలాంటి అపోహలు ఉండవు అని అన్నారు. ఈ సందర్భంగా సి కళ్యాణ్ మాట్లాడుతూ, చిత్రపురి కాలనీ అనేది చక్కటి ఆలోచనతో వచ్చిన ప్రయత్నం. చిత్రపురి కాలనీ కోసం మనం ఎంతగానో కష్టపడ్డాము. ఇప్పుడు వెయిటింగ్‌లో ఉన్నవారికి అలాగే కొత్త వారికి కూడా ఇప్పుడు చిత్రపురి కాలనీలో సొంత ఇల్లు రాబోతున్నాయి అనే వార్త సంతోషకరం. ఈ ప్రాజెక్టు పూర్తయితే అక్కడ ఉండే ఎన్నో వేల మంది సమస్యలు పరిష్కరింపబడతాయి. ఈ సమస్యల నుండి బయటకు వచ్చేలా సహాయపడిన చదలవాడ శ్రీనివాసరావుకి ప్రత్యేక కృతజ్ఞతలు. సినిమా వాళ్ళ మీద ప్రేమతో ఆయన ముందుకు వచ్చి సహాయపడ్డారు. వేలానికి వెళ్లే సమయంలో ఆయన ఆర్థికంగా నిలబడి మనకు చిత్రపురి కాలనీ వచ్చేలా చేశారు.





# 'ఆర్‌పిఓ22'లో సూర్యకుమార్‌గా ఉపేంద్ర

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మోస్ట్ అవైటెడ్ మూవీ 'ఆర్‌పిఓ22'తో అదరగొట్టబోతున్నారు. మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టితో సక్సెస్ అందుకున్న మహేష్ బాబు పి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం, అన్ని వర్గాల ప్రేక్షకులను కట్టిపడేసేలా హార్ట్ టచ్చింగ్ ఎంటర్టైనర్ లా వుండబోతోంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. షూటింగ్ వేగంగా జరుగుతోంది. ఇందులో హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్నారు. ఈ కథలో కొత్త కోణాన్ని తెస్తూ కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర సూర్య కుమార్ పాత్రలో కనిపించబోతున్నారు. ఈ పాత్ర ప్రతి ఒక్కరు అభిమానించే సూపర్ స్టార్‌ల ప్రతినిధిగా నిలుస్తుంది. ఇవాళ విడుదలైన పోస్టర్‌లో ఆయన పాపరాజీ లైట్ల మధ్య స్టైలిష్‌గా కనిపించి, తన స్క్రీన్ ఇమేజ్‌తో అదరగొట్టారు. ఈ నెల 15న సినిమా టైటిల్ గ్లింప్స్ విడుదల కానుంది. ఈ చిత్రంలో కంప్లీట్ డిఫరెంట్ గెటప్‌లో రామ్ పోతినేని కనిపించనున్నారు. ఇప్పటి వరకు చేసిన హై వోల్టేజ్ యాక్షన్ చిత్రాలకు భిన్నంగా ఈ సినిమాతో ఆయన ఓ కొత్త అవతార్‌ని ప్రజెంట్ చేస్తోంది. దర్శకుడు మహేష్ బాబు పి ఈ కథను అద్భుతంగా మలిచారు. పాన్‌ఇండియా స్థాయిలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణం అత్యున్నత స్థాయిలో ఉండబోతోంది ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీం వర్క్ చేస్తోంది. కెమెరామెన్‌గా సిద్దార్థ నుని కాగా వివేక్-మెర్విన్ మ్యూజిక్ అందిస్తున్నారు, నేషనల్ అవార్డ్ విన్నర్ శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్, ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా. ఈ డ్రీమ్ టీమ్ తో 'ఆర్‌పిఓ22' భారీ స్థాయిలో రూపొందుతోంది. తారాగణం: రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సే, రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వి.టి.వి గణేష్ తదితరులు. సాంకేతిక విభాగం: కథ స్క్రీన్‌ప్లే దర్శకత్వం: మహేష్ బాబు పి, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై. రవిశంకర్, బ్యానర్: మైత్రీ మూవీ మేకర్స్

సిఈఓ: చెర్రీ

సంగీతం: వివేక్ మెర్విన్

ఛాయాగ్రహణం: సిద్దార్థ నుని

ఎడిటర్: శ్రీకర్ ప్రసాద్

ప్రొడక్షన్ డిజైనర్: అవినాష్ కొల్లా

పీఆర్ఓ: వంశీశేఖర్

మార్కెటింగ్: ఫస్ట్ షో.



# 'బ్యాడ్ బాయ్ కార్తీక్' షూటింగ్ పూర్తి

హీరో నాగశౌర్య అప్ కమింగ్ అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ బ్యాడ్ బాయ్ కార్తీక్. ఈ మూవీకి రామ్ దేశినా (రమేష్) దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ వైష్ణవి ఫిల్మ్స్ బ్యానర్‌పై శ్రీనివాసరావు చింతలపూడి నిర్మిస్తున్నారు. నాగ శౌర్య క్యారెక్టర్ ఇంటెన్స్ నేచర్‌ని ప్రజెంట్ చేసిన ఈ సినిమా ఫస్ట్ లుక్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుంది. సైమల్టేనియస్‌గా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేస్తారు. ఈ చిత్రంలో నాగశౌర్య జోడిగా విధి హీరోయిన్‌గా నటిస్తోంది. సముద్రఖని, సీనియర్ నరేష్, సాయికుమార్, వెన్నెల కిషోర్, మైమ్ గోపి, శ్రీదేవి విజయ్ కుమార్, వెన్నెల కిషోర్ వంటి ప్రముఖ తారాగణం కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ రసూల్ ఎల్లోర్ డీవోపీగా పని చేస్తున్నారు. సంగీత దర్శకుడు హారిస్ జయరాజ్ తెలుగు సినిమాకు కమ్ బ్యాక్ ఇస్తూ మ్యూజిక్ కంపోజ్ చేస్తున్నారు. రామాంజనేయులు ఆర్ట్ డైరెక్టర్ కాగ, కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటర్. నటీనటులు: నాగ శౌర్య, విధి, సముద్రఖని, సీనియర్ నరేష్, సాయికుమార్, మైమ్ గోపి, శ్రీదేవి విజయ్ కుమార్, వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, పృథ్వీ, అజయ్, ప్రియ, నెల్లూరు సుదర్శన్, కృష్ణుడు, చమక్ చంద్ర, శివన్నారాయణ, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: రామ్ దేశిన (రమేష్), నిర్మాత: శ్రీనివాసరావు చింతలపూడి, బ్యానర్: శ్రీ వైష్ణవి ఫిల్మ్స్, డీవోపీ: రసూల్ ఎల్లోర్ సంగీతం: హారిస్ జైరాజ్ ఆర్ట్: రామాంజనేయులు ఎడిటర్: కోటగిరి వెంకటేశ్వరరావు ఫైట్స్ సుప్రీమ్ సుందర్, పృధ్వి కొరియోగ్రాఫర్స్: రాజు సుందరం, శోబి మాస్టర్, విజయ్ పొలంకి, శిరీష్ లిరిక్స్: చంద్రబోస్, రామజోగయ్య శాస్త్రి.



# బాలీవుడ్‌లో శ్రీలీల బ్యాక్ టూ బ్యాక్

శ్రీలీల బాలీవుడ్‌లో బ్యాక్ టూ బ్యాక్ ఛాన్సులందుకుంటుంది. ఒక్క సినిమా రిలీజ్ అవ్వకుండానే మరో రెండు చిత్రాలకు సైన్ చేసిందంటే? అమ్మడు జోరు అక్కడ ఏ రేంజ్ లో కొనసాగుతుందో చెప్పాల్సిన పనిలేదు. ప్రతిష్టాత్మక హిట్ ఫ్రాంచైజీ ఆషీకీ3తో ఎంట్రీ ఇస్తుంది. ఇందులో కార్తీక్ ఆర్యన్‌కి జోడీగా నటిస్తోంది. ఆషీకి నుంచి రిలీజ్ అయిన రెండు చిత్రాలు భారీ విజయాలు సాధించడంతో మూడవ భాగంపై భారీ అంచనాలున్నాయి. ఇలాంటి లవ్ స్టోరీతో శ్రీలీల ఎంట్రీ ఇవ్వడంతోనే రిలీజ్‌కు ముందే అమ్మడు అక్కడ ఫేమస్ అయిపోతుంది. కార్తీక్ ఆర్యన్‌తో రొమాంటిక్ సన్నివేశాల శ్రీలీల చెలరేగడం ఖాయం. అనురాగ్ బసు తెరకెక్కిస్తోన్న చిత్రం దీపావళికి రిలీజ్ అవుతుంది. ఈ సినిమా సెట్స్‌లో ఉండగానే యంగ్ హీరో సిద్దార్థ్ మల్హోత్రాకి జోడీ గానూ ఎంపికైంది. రాజ్ సాండియాలా ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. ఆనంద్ ఎల్. రాయ్ నిర్మాత కావడం మరో విశేషం. శ్రీలీల పెర్ఫార్మెన్స్ నచ్చిందంటే ఆనంద్ ఎల్. రాయ్ తన దర్శకత్వంలోనే ఛాన్స్ ఇవ్వడం ఖాయమే. ఈ రెండు సినిమాల సంగతి పక్కన బెడితే అమ్మడిప్పుడు ఏకంగా బడా బ్యానర్లోకే ఎంటర్ అవుతున్నట్లు సమాచారం. శ్రీలీలపై ధర్మ ప్రొడక్షన్స్ అధినేత కరణ్ జోహార్ కన్నుపడింది. ఆయన హిట్ ఫ్రాంచైజీ దోస్తానా 2 లో శ్రీలీలను హీరోయిన్‌గా ఎంపిక చేస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. ఈ ఛాన్స్ స్వయంగా కరణ్ జోహార్ తీసుకున్నాడని వినిపిస్తుంది. తొలుత ఆయన కొంత మంది సౌత్ భామల పేర్లను పరిశీలించారుట. ఈ క్రమంలో సౌత్ నుంచి వచ్చి నార్త్ లో సినిమాలు చేస్తోన్న పేర్లను పరిశీలించి శ్రీలీల అయితే బాగుంటుందని ఎంపిక చేసినట్లు వినిపిస్తుంది. ఈ అవాకశం నిజమైతే శ్రీలీల జాతకం మారిపోతుంది. టాలీవుడ్‌లో సాధించలేనిది బాలీవుడ్‌లో సాధిస్తుంది. అమ్మడి చలాకీతనానికి అక్కడ కనెక్ట్ అవ్వడం సులభమే.



# ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ '3బిహెచ్‌కె'

సిద్దార్థ్ హీరోగా శ్రీ గణేష్ దర్శకత్వంలో ఓ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ తెరకెక్కుతోంది. బ్లాక్ బస్టర్ హిట్ మావీరన్ నిర్మాత అరుణ్ విశ్వ శాంతి టాకీస్‌పై తెలుగు తమిళ్ లో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శరత్‌కుమార్, దేవయాని, యోగి బాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ టీజర్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ సినిమా రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. ఈ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ జూలై 4న వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. సిద్దార్థ్, శరత్‌కుమార్, దేవయాని బ్యూటీఫుల్ ఫ్యామిలీగా కనిపించిన రిలీజ్ డేట్ పోస్టర్ బ్యూటీఫుల్‌గా వుంది. ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకునే అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో ఈసినిమా రూపొందుతోంది. ఈ చిత్రానికి అమృత్ రామ్‌నాథ్ మ్యూజిక్ అందిస్తున్నారు. దినేష్ కృష్ణన్ బి జితిన్ స్టానిస్లాస్ డీవోపీగా పని చేస్తున్నారు. గణేష్ శివ ఎడిటర్. రాకేందు మౌళి డైలాగ్ రైటర్. నటీనటులు: సిద్దార్థ్, శరత్‌కుమార్, దేవయాని, యోగి బాబు, మీతా రఘునాథ్, చైత్ర, రచన, దర్శకత్వం: శ్రీ గణేష్, నిర్మాత: అరుణ్ విశ్వ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఆర్. సిబి మారప్పన్, ఫోటోగ్రఫీ డైరెక్టర్: దినేష్ కృష్ణన్ బి. జితిన్ స్టానిస్లాస్, సంగీతం: అమృత్ రామ్‌నాథ్, ఎడిటర్: గణేష్ శివ డైలాగ్స్: రాకేందు మౌళి, ఆర్ట్ డైరెక్టర్: వినోద్ రాజ్‌కుమార్ ఎన్, కాస్ట్యూమ్ డిజైనర్: అశోక్ కుమార్ ఎస్ కిరుతిక ఎస్ పీఆర్వో: వంశీ శేఖర్.



14-5pg10.qxdo/p:14-5pg10.qxd 1/1/02 5:58 AM Page 1






# వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు జట్టును ప్రకటించిన ఆస్ట్రేలియా

**న్యూఢిల్లీ:** లార్డ్స్‌లో వచ్చే నెలలో జరగనున్న వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ కోసం ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు ప్లేయర్లను ప్రకటించింది. ఈ టీమ్‌లో బ్యాటర్ సామ్ కోన్స్‌టాస్‌కు స్థానం కల్పించారు. స్పిన్నర్ మాట్ కుహనేమాన్, సౌత్ ఆస్ట్రేలియా స్పీడ్ బౌలర్ బ్రెండన్ డగెట్ కూడా ట్రావెల్ రిజర్వ్ ప్లేయర్ల జాబితాలో ఉన్నారు. మొత్తం 16 మంది సభ్యులు ఉన్న బృందాన్ని క్రికెట్ ఆస్ట్రేలియా మంగళవారం ప్రకటించింది. లార్డ్స్‌లో జరగనున్న వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్లో సౌతాఫ్రికాతో ఆస్ట్రేలియా తలపడుతుంది. ఆ మ్యాచ్ ముగిసిన తర్వాత వెస్టిండీస్ టూర్‌కు ఆసీస్ వెళ్తుంది. అక్కడ జూన్, జూలై నెలల్లో మూడు టెస్టుల మ్యాచ్‌ల సిరీస్ ఉంటుంది. ఆస్ట్రేలియా జట్టుకు ప్యాట్ కమ్మిన్స్ కెప్టెన్‌గా మళ్లీ బాధ్యతలు చేపట్టనున్నాడు. శ్రీలంకతో జరిగిన టూరులో కెప్టెన్సీ నుంచి దూరంగా ఉన్న అతను ఇప్పుడు మళ్లీ ఆ రోల్ పోషించనున్నాడు.

తోటి టెస్టు క్రికెటర్లు జోష్ హేజిల్‌వుడ్, కెమరూన్ గ్రీన్ కూడా మళ్లీ జట్టులో కలవనున్నారు. అయితే తుది జట్టులో స్థానం కోసం గ్రీన్, బూ వెబ్‌స్టర్ మధ్య పోటీ ఉండే అవకాశం ఉన్నది. ప్రస్తుతం హేజిల్‌వుడ్‌కు భుజం నొప్పి ఉన్నా అతను ఫైనల్ వరకు కోలుకునే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. కాగా జూన్ 11వ తేదీన టెస్ట్ చాంపియన్షిప్ ఫైనల్ ప్రారంభంకానున్నది.



# ప్రో హాకీ లీగ్‌కు భారత్ మహిళల జట్టు ఖరారు

## కెప్టెన్‌గా సలీమా టెటె

**న్యూఢిల్లీ:** ప్రో హాకీ లీగ్ చివరి అంచె టోర్నమెంట్‌లో పాల్గొనే భారత్ మహిళల జట్టు ఖరారైంది. 24 మంది సభ్యులతో భారత్ జట్టునుప్రకటించారు. ఈటీమ్‌కు జార్ఖండ్‌కు చెందిన మిడ్ ఫీల్డర్ సలీమా టెటె సారధ్యం వహిస్తుంది. పంజాబ్‌కు చెందిన ఫార్వర్డ్ నవ్‌నీత్ కౌర్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనుంది. ప్రో హాకీ లీగ్ చివరి అంచె మ్యాచ్‌లు యూరోప్‌లోని జర్మనీ,బ్రిటన్,బెల్జియం దేశాల్లో జూన్ 14నుండి 29వరకూ జరుగుతాయి. ఈ టోర్నీలో భారత్ జట్టుమొత్తం 8మ్యాచ్‌లు ఆడుతుంది. భారత్‌జట్టు వరుసగా జూన్14,15 తేదీల్లో లండన్‌లో ఆస్ట్రేలియాతోను, 17,18వ తేదీల్లో లండన్‌లో అర్జెంటీనాతో, 21,22వ తేదీల్లో ఆంట్‌వర్ఫ్‌లో బెల్జియంతో, 28, 29 తేదీల్లో బెర్లిన్‌లో చైనా జట్టుతో పోటీపడనుంది. మొత్తం 9జట్టు పోటీపడుతున్న ప్రోహాకీ లీగ్‌లో భారత్ ఇప్పటి వరకూ 8మ్యాచ్‌లు పూర్తిచేసుకుంది. ఇందులో2మ్యాచ్‌ల్లో గెలిచి,మరో 2మ్యాచ్‌లను డ్రా చేసుకోగా, మిగిలిన 4మ్యాచ్‌ల్లో ఓటమి చెందింది. మొత్తం తొమ్మిది పాయింట్లతో భారత్ 6వ స్థానంలో ఉంది. టోర్నీ ముగిశాక చివరిదైన తొమ్మిదో స్థానంలో నిలిచిన జట్టు వచ్చే సీజన్‌లో ప్రో లీగ్ నుండి బయటకు వచ్చి నేషన్స్ కప్‌లో ఆడాల్సి ఉంటుంది. ప్రో లీగ్ విజేత జట్టు తదుపరి ప్రపంచ కప్ టోర్నీకి నేరుగా అర్హత సాధిస్తుంది. భారత్ మహిళల హాకీ జట్టులో సలీమా టెటె (కెప్టెన్), నవ్‌నీత్ కౌర్ (వైస్ కెప్టెన్), సవిత, బిచ్చూదేవి (గోల్ కీపర్లు), సుశీలా చాను, జ్యోతి సుమన్ దేవి, జ్యోతి సింగ్, ఇషిక చౌదరి, జ్యోతి ఛత్రి (డిఫెండర్లు), వైష్ణవి విఠల్ ఫాద్కే, సుజాత కుజుర్, మనీశా చౌహాన్, నేహా, లాల్‌రెమ్‌సియామి, షర్మిలా దేవి, సునెలితా టొప్పో, మహిమా టెటె (మిడ్ ఫీల్డర్లు), దీపిక, దీపిక సోరెంగ్, బల్జీత్ కౌర్, రుతుజా, బ్యూటీ డుంగ్‌డుంగ్, సాక్షి రాణా (ఫార్వర్డ్లు).



# జూనియర్ నేషనల్స్‌లో.. మెరిసిన తెలంగాణ సెయిలర్స్

## 4 స్వర్ణాలు, రజతం, కాంస్యం

**న్యూఢిల్లీ:** జూనియర్ డబుల్ హ్యాండ్ నేషనల్స్‌లో తెలంగాణకు చెందిన నావికులు విజేతలుగా నిలిచారు. హైదరాబాద్ సెయిలర్స్ కొమరవెల్లి లాహిరి, తనుజా కామేశ్వర్, శ్రావణ్ కత్రావత్, బన్నీ బొంగూర్ రిజ్వాన్ మొహమ్మద్, రవి కుమార్ అద్భుతమైన ప్రదర్శనతో వారి ఔన్నత్యాన్ని మరోసారి గుర్తు చేశారు. దీంతో జాతీయ జూనియర్ సెయిలింగ్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ సెయిలర్స్ నాలుగు స్వర్ణ పతకాలు సహా మొత్తం ఆరు పతకాలతో సత్తా చాటారు. ముంబైలోని మార్వేలో జరిగిన ఈ టోర్నీలో హైదరాబాద్‌కు చెందిన లాహిరి అండర్ 16 సబ్ జూనియర్ విభాగంలో పసిడి గెలిచింది. అలాగే తెలంగాణకు చెందిన తనూజ, శ్రవణ్ జూనియర్ డబుల్ హ్యాండర్ విభాగాల్లో విజయాలు సాధించారు. అండర్ 15 విభాగంలో బొంగూర్ బన్నీకి పసిడి, రిజ్వాన్ మహ్మద్ రజతం, రవికుమార్ కాంస్యం గెలిచారు. లాహిరి 9 రేసుల్లో అద్భుతమైన రెగట్టాను 4 విజయాలతో మరియు రెండు రెండవ స్థానాలతో 19 పెనాల్టీ పాయింట్లతో 13 పాయింట్ల తిరుగులేని ఆధిక్యంతో 2025 జాతీయ ఛాంపియన్‌గా నిలిచింది. అలాగే తనుజా, శ్రావణ్ చివరి రోజున రెండు విజయాలతో జూనియర్ డబుల్ హ్యాండర్‌ను గెలుచుకున్నారు. ఇక ఒమన్ మరియు స్లోవేనియాలో జరిగే ఆసియన్స్ మరియు వరల్డ్స్ కు సిద్ధమవుతున్న టాప్ సీడ్‌గా నిలిచిన తమిళనాడుకు చెందిన శ్రేయ కృష్ణ దురదృష్టవశాత్తు రెండు రేసుల్లో అనర్హత ఎదుర్కొని 5వ స్థానానికి పడిపోయింది.

# టీమిండియాలో యంగ్‌స్టర్లు



## ఎలెవెన్‌లో పెద్ద మార్పులు

## భారత్ టెస్ట్ ఫార్మాట్‌లో కొత్త అధ్యయనం

**న్యూఢిల్లీ:** ఒకరు హిట్ మ్యాన్.. మరొకరు రన్‌మెషిన్.. అయితే ఉన్నట్టుండి రోజుల వ్యవధిలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఇద్దరూ లాంగ్ ఫార్మాట్‌కి వీడ్కోలు పలికారు. గతేడాది టీ20 ప్రపంచకప్ సాధించాక ముందుగా కోహ్లీ, ఆ తర్వాత రోహిత్ పొట్టి ఫార్మాట్‌కి ఇప్పటికే రిటైర్మెంట్ ప్రకటించారు. టెస్ట్ క్రికెట్‌లోనూ వీళ్లిద్దరూ దాదాపు ఒకే సమయంలో వీడ్కోలు పలికారు. దీంతో టీమిండియాలో యూత్ కీలక పాత్ర వహించనున్నారు. వచ్చే నెల 20 నుంచి ఇంగ్లండ్‌లో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ప్రారంభంకానుంది. ఇంగ్లండ్ సిరీస్‌లో సిరీస్‌లో ఈ ద్వయం లేని లోటు ఏ ఆటగాళ్లతో భర్తీ చేస్తారనే చర్చ మొదలైంది. వీరిద్దరూ గుడ్‌బై చెప్పిన తర్వాత, భారత జట్టు ప్లేయింగ్ ఎలెవెన్‌లో పెద్ద మార్పులు చోటు చేసుకున్నాయి. యషస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రేలి రాహుల్ వంటి యువ ఆటగాళ్లు కీలక పాత్ర పోషించనున్నారు. బౌలింగ్‌లో బుమ్రా, సిరాజ్, ప్రసిద్ధ్, జడేజా వంటి ఆటగాళ్లు భారత్‌కు విజయానికి దారి చూపనున్నారు. ఈ నేపథ్యంలో టీమిండియాలో భారీ మార్పులు చోటు చేసుకోనున్నాయి. ఇటీవలి ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో రెండు డబుల్ సెంచరీలు, మూడు అర్ధ శతకాలు సాధించిన జైస్వాల్ ఓపెనర్‌గా దాదాపుగా ఖాయం. అలాగే కెఎల్ రాహుల్ ఆస్ట్రేలియాలోని పర్థ్ టెస్ట్‌లో జైస్వాల్‌తో కలిసి 201 పరుగుల భాగస్వామ్యం అందించి జట్టుకు విజయ బాట పట్టించాడు. ఇంగ్లాండ్‌లో సెంచరీ చేసిన అనుభవం కూడా ఉంది. శుభ్‌మన్ గిల్ నంబర్ 3 స్థానం కోసం ఉత్తమ ఎంపికగా భావిస్తున్నారు. కెప్టెన్‌గా అవకాశం రావొచ్చని అంచనా. గబ్బా టెస్ట్‌లో చేసిన 91 పరుగులు ఇప్పటికీ గుర్తుంటాయి. ఇక ఇంగ్లాండ్‌లో ఎక్కువ అనుభవం ఉన్న అజింక్య రహానే లేదా, ఇటీవల విజయ్ హజారే ట్రోఫీలో అద్భుత ప్రదర్శన చేసిన కరుణ్ నాయర్‌కి అవకాశం ఉండొచ్చు. వికెట్ కీపర్ రిషభ్ పంత్ ఇంగ్లాండ్‌లో రెండు సెంచరీలు, రెండు హాఫ్ సెంచరీలు చేసిన అనుభవం ఉన్న పంత్, లోయర్ మిడిల్ ఆర్డర్‌లో కీలకంగా మారతాడు. బౌలింగ్ ఎంపికల విషయానికి వస్తే టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మన్‌గా కూడా ఆడగల యువ ఆటగాడు నితీష్ కుమార్ మధ్య మాద్యం పేస్‌తో ఇంగ్లాండ్‌లో ప్రధాన ఆయుధంగా మారొచ్చు. ఇంగ్లాండ్‌లో సెంచరీ చేయడం, మంచి బ్యాటింగ్ నైపుణ్యం ఉండటం వల్ల రవీంద్ర జడేజా కీలక పాత్ర పోషించవచ్చు. బౌలింగ్‌లో తన సగటు మెరుగుపరచాల్సిన అవసరం ఉంది. వికెట్లు తీయగల శక్తి ఉన్న ప్రసిద్ధ్ క్రిష్ణా ఈసారి విదేశీ టెస్ట్ సిరీస్‌లో ఔట్‌స్టాండింగ్ ప్రదర్శన ఇవ్వవచ్చు. మహ్మద్ సిరాజ్ 2021లో ఇంగ్లాండ్‌లో 23 వికెట్లు తీయడంతో తన ప్రభావాన్ని ఇప్పటికే చూపించాడు. లైన్, లెంగ్త్ కంట్రోల్‌తో పనిచేసే ఓ హార్డ్ వర్కింగ్ బౌలర్. ఆరోగ్యంగా ఉంటే జస్‌ప్రీత్ బుమ్రా అనేది టీమ్‌కు బ్రహ్మాస్త్రం. స్వింగ్, సీమ్‌తో ఎవరినైనా కష్టపెడగల శక్తి ఉన్న ప్రధాన బౌలర్. ఇటీవల ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌కు వ్యతిరేకంగా మంచి లైన్, లెంగ్త్‌తో ప్రభావం చూపించిన ఆకాశ్ దీప్, మరో అవకాశం కోసం సిద్ధంగా ఉన్నాడు. ఈ జట్టుతో భారత్ టెస్ట్ ఫార్మాట్‌లో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించబోతోంది.



ఆట

## ప్రపంచ స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌లో

# రెండో రౌండ్‌లోనే భారత్ ఔట్

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక ప్రపంచ స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌లో భారత ప్రచారం ముగిసింది. చికాగోలో మంగళవారం జరిగిన ప్రపంచ స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు చెందిన ఆటగాళ్ళు రెండవ రౌండ్‌లో వారి వారి సింగిల్స్ మ్యాచ్‌లలో ఓడిపోయారు. మహిళల సింగిల్స్‌లో ఏకైక భారత క్రీడాకారిణి అనాహత్ సింగ్ 1-3 తేడాతో ఈజిప్టుకు చెందిన ఫైరౌజ్ అబోయెలైర్ చేతిలో ఓడిపోయింది. రెండవ గేమ్ చివరిలో అనాహత్ స్కోర్‌లను సమం చేయగలిగింది కానీ చివరికి రాత్రి 28 నిమిషాల పాటు జరిగిన రెండవ రౌండ్ మ్యాచ్‌లో 7-11, 11-8, 4-11, 31-1 తేడాతో మ్యాచ్‌ను కోల్పోయింది. ప్రపంచ ర్యాంక్‌లో 62వ స్థానంలో ఉన్న 17 ఏళ్ల అనాహత్ అంతకుముందు ప్రపంచ 28వ ర్యాంకర్, అమెరికన్ మెరీనా స్టెఫానోనిని తొలి రౌండ్‌లో ఓడించింది. ఇక పురుషుల సింగిల్స్‌లో అభయ్ సింగ్, వీర్ చోత్రాని మరియు రమిత్ టాండన్ కూడా తమ రెండో రౌండ్ మ్యాచ్‌లలో ఓడిపోయి టోర్నమెంట్ నుంచి నిష్క్రమించారు. సింగ్ ప్రపంచ 13వ ర్యాంకర్, ఈజిప్ట్‌కు చెందిన యూసఫ్ ఇబ్రహీంకు సరితూగలేకపోయాడు, 0-3 (6-11, 6-11, 9-11) తేడాతో ఓడిపోయాడు, అయితే చోత్రాని ఈజిప్ట్‌కు చెందిన టాప్ సీడ్ అలీ ఫరాగ్ చేతిలో 1-3 (11-7, 7-11, 3-11, 10-12) తేడాతో ఓడిపోయాడు. కాగా ఇంగ్లాండ్‌కు చెందిన ఎనిమిదో సీడ్ మార్వాన్ ఎల్షోర్బాగీ చేతిలో 2-3 (9-11, 7-11, 11-5, 11-8, 8-11) తేడాతో ఓడిపోవడంతో టాండన్ గెలుపొందింది. రెండవ రౌండ్ ఫలితాలకు సంబంధించి పురుషుల విభాగంలో అలీ ఫరాగ్ (ఈజీ) బీటి వీర్ చోత్రాణి 7-11, 11-7, 11-3, 12-10, మార్వాన్ ఎల్‌షోర్‌బాగీ (ఇంగ్లండ్) బీటి రమిత్ టాండన్ 11-9, 11-7, 5-11, 8-11, 11-8, యూసఫ్ ఇబ్రహీం (ఈజీ) బీటి అభయ్ సింగ్ 11-6, 11-6, 11-9, మహిళల విభాగంలో ఫైరోజ్ అబోల్‌ఖైర్ (ఈజీ) బీటి అనాహత్ సింగ్ 11-7, 8-11, 11-4, 11-3తో ఓటమి చెందారు.

# సెన్సెక్స్, నిఫ్టీలకు భారీ నష్టాలు

**ముంబై, మే 13:** భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందంతో నిన్న దూసుకెళ్లిన మన సూచీలు.. నేడు భారీ నష్టాలు చవిచూశాయి. ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడం ఇందుకు కారణం. ముఖ్యంగా అధిక వెయిటేజీ కలిగిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇన్ఫోసిస్, రిలయన్స్ వంటి షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో 1300 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ 24,600 స్థాయి దిగువకు చేరింది. సెన్సెక్స్ 82,249.60 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమై రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 81,043.69 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచి చివరికి 1281.68 పాయింట్ల నష్టంతో 81,148.22 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 346.35 పాయింట్ల నష్టంతో 24,578.35 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.33గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బీఐ, టెక్ మహీంద్రా షేర్లు మాత్రమే లాభాల్లో ముగిశాయి. మిగిలిన షేర్లు నష్టాలు చవిచూశాయి. ఇన్ఫోసిస్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎటర్నల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టీసీఎస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. నాలుగేళ్లలో ఎన్నడూ లేని రీతిలో నిన్న సెన్సెక్స్, నిఫ్టీ దూసుకెళ్లాయి. కానీ, ఎఫ్ఐఐ, డీఐఐలు కలిపి కొనుగోలు చేసింది రూ.2694 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లు మాత్రమే. రిటైల్, హెచ్ఎన్ఐల కొనుగోళ్లు జరిపారు. ఈ నేపథ్యంలో నేడు గరిష్ఠాల వద్ద ప్రాఫిట్ బుకింగ్ కనిపించింది.


అమెరికాచైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడంతో అంతర్జాతీయంగా పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. కానీ మన మార్కెట్‌కు నెగిటివ్‌గా మారింది. ఆ రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగితే భారత్‌కు పరోక్షంగా లాభమన్న అంచనాలు ఇన్నాళ్లు ఉన్నాయి. తాజా పరిణామాలు కొంతమేర దాన్ని నీరుగార్చాయి. భౌగోళిక ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో క్రూడాయిల్ ధరలు మళ్లీ క్రమంగా పెరుగుతున్నాయి. బ్రెంట్ క్రూడ్ 65 డాలర్ల స్థాయి వద్ద ట్రేడవుతోంది. చమురు దిగుమ



తులపై ఆధారపడే మన దేశానికి ఇది ప్రతికూల అంశం కావడం కూడా సూచీల నష్టాలకు మరో కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ, ఇన్ఫోసిస్, రిలయన్స్, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్ కలిసి సెన్సెక్స్ దాదాపు 700 పాయింట్లు క్షీణించడంలో భూమిక పోషించాయి. ఐటీ స్టాక్స్‌లోనూ లాభాల స్వీకరణతో టీసీఎస్, ఇన్ఫోసిస్ షేర్లు నష్టాల్లో ముగిశాయి.

# ఆపిల్ యూజర్లకు కేంద్రం వార్నింగ్


**వాషింగ్టన్, మే 13:** ఆపిల్ ఐఒఎస్, ఐప్యాడ్ ఒఎస్ సాఫ్ట్‌వేర్లలో అనేక లోపాల గురించి భారత ప్రభుత్వం వినియోగదారులకు హెచ్చరించింది. ఈ లోపాలను ఉపయోగించుకుని సున్నితమైన యూజర్ డేటాను సైబర్ నేరస్థులు యాక్సెస్ చేసే వీలుందని, దాంతో పాటు వారి డివైజ్‌లను పూర్తిగా నిరుపయోగంగా మార్చే అవకాశం ఉందని తెలిపింది. ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సిఇఆర్‌టి-ఇన్) ఈ మేరకు ఆపిల్ డివైజ్ యూజర్లకు హై-ఇంటెన్సిటీ హెచ్చరికలు జారీచేసింది. పాత, కొత్త మోడళ్లతో సహా వివిధ ఆపిల్ పరికరాలపై ఈ లోపాలు ప్రభావం చూపుతాయని సిఇఆర్‌టి-ఇన్ తెలిపింది. ఐఒఎస్ 18.3కు ముందు వెర్షన్లతో పనిచేసే ఐఫోన్లు, మోడల్‌ను బట్టి 17.7.3 లేదా 18.3 కంటే ముందు ఐప్యాడ్ ఒఎస్ వెర్షన్లతో పనిచేసే ఐప్యాడ్లపై ఈ ప్రభావం ఉంటుందని పేర్కొంది. ఆపిల్ అంతర్గత మెసేజింగ్ ఫ్రేమ్‌వర్క్‌లో కీలకమైన డార్విన్ నోటిఫికేషన్ సిస్టమ్‌లో ప్రధాన లోపాన్ని ఒకటి గుర్తించినట్లు తెలిపింది. దాని ప్రకారం ప్రత్యేక అనుమతులు లేకపోయినా ఏదైనా అప్లికేషన్ సిస్టమ్ స్థాయి నోటిఫికేషన్లను పంపేందుకు అది



అనుమతిస్తుంది. దీన్ని దుర్వినియోగం చేసే డివైజ్ క్రాష్ అయ్యే ప్రమాదం ఉందని తెలిపింది. ఈ లోపాల ప్రభావం తీవ్రంగా ఉంటుందని సిఇఆర్‌టి-ఇన్ హెచ్చరించింది. హ్యాకర్లు వ్యక్తిగత, ఆర్థిక సమాచారంతో సహా గోప్యమైన డేటాను దొంగిలించే అవకాశం ఉంది. ఇంటర్నెల్ భద్రతా యంత్రాంగాలను ఇది కట్టడి చేయవచ్చు. ఈసమస్యను పరిష్కారంగా ఆపిల్ లోపాలను సరిదిద్దడానికి సెక్యూరిటీ అప్‌డేట్లను విడుదల చేసింది. యూజర్లందరూ తమ డివైజ్‌లను వెంటనే లేటెస్ట్ వెర్షన్‌కు అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. లేటెస్ట్‌గా అందుబాటులో ఉన్న ఐఒఎస్, ఐప్యాడ్ ఒఎస్ వెర్షన్‌కు అప్‌డేట్ అవ్వాలని తెలిపింది.

# త్వరలో హైపర్‌లూప్ రైలు..

**ముంబై, మే 13:** భారతదేశంలో మొట్టమొదటి హైపర్‌లూప్ ప్రాజెక్ట్ ముంబై - పూణె మధ్య ప్రతిపాదించారు. ప్రస్తుతం ఈ దూరం 34 గంటల్లో చేరుకుంటుంది. అయితే హైపర్‌లూప్ ద్వారా ఈ ప్రయాణం కేవలం 25 నిమిషాల్లో పూర్తవు తుంది. నివేదిక ప్రకారం, 24 నుండి 28 మంది ప్రయాణికులు ఒక పాడ్‌లో కూర్చోవచ్చు. హార్ట్ హైపర్ లూప్ మొదటి విజయవంతమైన పరీక్ష 2019లో జరిగింది. హైపర్‌లూప్ అనేది ఒక హైస్పీడ్ రైలు. ఇది ఒక ట్యూబ్‌లోని వాక్యూమ్‌లో నడుస్తుంది. దీని గరిష్ట వేగం గంటకు వెయ్యి కిలోమీటర్ల వరకు ఉంటుంది. ఇందులో పాడ్‌లు వాక్యూమ్ ట్యూబ్ లోపల అయస్కాంత సాంకేతికతతో నడుస్తాయి. ఈ వ్యవస్థలో శక్తి వినియోగం చాలా తక్కువగా ఉంటుంది. అలాగే ఇది దాదాపు జీరో పోల్యూ షన్‌ను ఉత్పత్తి చేస్తుం ది. కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మంగళవారం శ్రీలో ఒక వీడియోను షేర్ చేస్తూ, హైపర్ లూప్ ప్రయాణ మార్గాల్లో ఆధునిక మార్పులను ప్రోత్సహించే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని అన్నారు. ఐఐటీ మద్రాస్‌కు రెండుసార్లు ఒక్కొక్కరికి ఒక మిలియన్ డాలర్ల గ్రాంట్ ఇచ్చామని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడానికి మూడవసారి ఒక మిలియన్ డాలర్ల గ్రాంట్ ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ



హైపర్‌లూప్ ప్రారంభంతో 300 కిలోమీటర్ల ప్రయాణాన్ని కేవలం 30 నిమిషాల్లోనే పూర్తి చేయవచ్చు అని అన్నారు. స్పానిష్ కంపెనీ గెల్రాస్ హైపర్‌లూప్ వ్యవస్థను అభివృద్ధి చేస్తోంది. యూరోపియన్ నగరాలను గంటకు 1000 కి.మీ వేగంతో అనుసంధానించడం దీని లక్ష్యం. బెంగళూరుచెన్నై మధ్య హైపర్‌లూప్ రైలును నడపడానికి రైల్వేలు ఒక ప్రణాళికపై పని చేస్తున్నాయి. రైల్వే మంత్రిత్వ శాఖ, ఐఐటీ మద్రాస్ ఈ సాంకేతికతపై పరిశోధనలు చేస్తున్నాయి. ఈ దూరాన్ని కేవలం 30 నుండి 40 నిమిషాల్లోనే అధిగమించవచ్చు.

# పదేళ్ల తర్వాత గూగుల్ లోగో మార్పులు

**న్యూఢిల్లీ, మే 13:** గూగుల్ దాదాపు దశాబ్దకాలం తర్వాత తన ఐకానిక్ లోగోలో మార్పు చేస్తున్నట్లు ప్రకటించింది. గూగుల్ లోగో 'జీ'ను కొత్త డిజైన్‌తో పునరుద్ధరిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు కొత్త లోగో వెర్షన్‌ను ఆవిష్కరించింది. ఇది ఎరుపు, పసుపు, ఆకుపచ్చ, నీలం రంగుల్లో బ్లాక్‌లకు బదులుగా ఒకే రంగులో ఫ్లూయిడ్ గ్రేడియంట్ విధానాన్ని అనుసరించింది. 2015 నుంచి 'జీ' లోగోను కంపెనీ మార్పు చేయలేదు. కొన్నేళ్లుగా ఫ్లాట్‌గా బ్లాక్‌ల్లో రంగులకు బదులుగా జీ లోగో ఇప్పుడు నాలుగు రంగులను మిళితం చేసే గ్రేడియంట్‌ను కలిగి ఉంది. ఇది ఐకాన్‌కు మరింత ఆధునికత, డైనమిక్ రూపాన్ని ఇస్తుంది. అన్ని విభాగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించుకోవాలనే గూగుల్ ఉద్దేశానికి ఇది ఒక చిహ్నంగా పని చేస్తుందని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఎఐ జనరేటివ్ అసిస్టెంట్ గూగుల్ జెమిని బ్రాండింగ్‌కు అనుగుణంగా ఈ పరిణామం చోటు చేసుకున్నట్లు తెలిపారు. గూగుల్ సెర్చ్ యాప్ ద్వారా ముందుగా ఐఎఎస్, పిక్సెల్ యూజర్లకు కొత్త జీ లోగో అందుబాటులోకి రానుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. గూగుల్ యాప్ బీటా వెర్షన్ 16.18 ద్వారా కొన్ని ఆండ్రాయిడ్ డివైజ్‌ల్లో కూడా దీన్ని ఉపయోగించనున్నట్లు చెప్పారు. గూగుల్ ఇంకా దీని విడుదల తేదీని తెలియచేయలేదు. అయితే రాబోయే కొన్ని వారాల్లో కొత్త లోగో మరిన్ని డివైజ్‌ల్లో అందుబాటులో ఉంటుందని తెలిసింది.



# వాణిజ్యం

# అమెరికా వస్తువులపై భారత్ టారిఫ్‌లు!

**వాషింగ్టన్, మే 13:** అమెరికాకు చెందిన కొన్ని రకాల వస్తువులపై ప్రతీకార సుంకాలు విధించ నున్నామన్న విషయాన్ని భారత్ ప్రపంచ వ్యాణిజ్యసంస్థకు వెల్లడించింది. ముఖ్యంగా భారత స్టీల్, అల్యూమినియంపై విధించిన సుంకాలకు ప్రతిస్పందనగా ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. కొన్ని ప్రత్యేకమైన అమెరికా వస్తువులకు ఇస్తున్న రాయితీలను నిలిపివేసి.. దిగుమతి సుంకాలను పెంచను న్నట్లు దీనిలో వెల్లడించింది. అమెరికా విధించిన టారిఫ్‌ల కారణంగా.. 7.6 బిలియన్ డాలర్ల విలువైన భారత్ ఎగుమతు లపై ప్రతికూల ప్రభావం పడనుంది. అగ్రరాజ్యం రక్షణాత్మక వైఖరిని అవలంభిస్తోందని భారత్ తప్పు పట్టిన విషయం తెలిసిందే. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలపై భారీఎత్తున టారిఫ్‌లు విధించారు. క్రూడ్ స్టీల్ తయారీలో ప్రపంచంలోనే భారత్ రెండో స్థానంలో ఉంది. ఈ రంగంపై ట్రంప్ టారిఫ్‌ల ప్రభావం పడనుంది. ఈనేపథ్యంలో భారత్ ప్రపంచ వాణిజ్యసంస్థ వద్ద ఈ అంశాన్ని బలంగా ప్రస్తావించడంతో ఇరుదేశాల మధ్య వాణిజ్య ఘర్షణ పెరుగుతోందనడానికి సంకేతంగా నిలిచింది. సరికొత్త వాణిజ్య ఒప్పందానికి న్యూఢిల్లీ వాషింగ్టన్ అత్యంత సమీపంలోకి వచ్చినట్లు వార్తలొస్తున్న వేళ ఈ పరిణామాలు చోటు చేసుకోవడం గమనార్హం. అమెరికాకు వాణిజ్యలోటును తగ్గించేందుకు భారత్ చాలా




రాయితీలను ఈ డీల్ ద్వారా ఆఫర్ చేసినట్లు ప్రచారం జరిగింది.

# స్విగ్గీ, పేటీఎం షేర్లు డౌన్..

**ముంబై, మే 13:** ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ షేర్లు మంగళవారం క్షీణించాయి. ఆరు నెలల లాకిన్ పీరియడ్ నేటితో ముగిసిన నేపథ్యంలో ఇవి ఒత్తిడికి గురయ్యాయి. దీంతో స్విగ్గీ షేర్లు ఇంట్రాడేలో ఏకంగా 7శాతం క్షీణించాయి. మార్కెట్ ప్రారంభంలోనే స్విగ్గీ షేర్లు 5 శాతం నష్టంతో రూ.305 వద్ద ప్రారంభమయ్యాయి. లిస్టింగ్ తర్వాత నమోదైన రూ.617 మార్క్ నుంచి స్విగ్గీ క్రమంగా పతనవుతోంది. ప్రస్తుతం పోస్ట్ లిస్టింగ్ గరిష్ఠ స్థాయి నుంచి సగానికి పైగా కుంగింది. ఉదయం 10:20 గంటల సమయంలో స్విగ్గీ షేర్లు 5.40 శాతం నష్టంతో రూ.303 వద్ద ట్రేడవుతు న్నాయి. ప్రముఖ ఫిన్‌టెక్ కంపెనీ పేటీఎం మాతృ సంస్థ వన్ 97 కమ్యూనికేషన్స్ షేర్లు నేడు నష్టాల్లోకి జారుకున్నాయి. ఇంట్రాడేలో ఏకంగా 5 శాతానికి పైగా షేర్లు కుంగాయి. పేటీఎం బ్రాండ్‌పై సేవలందించే వన్97 కమ్యూని కేషన్స్‌లో 4 వాటాను రూ.2,066 కోట్లకు ఆర్థిక సేవల సంస్థ యాంట్ గ్రూప్ విక్రయించనుందని వార్తలు వచ్చిన నేపథ్యంలో షేర్లపై ఒత్తిడి పెరిగింది. బీఎస్ఈ, ఎన్ఎస్ఈల్లో బ్లాక్ డీల్ ద్వారా షేర్లను విక్రయించనుందని తెలుస్తోంది. దీని ఫ్లోర్ ప్రైజ్ రూ.809.75గా నిర్ణయించినట్లు సమాచారం.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.